అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
ఆదివారం 02-06-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 153
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
18 పేజీలు + వెబ్‌లో (సోపతి) వెల : 8.00

తెలంగాణ...
పదేండ్ల పండుగ
గౌరవ ముఖ్యమంత్రి
శ్రీ॥ ఎనుముల రేవంత్ రెడ్డి గారిచే
ఉ. 09:30 గంటలకు గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించుట,
ఉ. 10:00 గంటలకు పరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాకావిష్కరణ మరియు గౌరవ వందన స్వీకారం.

తెలంగాణ...
పదేండ్ల పండుగ

నవ శకానికి నాంది పలుకుతూ...
11వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ప్రజా తెలంగాణ.
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
జూన్ 2, 2024

జయ జయహే తెలంగాణ
జననీ జయ కేతనం...



గౌరవ ముఖ్యమంత్రి
శ్రీ॥ ఎనుముల రేవంత్ రెడ్డి గారిచే
ఉ. 09:30 గంటలకు గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించుట,
ఉ. 10:00 గంటలకు పరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాకావిష్కరణ
మరియు గౌరవ వందన స్వీకారం.

కార్యక్రమాలు
అంబరాన్నంటే సంబురాలు:
ట్యాంక్ బండ్ పై సాయంత్రం 5 గంటల నుండి ఉత్సవాలు ;
లేజర్ షో, ఫైర్ వర్క్స్, కార్నివాల్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు,
అందరూ ఆహ్వానితులే...

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యావత్ తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు మరియు సాదర ఆహ్వానం



ప్రభుత్వ విద్యాసంస్థల మూత ప్రభుత్వ వైఫల్యమే..

- ప్రపంచంలో ఏ దేశమూ విద్యను వ్యాపారమయం చేయలేదు
- కాలానికనుగుణంగా పాఠశాలలను మార్చాలి : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-కోదాడ రూరల్

ప్రభుత్వ వైఫల్యం వల్లే ప్రభుత్వ విద్యాసంస్థలు మూతపడుతున్నాయని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆవరణలో తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో శనివారం 'ప్రభుత్వ బడులు నిలబడాలి.. చదువుల్లో అంతరాలు పోవాలి' అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకవర్గాల విధానాలతోనే ప్రయివేట్ విద్యారంగం 'మూడు పువ్వులు ఆరు కాయలు'గా కొనసాగుతోందని, ఆర్థిక అంతరాలు పోవాలంటే ప్రభుత్వ బడులు నిలబడాలని అన్నారు. పదేండ్లలో ప్రభుత్వ విద్యారంగం సంక్షోభంలోకి నెట్టివేయబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడేండ్లుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో స్కావెంజర్ల నియామకం చేయకపోవడం అత్యంత దారుణమన్నారు. జిల్లా కలెక్టరేట్, సెక్రటేరియట్‌లో కూడా ఊడిచే వారు, తాళం వేసేవారు లేకపోతే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. పాఠశాలల్లో స్కావెంజర్ లేక ఉపాధ్యాయులే శుభ్రం చేస్తున్నారని, ప్రధానోపాధ్యాయులే తాళం తీయడం.. వేయడం పనులు చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్కావెంజర్ల నియామకం చేయాలని కోరారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలను మార్చాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులతో పాటు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ప్రభుత్వ విద్యారంగంపై తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ఉందని తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రవేశపెట్టాలన్నారు. ప్రపంచంలో భారతదేశం తప్ప ఏ దేశం విద్యారంగాన్ని వ్యాపారమయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్య అత్యంత వ్యాపారమయంగా మారిందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడకపోతే ప్రభుత్వ బడి లేని రాష్ట్రంగా నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వ విద్యాసంస్థల పరిరక్షణకు "విద్యా, వైద్యం ప్రభుత్వ బాధ్యత" అనే నినాదంతో తెలంగాణ పౌర స్పందన వేదిక అందర్నీ భాగస్వాముల్ని చేసి ఇలాంటి కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. ఈ సమావేశంలో తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కెఏ.మంగా, జిల్లా అధ్యక్షులు ఆర్.ధనమూర్తి, కోదాడ ప్రాంతీయ అధ్యక్షులు వెంకటరమణ, టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాస్‌రెడ్డి, టి ఏపీఆర్పీఏ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డంవెంకట్‌రెడ్డి, యూటీఎఫ్ బాధ్యులు పాల్గొన్నారు.

బడిబాటలోపు ఉపాధ్యాయులను నియమించాలి

- సీఎంకు టీఆర్టీఎఫ్ విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మూసేసిన ప్రభుత్వ బడులను తెరవాలనీ, పంచాయతీ, తండాలో కచ్చితంగా ప్రభుత్వ పాఠశాల ఉండాలన్న సర్కారు ఉద్దేశం సఫలీకృతం కావాలంటే బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించేలోపు ఆ పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్) కోరింది. లేదంటే తక్షణమే విద్యావాలంటీర్‌ను నియమించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, ప్రధాన కార్యదర్శి కావలి అశోక్‌కుమార్ శనివారం విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. ప్రతి పాఠశాలలో బడుల ప్రారంభానికి ముందే స్కావెంజర్లను నియమించాలని కోరారు. పాఠశాల నిర్వహణ గ్రాంట్‌ను 50 శాతం ఈనెలలోనే పాఠశాలలకు చెల్లించాలని సూచించారు.

పండితుల పోస్టులను కామన్ సీనియార్టీ ద్వారానే భర్తీ చేయాలి : టీఎస్‌పీటీఏ

భాషాపండితుల పోస్టులను కామన్ సీనియార్టీ ద్వారానే భర్తీ చేయాలని తెలంగాణ స్టేట్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (టీఎస్‌పీటీఏ) ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ షౌకత్‌అలీ, ప్రధాన కార్యదర్శి పిట్ల రాజయ్య శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జీవో నెంబర్ 11,12లో పేర్కొన్న విద్యార్హతల ప్రకారమే భర్తీ చేయాలని సూచించారు.

టీఎస్‌సీహెచ్ఈపేరు టీజీసీహెచ్ఈగా మార్పు

- ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (టీఎస్‌సీహెచ్ఈ) పేరును టీజీసీహెచ్ఈగా రాష్ట్ర ప్రభుత్వం మార్చింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. టీఎస్ పేరును టీజీగా మార్పు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు విడుదల చేసిన విషయం తెలిసిందే. అందుకనుగుణంగా టీఎస్‌సీహెచ్ఈ పేరును టీజీసీహెచ్ఈగా మారుస్తున్నట్టు తెలిపారు. వెబ్‌సైట్, ఇతర అంశాల్లోనూ టీఎస్ స్థానంలో టీజీగా మార్పు చేయాలని పేర్కొన్నారు.

రేపు లాసెట్ రాతపరీక్ష

- 50,684 మంది దరఖాస్తు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో లా కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే లాసెట్ రాతపరీక్ష సోమవారం జరగనుంది. అదేరోజు ఉదయం తొమ్మిది నుంచి 10.30 గంటల వరకు లాసెట్ (మూడేండ్లు), మధ్యాహ్నం 12.30 నుంచి రెండు గంటల వరకు లాసెట్ (మూడేండ్లు) రెండు విడతల్లో, అదేరోజు సాయంత్రం నాలుగు నుంచి 5.30 గంటల వరకు లాసెట్ (ఐదేండ్లు, పీజీలాసెట్) నిర్వహిస్తారు. మూడేండ్ల లా కోర్సుకు 36,079 మంది, ఐదేండ్ల లా కోర్సుకు 10,197 మంది, పీజీలాసెట్‌కు 4,408 మంది కలిపి 50,684 మంది అభ్యర్థులు లాసెట్‌కు దరఖాస్తు చేశారు. తెలంగాణలో 64, ఏపీలో నాలుగు కలిపి 68 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అభ్యర్థుల హాల్‌టికెట్లు https:// lawcet. tsche.ac.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.

లోగోను మారిస్తే రాచరిక ఆనవాళ్ల పేర్లను మార్చాలి

- బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాచరికపు ఆనవాళ్లున్నాయని రాష్ట్ర ప్రభుత్వ లోగోను మారిస్తే కొన్ని పట్టణాల పేర్లను కూడా మార్చాలని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పాతపేర్లను కాంగ్రెస్ సర్కారు అధికారికంగా పునరుద్ధరించి తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనానికి బాటలు వేయాలని సూచించారు. ముస్లిం ఓట్ల కోసం పాకులాడే రేవంత్ రెడ్డికి ముస్లిం పాలకుల గుర్తయిన చార్మినార్ ను తొలగించే దమ్ము, ధైర్యముందా అని ప్రశ్నిం చారు. తెలంగాణ నుంచి దురాక్రమణ దారులైన ముస్లిం పాలకుల ఆన వాళ్లు లేకుండా చేయాలి కానీ, ప్రజల ఆదరణ పొందిన కాకతీయుల వంటి హిందూ పాలకుల గుర్తులను తొలగించడం సరిగాదన్నారు. లోగోలో అమరవీరుల స్థూపాన్ని పెట్టడాన్ని స్వాగతించారు. అయితే, కాంగ్రెస్ పార్టీ ఎన్ని కల మ్యానిఫెస్టో, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్‌లో అమరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినో త్సవ వేడుకలకు సోనియా గాంధీని ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ఏర్పా టుకు కీలకంగా వ్యవహరించిన బీజేపీ నేతలను విస్మరించడం సరికాదన్నారు.

నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

310 కిలోల విత్తనాలు, నిషేధిత గడ్డి మందు స్వాధీనం | వేర్వేరు చోట్ల ఇద్దరి అరెస్ట్

వ్యవసాయాధికారులు, పోలీసులు ఓవైపు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నా.. మరోవైపు నకిలీ విత్తనాల దందా కొనసాగుతూనే ఉంది. పలుచోట్ల పట్టుబడుతున్నా నిందితులు ఇండ్ల వద్దే రైతులను నమ్మించి అమ్మకాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే వరంగల్ జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలు.. నిషేధిత గడ్డి మందును రైతులకు విక్రయిస్తున్న వారిని పోలీసులు నిఘా పెట్టి పట్టుకున్నారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించి వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.



నవతెలంగాణ- వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

టాస్క్‌ఫోర్స్ పోలీసులతోపాటు సంగెం పోలీసులు సంయుక్తంగా తనిఖీలు చేసి విత్తనాలతో పాటు ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్టు పేర్కొన్నారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో వున్నారు. ఈ రెండు సంఘటనల్లో 310 కిలోల నకిలీ పత్తి విత్తనాలను, రూ.1.10 లక్షల విలువ గల 122 లీటర్ల నిషేధిత గడ్డిమందు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ జిల్లా సంగెం మండలం గాంధీనగర్‌కు చెందిన కోడూరి శ్రీనివాసరావు, సూర్యాపేట జిల్లా తిర్మలగిరికి చెందిన తనకు వరుసకు మామైన నగామల్లేశ్వర్‌రావుతో కలిసి ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో నకిలీ పత్తి విత్తనాలు విక్రయించారు. పరారీలో వున్న గుంటూరు జిల్లా పెద్దకూరపాడుకు చెందిన ఏటుకూరి సుబ్బారావు వద్ద కోడూరి శ్రీనివాసరావు తన మామతో కలిసి పెద్ద మొత్తంలో నకిలీ పత్తి విత్తనాలను తక్కువ ధరకు కొనుగోలు చేశారు. ఈ విత్తనాలు గ్లయోసెట్ గడ్డి మందును తట్టుకునే శక్తితోపాటు దిగుబడిని అధికంగా ఇస్తుందని రైతులను నమ్మించి నకిలీ పత్తి విత్తనాలను ఎక్కువ ధరకు విక్రయించారు. శ్రీనివాసరావు తన ఇంటి వద్ద నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తుం డగా పోలీసులకందిన పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్స్, సంగెం పోలీసులు కలిసి దాడి చేసి పట్టుకున్నారు. విత్తనాలతోపాటు 50 లీటర్ల నిషేధిత గడ్డి మందును స్వాధీనం చేసుకున్నారు.

మరో ఘటనలో సంగెం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మెంతుల రాజేష్ నిషేధిత గడ్డి మందును విక్రయిస్తున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిందితుడి ఇంట్లో తనిఖీ చేయగా 72 లీటర్ల గడ్డిమందు లభ్యమైంది.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్

నకిలీ విత్తనాలను రైతులకు అంటగడితే వారిపై పీడీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. ఎవరైనా నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్టు తెలిస్తే వెంటనే 8712685070 వాట్సాప్ నెంబర్‌కు సమాచారం అందించాలని, ఈ సమాచారం అందచేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

పోలీసులను అభినందించిన కమిషనర్

రెండు చోట్ల నకిలీ విత్తన విక్రయాల నిందితులను పట్టుకున్న ట్రైనీ ఐపీఎస్ అధికారి శుభంనాగ్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్‌రెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, ఇన్‌స్పెక్టర్లు సార్ల రాజు, ఎస్.రవికుమార్, ఎస్‌ఐలు నిస్సార్ పాషా, శరత్‌కుమార్, సంగెం ఎస్‌ఐ నరేష్, ఎఎఓ సల్మాన్ పాషా, మండల వ్యవసాయాధికారి యాకయ్య, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, ఏఎస్‌ఐ ఉప్పలయ్య, కానిస్టేబుళ్లు అశోక్, శ్రీనాథ్, మాధవరెడ్డి, కానిస్టేబుళ్లు రాజేశ్, భిక్షపతి, సురేష్, సాంబరాజు, శ్రీనివాస్, నాగరాజు తదితర వ్యవసాయాధికారులను పోలీసు కమిషనర్ అభినందించారు.

ప్రత్యామ్నాయ రాజకీయ శక్తి కమ్యూనిస్టుల ద్వారానే..

- వర్గ పోరాటాలతోనే ప్రజాస్వామ్యం మనుగడ
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జాన్‌వెస్లీ

నవతెలంగాణ - వనపర్తి



దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తి ఒక్క కమ్యూనిస్టుల ద్వారానే సాధ్యమవుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎంవైఎస్ బ్యాంకెట్ హాల్‌లో శనివారం సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడారు. 50-60 ఏండ్ల కాలంలో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలే కేంద్రంలో అధికారంలో ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలే రెండుసార్లు బీజేపీ ప్రభుత్వం ఏర్పడటానికి అవకాశం కల్పించాయని చెప్పారు. భారతదేశంలో రాజకీయ, ఆర్థిక పరమైన విచ్ఛిన్నం జరగడం వల్లే దేశం ప్రగతి పథంలో ముందుకు సాగలేక పోతుందన్నారు. బీజేపీ పాలనలో అల్లరి మూకల చేష్టలు పెచ్చరిల్లుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టులు రాజకీయంగా ఎదిగిన దేశాల్లో ప్రగతి.. జీడీపీ.. ఆర్థిక వ్యవస్థలు బలోపేతమై ప్రపంచ దేశాలకు దిక్సూచిగా మారాయని గత చరిత్రలు చెబుతున్నాయని అన్నారు.

దేశంలో పదేండ్లుగా మోడీ ప్రభుత్వంలో కుల, మత పరమైన అంశాలను ప్రజల్లో జొప్పించి.. ఘర్షణలు, అరాచకాలు, అమానవీయ చర్యలను ప్రోత్సహించారని విమర్శించారు. లౌకికవాదాన్ని దెబ్బతీసేలా, ప్రజాస్వామ్య వ్యవస్థను కుప్పకూల్చేలా చేసిందన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి చేటు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను మారుస్తూ తీరని నష్టం చేసిందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి దేశ ప్రజలంతా తమ ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పారని అన్నారు.

దేశంలోని వివిధ రాజకీయ పార్టీలతో ఏర్పడిన ఇండియా బ్లాక్‌కే అధికారం కట్టబెట్టేందుకు ప్రజలు ఆసక్తి చూపారని తెలిపారు. వర్గ పోరాటాల ద్వారానే ప్రజాస్వామ్యం మనుగడ సాధ్యమవుతుందని, అందుకు కమ్యూనిస్టు వాదులంతా కంకణబద్ధులు కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. అనేక సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయని, వాటి పరిష్కారం కోసం బీజేపీ ప్రభుత్వం చేసింది ఏమీలేదని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు, సంపన్నులకు పన్నుల్లో రాయితీలు ఇవ్వడానికి తప్ప దేశ ప్రగతి కోసం, ప్రజల కోసం మోడీ చేసింది శూన్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుట్ట ఆంజనేయులు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్, కార్యదర్శివర్గ సభ్యులు ఎం.ఆంజనేయులు, బాల్‌రెడ్డి, నాయకులు గోపి, డి.కుర్మయ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పిచ్చికుక్క దాడి.. 14 మందికి గాయాలు

నవతెలంగాణ-శాయంపేట

ఒక్కరిని కాదు.. ఇద్దరినీ కాదు.. మొత్తం 14 మందిపై పిచ్చి కుక్క దాడి చేసి గాయపర్చింది. ఈ ఘటన హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో శనివారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. తెల్లవారుజామున 3 గంటల సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఉక్కపోత వల్ల ఇంట్లో నుంచి బయటకు వచ్చిన మాచర్ల విజయకుమార్‌పై మొదటగా పిచ్చికుక్క దాడి చేసి గాయపరిచింది. ఆ తర్వాత తై బజార్లో మామిడి పండ్లు విక్రయించడానికి వచ్చిన సాదు సమ్మక్కను, మాచర్ల రేణుక, కడారి నర్మద, గడ్డం సాంబ, కూతురు మల్లయ్య, దండబోయిన బుచ్చమ్మ కందగట్ల కళ్యాణి, రాచర్ల శారద, రాజును కరిచింది. దాంతో గ్రామపంచాయతీ సిబ్బంది ఆ కుక్కను చంపేశారు. గాయపడిన వారిలో 9 మంది స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లగా డాక్టర్ సాయికృష్ణ వ్యాక్సిన్లు వేశారు.

మరో ఐదుగురు వ్యక్తులు వరంగల్ ఎంజీఎం వెళ్లి చికిత్స చేసుకున్నట్టు డాక్టర్ తెలిపారు. గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని.. చిన్నపిల్లల వెంట, వాహనాల వెంట పడుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి కుక్కల బెడద నుంచి కాపాడాలని కోరుతున్నారు.

Introducing **PANKKH**

In pursuance of the Notification No. S.O. 2900(E) Dated: 24th Oct. 2015, issued by department of Agriculture and Co-operation, Ministry of Agriculture, Govt. of India. Manufactured by Sanx Fertilisers Private Limited & Marketed by Vijayshri Agro Chemicals Pvt. Ltd., D.No. 14-6-407/A, Begum Bazar, Hyderabad - 500 012 (TS) hereby notifies that it intend to introduce the following grades of 100% water soluble mixture of Fertilizers.

S.N.	Brand Name	Name of Grade	N	P_2O_5	K_2O	Other common Specs. by weight
01.	Pankkh	NPK 16:16:16	16	16	16	i. Moisture Content 0.5
02.	Pankkh	NPK 08:05:29	08	05	29	ii. Total Chloride 1.5
03.	Pankkh	NPK 09:40:09	09	40	09	iii. Water insoluble matter 0.5
04.	Pankkh	NPK 11:00:14	11	00	14	iv. Sodium as NaCL 0.5
05.	Pankkh	NPK 18:18:18	18	18	18	v. Lead (as Pb) 0.003
06.	Pankkh	NPK 15:15:15	15	15	15	vi. Cadmium (as Cd) 0.0025
07.	Pankkh	NPK 14:14:14	14	14	14	vii. Arsenic (as As) 0.01
08.	Pankkh	NPK 0:28:28	0	28	28	
09.	Pankkh	NPK 6.5:44:6.5	6.5	44	6.5	
10.	Pankkh	NPK 19:19:19	19	19	19	
11.	Pankkh	NPK 28:28:00	28	28	00	
12.	Pankkh	NPK 00:00:50	00	00	50	
13.	Pankkh	Potassium Scheonite	00	00	23	
14.	Pankkh	Calcium Nitrate with Boron	15.5	00	0.0	Water Soluble Calcium 17.0 Boron (as B) % by weight 0.2-0.3

Contact : Mr. Brij Gopal (M) : 9440295365, Customer Care : 9490729833

పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణహోమాన్ని ఆపాలి

- తక్షణమే కాల్పులు విరమించాలి
- జంతర్ మంతర్ వద్ద పాలస్తీనా సంఘీభావ కమిటీ నిరసన
- వారికి అండగా నిలవాలి
- మన దీర్ఘకాలిక విధానం నుంచి తప్పుకున్న మోడీ ప్రభుత్వం : నిరసనలో సీతారాం ఏచూరి



న్యూఢిల్లీ : పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ ప్రభుత్వం మారణహెూమం ఆపాలని, గాజాపై తక్షణమే కాల్పులు విరమించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో నిరసనలు వెల్లువెత్తాయి. శనివారం జంతర్ మంతర్ వద్ద పాలస్తీనా సంఘీభావ కమిటీ ఆధ్వర్యంలో నిరసన జరిగింది. కార్మిక నేతలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేధావులు, ఇతర వామపక్ష సంఘాల కార్యకర్తలు సహా వందలాది మంది ర్యాలీ నిర్వహించి ఆందోళన చేపట్టారు. పాలస్తీనాపై ఆంక్షలు ఎత్తి వేయాలని, దాడులు ఆపాలని, పాలస్తీనాపై మానవత్వం చూపాలని, కాల్పుల విరమణ, ఇజ్రాయిల్‌కు ఆయుధాల సరఫరా నిలిపివేయాలని, హింసను ఆపాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులను ప్రదర్శించారు. పాలస్తీనాకు మద్దతుగా నినాదాలు హెూరెత్తిం చారు. పాలస్తీనా జెండాలతో సంఘీభావం తెలుపుతూ సోదరభావాన్ని చాటుకున్నారు. దేశ ప్రజల తరపున, ఈ సంస్థలన్నింటి ప్రతినిధులు పాలస్తీనాకు తమ సంఘీభావాన్ని పునరుద్ఘా టించారు. పాలస్తీనాపై దాడిలో ఇజ్రాయిల్‌కు ధైర్యం చెప్పి అమెరికా మద్దతు ఇవ్వడాన్ని వీరంతా ఖండించారు. భారత ప్రభుత్వం పాలస్తీనాకు తన సంఘీభావాన్ని తక్షణమే ప్రకటించాలని, ఇజ్రాయిల్‌తో రక్షణ, భద్రతా ఒప్పందాలన్నింటీ నుండి వైదొలగాలని డిమాండ్ చేశారు.

యుద్ధం కాదు... మారణహోమం : సీతారాం ఏచూరి

గాజాలో ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దాడి "యుద్ధం కాదు, మారణహెూమం" అని సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. "యుద్ధం రెండు సైన్యాల మధ్య ఉంటుంది. రెండు వైపులా ఆయుధాలు ఉంటాయి. కానీ ఇక్కడ నిరాయుధ వ్యక్తులపై దాడి జరుగుతుంది. ఇది ఆమోదయోగ్యం కాదు" అని తెలిపారు. తాము విద్యార్థులుగా ఉన్నప్పుడు పాస్‌పోర్టులపై ఇజ్రాయిల్, దక్షిణాఫ్రికా లకు వెళ్లరాదని రాసి ఉండేదని తెలిపారు. "నెతన్యాహుకు మద్దతుగా మోడీ ప్రభుత్వం మోకాలడ్డింది. ప్రపంచం దీన్ని ఖండించాలి. దాడిని ఆపడానికి ఇజ్రాయిల్‌పై ఒత్తిడి తేవాలి" అని అన్నారు. పాలస్తీనా ప్రజలకు అండగా ఉండాలనే దేశ దీర్ఘకాలిక విధానం నుంచి మోడీ ప్రభుత్వం తప్పుకుందని విమర్శించారు. బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం ఇజ్రాయిల్‌కు మద్దతునిస్తోందని ధ్వజమెత్తారు. ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహును యుద్ధ నేరాలకు సంబంధించి అంతర్జాతీయ ట్రిబ్యునల్‌తో విచారించాలని ఆయన డిమాండ్ చేశారు.

మానవ చరిత్రలో అత్యంత దారుణం: బృందాకరత్

ఇజ్రాయిల్‌కు ఆయుధాలను రవాణా చేయడంతో పాటు మానవ చరిత్రలో అత్యంత దారుణమైన మారణకాండలో కేంద్ర ప్రభుత్వం భాగమైందని, దీనిని తక్షణమే ఆపాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్ డిమాండ్ చేశారు. తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించాలని, 1967కి ముందు సరిహద్దులు, తూర్పు జెరూసలేం రాజధానిగా ఉన్న పాలస్తీనా స్వేచ్ఛా రాజ్యాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. రఫాపై జరుగుతున్న ఇజ్రాయిల్ దాడిని ఖండించారు. అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే) ఇచ్చిన ఆదేశాలను, ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని పట్టించుకోకుండా ఈ దాడి జరుగుతోందని విమర్శించారు. ప్రముఖ మేధావి అచిన్ వనాయక్ మాట్లాడుతూ ఇజ్రాయిల్ ఇప్పటికే పాలస్తీనా జనాభాలో 5 శాతం మందిని చంపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలస్తీనా సంఘీభావ కమిటీ నేత ఆర్. అరుణ్ కుమార్, ఢిల్లీ డిప్యూటీ మేయర్ అలై ముహ్మద్ ఇక్బాల్, సిఐటియు ఢిల్లీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనురాగ్ సక్సేనా, సుప్రీం కోర్టు న్యాయవాది కెఆర్ సుభాష్ చంద్రన్ తదితరులు మాట్లాడారు. నిరసనలో సీఐటీయూ, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఏఐడీఎస్‌వో, కెవైఎస్, ఏఐఎస్ఏ, సీపీఐ(ఎంఎల్-న్యూడెమోక్రసీ), దాహ, ప్రగతిశీల మహిళా సంఘం, కలెక్టివ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇండియాదే గెలుపు

(మొదటి పేజీ తరువాయి)

అభిమతమన్నారు. కాళేశ్వరం వద్ద అత్యంత ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. కాళేశ్వరం, మేడిగడ్డ అంశంపై ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టు ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ విషయమై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విచారణాధికారిలా మాట్లాడు తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో టీ శాట్ ద్వారా నిపుణులతో విద్యా బోధన చేస్తామన్నారు. అందుకు తగిన ఏర్పాట్లు చేయాలంటూ ఆ సంస్థ సీఈవోను ఆదేశించారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కోతలు ఉన్నాయని మాట్లాడిన వారికి కరెంట్ షాక్ ఇవ్వాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరువు, ఎండలతో కరెంట్ వినియోగం పెరిగిందన్నారు. దీంతో ట్రాన్స్‌ఫారమ్‌లపై లోడ్ ఎక్కువగా ఉంటోందన్నారు. కరెంట్ కోతలు ఉన్నట్టు నిరూపించాలని బీఆర్ఎస్‌కు సవాల్ విసిరారు. ఈ విషయంలో కేసీఆర్ మైండ్ దొబ్బిందన్నారు. అధికారం కోల్పోవడంతో ఆయన ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదని విమర్శించారు. విద్యుత్ సమస్యలపైన బహిరంగ చర్చకు సిద్ధమేనని కేటీఆర్, హరీశ్‌రావులకు రేవంత్ సవాల్ విసిరారు. రైతులకు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అయితే వారు మరో రకం బ్రాండ్ పత్తి విత్తనాలను అడుగుతున్నారని తెలిపారు. ఎన్నికల కోడ్ తర్వాత విత్తనాలపై సమీక్షించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. రైతు భరోసా విషయమై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అనేక భూముల్లో ప్లాట్లు అయ్యాయనీ, రాళ్లు, రప్పలు ఉన్న భూములకు ఇవ్వకూడదనేది తమ విధానమన్నారు. ఉద్యోగులకు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలనుకుంటే, ముందుగా సీఎం, మంత్రులు, సీఎస్, కార్యదర్శులు, సచివాలయ అధికారులకు బయో మెట్రిక్ అమలు చేస్తామన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సోనియా గాంధీని ఆహ్వానించామని, ఆమె ఆరోగ్యం బాగుంటే వస్తారని తెలిపారు. సచివాలయం లోపలనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఆ విగ్రహ రూపకల్పన బాధ్యతలను ఫైన్ ఆర్ట్ కళాశాల ప్రిన్సిపల్‌ను అప్పగించినట్టు రేవంత్ తెలిపారు. ఇప్పటికే టీఎస్‌ను టీజీగా మార్చుకున్నామని తెలిపారు.

ఈ విషయంలో ఏ రాష్ట్రానికి లేని విధానాన్ని నాటి సీఎం కేసీఆర్ తీసుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆదివారం విడుదల చేస్తామని సీఎం రేవంత్ అన్నారు. జయ జయహే పాట విషయంలో పూర్తి బాధ్యతను రచయిత అందే శ్రీకి అప్పగించామనీ, ఈ విషయంలో ఎలాంటి అనుమానాలున్నా ఆయన్ను సంప్రదించాలని కోరారు. ఆ పాట పాడటంలో వ్యక్తుల ప్రమేయం లేదనీ, సామూహికంగా పాడారని తెలిపారు. ఆ పాటను ఎవరూ పాడారో తెలియకుండా విమర్శలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో తెలంగాణ తల్లి విగ్రహం, చిహ్నాన్ని ఆవిష్కరిస్తామన్నారు. అమరవీరులను గుర్తించేందుకు ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటు చేసి, వారి కుటుంబాలకు న్యాయం చేస్తామన్నారు. రూ.1000 కోట్లతో అమరవీరుల స్థూపం కట్టాలంటూ గతంలోనే తాను డిమాండ్ చేసిన విషయాన్ని రేవంత్ గుర్తు చేశారు. సమ్మక్క, సారలమ్మ, జంపన్నలను చంపిన రాజులుగానే తాను కాకతీయులను చూస్తానని ఈ సందర్భంగా రేవంత్ చెప్పారు. భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలకు కేసీఆర్ రావాల్సి ఉందన్నారు. ఆయనకు రాష్ట్ర అవతరణ దినోత్సవంపై గౌరవం లేదని విమర్శించారు. దేశ స్వాతంత్ర్యాన్ని పాకిస్తాన్ ఒక రోజు ముందుగా వేడుకలు చేసినట్టుగానే... కేసీఆర్ కూడా ఒక రోజు రాష్ట్ర అవతరణ వేడుకలను నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. అఖిలపక్ష సమావేశానికి ఆహ్వానిస్తామంటే రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారని విమర్శించారు.

వేడుకలకు అందరినీ ఆహ్వానించామని తెలిపారు. అమరుల త్యాగాలు, అమరుల స్థూపం అంటే బీఆర్ఎస్‌కు లెక్కలేదా? అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర చిహ్నంపై బీఆర్ఎస్ తన అభిప్రాయాన్ని సబ్ కమిటీకి తెలపకుండా రోడ్లపైకి వచ్చి ఆందోళన చేయడాన్ని బట్టి ఆపార్టీ నేతలు వైఖరేంటో అర్థమైందన్నారు. ఇంకా వారిని అడిగేదేమున్నదని అన్నారు. రాష్ట్రంలో విద్య క్రీడలను ప్రోత్సహించాలని భావిస్తున్నామని తెలిపారు. బీసీల కులగణ చేపట్టేందుకు వీలుగా ఆదేశాలు జారీ చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫుట్ బాల్ గ్రౌండ్‌లను ఏర్పాటు చేస్తామనీ, వారంలో ఒకరోజు ఒక ప్రభుత్వ కళాశాల విద్యార్థులతో ఫుట్ బాల్ ఆడుతారని తెలిపారు.

SPACENET ENTERPRISES INDIA LIMITED

[CIN: L72200TG2010PLC068624]

Regd. Office: Plot No.114, Survey No.66/2, Street No.03, Raidurgam, Prasanth Hills, Gachibowli, Nav Khalsa, Serilingampally, Ranga Reddy, Hyderabad-500008, Telangana, India.
Tel: 040 29345781, E-mail: cs@spacenetent.com, Website: http://spacenetent.com/

పోస్టల్ బ్యాలెట్ ప్రకటన

ప్రియమైన సభ్యులకు,

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108, సెక్షన్ 110 మరియు ఇతర వర్తింపదగిన సెక్షన్స్ ("ది యాక్ట్") దీనితో పాటుగా చదవదగిన కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014తో చదవదగిన రూల్స్ 20 మరియు 22 మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ("సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్") ప్రకారం మరియు చట్టబద్ధమైన సవరణ(లు) లేదా రీ-ఎనాక్ట్‌మెంట్/ట్స్ మరియు సెక్రెటేరియల్ స్టాండర్డ్-2 ("ఎస్ఎస్-2") మరియు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రెటరీస్ ఆఫ్ ఇండియా వారి ద్వారా జారీ చేసిన సెక్రెటేరియల్ స్టాండర్డ్ ఆన్ జనరల్ మీటింగ్స్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేయబడిన సర్క్యులర్స్ ("ఎంసిఏ సర్క్యులర్స్") జనరల్ సర్క్యులర్ నెం.14/2020, తేది:8 ఏప్రిల్,2020, 17/2020, తేది:13 ఏప్రిల్,2020 మరియు దీని తదనంతరం సర్క్యులర్స్, దీనితో పాటుగా చదవదగిన సర్క్యులర్ నెం.11/2022, తేది:28,డిసెంబర్,2022 మరియు 09/2023, తేది:25 సెప్టెంబర్,2023 ('ఎంసిఏ సర్క్యులర్స్') ప్రకారం వాణిజ్య నిర్వహణలో నిర్వహణలో భాగంగా స్పేస్‌నెట్ ఎంటర్‌ప్రైజెస్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ ("ద కంపెనీ") యొక్క సభ్యుల పోస్టల్ బ్యాలెట్ విధానం ద్వారా ఎలక్ట్రానిక్ మాధ్యమం (రిమోట్ ఇ-ఓటింగ్) ద్వారా ఓటింగ్ నిర్వహించబడును

ఎంసిఏ సర్క్యులర్స్‌ను అనుసరించి, 24 మే, 2024 (కటాఫ్ తేది) నాటికి కంపెనీ & డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో రిజిష్టర్డు చేసిన మెయిల్ అడ్రస్‌లుగల అట్టి సభ్యులకు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా శుక్రవారం, 31 మే, 2024న ఎక్స్‌ప్లేనెటరీ స్టేట్‌మెంట్‌తోపాటుగా పోస్టల్ నోటీసు డిస్పాచ్‌ను కంపెనీ పూర్తిచేసింది. పోస్టల్ బ్యాలెట్ నోటీసును దిగువ పేర్కొన్న వెబ్‌సైట్ లింక్ వద్ద పొందవచ్చును.

https://www.spacenet.com/notice/Spacenet%20_Postal%20Ballot-31st%20 May-2024.pdf

సభ్యులంతా గమనించాల్సింది ఏమనగా, ఈ నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ https://www.spacenet.com లో మరియు కంపెనీ యొక్క ఈక్విటీ వాటాలు జాబితాచేయబడిన స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ వద్ద అనగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ www.nseindia.comలో మరియు సిడిఎస్ఎల్ యొక్క వెబ్‌సైట్ www.evotingindia.com లో అందుబాటులో ఉండును.

కంపెనీలో ఈక్విటీ వాటాలను కలిగివున్న సభ్యులంతా కటాఫ్ తేదీ అనగా 24 మే, 2024 ("అర్హులైన సభ్యులు") నాటికి మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా మాత్రమే పోస్టల్ బ్యాలెట్ విధానం ద్వారా తీర్మానాలకు అనుగుణంగా ఓటింగ్ నమోదు చేయాల్సి ఉంటుంది. కటాఫ్ తేదీ తరువాత సభ్యుడిగా మారినా ఎవరైనా వ్యక్తి ఈ నోటీసును సమాచార నిమిత్తం మాత్రమే భావించాల్సిందిగా కోరడమైనది.

కంపెనీ దీని సభ్యులకు రిమోట్ ఇఓటింగ్ వసతిని కల్పించుటకు సిడిఎస్ఎల్ సేవలను నియమించింది. ఎంసిఏ సర్క్యులర్స్‌కు అనుగుణంగా, కంపెనీ వారు వారి యొక్క ఇ-మెయిల్ అడ్రస్‌లను రిజిస్టర్ చేసుకునే నిమిత్తం అవసరమైన ఏర్పాట్లను చేయడమైనది. ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ అడ్రస్లను రిజిస్టర్ చేసుకోలేకపోయారో వారంతా పోస్టల్ బ్యాలెట్‌లోని నిబంధనలను పాటించాల్సిందిగా కోరడమైనది.

దిగువ పేర్కొన్న కాలవ్యవధిలో ఇ-ఓటింగ్ వసతి అందుబాటులో ఉంటుంది.

ఇ-ఓటింగ్ వ్యవధి ప్రారంభం తేది	3 జూన్, 2024, ఉ.గం.9-00 (ఐఎస్‌టి)
ఇ-ఓటింగ్ వ్యవధి ముగింపు తేది	02 జూలై, 2024, సా.గం.5-00 (ఐఎస్‌టి)
ఓటు అర్హత కొరకు కటాఫ్ తేదీ	24 మే, 2024

బోర్డు ఆఫ్ డైరెక్టర్లు శ్రీ బలరామకృష్ణ దేసినా (ఎఫ్‌సిఎస్ 8168) సిపి 22414), ప్రొప్రైటర్ ఆఫ్ బలరామకృష్ణ & అసోసియేట్స్, కంపెనీ సెక్రెటరీ ఇన్ ప్రాక్టీస్, హైదరాబాద్ వారిని పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని పారదర్శకంగా నిర్వహించడంతో పాటుగా స్క్రూటినీ చేసేందుకు నియమించడం జరిగింది.

స్క్రూటినైజర్ వారు సదరు రిపోర్టును చైర్మన్/ కంపెనీ యొక్క డైరెక్టర్ లేదా కంపెనీ సెక్రెటరీ వారిని లేదా అధీకృత వ్యక్తిని, రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓట్లను నిర్వహణ నిమిత్తం స్క్రూటినీ చేయడం నిమిత్తం ఏర్పాటు చేయడం జరిగింది. పోస్టల్ బ్యాలెట్ యొక్క ఫలితాలు రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ముగిసిన రెండు (02) పని రోజులలోపు ప్రకటించబడును. సంబంధిత ఫలితాలు, స్క్రూటినైజర్ రిపోర్టుతో పాటుగా కంపెనీ యొక్క వెబ్‌సైట్ https://www.spacenet.com వద్ద మరియు సిడిఎస్ఎల్ యొక్క వెబ్‌సైట్ www.evotingindia.com లో ప్లేస్ చేయబడును మరియు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ ఆఫీసులో ప్రదర్శించబడును. వాటిని కంపెనీ యొక్క వాటాలు లిస్ట్‌చేయబడిన స్టాక్ ఎక్స్ఛేంజీలతో ఏకకాలంలో ఫార్వార్డ్ కుడా చేయబడును, అవి వారి వెబ్‌సైట్‌లో ప్లేస్ చేయబడును. ఒకవేళ తీర్మానాలకు ఆమోదం లభించినట్లయితే, రిమోట్ ఇ-ఓటింగ్ యొక్క నిర్దేశిత చివరి తేదీన అనగా 02 జూలై, 2024 తేదీన ఆమోదం పొందినట్లుగా భావించబడును.

ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్ వసతికి సంబంధించి అన్ని సాధకబాధకలను శ్రీ రాకేష్ దల్వీ, సీనియర్ మేనేజర్, సిడిఎస్ఎల్, సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్, ఎ వింగ్, 25వ అంతస్తు, మారథాన్ ఫ్యూచరెక్స్, మఫత్లాల్ మిల్ కాంపౌండ్స్, ఎన్ఎం జోషి మార్గ్, లోయర్ పారెల్ (ఈస్ట్), ముంబయి-400013 కు తెలియజేయండి లేదా helpdesk.evoting@cdslindia.com ఇ-మెయిల్ వద్ద చేయండి లేదా టోల్ ఫ్రీ నెం.1800 22 55 33 పై సంప్రదించండి.

పైన పేర్కొన్న విషయానికి సంబంధించి ఏమైనా ఇతర సహాయం లేదా సందేహాలున్నట్లయితే, సభ్యులు దయచేసి cs@spacenetent.com మెయిల్ ద్వారా సంప్రదించవచ్చును.

For Spacenet Enterprises India Limited
సం/-
ఎం.చౌద రెడ్డి
కంపెనీ సెక్రటరీ

తేది: 01-06-2024
ప్రదేశం: హైదరాబాద్

అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

ఆదివారం 02-06-2024 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 153 Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar 18 పేజీలు + వెబ్‌లో (సోపతి) వెల : 8.00

ఇండియాదే గెలుపు



తెలంగాణకు నాలుగు కేంద్ర మంత్రి పదవులు

- రాష్ట్రంలో 12 సీట్లు గెలుస్తాం
- పవర్ హాలిడే అన్నోడికి కరెంట్ షాకివ్వాలి
- కేసీఆర్ ఉద్యమకారుడు కాదు...వ్యాపారస్తుడు
- విత్తనాలు వేరే బ్రాండ్ అడుగుతున్నారు
- 'ఉమ్మడి' గడువు ముగిసింది.. ఇక చర్చే లేదు
- సెక్రటేరియట్‌లో 'తెలంగాణ తల్లి విగ్రహం'
- జూన్ 27 తర్వాతే కొత్త పీసీసీ ప్రక్రియ
- 'దశాబ్ది' నిర్వహణ జీవితంలో మర్చిపోలేను : ఇష్టాగోష్టిలో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎగ్జిట్ పోల్స్ ఎలా ఉన్నప్పటికీ కేంద్రంలో 'ఇండియా బ్లాక్' ప్రభుత్వమే ఏర్పడుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి నాలుగు కేంద్రమంత్రి పదవులను అడుగుతామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ 9 నుంచి 13 ఎంపీ సీట్లు గెలుస్తామని అన్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కూడా హస్తం పార్టీ హవా కొనసాగనుందని తెలిపారు. అనుకున్న ఫలితాలు రాకపోతే ఇక నుంచి మరో రెండు గంటలు (20 గంటలు) ఎక్కువ పని చేస్తానని వ్యాఖ్యానించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సోనియాగాంధీ వస్తారనీ ఆశిస్తున్నట్టు తెలిపారు. డాక్టర్ల సలహామేరకు ఆమె నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. పదేండ్ల తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల సమయంలో తాను సీఎంగా ఉండటం, ఘనంగా ఉత్సవాలు నిర్వహించడమనేది తన జీవితంలో మరిచిపోలేని జ్ఞాపకమన్నారు. శనివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో సీఎం రేవంత్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తెలంగాణ సెంటిమెంట్‌ను కేసీఆర్ వ్యాపారంగా వాడుకున్నారని విమర్శించారు. రైతు భరోసాను ఎవరికి ఇవ్వాలి, ఎవరికి ఇవ్వకూడదనే అంశంపై శాసనసభలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. పేదలకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలన్నదే తమ ...2లో



ఆవిర్భావ వేడుకలకు సోనియా దూరం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు కాంగ్రెస్ మాజీ చీఫ్, ఆ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ హాజరు కావటంలేదు. అనారోగ్య కారణాలతో ఆమె తన టూర్‌ను రద్దు చేసుకున్నారు. ఈ వేడుకలకు ప్రత్యేక అతిథిగా ...17లో

వేడుకల్లో పాల్గొనలేను..



కాంగ్రెస్ పోకడలకు నిరసనగానే ఈ నిర్ణయం

సీఎం రేవంత్‌కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సుదీర్ఘ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకల్లో పాల్గొనటం లేదని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పోకడలకు నిరసనగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన శనివారం సుదీర్ఘ లేఖ రాశారు. తెలంగాణ అస్తిత్వాన్ని అధికార పార్టీ అవమానిస్తోందని కేసీఆర్ ఆ లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ అనేది కాంగ్రెస్ భిక్ష కాదనీ, అది ప్రజల సుదీర్ఘ పోరాట ఫలితమని వివరించారు. ఈ విషయంలో కాంగ్రెస్ భావ దారిద్రాన్ని నిరసిస్తున్నామంటూ ఎద్దేవా చేశారు. ఇకనైనా ఆ పార్టీ తన వైఖరిని మార్చుకుని, ప్రజా సంక్షేమానికి పాటుపడాలని కోరారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో 369 మందిని కాల్చి చంపిన ...17లో

ఎగ్జిట్‌పోల్స్ ఎన్డీఏ వైపే

350 సీట్లకు పైగానే అంటున్న అంచనాలు

ఇండియా బ్లాక్‌కు దాదాపు 150 స్థానాలు

- ఇతరులకు 50లోపే
- ఎగ్జిట్-పోల్స్ ఫలితాల విడుదల
- ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించట్లేదు:విమర్శకులు

దాదాపు రెండు నెలల పాటు హెూరాహెూరీగా సాగిన ఎన్నికల సంగ్రామం తుది దశ పోలింగ్‌తో శనివారం ముగిసింది. మొత్తం 543 లోక్‌సభ స్థానాలకు గానూ ఏడు దశల్లో జరిగిన ఎన్నికలతో భారత్ ఒక మహా ఘట్టాన్ని పూర్తి చేసుకున్నది. దీంతో ఎన్నికలు ముగిసే వరకు ఎగ్జిట్ పోల్స్ ఫలితాల విడుదలపై ఉన్న ఎన్నికల సంఘం(ఈసీ) నిషేధం శనివారం సాయంత్రం నాటికి తొలగిపోయింది. అప్పటి వరకు ప్రజలంతా ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్న ఈ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు సాయంత్రం 6.30 గంటల తర్వాత విడుదలయ్యాయి. పలు జాతీయ, ప్రాంతీయ వార్తా ఛానెళ్లు, సర్వే సంస్థలు తాము నిర్వహించిన సర్వే ఆధారంగా పలు పార్టీలు, కూటములకు వచ్చిన సీట్లను, ఓటింగ్ శాతాన్ని రాష్ట్రాలవారీగా విడుదల చేశాయి.



న్యూఢిల్లీ : ఎగ్జిట్ పోల్స్ ఫలితాల్లో ఎన్డీయేదే పైచేయిగా కనిపించింది. ఆ కూటమి 350కి పైగా లోక్‌సభ స్థానాలను గెలవచ్చని ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు అంచనా వేశాయి. ఇండియా బ్లాక్ ఈ సర్వే ఫలితాల్లో దాదాపు 150 స్థానాలను మాత్రమే కైవసం చేసుకోనున్నట్టు తెలింది. ఇతరులు దాదాపు 50 లోపు లోక్‌సభ సీట్లు గెలవచ్చని అంచనా. ఇక ఈ ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఒక సంస్థ నుంచి మరొక సంస్థకు భిన్నంగా ఉన్నాయి. ఉదాహరణకు.. ఒక సర్వే సంస్థ ఆంధ్రప్రదేశ్‌లోని అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీనే తిరిగి అధికారం చేపడుతుందని చెప్పగా, మరో సంస్థ మాత్రం ఇందుకు పూర్తి విరుద్ధంగా ఫలితాలను అంచనా వేసింది. ఇక్కడ టీడీపీ-జనసేన-బీజేపీల కూటమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని చెప్పటం గమనార్హం. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలవారీగా విడుదల చేసిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాల్లోనూ ఇదే తీరు కనిపించింది.

దేశవ్యాప్తంగా ఇలా..ఇక దేశవ్యాప్తంగా పలు సంస్థలు విడుదల చేసిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు ఇలా ఉన్నాయి. ఎన్డీటీవీ 'పోల్ ఆఫ్ పోల్స్' ఎన్డీయే 365 స్థానాలను గెలుస్తుందని అంచనా వేసింది. అలాగే, ఇండియా బ్లాక్ 142 స్థానాలు, ఇతరులు 36 స్థానాల్లో విజయం సాధిస్తారని ...17లో

'ఇండియా' నే
గెలుస్తుంది
ఫోరానికి 295కి పైగా సీట్లు
ఓట్ల లెక్కింపు ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలి : ఖర్గే
6లో..

నువ్వా.. నేనా!

రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పోటాపోటీ

- ఎగ్జిట్ పోల్స్‌లో దూసుకుపోతున్న ఇరు పార్టీలు
- బీఆర్ఎస్ ఖాతా తెరవడమే కష్టమంటున్న అంచనాలు
- హైదరాబాద్ పీఠం మరోసారి ఎంఐఎంకే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీల మధ్య ప్రధాన పోటీ ఉన్నట్టు సర్వేలు చెబుతున్నాయి. కాంగ్రెస్ 6 నుంచి 9 స్థానాల్లో గెలుస్తుందని మెజార్టీ సర్వేలు అంచనా వేస్తున్నాయి. బీజేపీ సైతం కాంగ్రెస్‌కు దీటుగా 6 నుంచి 12 స్థానాల్లో విజయం సాధిస్తుందని చెబుతున్నాయి. అందరూ అనుకున్నట్టే బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో ఖాతా తెరవడమే కష్టమనే అంచనాకు అన్ని సర్వే సంస్థలూ వచ్చాయి. అంచనాలకు అందని రీతిలో ఈ సారి బీజేపీకి అత్యధిక స్థానాలు వస్తాయని జన్‌కీ బాత్ చెబుతుండగా, ఇరు పార్టీల మధ్య నువ్వా నేనా అన్నట్టు పోటీ ...17లో


లోక్‌సభ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్

సంస్థ	ఎన్డీయే	ఇండియా	ఇతరులు
ఇండియా న్యూస్-డి-డైనమిక్స్	371	125	47
జన్ కీ బాత్	362-392	141-161	10-20
న్యూస్ నేషన్	342-378	153-169	21-23
రిపబ్లిక్ భారత్ మ్యాట్రిజ్	353-368	118-133	43-48
రిపబ్లిక్ టీవీ-పీ మార్క్	359	154	30
దైనిక్ భాస్కర్	281-250	145-201	33-49
ఇండియా టీవీ-సీఎన్ఎక్స్	371-401	109-139	28-38

తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్

సర్వేసంస్థ పేరు	కాంగ్రెస్	బీఆర్ఎస్	బీజేపీ	ఎంఐఎం
ఇండియాటీవీ-సీఎన్ఎక్స్	7-8	0	8-9	1
పీపుల్స్‌పల్స్	6-8	0-1	8-10	1
ఏబీపీ - సీఓటర్	7-9	0	7-9	1
జన్‌కీ బాత్	4-7	0-1	9-12	1
ఆరా	7-8	0-1	8-9	1







అజ్ఞాన ముద్ర!

సంపాదకీయం

తెలియకపోవటం తప్పుకాదు. అందరికీ అన్ని తెలియాలనీ లేదు. తెలుసుకోవాలన్న జిజ్ఞాస లేకపోవటం పెద్ద సమస్య. ఇక అసలు భయంకరమైన సమస్యేమిటంటే తనకు తెలిసిందే జ్ఞానమను కోవటం.ఇక సహించరాని దేమిటంటే కావాలని అజ్ఞానాన్ని జ్ఞానంగా చలామణి చేయించాలని చూడటం! పిల్లలు, చదువులేని వాళ్ల ఏదో మాట్లాడారంటే నవ్వి ఊరుకుంటాం. అలా వొదిలేయటానికి వీలులేని మనిషాయే. ఒకపెద్ద దేశానికి ప్రధానిగా ఉన్నవ్యక్తి, ఇంత అజ్ఞానంగా మాట్లాడటం చూస్తే పదవి స్థాయి దిగజారిపోతున్నది. ప్రపంచం ముందు పరువు పోతున్నది. మన మోడీగారి తీరు ఇందుకు నిదర్శనంగా నిలిచింది. ఈ మధ్య ఒక మీడియా ప్రతినిధులకు ఇంటర్వ్యూ ఇస్తూ- అటెన్ బరో నిర్మించిన 'గాంధీ' చిత్రం 1982లో విడుదలయ్యేంత వరకు ప్రపంచానికి మహాత్మా గాంధీ గురించి తెలియనే తెలియదని తన విశేష అజ్ఞానాన్ని వెల్లడించారు. ఇది ప్రపంచ ప్రజలకు, మేధావులకు రాజకీయ వర్గాలకు నవ్వు తెప్పిస్తున్నది. ఒకింత ఆగ్రహము కలిగిస్తున్నది.

ఇంకా ఆ అజ్ఞానం ఎలా విస్తరించిందో చూడండి. అంతగొప్ప వ్యక్తిని, మహాత్ముని ప్రపంచానికి పరిచయం చేయడంలో మనం విఫలమయ్యామని, దీనికి కారణాలేమిటనీ కూడా బాధపడ్డారు. ప్రపంచంలోని ఉద్యమకారులు మార్టిన్ లూథర్‌కింగ్ జూనియర్, దక్షిణాఫ్రికా నేత నెల్సన్ మండేలా మొదలైన వారు ప్రపం చానికి బాగా తెలుసు. కానీ గాంధీని గురించి ప్రపంచానికి సినిమా వచ్చేవరకు తెలవకపోవటం అనే వ్యాఖ్యానం, మహాత్ముని గొప్పతనాన్ని తగ్గించే ప్రయత్నమా? తగ్గినందుకు బాధనా? బహుశా పరోక్షంగా గాంధీ ఈ ప్రపంచానికి ఇచ్చిన ప్రేరణను తక్కువ చేయటం ఆయన అంతర్గత ఉద్దేశ్యంగా కనపడుతున్నది. ఈయనలాగా తనను తాను ప్రచారం చేసుకోవటం, ఫొటోషూట్ లతో ఎక్స్‌పోజ్ చేసుకోవటం గాంధీకి చేతకాని విషయం.అవసరంలేనిది కూడా.

అటెన్ బరో గాంధీ సినిమా తీసేదానికంటే ఇరవై ఏండ్ల ముందే గాంధీని గురించి పరిశోధన చేశారు. దర్శకులు నెహ్రూను సంప్రదించారు. ఆయన అనేక సూచనలు చేశారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నపుడే సినిమా నిర్మాణం జరిగింది. ఇక అసలు విషయమేమంటే, మార్టిన్ లూథర్ కింగ్ జూని యర్‌కు ప్రేరణ నిచ్చింది మన మహాత్ముడే. అందుకు గుర్తుగా మార్టిన్ గృహావరణలో గాంధీ నిలువెత్తు విగ్రహం మనకు దర్శనమిస్తుంది. నెల్సన్ మండేలాకూ స్ఫూర్తి మహాత్మాగాంధీనే. 27 సంవత్సరాలు జైలు జీవితం అనుభవించి విడుదలైన నెల్సన్ మండేలా మొదట చెప్పిన మాట, తనకు గాంధీ ప్రేరణ అని. అందుకే ఆయన్ను దక్షిణాఫ్రికా గాంధీ అని పిలుస్తారు. అంతేకాదు ఐన్‌స్టీన్ లాంటి గొప్ప శాస్త్రకారునికి కూడా గాంధీ ప్రేరకుడు. ప్రపంచానికి గాంధీ తెలవడానికి సినిమాలు ఏవీ అవసరం లేదు. ప్రపంచంలో అనేక మందిని, నాయకులను, దేశాలను ప్రభావితం చేసినవాడు గాంధీ. సీపీఐ(ఎం) కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నట్లు మోడీ పుట్టకముందే మహాత్మాగాంధీ పేరు ఐదుసార్లు నోబుల్ శాంతి బహుమతికోసం పరిశీలింపబడింది. కానీ ఆనాడు దేశం బ్రిటీష్ వలస దేశం కావటం వలన దక్కలేదు. అది తీసుకోవటానికి ఆయన విముఖత కూడా చూపాడు.ఆయన తరతరాలుగా శాంతి, అహింసకు రాయబారిగా ప్రపంచ వ్యాప్తంగా కీర్తించబడ్డారు అన్న ఆయన వ్యాఖ్యలు అక్షర సత్యాలు.

ఇట్లాంటి ప్రపంచాన్ని ప్రభావితం చేసిన మహాత్మున్ని అవమానపరచడం, తక్కువచేసి మాట్లాడటం ప్రధానికి తగదని అనేకమంది నాయకులు మేధావులు తప్పుపడుతున్నారు. ఒక సినిమా దర్శకుడు లూయిస్ కుమార్ బర్మాన్ అయితే, జాతిపితను అవమానపరిచాడని గౌహతి పోలీస్‌స్టేషన్ లో కేసు పెట్టారు. అనేక మంది విద్యావేత్తలూ ఈ రకమైన వ్యాఖ్యలకు ఖండిస్తున్నారు. గాంధీని ప్రపం చానికి ఎరుకపరచడంలో విఫలమయ్యామని, ఈ విఫలత ఎవరిదని పరోక్షంగా కాంగ్రెసును తప్పు పడుతున్న మోడీ, తన హయాంలోనే భావితరాలు చదువుకునే పాఠ్యాంశాలనుండి గాంధీకి సంబంధించిన కొన్నిభాగాలు తొలగించిన విషయాన్ని ఎవరు ఈయనకు గుర్తుచేయలి. ఇంతకన్నా ప్రహసనం మరోటుంటుందా? గాడ్సేను గురించిన మాత్రమే అవగాహన ఉన్నవారికి గాంధీని గురించి ఎలా తెలుస్తుందని అనుకోకతప్పదు.

ఎన్నికల ఘట్టాలు ముగుస్తున్న కొద్దీ ప్రధాని ఇలాంటి హాస్యాస్పద, వివాదాస్పద వ్యాఖ్యలే చేస్తున్నారు. అంతకు ముందయితే, తాను అమ్మకు పుట్టాననుకున్నది వాస్తవం కాదని, భగవంతుడే నన్ను ఈ అవతారంలో పంపిం చాడని, నేను భగవంతుని స్వరూపంగా వచ్చాననీ ప్రకటించాడు. ఎన్నికలు పూర్తవ్వగానే కన్యాకుమారిలో వివేకానంద శిల స్మారకం వద్ద ధ్యానముద్రలోకి వెళ్లాడు.ప్రధానిగా దేశ పాలనను వదిలేసి ఇదేమి చిత్ర విచిత్ర ప్రవర్తనలు. ధ్యానం చేయదలుచుకుంటే పూర్తిగా సన్యాసిగా వెళ్లి పోవచ్చు.అప్పుడు ప్రధాని పదవిని వదిలేయాలి. అటు జ్ఞానమూలేదు, ఇటు ధ్యానమూ రాదు. ఉన్నదొకటే అజ్ఞాన ముద్ర!

విభజన హామీలపై కదులుతారా?

సంక్షేమ పథకాల అమలులో ఆనాటికి బీఆర్ఎస్ ముందున్నది. అయినా... ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించారు. అహంభావ ధోరణులను జనం ఒప్పుకోలేదు. ఉద్యమ నాయకత్వం నుంచి నిరంకుశ ధోరణులు ఊహించు కోలేకపోయారు. ప్రజాస్వామ్యం కోసం, పోరాడే హక్కుల కోసం పరితపించారు. వీటి ఫలితమే బీఆర్ఎస్ ఓటమి కదా! తెలంగాణ వస్తే అన్నీ పరిష్కారమవు తాయన్న కేసీఆర్ మాటలు నమ్మిన ప్రజలు, తమ సమ స్యలకు దీర్ఘకాలిక పరిష్కారాలు కోరుకున్న సమయమిది. ఇంకా కొత్త రాష్ట్రం అనే అవకాశం లేదు. పైగా ధనిక రాష్ట్రమని పదేపదే చెప్పారు. ఇప్పటికీ, బీఆర్ఎస్ పాలనలో ఏమీ చేయలేదని ఏకపక్షంగా ఆరోపించ లేము. చేసిం దేమిటో, చేయవల్సిందేమిటో బేరీజు వేయాలి. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ చర్చ జరగాలి.ఇదే కీలకం.

గత ఎన్నికల సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామంటే నమ్మి జనం బీజేపీకి ఓటేశారు. అది నేటికీ వాగ్దానంగానే మిగిలింది. ఆదిలాబాద్ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను పునరుద్ధరిస్తామన్నారు. ఐదేండ్ల తర్వాత సాక్షాత్తూ మోడీ అక్కడ బహిరంగసభలో మాట్లాడి ఆ ఊసే ఎత్తలేదు. విమానాశ్రయ నిర్మాణం వాగ్దానం కూడా అటకెక్కింది. హైదరాబాద్ ఎంఎంటీఎస్‌ను విస్తరించకపోగా ఉన్నదాన్నే రద్దుచేసే ప్రయత్నంలో ఉన్నారు. తెలంగాణకు సాగునీటి సమస్య సవాలులాంటిది. అయినా ఒక్కప్రాజెక్టుకైనా జాతీయ హోదా ఇవ్వకుండా, ఆ విధానమే రద్దు చేసేశామని తప్పించుకున్నది కేంద్రం. వీటన్నింటికి తోడు చట్టబద్ధంగా కేంద్రం నుంచి రావల్సిన నిధులు కూడా బిగబట్టి వేధించింది. జీఎస్టీ పేరుతో వనరులు తన చేతిలో పెట్టుకున్న కేంద్రం, రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేసింది. నదీజలాల పంపిణీని పరిష్కరించలేదు.


ఎస్‌. వీరయ్య


రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగానే తీసుకున్నది. కానీ అత్యంత కీలక విషయం మాత్రం మరు గున పడుతున్నది. రాష్ట్ర విభజన జరిగి పదేండ్ల యినా విభజన సమస్యలు కొలిక్కి రాలేదు. ఎందుకు ఈ సమస్యలు పరిష్కారం కాలేదో బహిరంగ చర్చ జరగటం అవసరం.

బీఆర్ఎస్ నాయకులు అక్కడక్కడ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. గత పదేండ్లుగా రాష్ట్ర ఆవిర్భావ ఉత్స వాల గురించి కాంగ్రెసు పట్టించు కోలేదని విమర్శిస్తున్నారు. ఇప్పుడు సోనియా గాంధీని ఆహ్వానించటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో ఉద్యమ కాలంలో పనిచేసిన అనేకమంది కవులను, గాయకులను, రచయితలను రాజకీయ ప్రయోజనాల కోసం కూడా వాడుకున్నారు. మరోవైపు, ఈ కాలమంతా కేసీఆర్ ప్రభుత్వం విస్మరించిన విషయాలు కాంగ్రెస్ పార్టీ లేవ నెత్తుతున్నది. 'జయజయహే తెలంగాణ' గీత రచయిత అందెశ్రీ గానీ, విద్యావంతుల వేదిక నాయకులుగా ప్రముఖ పాత్ర పోషించిన ప్రొ॥ కోదండరామ్ గానీ, ఉద్యమ సూత్రధారి జయశంకర్, ఇంకా అనేకమందిని పూర్తిగా విస్మరించి పక్కన బెట్టారని నిలదీస్తున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడ గానే తెలంగాణ స్టేట్ టీఎస్‌ను టీజీగా మార్చారు. తెలంగాణ తల్లి రూపంలో సవరణలు ప్రతిపాదించారు. జిల్లాలు, మండలాల విభజన పున:పరిశీలన చేయాలని నిర్ణయించారు.

'కేసీఆర్' తెలంగాణా ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలన్న తపనతోనే ఎక్కువగా పనిచేశారు. ప్రజల జీవితాల్లో మార్పు సాధించటం ద్వారా ఇది జరిగితే ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ భవనాలు, స్మారకాలు నిర్మించటం, లోతైన పరిశీలన, శాస్త్రీయ అధ్యయనాలు చేయకుండానే దీర్ఘకాలిక ప్రాజెక్టులు ఎన్నికలలోపు పూర్తిచేయాలని అతిగా ఆరాటపడటం, వాటి ఫలితాలు చూస్తున్నాం. కొత్త సచివాలయం కచ్చితంగా గొప్ప నిర్మాణం. కానీ పాత భవనాలు ధ్వంసం చేసి, ఇన్ని నిధులు వెచ్చించి నిర్మించటం నేటి రాష్ట్ర ప్రాధాన్యత కాదన్న విషయం అందరికీ తెలిసిందే. స్టెయిన్‌లెస్ స్టీల్‌తో నిర్మించిన 'అమర జ్యోతి', సంజీవయ్య పార్కులో ఏర్పాటు చేసిన భారీ జాతీయజెండా, 25 అడుగుల ఎత్తయిన అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, యాదాద్రి దేవస్థానం అభివృద్ధి తదితర అనేక విషయాలలో తనకు దీర్ఘకాలిక గుర్తింపు కోసం తాపత్రయమే ప్రధానంగా కనిపిస్తుంది. తెలంగాణ సంస్కృతిలో భాగమైన 'బతుకమ్మ' హడావుడి రాష్ట్రం ఆవిర్భవించిన తొలినాళ్లలో ఉన్నతీరు తర్వాత కొనసాగలేదు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు 'ఐలమ్మ' పేరును కూడా వాడుకుని వదిలేశారు. ఆ స్ఫూర్తికి భిన్నమైన విధానాలు అమలు చేశారు. ఎన్నికల సందర్భంగా మళ్లీ సెంటిమెంటును ముందుకు తెచ్చేం దుకు ప్రయత్నించినా ఫలించలేదు. ఇందుకు కారణం ఏమిటో గులాబీ నేతలు ఆలోచించుకోవాలి. విభజనా నంతరం పదేండ్ల తర్వాత ప్రజలు ఆశిస్తున్నదేమిటో పరిశీలించుకోవాలి. ఈ విషయం రాష్ట్రంలో నేటి పాలక పార్టీ కూడా ఆలోచించాలి.

సంక్షేమ పథకాల అమలులో ఆనాటికి బీఆర్ఎస్ ముందున్నది. అయినా... ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించారు. అహంభావ ధోరణులను జనం ఒప్పుకోలేదు. ఉద్యమ నాయకత్వం నుంచి నిరంకుశ ధోరణులు ఊహించు కోలేకపోయారు. ప్రజాస్వామ్యం కోసం, పోరాడే హక్కుల కోసం పరి తపించారు. వీటి ఫలితమే బీఆర్ఎస్ ఓటమి కదా! తెలంగాణ వస్తే అన్నీ పరిష్కారమవుతాయన్న కేసీఆర్ మాటలు నమ్మిన ప్రజలు, తమ సమ స్యలకు దీర్ఘకాలిక పరిష్కారాలు కోరుకున్న సమయమిది. ఇంకా కొత్త రాష్ట్రం అనే అవకాశం లేదు. పైగా ధనిక రాష్ట్రమని పదేపదే చెప్పారు. ఇప్పటికీ, బీఆర్ఎస్ పాలనలో ఏమీ చేయలేదని ఏకపక్షంగా ఆరోపించ లేము. చేసిం దేమిటో, చేయవల్సిందేమిటో బేరీజు వేయాలి. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ చర్చ జరగాలి.ఇదే కీలకం.

విభజన హామీలు, కేంద్రం నుంచి రావల్సిన నిధులు, ఒక్క సాగునీటి ప్రాజెక్టుకైనా కేంద్రం జాతీయ హోదా ఇవ్వని తీరు, ఇవన్నీ తెలంగాణ ప్రజలు విస్మరించలేరు కదా! ఈ కాలమంతా కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నాయి. ఈ రెండు పార్టీలు ప్రజలకు జవాబు చెప్పాల్సిన బాధ్యత ఉంటుంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అత్యధిక కాలం బీఆర్ఎస్ ప్రభుత్వం, కేంద్రంతో 'సహకార' సిద్ధాంతం చెప్పింది. రాజ్యాంగబద్ధంగానే హక్కుల కోసం, అధికారాల కోసం కేంద్రంతో పోరాడే అవకాశాలను బీఆర్ఎస్ నాయకత్వం చేజార్చుకున్నది. నిజానికి కేంద్రంతో పోరాడినప్పుడే ప్రాంతీయ పార్టీల విలువ పెరిగింది. బీఆర్ఎస్ పాలనలో



కేంద్రంతో సహకారం పేరుతో లాలూచీ కుస్తీ అమలు జరిగింది. బీజేపీ ఎత్తుగడలు తన చాపకిందకు నీళ్లు తెస్తున్నాయని అర్థమైన తర్వాత కొంతకాలం కేంద్రం మీద, మతోన్మాదం మీద తొడగొట్టి సవాళ్లు విసిరారు.కానీ కేంద్రం మీద సమిష్టిగా ఒత్తిడి చేద్దామని కేరళ వామపక్ష ప్రభుత్వం, వామపక్ష పార్టీల ప్రతిపాదనలూ పెడచెవిన పెట్టారు. కనీసం విభజన హామీల అమలు కోసం కూడా రాష్ట్రంలోని ఇతర పక్షాలను కలుపుకుపోయేందుకు సిద్ధపడలేదు.

> కేంద్రంలో 'ఇండియా' కూటమి ప్రభుత్వం ఏర్పడితే విభజన సమస్యలు పరిష్కరించడం సులభమే. మోడీ ప్రభుత్వమే మళ్లీ వస్తే, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం మీద ఒత్తిడి చేయడానికి సిద్ధపడతారా? ఆదిలాబాద్ సభకు ప్రధాని వచ్చిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మర్యాదపూర్వకంగా కలిసినపుడు ప్రధానిని పెద్దన్నగా సంబోధించటం విమర్శలకు గురైంది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సంబంధాలు కూడా ఇప్పుడు చర్చనీయాంశమే. ఏపీలో ఎవరు అధికారంలోకి వచ్చినా స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తామనీ, చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుంటామనీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇది ఆహ్వానించదగిన పరిణామం. అనేక ఇతర సమస్యలు కేంద్రంతో నిమిత్తం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకోగలిగినవి ఉన్నాయి. ఏమైనా, దశాబ్ది ఉత్సవాల సందర్భంగా చర్చకు రావల్సిన ప్రజా సమస్యలు పక్కకు పోతున్నాయి.పారదర్శకంగా, అన్ని విషయాలు చర్చకు పెట్టాలి.

పార్లమెంటు చర్చల సందర్భంగా 'ఈ చిన్నమ్మ'ను కూడా గుర్తు పెట్టు కోవాలని సుష్మాస్వరాజ్ ఆనాడు అన్నారు. కేంద్రంలో రానున్నది తమ ప్రభుత్వమేననీ, తెలంగాణ దశ, దిశ మార్చేదీ తామేననీ అరుణ్‌జైట్లీ బల్లగుద్ది మరీ చెప్పారు. తర్వాత కేంద్ర మంత్రివర్గంలో వీరిద్దరూ ఉన్నారు. అయినా విభజన హామీల ఊసెత్తలేదు. పైగా, ఇప్పుడు మోడీ ప్రభుత్వం, రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సమస్యలను ఆసరా చేసుకుని 'పిల్లీ, పిల్లీ తగాదాను కోతి తీర్చినట్టు' రాజకీయ స్వార్థంతో వేలుపెడుతున్నది.

బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రాథమిక అధ్యయనానికి కూడా నోచుకోలేదు. కాజీపేటకు రావల్సిన కోచ్ ఫ్యాక్టరీని మోడీ స్వరాష్ట్రమైన గుజరాత్‌కు తరలించుకుపోయారు. ఎన్‌టీపీసీ ఆధ్వర్యంలో 4వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం స్థానంలో ఏడేండ్ల తర్వాత కేవలం 1600 మెగావాట్లు మాత్రమే ప్రారంభించారు. కీలకమైన జాతీయ రహదారులకు రాష్ట్రం నుంచి నాలుగు లింకు రోడ్ల నిర్మాణానికి వాగ్దానం చేశారు. ఒక్క లింకు రోడ్డు 2020లో శంకుస్థాపన చేసి నత్తనడక నడుస్తున్నది. మిగిలిన మూడింటికి దిక్కులేదు. ట్రైబల్ యూనివర్సిటీ గురించి కేవలం ప్రకటన చేయడానికి పదేండ్లు పట్టింది. సింగరేణి తెలం గాణకు మణిహారం. అందులో తెలంగాణ వాటా 51శాతం కాగా కేంద్రం వాటా 49శాతం. ఈ నిష్పత్తి కొనసాగించకుండా కేంద్రం తన వాటాలను ప్రయివేటు సంస్థలకు అమ్మే ప్రయత్నం చేస్తున్నది. రాష్ట్రంలో బొగ్గు బ్లాకు లను ప్రయివేటు సంస్థలకు కట్టబెడుతున్నది. ఇది క్రమంగా సింగరేణిని బలహీన పరచటమే కదా! ఇదే కాదు. గత ఎన్నికల సందర్భంగా నిజామా బాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామంటే నమ్మి జనం బీజేపీకి ఓటేశారు. అది నేటికీ వాగ్దానంగానే మిగిలింది. ఆదిలాబాద్ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను పునరుద్ధరిస్తామన్నారు. ఐదేండ్ల తర్వాత సాక్షాత్తూ మోడీ అక్కడ బహిరంగసభలో మాట్లాడి ఆ ఊసే ఎత్తలేదు. విమానాశ్రయ నిర్మాణం వాగ్దానం కూడా అటకెక్కింది. హైదరాబాద్ ఎంఎంటీఎస్‌ను విస్తరించకపోగా ఉన్నదాన్నే రద్దుచేసే ప్రయత్నంలో ఉన్నారు. తెలంగాణకు సాగునీటి సమస్య సవాలు లాంటిది. అయినా ఒక్క ప్రాజెక్టుకైనా జాతీయ హోదా ఇవ్వకుండా, ఆ విధానమే రద్దు చేసేశామని తప్పించుకున్నది కేంద్రం. వీటన్నింటికి తోడు చట్టబద్ధంగా కేంద్రం నుంచి రావల్సిన నిధులు కూడా బిగబట్టి వేధించింది. జీఎస్టీ పేరుతో వనరులు తన చేతిలో పెట్టుకున్న కేంద్రం, రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేసింది. నదీజలాల పంపిణీని పరిష్క రించలేదు. తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టులో వేసిన కేసును ఉప సంహరించుకుంటే పరిష్కరించే బాధ్యత కేంద్రం తీసుకుంటుందన్నారు. నాటి రాష్ట్ర ప్రభుత్వం కేసు ఉప సంహరించుకుంది. సమస్య మాత్రం అడుగు కదల్లేదు.

దశాబ్దాలుగా పేదరైతులు దున్నుకుంటున్న భూములను ధరణి పేరుతో గుంజుకుని భూస్వాములకూ, వారి వారసులకూ అప్పగించారు. వ్యవసాయ కూలీలు, కౌలురైతులు అన్న మాటలే ఈ పదేండ్లలో పాల కుల ఉచ్చారణకే నోచుకోలేదు. కార్మికుల కనీస వేతనాలు సవరించలేదు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం కేవలం డీఏను బేసిక్‌తో కలిపి, అదే కనీస వేతనం అని ముసాయిదా ప్రకటించింది. ఇది కోటిమంది కార్మికులకు తీవ్ర అన్యాయం. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, విద్య వైద్య రంగాలలో కార్పొ రేటీకరణ వంటి సమ స్యలు వెన్నాడుతూనే ఉన్నాయి.

ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేస్తుందన్నదే ప్రశ్న. కేంద్రంలో 'ఇండియా' కూటమి ప్రభుత్వం ఏర్పడితే విభజన సమస్యలు పరిష్కరించడం సులభమే. మోడీ ప్రభుత్వమే మళ్లీ వస్తే, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం మీద ఒత్తిడి చేయడానికి సిద్ధపడతారా? ఆదిలాబాద్ సభకు ప్రధాని వచ్చిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మర్యాదపూర్వకంగా కలిసినపుడు ప్రధానిని పెద్దన్నగా సంబోధించటం విమర్శలకు గురైంది. మరోవైపు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో సంబంధాలు కూడా ఇప్పుడు చర్చనీయాంశమే. ఏపీలో ఎవరు అధికారంలోకి వచ్చినా స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తామనీ, చర్చల ద్వారా సమ స్యలు పరిష్కరించుకుంటామనీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటిం చారు. ఇది ఆహ్వానించదగిన పరిణామం. అనేక ఇతర సమస్యలు కేంద్రంతో నిమిత్తం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయం తీసు కోగలిగినవి ఉన్నాయి. ఏమైనా, దశాబ్ది ఉత్సవాల సందర్భంగా చర్చకు రావల్సిన ప్రజా సమస్యలు పక్కకు పోతున్నాయి. పారదర్శకంగా, అన్ని విషయాలు చర్చకు పెట్టాలి. ■

కార్పొరేట్ రాజకీయ పర్యవసనాలు


తెలకపల్లి రవి

కొత్త లోక్‌సభకూ మూడు రాష్ట్రాల శాసనసభలకూ ఎన్నికలు ముగిసి ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. మరో మూడు రోజుల్లో వచ్చే తుదిఫలితాల తర్వాత ఏపీతో సహా ఎక్కడ ఏం జరుగుతుందనే ఉత్కంఠ ప్రతివారిలో నెలకొన్న సందర్భం. సూచనాత్మకమైన ఎగ్జిట్‌లతో మొదలుపెట్టి నాలుగో తేదీన పూర్తి ఫలితాలతో ఎన్నికల ప్రక్రియ ముగు స్తుంది గనక ఇక అందరి దృష్టి అటే ఉండబోతోంది. ఎగ్జిట్‌లపై రక రకాల భాష్యాలు కూడా వెలు వడు తున్నాయి. కొందరు దూరంగానే ఉన్నారు. ప్రధాని మోడీ కన్యాకుమారిలో ధ్యానముద్రలో ఉండి చివరి దశ ఓటర్లపై ముద్ర వేసేందుకు ప్రయత్నించారు. అసలు ఈ ఎన్నికల తీరు తెన్నులు కొత్త ధోర ణుల గురించి తేరిపారచూస్తే చాలా ఆసక్తికరమైన, ఆశ్చర్యకరమైన, ఆపైన ఆందోళన కలిగించే అంశాలు గోచరి స్తాయి. ఏమైనా ఇక ఫలితాల తర్వాత కొత్త పాలకులు కూట ముల ఆవిర్భావ వేళ వాటిలో కొన్ని సూటిగా చెప్పుకుందాం.

కార్పొరేట్ మార్కెటీకరణ

ప్రజాస్వామ్యానికి ప్రాణమైన ఎన్నికల ప్రక్రియను రాజకీయ రహిత క్రీడగా, మార్కెట్ వ్యవహారంగా మార్చడం అతి పెద్ద మార్పు. నిజానికి పరిభాష కూడా మారిపోయింది. ప్రజలను ఓటర్ల డేటాగా చూడటం, బిగ్ డేటా ఉంటే రకరకాల పద్ధతుల్లో బుర్రలు నింపేయొచ్చని భావించడం ఇందులో మొదటిది. బిగ్‌డేటా,డేటా ఎనలిస్టులు, మార్కెటింగ్ సర్వే సైన్యంతో బయలుదేరడమే, వీలైతే సొంత టీములు లేదంటే ఉమ్మడిగా అదీ కాదంటే నాయకులకు పార్టీలకు అనుబంధంగా ఉండి డీల్ కుదుర్చుకోవడం. ఈ క్రమంలో వారి సమస్యలు మనోభావాలు కూడా ఓట్ల ఆకర్షణ కోణంలోనే, ఏది వారిని ప్రభావితం చేస్తుందంటే కాస్త చర్చించి ఏదో పేరుతో ఏదో రూపంలో అది చేయడం. అది కులమత చాందసమా? అసభ్యత అసహనం పెంచేదా? వంటి కొలబద్దలేమీ ఉండక్కర్లేదు. ఉద్వేగాలు పెంచ డానికి పనికివచ్చేదైతే మరీ మంచిది. అలాంటి వ్యక్తిగత అంశా లను అనుకూలంగానూ, ప్రతికూలంగానూ వెతికి తెచ్చి మరీ రచ్చ చేయడం. టీవీ రేటింగులలాగే ఈ పనుల వల్ల కలిగిన లాభనష్టాలను బేరీజు వేసి మరోచోట అదే రకమైన ప్రయోగం. అంతే, దీర్ఘకాల ప్రజా ప్రయోజనం, ప్రజాస్వామిక విలువల వంటి సంకోచాలే ఉండక్కర్లేదు. కావాలంటే మరో పక్షాన్ని లేదా ప్రత్యర్థిని అప్రతిష్టపాలు చేసేందుకు ఏం చేసినా ఫర్వాలేదు. పైగా ఫలానా వారు ఫలానా పార్టీలోనే ఉండాలనీ లేదు. గిట్టు బాటయ్యే బేరం వస్తే పార్టీలో చీలిక తేవచ్చు.ఇప్పుడు తెలం గాణలో ఫోన్ ట్యాపింగ్ విచారణలో ఒక కోణం ఏమిటంటే బీఆర్ఎస్ రోహిత్‌రెడ్డిని బీజేపీ నేతలు కదిలించడం, మరి కొందరిని కలుపుకోవాలని చూడటం,దాన్ని కేసీఆర్ వాడుకు న్నారనే ఆరోపణ ఒకటైతే అసలా అనైతికత విషయమేంటి? వచ్చిన రాజకీయ దళారులలో వ్యాపారులు, పూజారులు కూడా ఉండటమేమిటి? ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్నవారు ఎప్పుడు ఏ పార్టీ మారినా స్వాగతమే. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లోనే చూస్తే ఒక కూటమిగా ఏర్పడిన పార్టీలలో కూడా అటూఇటూ దూకి పోటీ చేసినవారు కనిపిస్తారు. అందుకోసం అత్యధిక సంపదలు కలిగిన అభ్యర్థుల వేట. అవకాశాలతో అన్వేషణ. టికెట్ ఇచ్చే పార్టీకి రూ.వంద కోట్లో, యాభై కోట్లో ముందే నిధి. తాము పోటీ చేసే పార్లమెంటు సీటు పరిధిలో అసెంబ్లీ స్థానాలకు పెట్టుబడి. వీలైతే ముందే అక్కడ శిబిరాలు ఏర్పాటు చేయించుకుని హంగామా చేయడం. టికెట్ కోసం ప్రయత్నం చేయడానికి ముందే నియోజవకర్గంలో ఓటర్ల కులాల పొందికపై ప్రత్యేక పరిశీలన. నిజం చెప్పాలంటే ప్రశాంత్ కిశోర్‌తో సహా ఈ వ్యూహకర్తలు ఎక్కువసార్లు చెప్పేది కులం లెక్కలేనని పాలక పార్టీల నేతలు ఒప్పుకుంటున్నారు. ఒకే వ్యూహకర్త ఒకోసారి ఒక వైపున పనిచేయడం వెంటనే మరోవైపు దూకడం ఆశ్చర్యం కలిగించే వాస్తవం. మోడీకి, రాహుల్‌గాంధీకి ఒకే ప్రశాంత్ కిశోర్ పనిచేస్తాడు. జగన్‌కు పనిచేసి మళ్లీ చంద్రబాబుతో మంతనాలు జరుపుతాడు. ఆయన పనిచేసిన ఐ ప్యాక్ సంస్థ వారే రెండు వైపులా ఉంటారు. ఈ మధ్యలో చాలా విన్యాసాలు చేస్తాడు. కానీ బడా మీడియా ఆయనకే అగ్ర తాంబూలం ఇచ్చి అభిప్రాయాలు ఆణిముత్యాల న్నట్టు ప్రచారం ఇస్తుంది. ఎందుకంటే ఆ పార్టీల కూ కార్పొరేట్ మీడియాకు పని చేయించుకునే పార్టీలకూ కూడా రాజకీయ సైద్ధాంతిక పట్టింపులేమీవుండవు. ఇవన్నీ డీల్స్ మాత్రమే.

ఇమేజి గేమ్

ఒక డ్రైవరో, కండక్టరో ఎక్కిన వాళ్లను ప్యాసింజర్లుగా మాత్రమే లెక్కపెడతారు. ఒక హోటల్ యజమాని ఎన్ని టిఫిన్లు, ఎన్ని మీల్సు అని లెక్కకడతాడు. అలాగే ఎన్నికలు, ఓట్లు, ఓటర్లు వారిపై ఖర్చు అంతా మార్కెట్ భాషలో చూడ టమే. ఈ పని రాజకీయ విధానాలతో, సేవలతో కాకుండా చిట్కా లతో, ఎత్తులతో పూర్తి చేయాలి. ఓటరు ప్రొఫైల్ ఏమిటి? కులం, మతం, లింగం నేపథ్యం తెలుసుకుంటే ఏ విధంగా పడ గొట్టొచ్చు. ఓట్ల కొనుగోలు దీనికి అదనం. దానికి కూడా మెథ డాలజీ. పోల్ మేనేజిమెంట్ అంటే మనేజ్‌మెంటు అని సరదాగా అనేదందుకే. ఇవన్నీ గతంలో కార్యకర్తలు లేదా స్థానిక దాదాలు చేస్తే ఇప్పుడు కార్పొరేట్ స్టయిల్‌లో చేసేవాళ్లు వచ్చేశారు.మీరు సోషల్ మీడి యాలో లేదా మీడియాలో ఏం చూస్తున్నారు? మీ స్నేహితు లెవరు, అభిరుచులేమిటి అని తెలుసుకుని ఆ రూట్లో చేరు కోవడం. మార్కెట్ భాషలో గ్యారంటీలు ప్రకటించడం. గ్యారంటీ వారంటీ డబుల్ ధమాకా ఆఫర్. ఇలాంటి భాష ఇప్పుడు రాజకీయాల్లో సర్వసాధారణమై పోయింది.ఓటర్లే కాదు, అభ్యర్థులూ సరుకులే. మొదటిది వారి బడ్జెట్ ఎంత? స్వంతంగా భరించగలరా, లేక భరించేవారి తర పున ఏజంటుగా పనిచేస్తారా? ఈ తతంగం కూడా మార్కెటింగ్ టీం కూడా సహకరించే విధంగా జరగొచ్చు.ఆ మేరకు నేతలను కలిసి ఆఫర్లు ఇచ్చి పార్టీలు మార్పించడం చేర్చుకోవడం జర గొచ్చు. అది కాస్త ముగిశాక ఇమేజ్ పెంచడం. మేకోవర్. మోడీ చాయ్‌వాలాగా బయలుదేరి గాయ్‌వాలా మారి,రామ్ చేలాగా ఎదిగి ఇప్పుడు సాగర్ ఝూలా ఊగుతున్నారంటే ఇదంతా ఒక నిర్దిష్టమైన పథకం ప్రకారం జరుతున్నదే. ఆయన వేషభాషలు, సందేశాల సంకేతాలు, మకాం వేసే నేపథ్యాలు ఏవీ వూరికే నిర్ణ యం కావు. మార్కెట్ ప్రొడక్టు అభ్యర్థి అయితే తనను కష్ట మర్లయిన ఓటర్లకు ఆకర్షణీయంగా తయారు చేయాలి. అదే బ్రాండ్ ఇమేజి. మోడీ బ్రాండ్,చంద్ర బాబు బ్రాండ్ అమరావతి బ్రాండ్..ఇలా చాలా చెప్పొచ్చు. ఇందుకోసం ప్రత్యేక అధ్యయ నాలు, అభిప్రాయ సేకరణలు చాపకింద నీరులా సాగిపో యాయి. నిజానికి ఇది 1980లో ఇందిరాగాంధీ పనిచేసే ప్రభుత్వం అంటూ తిరిగివచ్చిన సమయంలోనే మొదలైంది. తర్వాత వాజ్‌పేయి హయాంలో ఫీల్‌గుడ్ ఫ్యాక్టర్, ఇండియా షైనింగ్ వంటి నినాదాలు కూడా వచ్చాయి. ప్రపంచీకరణ మీ డియా విస్తరణతో పాటు ఇప్పుడు ఈ యంత్రాంగం కూడా విస్త రించిందన్నమాట. ఏపీ ముఖ్యమంత్రి జగన్ సభల క్యాప్షన్, బొమ్మ ప్రసంగాలలో ఎత్తుగడ అన్నీ స్క్రిప్టులే, ఈ ఐదేండ్లు ఐ ప్యాక్ టీము ఏదో రూపంలో ఆయనతో ఉంటూనే వచ్చింది కదా?విధానాల పరమైన ప్రణాళికలు పోయి గ్యారంటీలు,వాటి కి మోడీ గ్యారంటీలని గొప్పలు చెప్పడం వ్యాపారభాష కాదా?



> 2019లో వాట్సప్‌లో మెసేజీలు పంపడం ప్రధానంగా ఉంటే ఈ సారి నేరుగా యూ ట్యూబ్ ఛానళ్లు లేదా మన స్వంత ఛానల్ పెట్టుకుని అప్‌లోడ్ చేసుకోవడమే. ఎవరికీ బాధ్యత లేదు. ఏదైనా వివాదం వస్తే తప్ప, వివాదాలు పెంచడం కూడా ఇందులో భాగమే. అంటే రాజకీయ నిబద్ధత ఎంత మాత్రం లేని అభ్యర్థులు వ్యూహకర్తలు ప్రచార యంత్రాంగం పనిచేసి పెడతాయి.మీడియాలో కూడా నిబద్ధతతో పనిచేసేవారిని వేటాడటం, ఆ సంస్థలనే కొనేయడం రివాజుగా మారిపోయింది. ప్రణయ్ రాయ్ వంటివారు కూడా స్వంత వేదికలు ఏర్పాటు చేసుకోవడం తప్ప పెద్ద తరహా సంస్థల్లో చోటు కాపాడుకోలేని పరిస్థితి. బడా కుటుంబాలు లేదా వ్యాపారాల్లో గుట్టలు పోసుకున్న వారు కాదంటే సినిమా సెలబ్రిటీలు, కార్పొరేట్ వర్గాల సేవకులు ఎన్ఆర్ఐలు మీడియాలో, రాజకీయాల్లో దిగిపోవడమే. విశేషించి తెలుగు రాష్ట్రాల్లో దేశంలోనే అతి సంపన్నులైన అభ్యర్థులు రంగంలో నిలవడం దేశమంతా చర్చనీయాంశమైంది. వామపక్షాల ఒరవడి ఉంది గనక సమస్యలపై చర్చ కొంతైనా జరిగింది గానీ లేకపోతే కేవలంమార్కెటింగ్ వ్యూహాలతోనే గడిచిపోయేది.

వాట్సప్ నుంచి యూ ట్యూబ్

ఇక ప్రచారంలో సాధనాలు సంస్థలు కూడా సిద్ధంగా ఉంటాయి. ఒక మీడియా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంటే మన ప్రమోషన్ చూసి పెడుతుంది. ఎన్ని ఇంటర్వ్యూలు, ఎంత కవరేజి అన్నీ సాగిపోతాయి.మనను కవర్ చేయడంతో పాటు ప్రత్యర్థిని బద్నాం చేసే పని కూడా వాళ్లదే. ఇందుకు సోషల్ మీడియా ఆర్మీలు అసలైన సమస్యలు పక్కనపెట్టి అవతలి వారిని దెబ్బతీయడం, మనను పైకి లేపడం మాత్రమే టార్గెట్‌గా పనిచేయడం. తక్కువ జీతాలకే యువత దొరుకుతారు గనక వారిని పనిలో పెట్టుకుంటే బతుకుతెరువు కోసం అన్నీ చేసి పెడ తారు. మన ప్రచారం మోతమోగిస్తారు. 2019లో వాట్సప్‌లో మెసేజ్‌లు పంపడం ప్రధానంగా ఉంటే ఈ సారి నేరుగా యూ ట్యూబ్ ఛానళ్ల లేదా మన స్వంత ఛానల్ పెట్టుకుని అప్‌లోడ్ చేసుకోవడమే. ఎవరికీ బాధ్యత లేదు. ఏదైనా వివాదం వస్తే తప్ప, వివాదాలు పెంచడం కూడా ఇందులో భాగమే. అంటే రాజకీయ నిబద్ధత ఎంత మాత్రం లేని అభ్యర్థులు వ్యూహకర్తలు ప్రచార యంత్రాంగం పనిచేసి పెడ తాయి. మీడియాలో కూడా నిబద్ధతతో పనిచేసేవారిని వేటా డటం, ఆ సంస్థలనే కొనేయడం రివాజుగా మారిపోయింది. ప్రణయ్ రాయ్ వంటివారు కూడా స్వంత వేదికలు ఏర్పాటు చేసుకోవడం తప్ప పెద్ద తరహా సంస్థల్లో చోటు కాపాడుకోలేని పరిస్థితి. బడా కుటుంబాలు లేదా వ్యాపారాల్లో గుట్టలు పోసు కున్న వారు కాదంటే సినిమా సెల బ్రిటీలు, కార్పొరేట్ వర్గాల సేవకులు ఎన్ఆర్ఐలు మీడియాలో, రాజకీయాల్లో దిగిపోవడమే. విశేషించి తెలుగు రాష్ట్రాల్లో దేశం లోనే అతి సంపన్నులైన అభ్యర్థులు రంగంలో నిలవడం దేశ మంతా చర్చనీయాంశమైంది. వామపక్షాల ఒరవడి ఉంది గనక సమస్యలపై చర్చ కొంతైనా జరిగింది గానీ లేకపోతే కేవలం మార్కెటింగ్ వ్యూహాలతోనే గడిచిపోయేది.

సంఘ సంస్కరణ, స్వాతంత్రోద్యమం, కమ్యూనిస్టు ఉద్య మం వంటి బలమైన సంప్రదాయాలు గల చోట కార్పొరేట్ బాబులు కుల శక్తుల కుమ్ములాటగా ఎన్నికలు జరగడం దిగ్భ్రాంతి కలిగించే వాస్తవం. ఇవన్నీ సర్వసాధారణమైనట్టు భావిం చడం మరింత దారుణం. ఇరువైపు ఆటగాళ్ల ఒకే ఆట ఆడుతూ ఆశయాలు, ఉద్యమాల కోసం పాటు పడేవారిని అపహాస్యం చేయడం, అలక్ష్యం చేయడం ఇక్కడ కొస మెరుపు. బ్యూరోక్రసీ కూడా ఇందుకు తగినట్టే వ్యవహరిస్తోంది. ప్రయివేటు భాగస్వా ములను కూడా సలహాదారులై సర్కార్లను నడిపిస్తున్నారు. పాతికేళ్ల ప్రపంచీకరణ పర్యవ సానమైన కార్పొరేట్ గవర్నెన్స్ ప్రతిఫలమే ఇది. పైగా కార్పొరేట్ మార్కెటింగ్ రాజ కీయం, మితవాద, మత వాద రాజకీయాలను తప్ప ప్రగతి శీలతను సహించదు. ఎందుకంటే ఉద్యమచైతన్యం దోపిడీని ప్రశ్నిస్తుంది గనక ఆశక్తులను లేకుండా చేసే కుట్ర సాగి పోతుం టుంది. ఎందుకంటే ప్రపంచీకరణ మౌలికంగా ప్రజాస్వామిక విలువలకు వ్యతిరేకమైంది. అందుకే తక్షణ రాజకీయ పోరాటంతో పాటు దీర్ఘకాలంలో ప్రజాస్వామిక పునాదులు కాపాడు కోవడానికి గట్టి కృషి అవసరం. పూర్తి ఫలితాల తర్వాత ఇందుకు సంబంధించిన మరింత నిర్దిష్టత రావచ్చు. ■



తెలంగాణ సాధనలో ఆర్టీసీ కార్మికులది కీలక పాత్ర

- ప్రభుత్వమే టీజీఆర్టీసీని ఆదుకోవాలి
- ఎస్‌డబ్ల్యూయూ-ఐఎన్‌టీయూసీ ఇన్‌చార్జి జనరల్ సెక్రటరీ సయ్యద్ మహమూద్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలగాణ సాధన విషయంలో ఆర్టీసీ కార్మికులది కీలక పాత్ర అని ఎస్‌డబ్ల్యూయూ-ఐఎన్‌టీయూసీ ఇన్‌చార్జి జనరల్ సెక్రటరీ అన్నారు. ఆర్టీసీ కార్మికులు ఎన్నో త్యాగాలు చేయడంతో ప్రత్యేక తెలంగాణ ఏర్పడిందని, అందులో టీజీఆర్టీసీ ఎస్‌డబ్ల్యూయూ-ఐఎన్‌టీయూసీ యూనియన్ కీలక భూమిక పోషించిందన్నారు. డాక్టర్ జీ. సంజీవ రెడ్డి నాయకత్వంలో ఆర్టీసీ సమస్యల మీద టీజీఆర్టీసీ ఎస్‌డబ్ల్యూయూ-ఐఎన్‌టీయూసీ రాజీలేని పోరాటం చేస్తుందని, దశాబ్ది ఉత్సవాల శుభసందర్భంగా ఆర్టీసీని ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టీజీఆర్టీసీ ఎస్‌డబ్ల్యూయూ-ఐఎన్‌టీయూసీ తరపున విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకం జయప్రదంగా నిర్వహిస్తున్న ఆర్టీసీ కార్మికులకు, సంస్థకు నెలకు రావాల్సిన రూ.300కోట్లు సకాలంలో వచ్చేటట్టు చూడాలని, ఆర్టీసీని గత ప్రభుత్వం నష్టాల ఊబిలోకి నెట్టిందని.. వెయ్యి కోట్ల గ్రాంట్స్ ఆర్టీసీ సంస్థకు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. రెండేండ్ల టాక్స్ హాలిడే ప్రకటిం చాలన్నారు. ఆర్టీసీ కార్మికులకు బాండు డబ్బులు డ్రైవర్‌లకు ఇచ్చి.. మిగతా వారికి ఇవ్వలేదని.. అందరికి తక్షణమే చెల్లించాలన్నారు. సకాలంలో వేతనాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వంలో ఆర్టీసీ సంస్థను విలీనం చేయాలని, పీఎఫ్, సీసీఎస్ డబ్బులు మేనేజ్‌మెంట్ వాడుకున్నవి తక్షణమే చెల్లించాలన్నారు. హయ్యర్ పెన్షన్ చెల్లించాలని, కొత్త బస్సులు, రిక్రూట్‌మెంట్ చేయాలన్నారు. ఆర్టీసీ కార్మికులకు పదోన్నతులు కల్పించాలని, ఇతర సమస్యలు మేనేజ్‌మెంట్‌కు చెప్పి పరిష్కారించాలన్నారు. ఆర్టీసీ, కార్మికులపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టాలని సయ్యద్ మహమూద్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా టీజీ ఆర్టీసీ కార్మికుల తరపున తెలంగాణ యావత్తు ప్రజానీకానికి టీజీ ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూయూ ఐఎన్‌టీయూసీ తరుపున హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు.




అమరవీరులకు నివాళి



నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌టీయు టిఆర్టియు రాష్ట్ర ప్రెసిడెంట్ రాంబాబు యాదవ్ బీఆర్ఎస్ చాంద్రాయణగుట్ట నియోజక వర్గ ఇన్‌చార్జీ ఆకుల శ్రీనివాస్, గడుసు సాయిలు ఎంఆర్పిఎస్ చాంద్రాయణ గుట్ట ఇన్‌చార్జీ నిర్మల వైస్ ప్రెసిడెంట్ కలిసి నివాలుర్పించారు.







కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

నాలుగున ఉదయం 8 గంటలకు ప్రారంభం

17 లోక్‌సభ, ఒక అసెంబ్లీ స్థానానికి ఓట్ల లెక్కింపు

ముందుగా పోస్టల్ బ్యాలెట్, ఆ తర్వాత ఈవీఎంలు

అత్యధికంగా 24 రౌండ్లు, అత్యల్పంగా 13 రౌండ్లు

ఆడియో, వీడియో, సెల్‌ఫోన్లకు నో పర్మిషన్

లెక్కింపునకు 10 వేల మంది నియామకం

49 మంది మైక్రో అబ్జర్వర్ల పర్యవేక్షణ

ఆ రోజు లిక్కర్ షాపుల మూసివేత

12 కంపెనీల కేంద్ర బలగాలతో పాటు స్థానిక పోలీసులతో మూడంచెల భద్రత

- కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ విధింపు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలోని 17 లోక్‌సభ, ఒక అసెంబ్లీ స్థానానికి ఓట్ల లెక్కింపు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా 34 ప్రాంతాల్లో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. ఈ నెల 4న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని వెల్లడించారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి నాలుగు గంటల వరకు తుది ఫలితాలు వచ్చే అవకాశముందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్టు ఆయన చెప్పారు.

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో ముందుగా పోస్టల్ ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందనీ, ఆ తర్వాత అరగంటకు ఈవీఎంల లెక్కింపు చేపడతామని వికాస్‌రాజ్ తెలిపారు. చొప్పదండి, యాకత్‌పుర, దేవరకొండలో అత్యధికంగా 24 రౌండ్లు, ఆర్మూర్, భద్రాచలం, అశ్వరావుపేటలో అత్యల్పంగా 13 రౌండ్లు ఉంటా యని తెలిపారు. ఇప్పటి వరకు 2 లక్షలా 18 వేల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వచ్చాయని చెప్పారు. వీటి లెక్కింపు కోసం 276 టేబుళ్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కౌంటింగ్ ప్రారంభించే రోజు ఉదయం 8 గంటల వరకు వచ్చే పోస్టల్ బ్యాలెట్లను పరిగణనలోకి తీసుకుంటామని పేర్కొన్నారు. కౌంటింగ్ పూర్తయ్యాక ప్రతీ అసెంబ్లీ సెగ్మెంట్‌లోని 5 పోలింగ్ కేంద్రాల్లో వీవీప్యాట్‌ల లెక్కింపు ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కౌంటింగ్ కోసం 10వేల మంది సిబ్బంది పనిచేస్తున్నారనీ, మరో 50 శాతం మంది అదనంగా అందుబాటులో ఉంటారని చెప్పారు. వీరందరికీ రెండు దఫాలుగా శిక్షణ అందించినట్టు వివరించారు. కౌంటింగ్‌ను పర్యవేక్షించేందుకు 49 మంది మైక్రో అబ్జర్వర్లు, 2,440 మంది సహాయ మైక్రో అబ్జర్వర్లను నియమించినట్టు తెలిపారు. లెక్కింపు ప్రక్రియను ఎంట్రీ చేసేందుకు 800 మంది ఐటీ నిపుణులను ఏర్పాటు చేశామన్నారు. లెక్కింపు తర్వాత ర్యాలీలు, ఇతర సభలు, సమావేశాలకు పోలీసుల అనుమతి తప్పనిసరని పేర్కొన్నారు. కౌంటింగ్‌ను మానిటరింగ్ చేసేందుకు హైదరాబాద్‌లోని ఎన్నికల సంఘం కార్యాలయంలో వార్ రూం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కౌంటింగ్ రోజు లిక్కర్ షాపులను మూసివేయనున్నట్టు పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామన్నారు. ఓట్ల లెక్కింపు హాల్ వద్ద 100 మీటర్ల వరకు 144 సెక్షన్ విధించినట్టు వెల్లడించారు. ఐడీ కార్డు ఉన్నవారిని మాత్రమే కేంద్రాల్లోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. లెక్కింపు కేంద్రం లోపలికి ఆడియో, వీడియో, మొబైల్, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని స్పష్టం చేశారు. స్ట్రాంగ్ రూం నుంచి కౌంటింగ్ హాల్ వరకు సీసీటీవీలతో మానిటరింగ్ చేస్తామని వివరించారు. కాగా మొత్తం 3,32,16,348 మంది ఓటర్లకు గాను 2,20,24,806 మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

'ఇండియా' నే గెలుస్తుంది

- ఈ ఫోరానికి 295కి పైగా సీట్లు
- ఇండియా ఫోరం నేతల భేటీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఇండియా మారుతుందని, 'ఇండియా' గెలుస్తుందని ప్రతిపక్షాల ఇండియా ఫోరం నేతలు స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల ఏడు దశల పోలింగ్ ముగిసిన సందర్భంగా శనివారం నాడిక్కడ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో ఇండియా ఫోరం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ (కాంగ్రెస్), సీతారాం ఏచూరి (సీపీఐ(ఎం)), డి. రాజా (సీపీఐ), శరద్ పవర్ (ఎన్‌సీపీ), ఫరూక్ అబ్దుల్లా (నేషనల్ కాన్ఫరెన్స్), అఖిలేశ్ యాదవ్, రామ్ గోపాల్ యాదవ్ (ఎస్పీ), తేజస్వి యాదవ్ (ఆర్‌జేడీ), అనిల్ దేశాయ్ (శివసేన), ఢిల్లీ, పంజాబ్, జార్ఖండ్ ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్, భగవత్ మాన్ (ఆప్), చంపాయ్ సోరెన్ (జెఎంఎం), సంజయ్ సింగ్, రాఘవ్ చద్దా (ఆప్), కల్పనా సోరెన్ (జెఎంఎం), టిఆర్ బాలు (డీఎంకే), దీపాంకర్ భట్టాచార్య (సీపీఐఎంఎల్ న్యూడమోక్రసీ), ముఖేష్ సహాని (వికాశీల్ ఇన్సాన్ పార్టీ), జితేంద్ర అవద్ (ఎన్‌సీపీ) తదితరులు హాజరయ్యారు. రాష్ట్రంలోని కొన్ని లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగ నున్నందున తాము సమావేశానికి హాజరు కాబోమని టీఎంసీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇప్పటికే ప్రకటించారు. వ్యక్తిగత కారణాలతో పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ సమావేశానికి హాజరుకాలేదు. దాదాపు రెండున్నర గంటల పాటు జరిగిన సమావేశంలో లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించిన సన్నాహాలు, వ్యూహాలపై చర్చించారు. అలాగే టీవీల్లో ఎగ్జిట్ పోల్ చర్చలలో పాల్గొంటామని 'ఇండియా' బ్లాక్ ప్రకటించింది.

ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లు గెలుస్తాం : మల్లిఖార్జున్ ఖర్గే

సమావేశనంతరం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లు గెలుస్తామని, ఇండియా ఫోరానికి 295కు పైగా సీట్లు వస్తాయని అన్నారు. కౌంటింగ్ రోజు సన్నాహాలను పరిశీలించడానికి ఇండియా ఫోరం నేతల సమావేశాన్ని నిర్వహించామన్నారు. పోరాటం ఇంకా ముగిసిపోలేదన్నారు. ఓట్ల లెక్కింపు రోజున అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, కౌంటింగ్ పూర్తయ్యే వరకూ కౌంటింగ్ హాల్ నుంచి బయటకు రాకూడదని సూచించినట్లు తెలిపారు. తాము తమ పూర్తి బలంతో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేశామని, దేశ ప్రజలు తమకు మద్దతు ఇస్తున్నందున సానుకూల ఫలితాలు వస్తాయనే విశ్వాసం ఉందని ప్రతిపక్ష నేతలు సమావేశంలో చెప్పారని తెలిపారు. కౌంటింగ్ సమయంలో ఫారం 17సి విషయంలో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు తమ ఆందోళనలను లేవనెత్తడానికి, వాటిని పరిష్కరించాలని ఎన్నికల సంఘాన్ని కోరడానికి నేడు (ఆదివారం) ఎన్నికల కమిషన్‌ను కలుస్తామని తెలిపారు. "ఇది ప్రజల సర్వే. ప్రజలు ఈ సమాచారాన్ని మా నాయకులకు ఇచ్చారు. ప్రభుత్వ సర్వేలు ఉన్నాయి. వారి మీడియా స్నేహితులు కూడా లెక్కలు పెంచి బయటపెడతారు. కాబట్టి, మేము మీకు వాస్తవాల గురించి చెప్పాలనుకుంటున్నాం" అని ఖర్గే అన్నారు. "బీజేపీ ప్రభుత్వం ఎగ్జిట్ పోల్స్‌తో ప్రచారానికి ప్రయత్నిస్తుందని, మేము ప్రజలకు నిజం చెప్పాలనుకుంటున్నాము" అని అన్నారు.

సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సంఖ్యకు చేరుకోగానే కనీస ఉమ్మడి కార్యక్రమం అమలులోకి వస్తుందని, అదే కొత్త ప్రభుత్వానికి పునాది అవుతుందని అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడుతూ అన్ని చోట్ల నుండి అభిప్రాయాన్ని తీసుకున్న తరువాత "ఇండియా ఫోరం 295 కంటే ఎక్కువ సీట్లు గెలుస్తుందని మేము నమ్ముతున్నాం. బీజేపీకి దాదాపు 220 సీట్లు వస్తాయని అనుకుంటున్నాం. అదే సమయంలో ఎన్డీఏకు దాదాపు 235 సీట్లు వస్తాయి. ఇండియా ఫోరం బలమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు సాగుతుంది" అని అన్నారు.

సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ "ఇండియా ఫోరం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. ప్రధాని మోడీ సముద్రం చూడటానికి వెళ్ళాడు. తనకు వ్యతిరేకంగా ఉన్న ప్రజలకు వెన్నుపోటు పొడిచాడు" అని అన్నారు. ఫలితాలు ఇండియా ఫోరానికి అనుకూలంగా ఉన్నాయని, బీజేపీ ఓడిపోవడమే పెద్ద విషయమని ఆయన అన్నారు. జార్ఖండ్ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్ మాట్లాడుతూ జార్ఖండ్‌లో మేం (ఇండియా ఫోరం) చాలా మెరుగ్గా రాణిస్తామని, పది సీట్లకు పైగా గెలుస్తామని, ఇండియా ఫోరం 295 సీట్లు గెలుచు కుంటుందని అన్నారు. ఆర్‌జేడీ నేత తేజస్వి యాదవ్ మాట్లాడుతూ "ప్రజలు గెలుస్తున్నారు. ఇండియా గెలుస్తుంది. మాకు 295 ప్లస్ సీట్లు వస్తాయని మేము చెబుతున్నాం" అని అన్నారు. తమ ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరనే ప్రశ్నకు "జూన్ 4 తరువాత మిగిలిన వారితో కలిసి నిర్ణయిస్తాము" అని ఆయన చెప్పారు

చిన్నారుల జీవితాల్లో

ఎంఎస్ మిషన్ హైస్కూల్ వెలుగులు

- పేద విద్యార్థులకు ఉచితంగా విద్య
- ఎస్సెస్సీలో 9.7 జీపీఏతో ఆయేషా సిద్దిఖీ టాపర్
- బాలబాలికలకు వేర్వేరు భవనాల్లో విద్యాబోధన

నవతెలంగాణ -హైదరాబాద్



మహ్మద్ షౌకత్ డైరెక్టర్‌గా 2008 జనవరి 1 నుంచి ఎంఎస్ మిషన్ హైస్కూల్ హసన్‌నగర్.. పేదలు, బడుగు, బలహీన వర్గాల చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. మొదటి ఏడాది నుంచే నూతన వ్యూహాన్ని అనుసరిస్తూ వారిని విద్యా రత్నాలుగా తీర్చిదిద్దుతోంది. వందలాది చిన్నారులకు సర్ సుల్తాన్ అబ్దుల్ వహాబ్ స్కాలర్‌షిప్ ద్వారా ఉచిత విద్యను అందిస్తోంది. ఈ ఏడాది ఎస్సెస్సీలో 2023-24లో ఆయేషా సిద్దిఖీ 9.7 జీపీఏ సాధించి ఎంఎస్ మిషన్ హైస్కూల్‌లో టాపర్‌గా నిలిచాడు. టాపర్లుగా నిలిచిన ఏడుగురు విద్యార్థులను సుల్తాన్ వహాబ్ అవార్డుతో సత్కరించి 2024-25 సంవత్సరానికి ఉచిత విద్యా స్కాలర్‌షిప్ అందిస్తోంది. ఈ పాఠశాలలో 30 శాతం మంది విద్యార్థులు ఉచిత విద్యను పొందుతున్నారు.

వీరికి ప్రతియేటా ఎంఎస్ డాట్ కామ్ ప్రచార ఏజెన్సీ ఉచిత విద్యను అందిస్తోంది. తత్ఫలితంగా నీట్ 2021 పరీక్షలో ఉమ్మే సమ్మయ్య 549 మార్కులు, రుక్సర్ సుల్తానా 491 మార్కులు స్కోర్ చేశారు. ఒబాయిదుల్ హఖ్ మంచి మార్కులతో ఎంబీబీఎస్‌లో ఫ్రీ సీటు సాధించాడు. అలాగే ఎంఎస్ మిషన్ హైస్కూల్‌కు చెందిన ఇంటర్ విద్యార్థి కషిఫా షిఫా పర్వీన్ 437 మార్కులతో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంక్ సాధించింది. ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఇంగ్లీష్‌లో 100కి 100 మార్కులు సాధించడం ద్వారా హఫీజా జవారియా తెలంగాణలో మొదటిసారి కొత్త రికార్డును నమోదు చేసింది. మత క్రమశిక్షణతోపాటు లౌకిక విద్యను కాపాడుతోంది. 2012 నుండి జామియా నిజామియాకు అనుబంధంగా హిఫ్జ్ డిపార్ట్‌మెంట్ ను ప్రారంభించింది. మదర్సా మిస్బా ఉల్-అన్వర్‌కు చెందిన 16 మంది బాలురు, బాలికలు ఎస్సెస్సీలో చెప్పుకోదగిన విజయాన్ని సాధించారు. మదర్సాలో ప్రవేశానికి బాలురకు 10 ఏండ్లు, బాలికలకు 9 ఏండ్ల వయో పరిమితి ఉన్నది. 2024-25 ఏడాది నుండి బాలురు, బాలికలకు వేర్వేరు భవనాలలో విద్యా బోధన ఉండనుంది.

అదరగొట్టిన బౌలర్లు

ఆటలు

- బంగ్లాదేశ్‌పై భారత్ ఘన విజయం
- భారత్ 182/5, బంగ్లాదేశ్ 122/9

నవతెలంగాణ-న్యూయార్క్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ వార్మప్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై భారత్ 60 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత రిషబ్ పంత్ (53, 32 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), హార్దిక్ పాండ్య (40 నాటౌట్, 23 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లు) రాణించటంతో భారత్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 182 పరుగులు చేసింది. ఛేదనలో బంగ్లాదేశ్ చతికిల పడింది. 20 ఓవర్లలో 9 వికెట్లకు 122 పరుగులే చేసింది. భారత బౌలర్లలో అర్షదీప్ (2/12), దూబె (2/11), బుమ్రా (1/12), సిరాజ్ (1/17), అక్షర్ (1/10), పాండ్య (1/30) సమిష్టిగా రాణించారు.

పంత్ ఫటాఫట్ : సంజు శాంసన్ (1), రోహిత్ శర్మ (23) ఆరంభంలో మెప్పించలేదు. పవర్‌ప్లేలో రిషబ్ పంత్ (53) ధనాధన్ దంచికొట్టాడు. నాలుగు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 32 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించాడు. సూర్యకుమార్ యాదవ్ (31, 18 బంతుల్లో 4 ఫోర్లు) మిడిల్ ఓవర్లలో మెప్పించగా, డెత్‌లో హార్దిక్ పాండ్య (40 నాటౌట్) దంచికొట్టాడు. శివం దూబె (14) అవకాశం సద్వినియోగం చేసుకోలేదు. కోహ్లి మ్యాచ్‌కు దూరంగా ఉండగా, యశస్వి బ్యాటింగ్‌కు రాలేదు.





ముగిసిన సమ్మర్ క్యాంప్ : సరోజిని అకాడమీలో వేసవి శిక్షణ శిబిరం శనివారంతో ముగిసింది. జాతీయ వాలీబాల్ క్రీడాకారులు కిరణ్, కమల్, ధనంజయ్, కిరణ్ రెడ్డి, గౌస్ సహా కోచ్ ప్రవీణ, రవి, జంపయ్య ముగింపు వేడుకలకు హాజరై ప్రతిభావంతులైన అథ్లెట్లకు మెడల్స్ అందజేశారు.

ఎవరి దారి వారిదే!

- ప్రభుత్వ దశాబ్ది ఉత్సవాలకు కేసీఆర్ దూరం
- సీఎం రేవంత్‌కు 22 పేజీల బహిరంగ లేఖ
- నేడు పరేడ్ గ్రౌండ్‌లో అధికారిక వేడుకలు
- సోనియా రావట్లే...
- ట్యాంక్‌బండ్‌పై కార్నివాల్, కళారూపాల ప్రదర్శనలు

నవతెలంగాణ-హైదరాబాద్ బ్యూరో

దారులు వేరైనా అందరి లక్ష్యం ఒక్కటే. పోరాడి సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో దశాబ్ది వేడుకలను అత్యంత అట్టహాసంగా జరుపుకోవాలి. అమరుల త్యాగాలను స్మరించుకోవాలి. చేపట్టే కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలి. అయితే ఇక్కడ ఎవరి రాజకీయ లబ్ధి వారికే దక్కాలి. స్వరాష్ట్రం సిద్ధించాక 9 ఏండ్లు అప్పటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు నేతృత్వంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. దశాబ్ది ఉత్సవాల నాటికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన విషయం తెలిసిందే. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పుడీ వేడుకలను నిర్వహిస్తున్నారు. తెలంగాణ ఇచ్చిన దేవతగా సోనియాగాంధీని అభివర్ణిస్తూ ఆమెను ముఖ్య అతిథిగా పిలిచారు. ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ఉత్సవాలకు ఆమె హాజరు కావల్సి ఉంది. అయితే వైద్యుల సూచన మేరకు ఆమె ఈ వేడుకలకు రావట్లేదని సమాచారం. ఆదివారం అసెంబ్లీ ఎదురుగా గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి నివాళులు అర్పించి, ఉత్సవాలను ప్రారంభిస్తారు. ట్యాంక్‌బండ్‌పై కార్నివాల్ నిర్వహిస్తున్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలనూ విద్యుద్దీపాలతో అలంకరించారు. మరోవైపు ప్రతిపక్షనేత, బీఆర్‌ఎస్ అధినేత కే చంద్రశేఖరరావు శనివారం సాయంత్రమే అమరవీరుల స్థూపం వద్దకు వచ్చి నివాళులు అర్పించారు. ఆయనతో పాటు మాజీ మంత్రులు, పాత, కొత్త ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉన్నారు. అంతకుముందు బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి కే తారకరామారావు నేతృత్వంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అధికారిక ఉత్సవాలకు హాజరుకావాలని సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్‌ను స్వయంగా కలిసి ఆహ్వానించారు. అదే సమయంలో ప్రతిపక్షనేత కేసీఆర్ వద్దకు ప్రోటోకాల్ ఉన్నతాధికారుల ద్వారా ఆహ్వానపత్రికను పంపారు. అయితే ప్రభుత్వం నిర్వహిస్తున్న వేడుకలపై మాజీ సీఎం కేసీఆర్ తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి 22 పేజీల బహిరంగ లేఖ రాసారు. " తెలంగాణ రాష్ట్రావతరణ సుదీర్ఘ ప్రజా పోరాట ఫలితమనీ, అమరుల త్యాగాల పర్యవసానమనీ కాకుండా, కాంగ్రెస్ దయాభిక్షగా ప్రచారం చేస్తున్న మీ భావ దారిద్ర్యాన్ని నిరసిస్తున్నాను" అంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై ఆ లేఖలో ఫైర్ అయ్యారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ శ్రేణులు దశాబ్ది ఉత్సవాల నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలు తప్పట్లేదు. ఆదివారం తెలంగాణ భవన్‌లో జరిగే దశాబ్ది ఉత్సవాల్లో మాజీ సీఎం కేసీఆర్ పాల్గొంటున్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వేడుకలకు ఆయనతో పాటు బీఆర్‌ఎస్ శ్రేణులు కూడా దూరంగా ఉన్నాయి. ఎవరికి వారే దశాబ్ది ఉత్సవాలను పొలిటికల్ మైలేజ్ కోసం వాడుకోవాలని పోటీ పడుతుండటం గమనార్హం!

నేడు మహబూబ్‌నగర్... ఐదున నల్లగొండ

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జూన్ 2న మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక ఓట్ల లెక్కింపును జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఉదయం 8 గంటలకు ప్రారంభిస్తామని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. శనివారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ముగ్గురు అభ్యర్థులు బరిలో నిలిచిన ఈ ఎన్నికలో మొత్తం 1,439 ఓట్లు పోలయ్యాయని తెలిపారు. అలాగే నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు ఈ నెల ఐదున ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఇందుకోసం నల్లగొండ సమీపంలోని దుప్పలపల్లి తెలంగాణ వేర్ హౌజింగ్ కార్పొరేషన్‌లో నాలుగు కౌంటింగ్ హాళ్లను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. మొత్తం 900 మంది సిబ్బందిని నియమించామని వెల్లడించారు. మూడు ప్రధాన పార్టీలతో పాటు 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని పేర్కొన్నారు.

కమర్షియల్ మార్కెట్‌కు క్రికెట్!



ఐసీసీ టీ20 ప్రపంచకప్. ఆధునిక క్రికెట్‌లో అభిమానులకు అతిపెద్ద పండుగ. పొట్టి కప్పు పోరు ఎక్కడ జరిగినా హంగామా మామూలుగా ఉండదు. స్టార్ క్రికెటర్లకు స్వాగతం పలుకుతూ ఎయిర్‌పోర్ట్‌లో అభిమానుల కేరింతలు, క్యాబ్ డ్రైవర్ల నుంచి ఎక్కడ చూసినా కప్పు ఎవరు నెగ్గుతారనే చర్చ, ఆతిథ్య నగరాల్లో భారీ స్థాయిలో హోర్డింగ్‌లు, టికెట్ల సోల్డ్‌అవుట్ గోల. కానీ ఐసీసీ టీ20 ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇస్తున్న అమెరికాలో ఇదేమీ కనిపించటం లేదు. అమెరికాలో టీ20 ప్రపంచకప్ జరుగుతుందని ప్రపంచానికి తెలుసు.. కానీ అమెరికాకు ఆ సంగతి తెలియదేమో అనే పరిస్థితి!. 2024 ఐసీసీ టీ20 ప్రపంచకప్ నేడు ఆరంభం.

నవతెలంగాణ క్రీడావిభాగం

- తొలిసారి ఐసీసీ ఈవెంట్‌కు అమెరికా ఆతిథ్యం
- మెగా ఈవెంట్ హంగామా కనిపించని వైనం
- నేటి నుంచి ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024

కమర్షియల్ సొబగులు దిద్దుకున్న క్రికెట్.. ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద స్పోర్ట్స్ మార్కెట్‌లోకి అడుగుపెట్టింది. ఆదాయం అన్వేషణలో భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ చుట్టూ తిరుగుతున్న ఐసీసీ.. భవిష్యత్‌లో అమెరికాను అతి పెద్ద ఆదాయ వనరుగా మార్చుకునే ఆలోచనలో ఉంది. అందుకే, అమెరికాలో క్రికెట్‌కు పెద్దగా క్రేజ్ లేకపోయినా ఏకంగా టీ20 ప్రపంచకప్‌నే అక్కడ నిర్వహిస్తోంది. అమెరికాలో ప్రతి క్రీడ కమర్షియల్ రూపంలో అత్యంత విజయంతం అయ్యాయి! ఆ జాబితాలోకి క్రికెట్ ఏనాడైనా చేరుతుందనే నమ్మకంతో అమెరికాలో పునాది వేసేందుకు ఐసీసీ తీవ్రంగా శ్రమపడుతోంది. 20 జట్లు పోటీపడుతున్న ఐసీసీ టీ20 ప్రపంచకప్ నేడు అమెరికా, కెనడా ఆరంభ మ్యాచ్‌తో షురూ కానుంది. గ్రూప్-ఏలో పాకిస్థాన్‌తో పాటు చోటుచేసుకున్న భారత్.. తొలి మ్యాచ్‌లో ఐర్లాండ్‌తో తలపడనుంది.

అభిమానుల నిరాసక్తి!

డల్లాస్‌లోని గ్రాండ్ ప్రైరీ క్రికెట్ స్టేడియం ఆరంభ మ్యాచ్‌కు వేదిక. అమెరికా, కెనడా మ్యాచ్‌తో టీ20 ప్రపంచకప్ ఆరంభం కానుంది. ఆరంభ వేడుకలు సైతం భారీ స్థాయిలోనే ఉంటాయి. సహజంగానే అభిమానులు ఎక్కువ సంఖ్యలో ఆసక్తి చూపిస్తారు. స్టేడియం సామర్థ్యం 7 వేల మంది. అయినా, మ్యాచ్‌కు ముందు రోజు వరకు టికెట్లు పూర్తిగా అమ్ముడుపోలేదు. అమెరికాలో డల్లాస్‌లోనే ఎక్కువగా క్రికెట్‌కు ఆదరణ ఉందని చెబుతారు. ఇక్కడే దక్షిణాసియా ప్రజలు సుమారు 45 లక్షల మంది నివసిస్తున్నారు. ప్రతి వారాంతంలో డల్లాస్ చుట్టుపక్కల గ్రౌండ్లలో సుమారు 200 క్లబ్‌లు క్రికెట్ మ్యాచులు ఆడతాయి. దీంతో డల్లాస్‌లో జరిగే మ్యాచులకు ఆదరణ బాగుంటుందని అంచనా వేశారు. కానీ వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా కనిపిస్తోంది. న్యూయార్క్, ఫ్లోరిడా, టెక్సాస్‌లో మరింత దారుణంగా ఉండనుంది.



ఆకాశంలో టికెట్ల ధరలు

క్రికెట్‌ను కమర్షియల్‌గా మరింత ముందుకు తీసుకెళ్లేందుకే అమెరికాలో మెగా ఈవెంట్ ప్లాన్ చేసిన ఐసీసీ.. టికెట్ల ధరల అంశంలో వెనక్కి ఎలా తగ్గుతుంది?. భారత్, పాకిస్థాన్ మ్యాచ్ క్రేజ్‌ను వంద శాతం సొమ్ముచేసుకునేందుకు ఐసీసీ రంగం సిద్ధం చేసింది. సాధారణ స్టాండ్స్ టికెట్ల ధరలు రూ.25 వేలు, రూ.35 వేలుగా నిర్ణయించారు. ఇక హాస్పిటాలిటీ విభాగాల్లో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. డైమండ్ క్లబ్ టికెట్‌కు రూ.8.5 లక్షలు గరిష్ఠ ధర. కార్నర్ క్లబ్ టికెట్ ధర రూ.2.31 లక్షలు, ప్రీమియం క్లబ్ లాంజ్ టికెట్ ధర రూ.2.10 లక్షలు, పెవిలియన్ క్లబ్ టికెట్ ధర రూ. 1.68 లక్షలు, బౌండరీ క్లబ్ టికెట్ ధర రూ.1.26 లక్షలు. భారత్, పాకిస్థాన్ మ్యాచ్ రోజు పార్కింగ్‌కు సైతం గరిష్టంగా రూ.21 వేలు వసూలు చేయనున్నారు. ఇతర మ్యాచులకు మాత్రం టికెట్ల ధరలు సాధారణంగానే ఉన్నాయి. గరిష్టంగా రూ.63-84 వేల వరకు ఉన్నాయి. పార్కింగ్ టికెట్ ధర రూ.3500 వరకు నిర్ణయించారు. భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కు సాధారణ స్టాండ్స్ టికెట్లు (రూ.25 వేలు, రూ.35 వేలు) పూర్తిగా అమ్ముడైనట్టు తెలుస్తోంది. కార్పోరేట్ బాక్స్‌ల టికెట్లు అందుబాటులో ఉన్నాయి.

మన రికార్డు పేలవం!

కరీబియన్ గడ్డపై ఇది మూడో ఐసీసీ మెన్స్ ఈవెంట్. 2007 వన్డే వరల్డ్‌కప్, 2010 టీ20 వరల్డ్‌కప్‌కు వెస్టిండీస్ ఆతిథ్యం ఇచ్చింది. కానీ ఈ రెండు టోర్నీల్లోనూ టీమ్ ఇండియా అత్యంత దారుణ ప్రదర్శన కనబరిచింది. 2007 వన్డే వరల్డ్‌కప్‌లో కనీసం గ్రూప్ దశ దాటి సూపర్8కు చేరుకోలేదు. బంగ్లాదేశ్, శ్రీలంక చేతిలో ఓటమిపాలై.. బర్ముడాపై ఊరట విజయం సాధించి టోర్నీ నుంచి నిష్క్రమించింది. 2010 టీ20 ప్రపంచకప్‌లో గ్రూప్ దశ దాటి సూపర్8కు చేరుకున్నా.. ఆ గండం గట్టెక్కలేదు. సూపర్8లో ఆస్ట్రేలియా, శ్రీలంక, వెస్టిండీస్ చేతిలో భారత్ పరాజయాలు చవిచూసింది. ఒక్క విజయం సాధించకుండానే ఇంటిముఖ పట్టింది. ఇప్పుడు మరోసారి కరీబియన్ గడ్డ వేదికగా భారత్ ఐసీసీ టైటిల్ వేటకు వెళ్లింది. ఈసారి కథ మారుతుందా? మళ్లీ భారీ అంచనాలు బోల్తా కొట్టిస్తాయా? ఆసక్తికరం.

కొత్త రూల్స్ గురూ

వైట్‌బాల్ క్రికెట్‌లో నూతన నిబంధనలు జూన్ 1 నుంచి అమల్లోకి వచ్చాయి. నేడు ఆరంభం కానున్న టీ20 ప్రపంచకప్‌లో కొత్త రూల్స్ అమలు చేస్తారు. ఐసీసీ రూల్స్ ప్రకారం స్టాప్‌క్లాక్‌ను ఏర్పాటు చేస్తారు. ప్రతి ఇన్నింగ్స్ 90 నిమిషాల్లో ముగియాలి. ప్రతి రెండు ఓవర్ల నడుమ వ్యవధి 60 సెకండ్లు మించరాదు. ఒకవేళ మ్యాచ్‌లో ఓవర్ల మధ్య విరామం 60 సెకండ్ల కంటే ఎక్కువగా ఉంటే తొలి రెండు సార్లు అంపైర్ హెచ్చరిక జారీ చేస్తాడు. మూడోసారీ అదే ఆలస్యం జరిగితే ఫీల్డింగ్ జట్టుకు ఐదు పరుగుల జరిమానా విధిస్తాడు. 90 నిమిషాల సమయం మించిపోతే ఆఖరు ఓవర్‌కు బౌండరీ లైన్ వద్ద ఓ ఫీల్డర్ కుదింపు, మ్యాచ్ ఫేజులో కొత యథాతథంగా కొనసాగుతాయి.



కొత్త చాంపియన్‌ను చూస్తామా?

ఐసీసీ టీ20 ప్రపంచకప్ ఇప్పటివరకు ఎనిమిది ఎడిషన్లు జరిగింది. ఆరు జట్లు ఇప్పటివరకు పొట్టి ప్రపంచకప్‌ను అందుకున్నాయి. అందులో రెండు జట్లు రెండేసి సార్లు విజేతలుగా నిలిచాయి. తొలిసారి 20 జట్లు పోటీ పడుతున్నా.. టైటిల్ వేట ప్రధానంగా ఎనిమిది జట్లు నడుమే సాగనుంది. భారత్ (2007), పాకిస్థాన్ (2009), ఇంగ్లాండ్ (2010), వెస్టిండీస్ (2012), శ్రీలంక (2014), వెస్టిండీస్ (2016), ఆస్ట్రేలియా (2021), ఇంగ్లాండ్ (2022) ఇప్పటివరకు జరిగిన టీ20 ప్రపంచకప్‌లలో చాంపియన్లుగా నిలిచాయి. భారత్ సహా ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, వెస్టిండీస్‌లు ఈసారి సెమీఫైనల్ ఫేవరేట్లుగా నిలిచాయి. న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా సహా బంగ్లాదేశ్ తొలిసారి టైటిల్ అందుకోవాలని ఆరాటపడుతున్నాయి. రెండు అంచెల్లో గ్రూప్ దశ మ్యాచుల అనంతరం సెమీఫైనల్స్ బెర్త్ ఖరారు కానున్నాయి. దీంతో సహజంగానే బలమైన జట్లే నాకౌట్‌కు చేరుకుంటాయి. సంచలన విజయాలతో ముందుకెళ్లే అవకాశాలు అతి స్వల్పం.



మలి దశ తెలంగాణ ఉద్యమంలో అసాధారణ త్యాగ శీలి గోర..

నవతెలంగాణ -హయత్ నగర్

తెలంగాణ మలి దశ ఉద్యమ సమయంలో తెలంగాణ వస్తే నీళ్ళు, నిధులు, నియామకాలు మనకే వస్తాయని కొందరు ప్రాణాలు అర్పిస్తే.. ఇంకొందరు తమ భార్య పిల్లలను వదిలి ఉద్యమంలో పాల్గొన్నందుకు సర్వస్వం కోల్పోయి అప్పుల్లో కూరుకుపోయారు. అలాంటి జాబితాలోకి ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి గోర శ్యామ్ సుందర్ గౌడ్ అనే ఓ వ్యక్తి ఉన్నాడు. నవతెలంగాణతో మలి దశ ఉద్యమంలో తాను ఎదుర్కొన్న ఇబ్బందులను ఆయన మాటల్లోనే విందాం..

స్వస్థలం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం సిద్ధాపూర్ గ్రామం. బతుకు దెరువు కోసం తన కుటుంబ సభ్యులతో కలిసి నగరానికి వలస వచ్చి ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని మన్సూరాబాద్‌లోని సౌత్ ఎండ్ పార్క్ కాలనీలో నివాసం ఉంటున్నాను. వృత్తి రీత్యా అతను ఆర్టిస్టు కావడంతో నగరంలో ఉన్న ప్రకాష్ యాడ్స్ కంపెనీలో పనిచేశాను. ఇక 2001లో ప్రారంభమైన మలి దశ తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ వెంట ఉంటూ 2007వరకు టీఆర్ఎస్(బీఆర్ఎస్) పార్టీలో బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశాను. ఆ పార్టీతో విభేదాలు వచ్చి ప్రొఫెసర్ కేశవరావు జాదవ్‌తో కలిసి ప్రతి కార్యక్రమంలో భాగస్వామి అయ్యాను. ఆ సమయంలో ప్రభుత్వ, ప్రయివేటు ఆస్తుల ధ్వంసం కేస్‌లో చర్లపల్లి జైలులో 7రోజులు గడిపాను. ఆ సమయంలో తన ఆలోచనకు పదును పెట్టి తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ ఫౌండర్, అధ్యక్షుడిగా కొనసాగుతున్నా. ఎల్బీనగర్ పరిధిలో ఉన్న ప్రతి ప్రభుత్వ కార్యాలయాల బోర్డ్ లపై తెలంగాణ అని రాసిన మొదటి వ్యక్తిని. మిలియన్ మార్చ్ జరుగుతున్న సమయంలో పోలీసుల నిర్బంధాలను ఛేదించుకుని మిలిటెంట్ పోరాటంతో ట్యాంక్ బండ్ పై తెలంగాణ రాష్ట్రం నా జన్మ హక్కు అని పెద్ద, పెద్ద అక్షరాలతో రాసిన మొట్ట మొదటి వాడినని గర్వంగా చెప్పుకునే రోజు వచ్చింది. ఆ సమయంలో గద్దర్, సాంబ శివుడు, కేజీ సత్య మూర్తి, కేశవ్ రావు జాదవ్‌లతో కలిసి జేఏసీ ఇచ్చిన ప్రతి పిలుపులో ముందున్నాను.





మిలిటెంట్ పోరాటంతో గోర 7రోజులు జైలు..

తెలంగాణ మలి దశ ఉద్యమం సమయంలో ఎల్బీనగర్ నుండి ఉద్యమకారుడిగా అప్పటి విజయవాడ ఎంపీ లగడపాటి రాజగోపాల్ పై దాడి చేయడం, ఆర్టీసీ బస్సు అద్దాలు ధ్వంసం, చింతలకుంటలో ఉన్న దుర్గా విలాస్‌కు నిప్పు, ఎల్బీనగర్ లోని హుందాయ్ కార్ షో రూమ్ లో 20కార్లు ధ్వంసం, ఎల్బీనగర్‌లోని అనుటెక్స్ దుకాణంపై దాడి కేసులో 7 రోజులు జైల్ శిక్ష అనుభవించి తన ఆస్తులను సైతం పోగొట్టుకున్నాను.

కాంగ్రెస్ ప్రభుత్వం వనరుల దోపిడీని అడ్డుకుంటూ.. ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తుంది..

గత ప్రభుత్వం ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చక పోగా విధ్వంసం సృష్టించింది. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం వనరుల దోపిడీని అడ్డుకుంటూ భవిష్యత్ తరాలకు వనరులను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉటుందని విజ్ఞప్తి చేసింది. ఏనాడు కూడా రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా స్వరాష్ట్ర సాధనలో భాగస్వామ్యం అయ్యానని గర్వంగా చెప్పుకుంటా. సాధారణ ఆర్టిస్ట్ నుండి మలి దశ ఉద్యమంలో కీలకంగా పనిచేయడం చాలా గర్వంగా భావిస్తున్నాను.

















శ్రీ శ్రీశైల భ్రమరాంభిక మల్లికార్జున స్వామి వారిని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దర్శించుకున్నారను. శనివారం ఉదయం అభిషేక దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఆయనతో పాటు కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ , నాయినేని తులసీరావు , మామిడాల రవీందర్రెడ్డి, రజాక్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బాచుపల్లి మండలం పరిధిలోని సర్వేనెంబర్ 186 లో శనివారం రెండవ రోజు మండల అధికారులు అక్రమ నిర్మాణాల తొలగింపులో భాగంగా 4 బేసుమెట్లను తొలగించారు. అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

నవతెలంగాణ-దుండిగల్



చైన్ దొంగిలించిన వ్యక్తి అరెస్ట్



- మూడు తులాల పుస్తెలతాడు స్వాధీనం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఇంట్లోకి చొరబడి దొంగ మూడు తులాల పుస్తెలతాడు చోరీ చేసిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. క్రైమ్ సీఐ ఎం. అంజయ్య శనివారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జగద్గిరిగుట్ట సమీపంలోని శ్రీనివాస్ నగర్‌లో నివాసముండే షేక్ బాబా, వృత్తిరీత్యా డ్రైవర్ ఇదిలా ఉండగా రింగ్ బస్తీ చామకూర అనసూయ కుటుంబం నివాసం ఉంటున్నారు. మధ్యాహ్నం సమయంలో గేటు తలుపులు తెరిచి ఉండడంతో షేక్ బాబా వారింట్లో చొరబడి మూడు తులాల పుస్తెలతాడు చోరీ చేసి పరారయ్యాడు. చప్పుడు రావడంతో బయటికి వచ్చి ఆమె చూసేసరికి దొంగ దొంగ అరవడంతో అతను పారిపోయాడు. వెంటనే జగద్గిరిగుట్ట పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు బాలనగర్ జోన్ డీసీసీ టి.శ్రీనివాసరావు, ఏసీపీ జి. హనుమంతరావు, సిఐ కే.క్రాంతి కుమార్‌ల ఆదేశాల మేరకు డి.ఐ.అంజయ్య నేతృత్వంలో బృందం ఏర్పడి చోరీ చేసిన వ్యక్తిని చాకచక్యంగా అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించారు. అతని వద్ద నుంచి మూడు తులాల పుస్తెలతాడు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ ఎస్.ఐ.విటల్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపునకు 20 టేబుల్స్

- ఓట్ల లెక్కింపును పకడ్బందీగా, జాగ్రత్తగా నిర్వహించాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈ నెల 4వ తేదీన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపును పకడ్బందీగా, జాగ్రత్తగా నిర్వహించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుపై ఏఆర్ఓ, కౌంటింగ్ సూపర్ వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్స్‌కు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం ఆయన మాట్లాడారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు సెగ్మెంట్లలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు 20 టేబుల్స్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఓట్ల లెక్కింపు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈవీఎం ఓట్ల లెక్కింపు కంటే ముందు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభించాలన్నారు. ఉదయం 8 గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ప్రక్రియ కొనసాగించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కవర్ ఓపెన్ చేసి, డిక్లరేషన్, వాలిడిటీ, ఇన్ వాలిడ్ ఓట్లను వేరు చేసి జాగ్రత్తగా దవీకరించుకుని బండల్స్ చేసి లెక్కింపునకు సిద్ధంగా ఉంచాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఎక్కడా పొరపాటు లేకుండా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియ ఎలాంటి జాప్యం లేకుండా సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి ఆర్డీఓ శ్యామ్ ప్రకాష్, జిల్లా శిక్షణా నోడల్ అధికారి కేశు రామ్, డిస్ట్రిక్ట్ లెవెల్ మాస్టర్స్ ట్రైనర్ తిరుమలేశ, గోపాల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గన్ పార్క్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ముగింపు సందర్భంగా.. గన్ పార్క్ అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్ బండ్ వద్ద గల అమర జ్యోతి వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి, రోజాదేవి రంగరావు, మాజీ కార్పొరేటర్లు సాయి బాబా, మాధవరం రంగరావు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసిఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ భారీ ర్యాలీతో బయలుదేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ముగింపు సందర్భంగా, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న 3 రోజుల ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ నుంచి బయలుదేరి, అమరవీరుల స్తూపం (గన్ పార్క్) వద్ద ఉద్యమ రథసారథి, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఘన నివాళి అర్పించడం జరుగుతుందన్నారు. తదనంతరం గన్ పార్క్ అమర వీరుల స్థూపం నుంచి ట్యాంక్ బండ్ వద్ద గల అమర జ్యోతి వరకు నిర్వహించే క్యాండిల్ ర్యాలీని జయప్రదం చేయాలని ఆయన కోరారు. తెలంగాణ సాధనలో భాగంగా అసువులు బాసి అమరులైన అమరవీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు. వారి త్యాగాలను స్మరించుకోవలని, అమర వీరులకు ఘన నివాళులర్పిస్తున్నాం అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తీ కమిటీ మెంబర్లు, ఉద్యమ కారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతి నిధులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు



నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏ బ్లాక్ అధ్యక్షుడు పటోళ్ల నాగిరెడ్డి తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గౌరవించి, అమరుల కుటుంబాలను ఆదుకుంటుందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉద్యమకారులకు ఇండ్లు సోనియా గాంధీ నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో అందరికీ న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏండ్ల కొట్లాట, మూడు తరాల ఉద్యమం చివరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తొలి విడత, మలివిడత ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు ఈ సందర్భంగా జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమం ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేండ్లు గడుస్తున్నా తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల న్యాయం జరగలేదన్నారు. ఏసీసీ అధినేత్రి సోనియా గాంధీ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ పార్టీ పేరుతో ఉద్యమ ఆకాంక్షలను నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపు ఇస్తుందన్నారు. దానికి తాజా ఉదాహరణ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఇప్పటికే ఆరు గ్యారెంటీల హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని కృషి చేస్తుందని తెలిపారు. నిరంతరం ప్రజల కోసం ఆలోచించే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర మరింత అభివృద్ధి చెందుతుందని తెలంగాణ అమరవీరులను కోరుకున్న రాష్ట్రం ముందుకు సాగుతుందన్నారు.

ఆశాలకు ఎగ్జామ్ పెట్టే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి : సీఐటీయూ



నవతెలంగాణ-బాలానగర్

ఆశాలకు ఎగ్జామ్ పేట్టే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని హస్మత్‌పేట, కూకట్‌పల్లి, ఎల్లమ్మబండ యూపీహెచ్‌సీ ల్లో, బాలానగర్ పిహెచ్ సి లలో సీఐటీయూ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో ఆశా వర్కర్స్‌లు వినతిపత్రాలను అందజేశారు. గత సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషకాలను రూ.18 వేలకు పెంచి ఫిక్స్ వేతనంగా నిర్ణయించాలన్నారు. అదేవిధంగా గతంలో ఇచ్చినట్టుగా ఆశాలకు ప్రతినెల రెండవ తేదీననే పారితోషికాలు చెల్లించాలని తెలిపారు. ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లిస్తూ సర్టిఫికెట్ జారీ చేయాలని, అట్టి ఖర్చులకి రూ.50 వేలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ కింద రూ.5,00,000 చెల్లించాలని కోరారు. ఇస్తున్న పారితోషకంలో సగం పెన్షన్గా చెల్లించాలని, మూడు సంవత్సరాల పెండింగ్‌లో ఉన్న యూనిఫామ్‌ను వెంటనే ఇవ్వాలని తెలిపారు. పారితోషికం లేని పనులు చేయించు వద్దని, బీపీ, షుగర్ టెస్టులు ఎన్సీడీ, ఆబా కార్డ్స్ తదితర ఏఎన్ఎంల పనులను ఆశాలతో చేయించి వద్దన్నారు. ఆశాలకు పని భారం తగ్గించి, జాబ్ చార్ట్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశాలు అనిత, సబియా, పద్మ శ్రీదేవి, మంజుల, సుహాసిని, సుమలత, వినోద, సంతోషిని తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయిల చదువు అవనికే అందం



- **బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్**

నవతెలంగాణ-కూకట్‌పల్లి

అమ్మాయిల చదువు అవనికే అందం అని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్‌య అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ ప్రాంతానికి చెందిన ఎస్ మురళీకృష్ణ కుమార్తె చార్మిక షంషీగూడ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంది. ఈ నెలలో విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. అందుకు కుమార్ యాదవ్ చార్మికను శాలువాతో సత్కరించి, నగదు ప్రోత్సాకాన్ని అందించి, అభినందించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ అమ్మాయిల చదువుల శాతం పెంచడం కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ బేటి బచావో, బేటి పడావో అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. పేద కుటుంబానికి చెందిన చార్మిక అరకొర వసతులతో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదివి, మెరిట్ సాధించడం తల్లిదండ్రులకు గర్వకారణం అన్నారు. పిల్లలందరూ చెడు అలవాట్లకు అలవాటు పడకుండా, చదువులలో రాణించడానికి తల్లిదండ్రులు కృషి చేయాలి అన్నారు. అలాగే భవిష్యత్‌లో కూడా డివిజన్‌లో ప్రభుత్వ పాఠశాలలో చదివి టాపర్‌గా నిలిచే విద్యార్థులందరికీ ప్రోత్సాహాన్ని అందిస్తామన్నారు.

అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీనివాస్ రెడ్డి పూజలు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ మంజీర వాటర్ ట్యాంక్ సమీపంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో గల భక్తాంజనేయ స్వామి వారిని శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు కే.ఎస్.ఆర్ గారిని శాలువాతో సత్కరించారు. ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు కే.ఎస్.ఆర్‌కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొలన్ శ్రీనివాస్, పంగా శ్రీనివాస రావు, మామిళ్ళపల్లి శ్రీనివాస్, వంశీ, కొలన్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో, శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో, శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా, శ్రీ హనుమాన్ భక్తమండలి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ హనుమన్ జయంతి ఉత్సవాలకు, వారి యొక్క ఆహ్వానం మేరకు, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు కె.యం.ప్రతాప్ విచ్చేసి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియచేశారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తమండలి కార్యవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి



- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సి.దామోదర రాజనర్సింహా
- గాజులరామారంలో లలిత 100 పడకల మల్టీ ఫెసిలిటింగ్ హాస్పిటల్ ప్రారంభం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహ లలిత ఆస్పత్రి వర్గాలకు సూచించారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి మహాదేవపురంలో లలిత 100 పడకల మల్టీ ఫెసిలిటీ హాస్పిటల్‌ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలను హన్మంత్ రెడ్డి, జంట సర్కిళ్ల కార్పొరేటర్లు రావుల శేషగిరి, కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి, టీపీసీసీ ప్రతినిధి సొంటిరెడ్డి పున్నారెడ్డి, జంట నగరాల వై.ఎఫ్.సి.ఏ.అధ్యక్షులు దంపటోయిన శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్‌చార్జి భీమ్ భరత్, ఆస్పత్రి చైర్మెన్ జగదీశ్వర్ రెడ్డి గుర్రాల, డైరెక్టర్ల బృందంతో జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజానర్సింహ మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం అందించాలానే లక్ష్యంతో లలిత హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అత్యాధునిక పరికరాలతో అనుభవజ్ఞులైన వైద్య నిపుణులతో ఇంత పెద్ద ఆస్పత్రి ప్రారంభించడం ఎంతో సంతోషకరం అన్నారు. పేద ప్రజలకు అందు బాటులో ఉండే విధంగా తక్కువ ఫీజులతో నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆస్పత్రి యాజమాన్యానికి సూచించారు. అనంతరం లలిత ఆసుపత్రి చైర్మెన్ డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి గుర్రాల మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్షను లేకుండా పేద ప్రజలకు,రోగులకు సకాలంలో మెరుగైన వైద్యాన్ని అందించాలానే లక్ష్యంతోనే ఈ ప్రాంతంలో లలిత 100 పడకల మల్టీ ఫెసిలిటీ హాస్పిటల్ ను ప్రారంభించామని తెలిపారు. తమకు స్థానిక నాయకులు ప్రజలంతా సహకరించాలని కోరారు. హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ఆస్పత్రి యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కస్తూరి బాలరాజ్, విజయ్ రామిరెడ్డి, అడ్వకెట్ యస్.కమలాకర్, తెలంగాణ సాయి, దరువు అంజన్న, సిద్దనోళ్ల సంజీవరెడ్డి, లలిత హాస్పిటల్ సీఈఓ. హరీష్ రెడ్డి, ఎండీ వై.యాదగిరి రెడ్డి, కో ఆర్డినేటర్ పట్నాల జానకిరామయ్య పాల్గొన్నారు.

బహుళ అంతస్తు భవనంపై చర్యలు తీసుకోవాలి





- డీసీకి వినతి పత్రం అందజేసిన సీపీఐ నేతలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సమస్యగా మారిన బహుళ అంతస్తు భవనంపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నేతలు డీసీకి వనతి పత్రం అందజేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గిరినగర్ ప్రాంతంలో పక్కింటి వారి స్థలాన్ని ఆక్రమించి నిర్మిస్తున్న బహుళ అంతస్తు నిర్మాణం సమస్యాత్మకంగా మారిందన్నారు. సదరు ఇంటి యజమాని గరిగే శేఖర్ ముదిరాజ్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నరసింహకు మాజీ కౌన్సిలర్ పి.నరసయ్య ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వంగాల శ్రీనివాస్, సిపిఐ శ్రేణులతో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణదారుడి విషయంలో గతంలో అనేక మార్లు టౌన్ ప్లానింగ్ సెక్షన్లో ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని డి.సీ. దృష్టికి తీసుకువచ్చారు. బహుళ అంతస్తు భవనం పక్కనే ఉన్న రేకుల ఇంట్లో శనివారం మధ్యాహ్నం ఇంట్లో భోజనాలు చేస్తున్న సమయంలో ఐదు అంతస్తుల భవనం నుంచి గోవా కర్ర రేకుల రూమ్ మీద విరిగిపడి తృటిలో ప్రాణాపాయం ప్రమాదం తప్పిందని పేర్కొన్నారు.పేదలు ఫిర్యాదు చేస్తే పట్టించుకోని అధికారులు బడాబాబుల కొమ్ము కాస్తూ సర్కిల్ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై సీపీఐ గిరినగర్ శాఖ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయాన్ని ముట్టడించి డి.సీ.కి టౌన్ ప్లానింగ్ అధికారులకు సమస్యను వివరించారు. గతంలో మున్సిపల్ ఉన్నప్పుడే నిర్మించుకున్న ఇంటిని స్థలం నాదని పైన తెలిపిన నిర్మాణదారుడు గరిగే శేఖర్ ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తూ పైన స్లాబులు రెండు పీట్ల మేరకు జరిగి కట్టుకొని టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారుల ఆదేశాలను కూడా బేఖాతారు చేస్తూ బహుళ అంతస్తుల నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. టౌన్ ప్లానింగ్, ఉప కమిషనర్ ల హామీ మేరకు 6/6/24 వరకు చూసి చట్టరీత్యా చర్యలు తీసుకొని పక్షంలో పెద్ద ఎత్తున సీపీఐ స్థానికులతో కలిసి సర్కిల్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఐ సహాయ కార్యదర్శి కే.దుర్గయ్య, శాఖ కార్యదర్శి ఎండి యాకుబ్, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు వి.హరినాథ్ రావు, మండల కార్యవర్గ సభ్యులు చర్లపల్లి రాములు, బాబు, నర్సింగ్, స్థానికులు బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ గాజుల రామారం జంట సర్కిళ్ల పరిధిలోని పలు ప్రాంతాలలోని హనుమాన్ దేవాలయాల్లో శనివారం హనుమాన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధి కైసర్ నగర్ షణ్ముఖపురంలో సాయిబాబా ఆధ్వర్యంలో జరిగినటువంటి హనుమాన్ జయంతి ఉత్సవాల్లో స్థానిక కార్పొరేటర్ గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావులశేషగిరి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ, శ్రీనివాస్, బాలకృష్ణ, పద్మ ప్రసాద్ ,సాయి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లెలగూడ అంబేద్కర్ విగ్రహం నుండి అమరవీరుల స్తూపం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ కార్పొరేటర్ సిద్దాల లావణ్య, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మీర్ పేట్

24 గంటలూ వెలుగుతున్న వీధి దీపాలు

నవతెలంగాణ-హయత్ నగర్

విద్యుత్‌ను ఆదా చేయాల్సిన ప్రభుత్వ అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మన్సూరాబాద్‌లోని సౌత్ ఎండ్ పార్క్ వద్ద ఉన్న హై మాక్స్ లైట్స్ 24 గంటలూ వెలుగుతూనే ఉన్నాయి.





నవతెలంగాణ- నాగోల్

నాగోల్‌లోని బండ్లగూడ ఆనంద్ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాల వద్ద పగటి పూట వెలుగుతున్న వీధి దీపాలు.

ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ - సంతోష్ నగర్

పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఖండిస్తూ సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంతోష్ నగర్ చౌరస్తాలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా జిల్లా నాయకులు అబ్దుల్ సత్తార్, ఎం. బాలు మాట్లాడుతూ ఇజ్రాయిల్ పాలస్తీనాపై చేస్తున్న దాడులు అత్యంత దుర్మార్గం, హీనమైనవిగా అభివర్ణించారు. ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి అరాచకాలకు పాల్పడదు అని అన్నారు. కానీ ఇజ్రాయిల్ ప్రభుత్వం దుర్మార్గంగా పిల్లలపై, మహిళలపై, వృద్ధులపై, నివాస ప్రాంతాలపై, బాంబులు కురిపిస్తూ పైశాచిక ఆనందం పొందుతుందని మండిపడ్డారు. ఇప్పటివరకు 36వేలకు పైగా పాలస్తీనా ప్రజలను పొట్టన పెట్టుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది మంది క్షతగాత్రులయ్యారని అన్నారు. ఆహారం, కనీసం మంచినీళ్లు లేక విలవిల్లాడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఈ దాడులను ఆపాలని ప్రపంచ దేశాలను కోరారు. ఈ నిరసనలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. విటల్, ఎం.మీనా, పి.నాగేశ్వర్, అబ్దుల్ సత్తార్, పి.బాలు, ఎం.శ్రావణ్ కుమార్, మహేష్ దుర్గే, గులాంనసీర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

• టీయూఎఫ్ నేతలు

నవతెలంగాణ - తుర్కయంజాల్

తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టీయూఎఫ్ నేతలు కోరారు. రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నేతలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీయూఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరగా అమలు చేసేలా కృషి చేయాలని కోరారు. మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా ఉద్యమకారులకు న్యాయం చేస్తుందని అన్నారు. మల్‌రెడ్డి రాంరెడ్డిని కలిసిన వారిలో ఉద్యమకారుల ఫోరం ఆర్గనైజర్ కారింగుల నరేందర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు దుగ్గాని శ్యామల, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి బాబూలాల్, ఇతర ఉద్యమకారులు ఉన్నారు.



డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్‌కు మాతృ వియోగం



నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్ మాతృమూర్తి ఇబ్రం నర్సమ్మ అనారోగ్యంతో శనివారం ఉదయం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి బాలాపూర్ గ్రామంలోని ఇబ్రం శేఖర్ నివాసానికి చేరుకొని మాతృమూర్తి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె వెంట బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సంరెడ్డి వెంకట్ రెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరస్తుల అకౌంట్స్ ఫ్రీజ్

దేశంలోనే మంచి ఫలితాలను సాధిస్తున్న సీసీఎస్ పోలీసులు



నవతెలంగాణ - సిటీబ్యూరో

రోజుకో తీరులో సైబర్ నేరస్తులు రెచ్చిపోతున్నారు. వందలాది మందిని మోసం చేస్తున్న నేరస్తులు మాయమాటలతో కోట్లు కొల్లగొడుతున్నారు. సైబర్ నేరస్తుల చేతిలో చిక్కి నిండా మునిగిన బాధితుల ఫిర్యాదులను ఇతర రాష్ట్రాలల్లో పోలీసులు పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇదిలావుండగా నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాలతో సీసీఎస్ పోలీసులు సైబర్ నేరాలపై వెంటనే స్పందిస్తున్నారు. బాధితుల నుంచి ఫిర్యాదులపై సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేయడంతోపాటు విచారణ వేగవతం చేస్తున్నారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాలు దాటి విచారణ చేస్తూ నేరస్తులను అరెస్టు చేస్తున్నారు. సైబర్ నేరస్తుల నుంచి డబ్బులను సైతం రికవరీ చేసి బాధితులకు అప్పగిస్తున్న సందర్భాలున్నాయి. తాజాగా గత మే1 నుంచి 31 వరకు సైబర్ నేరస్తులకు సంబంధించిన వివిధ బ్యాంక్ అకౌంట్స్‌లో రూ.4,09,23,21 కోట్లను సీసీఎస్ పోలీసులు ఫ్రీజ్ చేశారు. కోర్టు అనుమతులతో బాధితులకు ఆ డబ్బులను అందజేయనున్నారు. సిబ్బంది అంకితభావంతో పనిచేయడం, దేశంలోనే హైదరాబాద్ కమిషనరేట్ పేరుప్రతిష్టలను మరింత పెంచడంతో సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి సీసీఎస్ పోలీసులను ప్రత్యేకంగా అభినందించారు. నగరవాసులు సైబర్ నేరస్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సీపీ కోరారు. వాట్సాప్, సోషల్‌మీడియా, టెలిగ్రామ్స్‌లల్లో తెలియని లింక్స్‌ను క్లిక్ చేయొద్దని సూచించారు.

ఉద్యమాలు, పోరాటాల ద్వారానే తెలంగాణను సాధించుకున్నాం

• వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీతా రెడ్డి



నవతెలంగాణ - చైతన్యపురి

ఉద్యమాలు, పోరాటాల ద్వారానే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఎవరో దయతలిస్తే రాలేదని మహేశ్వరం నియోజకవర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీతా రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఆర్కేపురంలో ఆమె మాట్లాడుతూ కేసీఆర్ చేసిన పోరాటపటిమతో, ఉద్యమ ఆకాంక్ష వల్లనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కల సహకారమైందని అన్నారు. తెలంగాణ తెచ్చింది, ఇచ్చింది సోనియా గాంధీ అని, సోనియాగాంధీ తెలంగాణ దేవతని వాదించే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక ప్రశ్న అని... బ్రిటిష్ ప్రభుత్వం ఆనాడు భారతదేశానికి స్వాతంత్రం ఇచ్చింది అప్పటి బ్రిటిష్ ప్రధానమంత్రి క్లెమెంట్ అట్లీ.. అతనిని దేవుడు అనుకుందామా అని ప్రశ్నించారు. వారికి కూడా మన దేశ స్వాతంత్ర సమరయోధులతో కూడా సమానంగా గౌరవం ఇద్దామా అని ప్రశ్నించారు. కొంతమంది ఉద్యమకారులు కూడా ప్రభుత్వానికి వంత పాడడం బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఎవరు దయతలిచి ప్రేమతో ఇవ్వలేదన్నారు. పోరాటాలు, కొట్లాట ద్వారానే తెలంగాణను సాధించుకున్నామని తెలిపారు. ఎన్నాళ్లు ఇలాంటి మాయమాటలు చెప్పి తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే అడుగడుగునా ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో పోరాటాలకు కూడా వెనుకడుగు వేయమని హెచ్చరించారు.

జీఎస్ఐ సంస్థ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన నాగమోహన్

నవతెలంగాణ - నాగోల్

జీఎస్ఐ సంస్థ అభివృద్ధికి ఆర్.నాగమోహన్ 34 ఏండ్ల పాటు ఎంతో కృషి చేశారని డిప్యూటీ డైరెక్టర్ జనరల్ లయన్ ప్రసాద్ సింగ్ అన్నారు. నాగమోహన్ విరమణ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనను డీడీజీలు ఆన్మాఆన్ ఆచార్య ఎస్ఎన్ మహా పాత్ర అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మధిర సత్యనారాయణతో పాటు జీఎస్ఐ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కలిసి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులోని బండ్లగూడలో గల జియా లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సౌత్రెన్ రీజియన్‌లో నాగమోహన్ 1990లో లోయర్ డివిజన్ క్లర్క్‌గా చేరి అంచెలంచెలుగా ఎదుగుతూ ఉన్నత పదవులను పొందారని గుర్తు చేశారు. నాగమోహన్ స్ఫూర్తిగా తీసుకొని ప్రతీ ఉద్యోగి జీఎస్ఐ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు రత్నమాల, కే.పావని, ఎం.కళ్యాణి, ఐ.ఝాన్సీరాణి పాల్గొన్నారు.





బాలల కథలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తాయి

• కార్పొరేటర్ నిమ్మల సునీతా శ్రీకాంత్ గౌడ్

నవతెలంగాణ - బడంగ్‌పేట్

నేటి సమాజంలో బాలల కథలు విజ్ఞానం, వినోదంతో పాటు మంచి చెడుల తారతమ్యం తెలుపుతూ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తాయని నాదర్‌గుల్ 9వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల సునీతా శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్‌గుల్ గ్రామానికి చెందిన ప్రముఖ బాల సాహితీవేత్త పైడిమర్రి రామకృష్ణ రచించిన తాజా బాలల కథల సంపుటి 'నాదర్‌గుల్ కథలు' పుస్తకాన్ని కార్పొరేటర్ శనివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాదర్‌గుల్ కథల సంపుటిలో మొత్తం 32 కథలున్నాయని, ఈ కథలన్నీ బాలలకోసం సృష్టించిన కథలని అన్నారు. ఈ కథలన్నీ పూర్వకాలానికి చెందిన వాతావరణంలో నాదర్‌గుల్ చుట్టుపక్కల ప్రాంతాల్లో జరిగినట్లు రాసిన కథలని తెలిపారు. ప్రతి కథలో బాలలకు నీతితో పాటు మంచి సందేశాన్ని అందించే విధంగా ఉన్నాయని అన్నారు. బాలలకోసం 8 కథా సంపుటాలు వెలువరించిన పైడిమర్రి రామకృష్ణ అనేక బాలసాహిత్య పురస్కారాలతోపాటు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి, సాహితీ పురస్కారాలను అందుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం బాలసాహిత్య పరిషత్ కోశాధికారిగా సేవలందిస్తున్నారని కొనియాడారు. అనంతరం పైడిమర్రి రామకృష్ణను పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిమ్మల రవికాంత్ గౌడ్, భాగ్యనగర్ రైతు సహకార సంఘం బ్యాంకు డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి, చేగూరి అమరేందర్ రెడ్డి, తోట అరవింద్ రెడ్డి, మహేందర్ యాదవ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, శ్రీధర్ ముదిరాజ్, యాత్తం వెంకటేష్ యాదవ్, జెనిగ నర్సింగ్ యాదవ్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్



నవతెలంగాణ- నాగోల్

నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మర్రిపల్లి గ్రామంలో వృద్ధురాలి మెడలో నుంచి గుర్తు తెలియని ఇద్దరు దుండగులు బంగారు గొలుసును లాక్కెలిన ఘటన శనివారం చోటుచేసుకుంది. నాగోలు పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ పి. పరశురాం తెలిపిన వివరాల ప్రకారం.. మర్రిపల్లి గ్రామానికి చెందిన గడ్డం కౌసల్య అనే వృద్ధురాలు శనివారం ఉదయం తమ ఇంటికి ఎదురుగా ఉన్న మారేడు చెట్టుకు పూజ చేస్తుండగా అకస్మాత్తుగా ఇద్దరు గుర్తుతెలియని దుండగులు ముఖానికి మాస్కులు ధరించి, నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనంపై వచ్చి అద్దె ఇల్లు ఉందా అని అడిగారు. ఆమె పరిసర ప్రాంతాలలో ఉందని వారికి సమాధానమిస్తుండగా.. వాహనంపై వెనుక కూర్చున్న వ్యక్తి ఆమె మెడలో ఉన్న ఐదు తులాల బంగారు గొలుసును బలవంతంగా లాక్కొని వెళ్లిపోయారు. వెంటనే బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

'పేదలకు సాయం చేయడంలోనే ఆనందం'



నవతెలంగాణ - ఎల్బీనగర్

పేదలకు సాయం చేయడంలో ఉన్న ఆనందం మరెక్కడ దొరకదని రైస్ ఏటీఎం అధినేత దోసపాటి రాము అన్నారు. రాకొహిల్స్ కాలనీలోని రైస్ ఏటీఎమ్ దగ్గరకు వచ్చిన పేదలకు శనివారం ఆయన బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఆకలితో ఉన్న మనిషికి సాయం చేస్తే వచ్చే ఆనందం, తృప్తి మరెక్కడ దొరకదని అన్నారు. ఈ విషయం తెలియక చాలా మంది ఎక్కడెక్కడో ఆనందం కోసం వెళ్లి డబ్బులు ఖర్చు చేసి అలసిపోతున్నారని అన్నారు. ఐదేండ్లుగా పేదలకు బియ్యం పంపిణీ చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర, సూర్య రెడ్డి, కరణ్ పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



నవతెలంగాణ - బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్‌గూడ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రాఘవేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్‌గారి శ్రీపాల్ రెడ్డి, రామిడి కృష్ణారెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - బడంగ్‌పేట్



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మామిడిపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డిలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిల్ల జంగయ్య, లాల్ సతీష్ గౌడ్, మంకాల భాస్కర్, లాల్ శేఖర్ గౌడ్, గుర్రన్ని శ్రీనివాస్, కళ్లెం నరేష్ గౌడ్, లాల్ విజయ్ గౌడ్, ఆదిల్ల నరేందర్, కుమ్మర చెన్నయ్య, రాజు ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- నాగోల్

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని నాగోల్ డివిజన్‌లో



విజయ గార్డెన్‌లోని ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత నాగోల్ డివిజన్ ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంగా శ్యామ్, రావుల శ్రీనివాస్ గౌడ్, కన్న యాదవ్, రాము గౌడ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -నాగోల్

నామాల గుండు హనుమాన్ ఆలయంలో హనుమన్



జయంతి వేడుకల్లో టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త పాల్గొని ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, గుండ శ్రీనివాస్, బుషెట్టి శ్రీనివాస్, నర్సింహరావు, వెంకటేశ్వర్‌రావు, ఐవీఎఫ్ అదనపు కార్యదర్శి కటకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - సంతోష్‌నగర్



హనుమాన్ జయంతి వేడుకలను శనివారం ఆలయ కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు మేక సురేందర్ రెడ్డి, చాతిరి మధుసూదన్ సాగర్, గూడూరు మధుసూదన్ రెడ్డి, చీర తిరుమలేష్, చేగోని సురేష్ గౌడ్, గోగి రెడ్డి అంజి రెడ్డి, బిల్లకంటి కిరణ్ కుమార్, బీసుకుంట్ల సతీష్ గౌడ్, ముద్ద కళ్యాణ్ చక్రవర్తి, బబ్బూరి ఆనంద్ కుమార్ గౌడ్, సంబరాజు శైలజ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ గెలుపు కోసం ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - మీర్‌పేట్

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి గెలవాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ కార్పొరేటర్ బైగళ్ల బాలమణి శనివారం జిల్లెలగూడ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి మరోసారి గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో సైతం ఇండియా కూటమి గెలుపును ఎవ్వరూ ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్లు అక్కి మాధవి, గజ్జల రామచందర్, కో ఆప్షన్ సభ్యులు పల్లె జంగయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామిడి గోపాల్ రెడ్డి, చల్లా బాల్‌రెడ్డి, సిద్దాల శ్రీశైలం, బైగళ్ల ఓం ప్రకాష్, కాళ్ళ కుమార్, సంతోష్, సిదేశ్వర్ చారి, పరశురాం, పద్మా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయి తేజ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - సంతోషనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ దుర్గా భవాని కాలనీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండె సాయి తేజ జన్మదిన వేడుకలను శనివారం కర్మన్ ఘాట్ ఆలయం మాజీ ధర్మకర్త బండారి శ్రీనివాస్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ గుండె వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తర్వాత హనుమాన్ జయంతి సందర్భంగా కర్మన్ ఘాట్ ఆంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



కొత్త చట్టాలపై పోలీసులకు అవగాహన



నవతెలంగాణ - జూబ్లీహిల్స్

వెస్ట్ జోన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో, కొత్త క్రిమినల్ చట్టాలపై ఎర్రగడ్డలోని డాన్ బోస్కో కాలేజీ ఆవరణలో పోలీసులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఎస్సార్ నగర్ ఏసీపీ వెంకటరమణ, ఎస్సార్ నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి, బోరబండ ఇన్‌స్పెక్టర్ వీరశేఖర్‌తో కలిసి పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ సవరణ బిల్లు 2023, భారతీయ న్యాయ సంహిత బిల్లు 2023, ఫైనాన్స్ గృహ వ్యవహారాలు, భారతీయ నాగరికత సురక్ష సంహిత బిల్లు 2023, భారతీయ శిక్షా బిల్లు 2023, మొదలగు క్రిమినల్ చట్టాలపై పోలీసు అధికారులకు అవగాహన శిక్షణ తరగతులు జరుగుతున్నాయి.

మహిళల సాధికారతకు ప్రభుత్వం కృషి చేయాలి



నవతెలంగాణ - ధూల్ పేట్

మహిళల సాధికారతకు ప్రభుత్వం కృషి చేయాలని చాంద్రాయణ గుట్ట ఐద్వా మహిళా సంఘం అధ్యక్షురాలు మీసాల లక్ష్మమ్మ డిమాండ్ చేశారు. చాంద్రాయణ గుట్ట జోన్‌లో ఐద్వా మహిళా సంఘం నూతన కమిటీ ఏర్పాటు చేశారు. నియోజకవర్గం పరిధిలో ఉన్నటువంటి ఏడు డివిజన్లో నుంచి వచ్చినటువంటి మహిళల తోటి మహిళ సంఘం కర్తవ్యాలు, గత కార్యక్రమాల సమీక్ష, భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించినటువంటి నిర్ణయాలపై చర్చించారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ అధ్యక్షులుగా లోక్సాని కవిత, కార్యదర్శిగా మీసాల జ్యోతి, ఉపాధ్యక్షు లుగా మేరాజ్ బేగం, సహాయ కార్యదర్శిగా సుజాత, లక్ష్మమ్మ ఉపాధ్యక్షులుగా ప్రభావతి, పూర్ బేగం, గౌస్యాబేగం, ట్రెజరర్గా జాతీయ బేగం, ఫాతిమా, ఊరభాను, నిర్మలమ్మ నాయకులుగా ఎన్నుకున్నారు.



మూడో ఫిస్ట్ బాల్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-కంటోన్మెంట్

తెలంగాణ ఫిస్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోయిన్ పల్లి క్రీడా మైదానంలో శనివారం మూడో ఇంటర్ డిస్ట్రిక్ వన్డే ఫిస్ట్ బాల్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను తెలంగాణ ఫీస్ట్ బాల్ అసోసియేషన్ చైర్మెన్ జంపన ప్రతాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ఫిస్ట్ బాల్ పోటీలకు మంచి ఆదరణ ఉంటుందని, రానున్న రోజుల్లో ఇతర క్రీడల మాదిరిగానే ఫీస్ట్ బాల్‌కు ప్రత్యేక క్రేజ్ వస్తుందన్నారు. రాష్ట్ర ఫీస్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి కొమ్ము వెంకట్ మాట్లాడుతూ తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి 15 జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయని, ప్రతిభ కనబరిచిన జట్ల కు ధ్రువీకరణ పత్రాలు, మెడల్స్ అందజేయనునట్టు తెలిపారు. రాష్ట్ర ఫిస్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి కొమ్ము వెంకట్ తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి ప్రభు కుమార్ గౌడ్, ఉపాధ్యక్షుడు భరత్, అజిత్, శ్రీకాంత్, వర,పవన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు కార్మిక బీమా కార్డులు తీసుకోవాలి

- అడ్డాల వద్ద సౌకర్యాలు కల్పించాలి
- సీఐటీయూ సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి టి.మహేందర్



నవతెలంగాణ-ఓయూ

భవన నిర్మాణ కార్మికులందరూ కార్మిక బీమా కార్డులు తీసుకోవాలని సీఐటీయూ సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి. టి.మహేందర్ అన్నారు. లాలాపేట్ లేబర్ అడ్డా వద్ద భవన నిర్మాణ కార్మికులకు సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మిక బీమా కార్డులను ఆయన ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా టి.మహేందర్ మాట్లాడుతూ లాలాపేట్ అడ్డా మీద అనేక మంది పేదలు ఉంటారని, వారికి ఎలాంటి సౌకర్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారు అనారోగ్యానికి గురైనా, భవనాలు నిర్మిస్తున్నప్పుడు పని సమయంలో ప్రమాదం జరిగినా గతంలో ఎలాంటి సౌకర్యాలు ఉండేవి కాదని చెప్పారు. అయితే వారికి ప్రత్యేకమైన లేబర్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చెయ్యాలని కొన్ని సంవత్సరాలు కొట్లాడితే ప్రభుత్వాలు లేబర్ బోర్డులు ఏర్పాటు చేయడంతో అసంఘటిత కార్మికులకు కొన్ని సౌకర్యాలు అందుతున్నాయని అన్నారు. కార్మిక బీమా కార్డు వల్ల అసంఘటిత కార్మికులకు అనేక ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. పని సమయంలో ఎలాంటి ప్రమాదం జరిగినా, పిల్లల పెండ్లీలు చేసినా, మరణించినా వారి కుటుంబానికి దాదాపు రూ. 6,30,000 వరకు సహాయం అందుతుందన్నారు. దీనిని అందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే వీరికి మూత్ర శాలలు మంచినీళ్ల, సౌకర్యం కల్పించాలని కోరారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 44 లు లేబర్ చట్టాలను తుంగలో తొక్కి 4 లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని అన్నారు. పట్టణ ఉపాధి హామీ కల్పించి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాల్సిందిగా డిమాండ్ చేశారు. అడ్డాల వద్ద షెడ్లు ఏర్పాటు చేసి మంచి నీళ్ల సౌకర్యం కల్పించి ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేసి అసంఘటిత కార్మికులను ఆదుకోవాలన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులందరూ కలిసి పోరాడాలన్నారు. ఆధార్ కార్డు ఆధారంగానే ఇన్సూరెన్స్ కార్డులు రెన్యువల్ చేసి కొత్త కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జోన్ నాయకులు మధు, లాలపెట్ అడ్డా (సీఐటీయూ) నాయకులు భాస్కర్ నర్సింహా, వెంకటేష్, ఉపేందర్, విజయ, కమల, వెంకటయ్య, ఎల్లయ్య. విజయ్,ఆంజనేయులు స్వోచ, సోమేశ్, పాల్గొన్నారు.



విధులకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో హెూంగార్డు మృతి

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

బోర్వెల్ వాహనం ఢీకొట్టడంతో హెూంగార్డు మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉప్పల్ హిల్స్ కురుమ నగర్ ప్రాంతానికి చెందిన మొగుళ్ళ లింగయ్య (48) సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ లో హెూంగార్డ్ గా పని చేస్తున్నాడు. శుక్రవారం ఇంటి దగ్గర నుంచి ద్విచక్ర వాహనంపై డ్యూటీకి వెళ్తుండగా రామంతపూర్ ప్రగతి నగర్ కమాన్ వద్దకు రాగానే వెనుక నుంచి నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ అతివేగంగా వచ్చి బోర్వెల్ వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో కింద పడిపోయాడు. లింగయ్య కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 ఫోన్ చేయగానే వారు వచ్చి లింగయ్యను ఉప్పల్‌లోని ఒక ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా ఆయన అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న సుల్తాన్ బజార్ ఇన్ స్పెక్టర్ యస్ శ్రీనివాసా చారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు జరిపించారు. అనంతరం ఆయన కుటుంబానికి కొంత ఆర్థిక సాయం అందించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుని కుమా రుడు మనోహర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఓయూ

ఓయూ కాంగ్రెస్ విద్యార్థి నాయకుడు, ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరుడు వలిగొండ నరసింహ ఆధ్వర్యంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన వేడుకలు శనివారం ఓయూలో నిర్వహించారు. కేక్ కట్ చేసి, 300 మంది విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షల పుస్తకాలు అందజేశారు. ముఖ్యఅతిథిగా ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొ. అర్జున్ రావు హాజరై మాట్లాడుతూ కుతాడి వీరేశం తో ఉన్న వ్యక్తిగత అనుబంధంతో రావడం జరిగిందన్నారు. ఈ తరం ఆదర్శంగా తీసుకోగలిగిన నాయకులలో వేముల వీరేశం ఉంటారని, అట్టడుగు వర్గాల నుంచి విలువలు విశ్వసనీయతో ఎదిగిన నాయకుడు వేముల వీరేశం అన్నారు. సీనియర్ విద్యార్థి నాయకులు బండి శ్రీనివాస్, జంపాల రాజేష్, నవీన్ యాదవ్ వీరేశంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వలిగొండ నరసింహ మాట్లాడుతూ నిత్యం విద్యార్థి ,నిరుద్యోగులు, యువత ప్రజల కోసం పరితపించే ప్రజా నాయకుడు వేముల వీరేశం అన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పరిపాలనలో నిర్లక్ష్యానికి గురైన ఉస్మానియా యూనివర్సిటీ నిధులు నియామకాలు, విద్యా వ్యవస్థ బడ్జెట్ గురించి మొట్టమొదటిసారి అసెంబ్లీలో మాట్లాడి, ముఖ్యమంత్రితో మాట్లాడి యూనివర్సిటీ అభివద్ధిలో తన వంతు కషి చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేకంగా విన్నర్స్ పబ్లికేషన్ అధినేత ప్రసన్న హరికష్ణ కతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాండు యాదవ్, సోపంగి అఖిల్ ,పార్థు, వీరేష్, వేదాంథ్ మౌర్య చంద్రశేఖర్, జీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ రోగులు

సానుకూల దృక్పథంతో ఉండాలి

- అపోలో క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

క్యాన్సర్ రోగులు సానుకూల దక్పథంతో ఉండాలని అపోలో క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ విజయ ఆనంద్ రెడ్డి తెలిపారు. అపోలో క్యాన్సర్ సెంటర్స్ (హైదరాబాద్), క్యూర్ ఫౌండేషన్ ఇండియా ఆధ్వర్యంలో, జూబ్లీహిల్స్‌లోని అపోలో క్యాన్సర్ సెంటర్స్‌లో ప్రపంచ క్యాన్సర్ సర్వైవర్స్ డే శనివారం నిర్వహించారు. ఆస్పత్రి లాబీలో కేర్‌టేకర్‌లు, క్యాన్సర్ నుంచి బయటపడిన వారు 'విక్టరీ బెల్' ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ రోగులకు ధైర్యమే కొండంత అండ అన్నారు. ఇది తాను ప్రత్యక్షంగా చూశానన్నారు. ధైర్యమే ముందుకు నడిపిస్తుందని తెలిపారు. అపోలో హాస్పిటల్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీత రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం మానవ చైతన్యానికి నిదర్శనమన్నారు. క్యాన్సర్‌తో జీవనం సాగిస్తున్న వారిని అభినందించడం, గౌరవించడం, మద్దతు ఇవ్వడం దీని లక్ష్యమన్నారు. ఇది చికిత్సలో ఉన్న వారికి కూడా స్ఫూర్తినిస్తుందని తెలిపారు. విక్టరీ బెల్ నమ్మకం, విజయానికి చిహ్నంగా నిలబడుతుందన్నారు. క్యాన్సర్‌ను అధిగమించవచ్చని ఇది గుర్తు చేస్తుం దన్నారు. సంరక్షకులు, రోగులు అందరికీ వందనాలు తెలియజేస్తున్నామని చెప్పారు. క్యాన్సర్‌తో పోరాడడంలో మీ ధైర్యసాహసాలు ఎందరికో స్ఫూర్తిని ఇస్తూ ఉంటాయన్నారు. ఈ సందర్భంగా క్యాన్సర్‌పై ధైర్యంగా పోరాడినందుకు, చికిత్స పొందుతున్న క్యాన్సర్ రోగులకు స్ఫూర్తిని నింపేందుకు.. క్యాన్సర్‌పై విజయం సాధించిన వారిని సత్కరించారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికి బహుమతులు అందజేశారు.

ఇంటీరియర్ డిజైన్‌లో

ప్రతిభావంతులకు ఎక్సలెన్స్ అవార్డులు



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ హైదరాబాద్ రీజినల్ చాప్టర్ (ఐఐఐడి- హెచ్‌ఆర్సీ) బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్‌లో నిర్వహించిన తమ 15వ ఎడిషన్ వార్షిక ఈవెంట్‌లో ఇంటీరియర్ డిజైన్‌లో అత్యుత్తమ ప్రతిభావంతులకు 14 విభాగాలలో 42 మందికి శనివారం అవార్డులు అందజేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఇంటీరియర్ డిజైన్ రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అత్యుత్తమ ప్రతిభావంతులను ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024 పేరిట ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిథిగా కిమ్స్ హాస్పిటల్స్ చైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి.భాస్కర్‌రావు హాజరై ఇద్దరు ప్రముఖ నిపుణులు ఏఆర్.అపర్ణ బిదార్కర్, సుప్రజా రావు,ఇంటీరియర్ డిజైన్ రంగానికి చేసిన విశేష కషికి వారిని సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఇంటీరియర్ డిజైనర్ల వలన హైదరాబాద్ మహా నగరానికి ప్రపంచవ్యాప్తంగా గొప్ప పేరు వచ్చిందని తెలిపారు. గత రెండు ముడు దశాబ్దాల కాలంలో హైదరాబాద్ రూపురేఖలను మార్చడంలో ఆర్కిటెక్ట్లు, ఇంటీరియర్ డిజైనర్లు ముఖ్య పాత్ర పోషించారాని, మనుషుల ఆనందం కోసం ఇంట్లో లేదా ఆఫీసుల్లో ఆహ్లాదకరమైన వాతావరణం కోసం ఇంటీరియర్ డిజైనర్ల పాత్ర కీలకంగ మారిందన్నారు.

ఈ సందర్భంగా ఐఐఐడి హెఆర్సీ చైర్‌పర్సన్ ఏఆర్, పల్లవి అంచూరి మాట్లాడుతూ ఐఐఐడి-హెచ్‌ఆర్సీ డిజైన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024 తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌లోని ఇంటీరియర్ డిజైన్ కమ్యూనిటీ అపారమైన ప్రతిభ అంకితభావానికి నిదర్శనమని అన్నారు. ఐఐఐడి హెఆర్సీ గౌరవ కార్యదర్శి నవీన్ కుమార్ చలసాని మాట్లాడుతూ "మా డిజైనర్ల సజనాత్మకత, విజయాన్ని ప్రదర్శించే ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌ను వరుసగా 15వ సంవత్సరం నిర్వహించడం తమకు గర్వకారణమని, అభివద్ధి చెందుతున్న డిజైన్ ఎక్సలెన్స్‌కి ఇది నిజమైన వేడుక అన్నారు. అవార్డుల కన్వీనర్ ఏఆర్ రవి అంచూరి, కో-కన్వీనర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.



ఓయూలో కొత్వాల్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఓయూ

మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మెన్ ఓబ్దుల్లా కొత్వాల్ పుట్టినరోజు వేడుకలు శనివారం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఎదుట ఓయూ పీహెచ్డీ విద్యార్థి ఎండీ. రహీం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జంపాల రాజేష్ , కంపాటి వెంకట్ గౌడ్, పల్స, ఆంజనేయులు గౌడ్ ,రఘు , శ్రవణ్ విద్యార్థులు పాల్గొన్నారు.



ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఓయూ

తార్నాక కూడలిలో లక్ష్మీ గణపతి దేవాలయంలో శనివారం మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి ఆంజనేయ స్వామికి క్షీరాభిషేకం, సింధూర అలంకరణ, ఆకు పూజ అర్చనలు, సర్వసేవలు తదితర పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆంజనేయుని కపతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం బండ శివారెడ్డి ఆధ్వర్యంలో తార్నాక చౌరస్తాలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమానికి 3 వేలకు పైగా భక్తులు, స్థానికులు, ప్రజలు హాజరయ్యారు. హనుమాన్ జయంతి వేడుకలు మహా జాతరను తలపించాయి. ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ నియోజకవర్గంలోని వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు.

ఉర్దూ గజల్ సమగ్ర అనువాదకుడు లక్ష్మాణాచారి



నవతెలంగాణ - ముషీరాబాద్

తెలుగు సాహిత్యంలో గజల్ ది ఒక ప్రత్యేక స్థానం అని, ఇనుగుర్తి లక్ష్మాణాచారి రచించిన గజల్ పారడైజ్ సైతం ప్రత్యేకమైనదని ప్రముఖ కవి ఏనుగు నరసింహారెడ్డి అన్నారు.ఉర్దూ గజల్ సమగ్ర అనువాదకుడు లక్ష్మాణాచారి అని అన్నారు. తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో శనివారం ఇనుగుర్తి లక్ష్మాణాచారి రచించిన గజల్ పారడైజ్ పుస్తకాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏనుగు నరసింహారెడ్డి బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్దూ గజల్స్ ను పూర్తిగా అనువాదం చేసిన ఏకైక వ్యక్తి ఇనుగుర్తి లక్ష్మాణాచారి అని అన్నారు. సామల సదాశివ చాలా వరకు గజల్ అనువాదాలు చేసినా గజల్ ను పూర్తిగా చేయలేదని తెలిపారు. తెలంగాణ సాహితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అనంతోజు మోహన్ కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి మాట్లాడుతూ తెలంగాణ సాహిత్య చరిత్రలో కరీంనగర్ జిల్లాది ప్రత్యేకమైన స్థానం అని, చాలా మంది బహుభాషా వేత్తలను అందించిందన్నారు. అలాంటి నేల నుంచి ఈరోజు లక్ష్మణాచారి రావడం, వారి వారసత్వానికి కొనసాగింపు అని తెలిపారు. కృతి అంకితం తీసుకున్న బాసర ట్రిపుల్ ఐటీ అధ్యాపకులు డా. బి.బాలకృష్ణ మాట్లాడుతూ తమ విద్యార్థి ఈ స్థాయికి రావడం గర్వంగా ఉందని తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు కోటేశ్వరరావు మాట్లాడుతూ తమ విద్యార్థి లక్ష్మాణాచారి తొమ్మిదో తరగతిలోనే శతకం రాశాడని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన మోహన్ కృష్ణ మాట్లాడుతూ పాతికేండ్ల వయస్సులోనే లక్ష్మాణాచారి గొప్ప విజయం సాధించాడని, మంచి పరిశోధకుడు తనలో ఉన్నాడని చెప్పారు. ఈ సంకలనాన్ని సయ్యద్ ముజాహిద్ ఆలీ పరిచయం చేశారు. తొలి ప్రతిని లక్ష్మాణాచారి తల్లి భాగ్యలక్ష్మికి అందజేశారు. ఈ సభలో ప్రముఖ కవులు శ్రీనివాస్ గౌడ్, నస్రీన్ ఖాన్, శాంతా రావు, సలీమ, అశోక్, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



ఎకె ఫైన్ జ్యువెల్స్ జూబ్లీహిల్స్‌లో తమ ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ని పునఃప్రారంభించేటప్పుడు ఐజిఐ సర్టిఫికేషన్‌తో ఓపెన్ సెట్టింగ్ పోల్కీ జ్యువెలరీలో స్ట్రాంగ్‌హెూల్డ్‌ను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నాయని వివరించారు. ఐజిఐ సర్టిఫికేషన్‌తో ఎక్స్‌క్లూజివ్ పోల్కీ కలెక్షన్‌తో ఎకె ఫైన్ జ్యువెల్స్ హైదరాబాద్‌లోని మొదటి స్టోర్ అని ఆ సంస్థ ప్రతినిది యుగల్ పర్వానీ తెలిపారు. ఓపెన్ సెట్టింగ్ ఐజిఐ సర్టిఫైడ్ పోల్కీ జ్యువెలరీతో మీరు కస్టమ్-డిజైన్ చేసిన ముక్క కోసం వెతుకుతున్న సరైన బహుమతిని ఎంచుకోవడంలో సహాయం కావాలన్నా లేదా ఆభరణాల కొనుగోలుపై నిపుణుల సలహా కావాలన్న తమ ప్రత్యేక బృందం మీకు అసాధారణమైన సేవ మద్దతును అందించడానికి ఇక్కడ ఉందన్నారు. నవతెలంగాణ-బంజారాహిల్స్



పాలపై అవగాహన ర్యాలీ

నవతెలంగాణ - బంజారాహిల్స్

ప్రపంచ పాల దినోత్సవం సందర్భంగా ప్రజలలో పాలు, పాల పదార్థాలలో ఉన్న పోషక విలువలు, వాటి వినియోగం వల్ల కలిగే లాభాల గురించి అవగాహన పెంచడం కోసం హెరిటేజ్ రీజనల్ హెడ్ రాము ఆధ్వర్యంలో శనివారం హెరిటేజ్ ఉద్యోగులు,సిబ్బంది,పెద్ద సంఖ్యలో బంజారా హిల్స్ లోని కేబీఆర్ పార్క్ ప్రధాన రహదారి నుండి జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్ వరకు సుమారు 5 కిలో మీటర్లు కాలినడకన ర్యాలీ నిర్వహించారు. అలాగే అవగాహన సదస్సు జరిగింది.

'పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ హింసను ఆపాలి'



నవతెలంగాణ - ధూల్‌పేట్

పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ హింసను ఆపాలని సీపీఐ(ఎం) చాంద్రాయణ గుట్ట జోన్ సెక్రెటరీ ఎల్ కోటయ్య డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) చాంద్రాయణ గుట్ట జోన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలస్తీనా ప్రజల మీద ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలన్నారు. అక్కడ ఉన్నటువంటి అమాయకుల ప్రాణాలను రక్షించాలని ఐక్యరాజ్యసమితి చెప్పినటువంటి నిర్ణయాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు ఇజ్రాయిల్ ప్రభుత్వం గాజా ప్రజలను దిగ్బంధనం చేస్తూ అక్కడి ప్రజలకు ఆహారం వైద్య సహాయం అందుకుండా కక్షపూరితంగా వ్యవహరించడం దుర్మార్గమని అన్నారు. ఇజ్రాయిల్ గాజా ప్రజల పట్ల కఠిన వైఖరి అనుసరిస్తూ కక్ష పూరితమైనటువంటి వైఖరిని వీడనాటడం లేదని చెప్పారు. హమాస్ తీవ్రవాదుల తోటి యుద్ధం అన్న పేరుతోటి అమాయకమైనటువంటి పాలస్తీనా ప్రజలను హింసించడం ఎంత మాత్రం సరైనది కాదన్నారు. గాజాపైన ఇజ్రాయిల్ చేస్తున్నటువంటి యుద్ధానికి సపోర్ట్ చేస్తున్నటువంటి సామ్రాజ్యవాద శక్తులన్నీ కూడా అమాయకమైన పాలస్తీనా ప్రజలకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ప్రజల పరిస్థితిని అర్థం చేసుకొని వెంటనే యుద్ధాన్ని ఆపటానికి కావలసిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ప్రపంచ దేశాలన్నీ ఏకతాటిపై కొచ్చి యుద్ధాన్ని ఆపుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంద్రాయణ గుట్ట జోన్ కమిటీ సభ్యులు ఎం లక్ష్మమ్మ, ఎస్ కిషన్, ఏ కృష్ణ , మహిళా సంఘం నాయకులు ఎల్ కవిత, ఎస్ జ్యోతి, పూర్భాను, గౌసియా బేగం, మిరాజ్ బేగం, జాకియా బేగం, సుజాత, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గోవధను అరికట్టడంలో రాజకీయ పార్టీలు పూర్తిగా విఫలం

నవతెలంగాణ-అంబర్‌పేట

కేవలం ఒక వర్గం ఓట్ల కోసమే గోవధను అరికట్టడంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌవర అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ ఆందోళన వ్యక్తం చేశారు. రోజురోజుకు గో సంతతి తగ్గుతుండటంతో రానున్న రోజుల్లో గోవులు పూర్తిగా అంతరించి పోయే ప్రమాద ముందని, భవిష్యత్ తరం కేవలం గోవులను మ్యూజియాల్లో చూడాల్సిన పరిస్థితి ఎదురుకాబోతోందని ఆయన పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పణ్ ఆధ్వర్యంలో కాచిగూడలోని గోశాల ఫెడరేషన్ కార్యాలయంలో శనివారం మహానంది గోశాల, శ్రీ బాలాజీ గోశాలలకు పశువుల కోసం 'మినరల్ మిక్చర్ ప్యాకెట్‌ను ఆయన పంపిణీ చేశారు. బక్రీద్ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి ఓల్డ్ సిటీకి విచ్చల విడిగా గోవులను తరలిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం, జీహెచ్ఎంసీ కమీషనర్, రాష్ట్ర డీజీపీ చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పణ్ ప్రేమ్చంద్ మునోద్, వినీత్ బుహారా, అన్మోల్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కళాశాలలకు రెడ్ కార్పెట్ వేస్తున్న ఇంటర్ బోర్డ్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

కార్పొరేట్ కళాశాలలకు ఇంటర్ బోర్డు రెడ్ కార్పెట్ వేస్తుందని ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి విమర్శించింది. శనివారం ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమాజంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ ఇంటర్ బోర్డ్ కార్పొరేట్ కళాశాలలకు ఊడిగం చేసే బోర్డ్ అని విమర్శించారు. అఫిలియేషన్ ప్రక్రియ పూర్తి చేయక ముందే నూతన సంవత్సర విద్యార్థులు ఇంటర్ అడ్మిషన్లు చేపట్టవచ్చని ప్రకటన చేశారని, దాని మూలంగానే నేడు గుర్తింపు లేని కళాశాలల్లో మరల విద్యార్థులు అడ్మిషన్లు పొందారని ఆరోపించారు. ప్రధానంగా హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిలాల్లో ఇంటర్ బోర్డ్ అనుమతులు లేకుండా 150 పైగా కళాశాలలు నడుస్తున్నాయంటే బోర్డ్ అధికార యంత్రాంగం ఏ విధంగా కార్పొరేట్ కళాశాలలకు వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణలు నిజమే అని తెలుస్తుందన్నారు.అధికారులు తక్షణమే గుర్తింపు లేని కళాశాలను సీజ్ చేసి, విద్యార్థులు కళాశాల యాజమాన్యంకు కట్టిన ఫీజులను వాపసు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు టి.సత్య ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్, అనీల్, బాలు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

- కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత
- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. శనివారం నిజాం కాలేజీలో ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలకు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించి ఓట్ల లెక్కింపు ఈ నెల 4న చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలో 13 లోకేషన్లలో 16 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలలోకి ఎలాంటి వస్తువులు, మొబైల్ ఫోన్లు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఉదయం ఎనిమిది గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఉంటుందన్నారు. కౌంటింగ్ సిబ్బందిని జూన్4న ఉదయం 5:30 నుండి 6 గంటలలోగా అబ్జర్వర్ సమక్షంలో రాండమైజేషన్ చేసి టేబుల్ వారీగా కేటాయిస్తారని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌కు ఒక అబ్జర్వర్‌ను కేటాయించారని తెలిపారు. అబ్జర్వర్ టేబుల్ వద్ద ఇద్దరు మైక్రో అబ్జర్వర్లు ఉంటారని, ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఉంటారని తెలిపారు. పొలిటికల్ పార్టీల ఏజెంట్ల సమక్షంలో 4న ఉదయం స్ట్రాంగ్ రూం లను తెరవడం జరుగుతుందని తెలిపారు.



అసెంబ్లీ సెగ్మెంట్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు..

పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు మూడు అసెంబ్లీ సెగ్మెంట్ కేంద్రాలలో ప్రత్యేక హాల్‌లో జరుగుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోని కమలానెహ్రూ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన చార్మినార్ అసెంబ్లీ సెగ్మెంట్ ఓట్ల లెక్కింపు కేంద్రంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఉస్మానియా యూనివర్సిటీ సెంటర్ ప్రో.రాం రెడ్డి ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో ఏర్పాటు చేసిన సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ ఓట్ల లెక్కింపు కేంద్రంలో జరుగుతుందని తెలిపారు. కంటోన్మెంట్ అసెంబ్లీ బై ఎలక్షన్‌కు సంబంధించి సికింద్రాబాద్‌లోని సిఎస్ఐబిటి, వెస్లీ కాలేజ్‌లో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రంలో జరుగుతుందని వివరించారు. జిల్లాలో ఓట్ల లెక్కింపుకు 1200 మంది కౌంటింగ్ సిబ్బందిని, వెయ్యి మందికి పైగా ఇతర సిబ్బందిని నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి, హైదరాబాద్ అడిషనల్ కలెక్టర్, సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎన్నికల అడిషనల్ కమిషనర్ అలివేలు మంగతాయారు, హైదరాబాద్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాలను సాధిస్తాం

- బీఆర్ఎస్ యువ నాయకులు ప్రవీణ్ రాజ్

నవతెలంగాణ-ముషీరాబాద్



తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరుగక కృషిచేసి అమరులైన అమరవీరుల ఆశయాలను సాధించడానికి కృషి చేస్తామని బీఆర్ఎస్ యువ నాయకులు ప్రవీణ్ రాజ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రాజు మాటాడుతూ నీళ్ల, నిధులు నియామకాలకు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో సస్యశ్యామలంగా విరజిల్లిందన్నారు. అమరవీరుల ఆశయ సాధనలకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం కృషి చేశారని ప్రభుత్వంలో ఉన్నా లేకున్నా వారి అడుగుజాడల్లోనే నడుస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో తీవ్ర తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంటామని ప్రజలు ఎల్లప్పుడూ తమ వైపే ఉంటార న్నారు. అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని రాష్ట్ర అవతరణ దినోత్సవంలో అమరవీరులకు ఘన నివాలులర్పించి వారిని స్మరించుకుంటామని తెలిపారు.

రాష్ట్ర సాధనకు ప్రాణత్యాగం చేసిన అమరులకు ఘన నివాళి



- తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులి గారి గోవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రాణ త్యాగం చేసిన అమరులకు ఉద్యమ వందనాలని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులి గారి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పదవ అవతరణ దినోత్సవం సందర్భంగా అమరవీరులకు రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన నివాలులర్పించారు. ఈ సందర్భంగా పులిగారి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడిచిన అమరవీరుల త్యాగాల స్ఫూర్తి ప్రతి ఒక్కరి గుండెల్లో ఉంటుందన్నారు. వారి త్యాగ ఫలితమే నేడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని ప్రతి ఒక్కరు అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.

సూపరింటెండెంట్ అబ్దుల్ బాసిద్ ఉద్యోగ పదవి విరమణ మహోత్సవం..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రజక, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్‌ల సూపరింటెండెంట్ అబ్దుల్ బాసిద్ ఉద్యోగ పదవి విరమణ వీడ్కోలు సందర్భంగా ఆయనకు పూలమాలవేసి శాలువాతో సన్మానించిన ఐఏఎస్ అధికారులు బి.రామయ్య, బాల మాధవి, మేనేజింగ్ డైరెక్టర్ మల్లయ్య బట్టు, మేనేజింగ్ డైరెక్టర్లు ఎం చంద్రశేఖర్, విమలాదేవి, ఉదయ్ ప్రకాష్, వివిధ సంఘాల నాయకులు ఆశన్న, డి నాగరాజు, రాకేష్ ,వెంకటేశ్వర్ కాలనీ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణలు సొసైటీలు ఏర్పాటు చేసుకోవాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



నాయి బ్రాహ్మణులు కొత్త సొసైటీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిటాల యాదగిరి అన్నారు. శనివారం సాలార్జంగ్ మ్యూజియం చెత్తబజార్‌లో గల కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా నాయి బ్రాహ్మణులు 15 మంది ఒక సొసైటీగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సొసైటీలు ఏర్పాటుకు ఆధార్ కార్డు, కుల, ఆదాయ, నివాస గృహం పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకంతో పాటు 15 మంది ఒక సొసైటీగా ఏర్పడాలన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం అందించే రుణాలకు ఈ సొసైటీల ద్వారానే లబ్ధి చేకూరుతుందన్నారు. మరిన్ని విషయాల కోసం 9346414969 నెంబర్లను సంప్రదించవచ్చు అన్నారు.

హనుమాన్ జయంతి ఎంతో ప్రత్యేకం

- బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతమ్ రావు



నవతెలంగాణ-అంబర్‌పేట:

ప్రతి ఒక్క హిందువు హనుమాన్ జయంతిని ఎంతో సంతోషంగా జరుపుకుంటారని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు అన్నారు. అనంతరం హనుమాన్ జయంతి సందర్భంగా నల్లకుంట డివిజన్‌లోని హనుమాన్ దేవాలయంలో గౌతమ్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ ప్రజలంతా సుఖః సంతోషాలతో కలిసి మెలిసి ఉండాలని కోరుకున్నానని గౌతమ్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ బిజెపి నేతలు పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్షలను వాయిదా వేయాలి

- లేకపోతే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం
- రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య హెచ్చరిక

నవతెలంగాణ-హిమాయత్ నగర్



రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలను నాలుగు వారాల పాటు వాయిదా వేయాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ నీల వెంకటేష్ ఆధ్వర్యంలో శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిరుద్యోగ అభ్యర్థుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ 13 ఏళ్ల తరువాత గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేశారని, నిరుద్యోగ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధం కావడానికి సమయం సరిపోదన్నారు. అంతేకాకుండా 9వ తేదీన హెచ్ఎల్, ఐబీ పరీక్షలు ఉన్నాయని, కాబట్టి గ్రూప్-1 పరీక్షలను నెల రోజులు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా పరీక్షలు నిర్వహించాలని ప్రయత్నిస్తే నిరుద్యోగుల్లో ప్రభుత్వానికి తీవ్రమైన వ్యతిరేకత వస్తుందని ఆయన హెచ్చరించారు. హెచ్ఎల్, ఐబీ పరీక్షలతో 12 రాష్ట్రాలలో గ్రూప్-1 పరీక్షలు వాయిదా వేయడం జరిగిందని, ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా వాయిదా వేయడం మంచిదన్నారు. నిన్న మేడ్చల్ జిల్లాకు చెందిన గ్రూప్-1 అభ్యర్థిని ప్రభుత్వ విధానాలతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రూప్-1 పోస్టులు కేవలం 563 మాత్రమే కాదని, సుమారు 1,600 పోస్టులు ఉన్నా యని ఆయన స్పష్టం చేశారు.అలాగే గ్రూప్-2లో రెండు వేల పోస్టులు, గ్రూప్-3లో మూడు పోస్టులు ఖాళీగా ఉన్నాయని గుర్తు చేశారు.గత ప్రభుత్వం నిరుద్యోగులకు వ్యతిరేకంగా అవలంభించిన విధానాలతో ఓడిపోయిందని, గడిచిన అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీ విజయం కోసం నిరుద్యోగులు, ఉద్యోగులు ఎంతో కృషి చేశారని ఆయన గుర్తు చేశారు.అనంతరం సౌత్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రూప్-1 పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అమరణ నిరాహారదీక్ష చేపడతానని హెచ్చరించారు.తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి అన్వర్ మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్షలకు సిద్ధం కావడానికి సిలబస్ చాలా ఎక్కువగా ఉందని, కావున వెంటనే పరీక్షలను వాయిదా వేయాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని, అవసరమైతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి తాము సిద్ధమేనని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు జి.అనంతయ్య, నాయకులు శివకుమార్, నిరుద్యోగులు పాల్గొన్నారు.

గ్యాస్ డెలివరీ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో ఇండియన్, హెచ్‌పీ, భారత్ ఏజెన్సీలలో పని చేస్తున్న గ్యాస్ డెలివరీ వర్కర్స్‌కు కనీస వేతనాలు చెల్లించకుండా శ్రమ దోపిడీకి గురవుతున్న డెలివరీ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. డెలివరీ వర్కర్స్ తమ సొంత వాహనాలను ఏర్పా టు చేసుకొని డీజిల్, మెయింటనెన్స్ ఖర్చులు భరిస్తూ గ్యాస్ ఏజెన్సీల నుండి ఒక్క రూపాయి వేతనం లేకుండా వినియోగదారుల నుండి కొంత వసూలు చేసుకొని తమ పొట్ట గడుపుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని గ్యాస్ ఏజెన్సీలకు రాష్ట్ర అసోసియేషన్ ఉండగా గ్యాస్ డెలివరీ వర్కర్స్‌కు యూనియన్ ఉండొద్దని కక్షగట్టి కార్మికులను నానా రకాల ఇబ్బందులకు గురి చేయటాన్ని ఆయన తప్పుబట్టారు. గ్యాస్ ఏజెన్సీలకు కేంద్ర ప్రభుత్వం ప్రతి సిలీండర్‌కు రూ.33.43 పైసలు వినియోగదారునికి చేరవేసిన గ్యాస్ డెలివరీ వర్కర్స్‌కు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుంటే గ్యాస్ ఏజెన్సీదారుడే తమ జేబులో వేసుకొని వినియోగదారుల నుండి వసూలు చేసుకోమ్మని ప్రోత్సహిం చటం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర వ్యాపితంగా జరుగుతున్న గ్యాస్ డెలివరీ వర్కర్స్ సమ్మె న్యాయమైన సమ్మె అని వారు చాలా కాలంగా శ్రమ దోపిడితో పాటు ఏ చట్టానికి నోచుకోకుండా ఉంటూ నేడు తెగించి రాష్ట్ర వ్యాపితంగా చేస్తున్న ఈ సమ్మెకు ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర సమితి సంపూర్ణంగా మద్దతు తెలియ జేస్తూ వారి పోరాటంలో రాష్ట్ర వ్యాపితంగా ఏఐటీయూసీ శ్రేణులు పాల్గొని, వారికి అండగా నిలబడతామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వం తాత్సర్యం చేస్తే రాష్ట్ర వ్యాపితంగా ఏఐటీయూసీ పోరాటాలు, ఉద్యమాలకు శ్రీకారం చూడుతుందని ఆయన హెచ్చరించారు.

బైకు దొంగల ముఠా పట్టివేత

- 19 బైకుల స్వాధీనం..

నవతెలంగాణ-మెహిదీపట్నం





హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ స్టేషన్‌ల పరిధిలలో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ఒక ముఠాను సైఫాబాద్ క్రైమ్ పోలీసులు ఏసీపీ సంజయ్ కుమార్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ నరేష్, ఎస్ఐ నిరంజన్ నేతృత్వంలో శుక్రవారం అరెస్టు చేశారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. రాజేంద్రనగర్ చింతల్ మెట్ ప్రాంతంలో ఎంబ్రా యిడరీ వర్క్ చేసే అక్బర్ మీర్జా అలియాస్ గుడ్డు (54), నాంపల్లి ప్రభుత్వ ఆస్పత్రి దగ్గర నివసిస్తూ డ్రైవర్ పనిచేసే అబ్దుల్ సలీం ఖాన్ (55), బహదూర్ పుర నివాసి హైదర్ ముస్వీ(34), మాసబ్ ట్యాంక్ లోని సురేష్ బాయ్స్ హాస్టల్లో వంట మనిషిగా పని చేసే మంచి కంటి రాజు(38) లు ఒక ముఠాగా ఏర్పడి హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలలో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పార్కు చేసి ఉన్న బైకులను తమ దగ్గర ఉన్న మాస్టర్ కీ సహాయం తో తాళం తీసి ఎత్తుకెళ్తున్నారని, గతంలో వారి నుండి దొంగతనానికి గురైన 19 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు వారు వివరించారు. గతంలో కూడా వీరి పైన బైక్ దొంగతనాలకు సంబంధించిన కేసులు వివిధ పోలీస్‌స్టేషన్లలో ఉన్నట్లు నిందితుడు సలీం ఖాన్ పైన నగర పోలీసులు గతంలో పీడీయాక్ట్ కూడా నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఉద్యమకారులను, గీతాన్ని అవమానించిన బీఆర్ఎస్ ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్ కుమార్ యాదవ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్



అధికారంలో ఉండగా ఉద్యమకారులను, తెలంగాణ గీతాన్ని అవమానించిన బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వారికి దక్కుతున్న గుర్తింపును తట్టుకోలేనీ కేసీఆర్ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిపై అవాకులు చవాకులు పేలడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్ కుమార్ యాదవ్ శనివారం అన్నారు. తెలంగాణ అధికారిక చిహ్నంలో రాచరిక పోకడలను అవలంబించి, అన్నం పెట్టే రైతన్నలను తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారుల జాడ లేకుండా చిహ్నాన్ని తయారు చేసి పది సంవత్సరాలు తెలంగాణలో చిందులేసిన బీఆర్ఎస్ కు కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం బుద్ధి చెబుతుందని చెప్పారు. అమాయక ప్రజలను రెచ్చగొడు తూ తెలంగాణ ఉద్యమం తానే చేశానని, ఇన్ని రోజులు చెప్పుకుంటూ పబ్బం గడిపిన కేసీఆర్‌కు, ప్రస్తుతం ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి చిహ్నం మార్పుతో ఉద్యమకారులకు దక్కుతున్న ప్రాధాన్యాన్ని కేసీఆర్ కుటుంబం జీర్ణించుకోలేకపోతుందన్నారు. తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం వస్తుందంటూ విద్యార్థులు, యువకులను రెచ్చగొట్టి వారి మరణానికి కారణమైన కేసీఆర్ 10 సంవత్సరాలు అధికారాన్ని అనుభవించి ఉద్యోగాల ఊసులేకుండా ఎంతో మంది యువకుల ప్రాణాలు తీశారన్నారు. తెలంగాణలోని కాంట్రాక్టులన్నీ ఆంధ్రా వాళ్లకు అప్పగించి కమిషన్లు తిన్న కేసీఆర్ ఆస్కార్ అవార్డు గ్రహీత అయిన కీరవాణి తోటి తెలంగాణ గీతానికి సంగీతం సమకూర్చితే ఆంధ్ర వాడు అని అనడం గురిగింజ సామెతను గుర్తు చేస్తుందని ఎద్దేవా చేశారు.తెలంగాణ ప్రజలను ప్రగతి భవన్, సెక్రటేరియట్ గేటును తాకనివ్వని కేసీఆర్ కు దొరల ఆనవాళ్లను కూకటి వేళ్ళతో పెకిలించి వేస్తున్న రేవం త్ రెడ్డి పాలనపై గొంతు చించుకోవడం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని విమర్శించారు. తెలంగాణ ఆవిర్భా వ దశాబ్ది ఉత్సవాలకు ముఖ్య అతిథిగా వచ్చేస్తున్న సోనియ మ్మకు తెలంగాణ ప్రజలంతా స్వాగతం పలుకుతామని ఆయన స్పష్టం చేశారు.

గతం కంటే మెరుగైన విద్యుత్ సేవలు

- డీఈ శ్యాంసుందర్ రెడ్డి

నవతెలంగాణ-మెహిదీపట్నం



విద్యుత్ వినియోగదారులకు గతంలో కంటే మెరుగైన విద్యుత్ సేవలు అందజేస్తున్నామని మెహిదీపట్నం డివిజనల్ ఎలక్ట్రిక్ ఇంజనీర్ శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. గతంలో కంటే ఈ వేసవిలో డిమాండ్ అధికంగా ఉన్నప్పటికీ వినియోగదారులకు అంతరాయంలేని విద్యుత్‌ను సరఫరా చేస్తున్నట్లు ఆయన చెప్పారు. వర్షాలు, చెట్లు విరిగిపోవడం లేదా లైన్ మెయింటెనెన్స్‌ల కోసం కొన్నిసార్లు విద్యుత్ సంఫరాలో అంతరాయం ఏర్పడ్డప్పటికీ తాము తక్షణం స్పందించి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఏవైనా అవాంతరాలు ఏర్పడితే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయాలని ఆయన తెలిపారు. గోల్కొండ డివిజన్ వినియోగదారులు గోల్కొండ ఏడి 9440812996, గోల్కొండ ఏఈ 9440813034, గోల్కొండ ఫ్యూస్ ఆఫ్ కాల్ 9490619782, లంగర్ హౌస్ ఫ్యూజ్ ఆఫ్ కాల్ 9490619784, లంగర్ హౌస్ ఎఈ 9440813041, షేక్‌పేట ఫ్యూజ్ ఆఫ్ కాల్ 9490619 794, షేక్ పేట ఏఈ 9440816318, మెహిదీపట్నం డివిజన్ వినియోగదారులు మెహీదీపట్నం ఫ్యూజ్ ఆఫ్ కాల్ 9490619796, మెహిదీపట్నం ఏఐ 94408 13039, రేతిబౌలి ఫ్యూజ్ ఆఫ్ కాల్ 9490619780, రేతిబౌలి ఏఈ 9440813032, మాసబ్ ట్యాంక్ ఫ్యూజ్ ఆఫ్ కాల్ 9490619790, మాసబ్ ట్యాంక్ ఏఈ 9440 813033, సూర్యనగర్ ఫ్యూజ్ ఆఫ్ కాల్ 9490619784, మెహిదీపట్నం ఏడి 9440812997, ఏసీ గార్డ్స్ డివిజన్ వినియోగదారులు ఏసీ గార్డ్స్ ఫ్యూస్ ఆఫ్ కాల్ 9490619786, ఏసీ గార్డ్స్ ఏఈ 9440813037, ఆసిఫ్ నగర్ ఫ్యూజ్ ఆఫ్ కాల్ 9490619792, ఆసిఫ్ నగర్ ఏఈ 9440813036, విజయనగర్ కాలనీ ఫ్యూస్ ఆఫ్ కాల్ 9490619788, విజయనగర్ కాలనీ ఏఈ 944081 3035, ఎస్సీ గార్డ్స్ ఏడి 9440812995 లకు కాల్ చేస్తే సమస్య పరిష్కారం చేసేందుకు సంబంధిత అధికారులు వెంటనే కృషి చేస్తారని ఆయన తెలిపారు.

హైదరాబాద్‌ను రెండో రాజధాని చేయాలి



- సౌత్ ఇండియా జాయింట్ యాక్షన్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

హైదరాబాద్‌ను రెండవ రాజధాని చేయాలని సౌత్ ఇండియా జాయింట్ యాక్షన్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ రెండో రాజధాని ఏర్పాటు వల్ల యూపీఎస్సీ, ఎస్ఎస్సీ వంటి ప్రత్యేక రిక్రూట్‌మెంట్ బోర్డులు హైదరాబాద్‌లోనే ఉంటాయన్నారు. దక్షిణ భారతదేశానికి సుప్రీంకోర్టు బెంచ్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయన్నారు. విభజన హామీలను బీజేపీ విస్మరించిందన్నారు. 10 ఏండ్ల బీజేపీ ప్రభుత్వంలో తెలంగాణకు ట్రైబల్ యూనివర్సిటీ వచ్చిన ఇంకా అడ్మిషన్స్ ప్రారంభం కాలేదని మండిపడ్డారు. బీజేపీ ఉత్తరాది రాష్ట్రాలకు నిధులు ఎక్కువ కేటాయిస్తుందని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిజమైన ఉద్యమకారులకు ఆత్మగౌరవం కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాల స్ఫూర్తితో
సాధించుకున్న స్వరాష్ట్రంలో ఆర్థిక సమానత్వం,
స్వావలంబన దిశగా సాగిపోదాం..
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు


పదేండ్ల పండుగ



రాష్ట్ర ఏర్పాటుకు నేటితో పదేండ్లు

- ఉద్యమంలో హైదరాబాద్ పాత్ర మరువలేనిది
- నేడు 'తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం'





నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితో నేటితో పదేండ్లు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ఊదిన గడ్డ హైదరాబాద్. స్వరాష్ట్రం కోసం మహానగరం మొత్తం 'జై తెలంగాణ' నినాదంతో మార్మోగింది. ఉద్యమ సమయంలో ఉస్మానియా యూనివర్సిటీ పాత్ర మరువలేనిది. 2009 నుంచి 2014లో రాష్ట్రం సాధించుకునే వరకు జరిగిన అన్ని రకాల పోరాటాలు, ఉద్యమాలు, పరిణామాలకు హైదరా బాద్ వేదికైంది. ఎందరో యువతీ, యువకులు బలిదానాలు చేయగా.. శ్రీకాంతాచారి లాంటి వారెందరో ప్రాణాలు కోల్పోయారు.

ఉద్యమాల గడ్డ హైదరాబాద్

తెలంగాణ ఉద్యమ సమయంలో హైదరాబాద్ గడ్డ కీలకంగా మారింది. తొలి, మలిదశలో నగరం పాత్ర మరువలేనిది. అన్ని పరిణామాలు, పోరా టాలకు నగరం వేదికైంది. ముఖ్యంగా చార్మినార్, ఉస్మానియా విశ్వవిద్యాలయం, సికింద్రాబాద్, తార్నాక, రాజ్‌భవన్, గన్‌పార్కు, ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్డు, ఎల్బీనగర్, ఇందిరా పార్కు లాంటి ప్రాంతాల నుంచి ఎక్కువగా ఉద్యమాలు, పోరా టాలు ఉవ్వెత్తిన ఎగిసిపడ్డాయి. అమరుల త్యాగా లను సైతం ఇక్కడి నుంచే ఎత్తిపట్టారు. మానవ హారాలు సైతం నిర్వహించారు. ఎల్బీనగర్ అత్యంత కీలకంగా మారింది. తుది దశ ఉద్యమంలో శ్రీకాం తాచారి ఎల్బీనగర్ చౌరస్తాలోనే ఒంటికి నిప్పంటిం చుకున్నారు. హాస్పిటల్‌కు తరలిస్తుండగా 'జై తెలం గాణ' అంటూ అసువులు బాశారు. ఈ బలిదా నంతోనే తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది

గడిచిన పదేండ్లలో ప్రగతి ఇలా..

గడిచిన పదేండ్లలో హైదరాబాద్‌లో చాలా మార్పులు జరిగాయి. రంగారెడ్డితో విడిపోయి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాగా ఏర్పాటైంది. ఇక నగర శివారు ప్రాంతాలైన రంగారెడ్డి, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాల్లో కొత్తగా పలు కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు అందుబాటులోకి వచ్చాయి. సాగర తీరంలో పార్యటక సొబగులు ఏర్ప డ్డాయి. కొత్త ఐకానిక్ భవనాలు సైతం అందుబాటులోకి వచ్చాయి. హుస్సేన్‌నాగర్ తీరం లో నూతన సెక్రెటరియట్ భవనం నిర్మించారు. ఈ భవనం ఎదురుగా అమర వీరుల స్మారకం, ఎన్టీఆర్ మార్గ్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేశారు. మెరుగైన రవాణా సౌకర్యం కోసం నగరంలో మెట్రో అందుబాటులోకి వచ్చింది. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తర్వాత నిరంతర విద్యు త్ అందుబాటులోకి వచ్చింది. నగరంలోని పరిశ్ర మలు, గృహాలకు 24 గంటల విద్యుత్ సరఫరా జరు గుతోంది. నగరానికి నలు దిక్కులా నాలుగు సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్స్ నిర్మాణం కొనసాగుతోంది. నిమ్స్ తరహాలో వీటి పనితీరు ఉండనుంది. కొత్తగా సైబరాబాద్ కమిసరేట్ ఏర్పాటైంది. మేడిపల్లి వద్ద రాచకొండ కమిషనరేట్ కోసం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. 2వేల పడకలతో నిమ్స్ రెండో బ్లాక్ పనులు కొనసాగుతున్నాయి. ఇక బంజా రాహిల్స్‌లో ఐకాన్ మోడల్‌గా హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్ అందుబాటులోకి వచ్చింది.

నగరంలో ఫ్లైఓవర్స్ సంఖ్య పెరిగింది. హైటెక్ సిటీ, మాదాపూర్, గచ్చిబౌలి లాంటి ప్రాంతాల్లో కొత్త కంపెనీలు రావడంతో ఆయా ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందాయి. దుర్గం చెరువు వద్ద తీగల వంతెన అందు బాటులోకి వచ్చింది. రాంనగర్ నుంచి ఇందిరా పార్కు స్టీల్ బ్రిడ్జి అందుబా టులోకి వచ్చింది. గడిచిన పదేండ్లలో చేపట్టిన పనుల్లో కొన్ని ఇప్పటికే పూర్తయి అందుబాటులోకి రాగా.. మెట్రో ఎంజీబీఎస్ టు ఫలక్‌నుమా వరకు పనులు పెండింగ్‌లో ఉన్నాయి.






రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సిద్ధమైన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్



























బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పానుగంటి రేణుక ఉపేందర్‌కు మంజూరైన డబుల్ బెడ్ రూమ్ ఇంటి గృహ ప్రవేశానికి శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. నవతెలంగాణ-కాప్రా



మున్సిపల్ సర్కిల్ 27లో రాబోయే వర్షాకాలంకి ముందస్తు ప్రణాళిగా ఎమర్జెన్సీ టీం, వాహనాలను డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.రానున్న వర్షాకాలం దృష్ట్యా ముందస్తు అప్రమత్తంగా ఉండాలని టీం సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో డీఈలు రంజిత్ రెడ్డి, కార్తీక్, ఏఈలు లక్ష్మి, రవళి, అరుణ్ మున్సిపల్ అధికారి లాలిష్, సిబ్బంది విజయ రామారావు తదితరులు నవతెలంగాణ అల్వాల్

తుంగతుర్తి రవికి పితృ వియోగం

● నివాళ్లర్పించిన పలువురు ప్రముఖులు



నవతెలంగాణ-బోడుప్పల్

కాంగ్రెస్ పార్టీ పీర్జాదిగూడ కార్పొరేషన్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి తండ్రి భిక్షపతి చారీ (75) శనివారం ఉదయం అనారోగ్యంతో తన నివాసంలో మతి చెందారు. భిక్షపతి చారీ మరణ వార్త తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, పీర్జాదిగూడ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా నేతలు అధిక సంఖ్యలో హాజరై భిక్షపతి చారీ మృతదేహానికి నివాళులర్పించారు. పీర్జాదిగూడ కార్పొరేషన్‌లోని వైకుంఠ దా మంలో కుటుంబ సభ్యులు, కలిసి అంత్యక్రియలు నిర్వహించారు.

యువకుడిపై బీరు బాటిళ్లతో దాడి



నవతెలంగాణ-ఉప్పల్

యువకుడిపై బీరు బాటిళ్లతో గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసిన సంఘటన, ఉప్పల్ పోలీస్ స్టేషన్‌కి కూత పెట్టు దూరంలో జరిగింది. స్థానికు లు, బాధిత బంధువులు తెలిపిన వివరాల ప్రకారం నాచారంకు చెందిన ఆదిత్య శనివారం తన స్నేహితుని పెండ్లి రోజు సందర్భంగా ముగ్గురు మిత్రు లతో కలిసి తెల్లవారు జామున టిఫిన్ చేయడానికి ఉప్పల్‌కు వెళ్లాడు. అక్కడ సాయి అనే వ్యక్తి, అతని అనుచరులు బీర్ బాటిల్‌తో ఆదిత్యపై దాడి చెయ్యగా గాయపడిన అతన్ని నాచారంలోని ప్రసాద్ హాస్పిటల్‌కు తరలించారు. ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. దాడి చేసిన సాయి పై గతంలో ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో గంజాయి, దొంగతనం కేసులు ఉన్నాయి. ఇలాంటి యువకుల పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తెలిపిన ఆదిత్య తల్లిదండ్రులు, బంధువులు కోరుతున్నారు.

వైద్య విద్యార్థికి బీఎల్ఆర్ ట్రస్ట్ చేయూత



నవతెలంగాణ-కాప్రా

మమత మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని సుంచు గీతాంజలికి కాలేజి ఫీజుకు సంబంధించిన చెక్కును బీఎల్ఆర్ ట్రస్ట్ ధ్వారా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ చేతుల మీదుగాఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డిలు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ బీఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా పేద వైద్య విద్యార్థులకు ఆర్థిక చేయూత, ఇతర సేవా కార్యక్రమాలు చేస్తున్న బండారి లక్ష్మారెడ్డిని అభినందిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో సుంచు నర్సింగరావు, నేమురి మహేష్ గౌడ్, ఫైళ్ల ప్రవీణ్, నాగరం బాబు, చిన్న దుర్గయ్య, కాల్వల అంజి, రఘు తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్ లారీ డ్రైవర్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి



నవతెలంగాణ-మేడ్చల్

టిప్పర్ లారీ డ్రైవర్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలైన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండల పరిధిలోని రావల్ కోల్ గ్రామ శివారులోని ర్యాంకు సిలికాన్ క్రషర్ కంపెనీలో ఆగి ఉన్న టిప్పర్ లారీ కింద మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో అదే కంపెనీలో పని చేసే కార్మికుడు బాలేంకి వెంకటయ్య(55) కూర్చున్నాడు. అది గమనించని లారీ డ్రైవర్ లారీని రివర్స్ తిప్పుతున్న క్రమంలో అతడి పై నుంచి ఎక్కించడంతో వెంకటయ్య అక్కడికక్కడే మతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మురళీధర్ తెలిపారు.

పీర్జాదిగూడలో మహిళ దారుణ హత్య..!

ఆలస్యంగా వెలుగులోకి...

నవతెలంగాణ-బోడుప్పల్

ఓ ఇంట్లో మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లికార్జున నగర్ కాలనీలోని ఓ ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుండడంతో శనివారం చుట్టుపక్కల ఉన్న వారు తలుపులు పగులగొట్టి చూడగా కుళ్లిపోయిన స్థితిలో మహిళ మతదేహం కనిపించింది. దాంతో వెంటనే వారు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న మల్కాజిగిరి ఏసీపీ,మేడిపల్లి సీఐ, క్లూస్ టీం,డాగ్ స్క్వాడ్ తో వచ్చి గాలించారు. శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. మతదేహం పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో ఉండడంతో మూడు నాలుగు రోజుల క్రితమే హత్య జరిగినట్టు అంచనాకు వచ్చారు. అదే రూంలో ఉప్పల్‌కు చెందిన సత్యనారాయణ పటేల్ అనే వ్యక్తి ఆధార్ కార్డు లభ్యం కావడంతో దాని ఆధారంగా అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.

నిర్మాణ దశలోనే తగు జాగ్రత్తలు తీసుకోవాలి

● పీర్జాదిగూడ కమిషనర్ త్రిలేశ్వర్ రావు



నవతెలంగాణ-బోడుప్పల్

ఇంటి నిర్మాణ దశలోనే తగు జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి ఇబ్బందులు రావని పీర్జాదిగూడ కమిషనర్ త్రిలేశ్వర్ రావు అన్నారు. శనివారం కార్పొరేషన్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో వర్షాకాలంలో బిల్డింగ్ నిర్మాణదారులు భవన నిర్మాణ దశలో తీసుకోవలసిన జాగ్రత్తలపై బిల్డర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు, ఈదురుగాలులతో జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ బిల్డింగ్ నిర్మాణాల చుట్టూ గ్రీన్ మ్యాట్లు ఏర్పాటు చేసుకోవాలని, నిర్మాణాల వద్ద "ఇచ్చట పనులు జరుగుచున్నవి జాగ్రత్తగా ఉండండి" అని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న భవనాల చుట్టూ వాహనాలను పార్కింగ్ చేయకుండా చూడాలని, భారీ వర్షాలు కురిసే సందర్భంలో నిర్మాణం లో ఉన్న భవనాల కింద ఎవరినీ ఉండకుండా చూడాలని, ఎవరికీ ఏ విధమైన హానీ కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వానకాలం ప్రారంభమైనందున ఎలాంటి సెల్లార్లు తీయకూడదని బిల్డర్లకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్మాణం చేయుచున్న భవన యజమానులు, బిల్డర్లు, సంబంధిత సైట్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

● మేడ్చల్-మల్కాజిగిరి డీఎంఅండ్‌హెచ్‌ఓకు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ వినతి





నవతెలంగాణ-సిటీబ్యూరో

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ టి.రఘునాథస్వామి, జిల్లా కలెక్టర్ గౌతమ్‌కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ.హేమలత, ఎం.రేవతి కల్యాణి మాట్లాడుతూ ప్రారంభం నుంచి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్‌లు పొందామనీ, రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్‌లైన్ పని చేయడం, బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నారు. తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నారు. వీటితో పాటు గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు, ఇతర ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారు. కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లకు అవార్డును కూడా ప్రకటించిందని తెలిపారు. ఇన్ని పనులు నిర్వహిస్తూ, ఇంత సీనియారిటీ ఉన్న ఆశా వర్కర్లకు మళ్ళీ కొత్తగా ఎగ్జామ్స్ నిర్వహించి కొత్తగా వారి జ్ఞాపకశక్తిని మళ్ళీ నిరూపించుకోవాలని చెప్పడం సమంజసం కాదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే నిర్ణయాన్ని ముందుకు తెచ్చి అమలు చేయాలని చూస్తే, ఇందుకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున పోరాటాలు చేయడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. 2023 జూన్ 5న జరిగిన ఆశాల టెలీకాన్ఫరెన్స్ సమావేశంలో మాజీ హెల్త్ మినిస్టర్ హరీష్ రావు ఆశాల ఎగ్జామ్స్‌ను రద్దు చేస్తున్నామని ప్రకటించారని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాలకు మళ్ళీ కొత్త సమస్యలు తేవడం న్యాయం కాదన్నారు. ఆశాలకు ఎగ్జామ్స్ పెట్టి ప్రభుత్వం ఇచ్చే సర్టిఫికెట్ వల్ల ఆశాలకు కలిగే లాభాలు, ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్‌లో ఏమీ లేవన్నారు. కేవలం అశాల పనిని, పనుల పట్ల ఆశాల జ్ఞాపకశక్తిని కొత్తగా నిరూపించుకుంటే ఒక సర్టిఫికెట్‌కు రూ.5వేలు ఇస్తామని ప్రభుత్వ సర్క్యులర్‌లో ఉన్నట్టు తెలిపారు. ఆశాలు ఏండ్లుగా కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పించాలని కోరుతున్న అంశాన్ని పరిగణలోకి తీసుకోకుండా కొత్తగా ఎగ్జామ్ రాసి ఉత్తీర్ణులైతే రూ.5వేలు భిక్షం వేస్తామనడం అన్యాయం అన్నారు. ఎగ్జామ్ రాసిన వారికి అందులో ఎలాంటి ఉపయోగాల్లేవన్నారు. ఆశాలకు నష్టం కలిగించే ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలనీ, అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆశాల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఆ తర్వాత ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఆశాల డిమాండ్లు ఇలా..

- ఆశాలకు నష్టం కలిగించే ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలి.
- అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆశాల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, ఎన్నికల అనం తరం ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- పెరుగుతున్న ధరలకనుగుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషికాలను రూ.18వేలకు పెంచి, ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి.
- గతంలో ఇచ్చినట్టు ఆశాలకు ప్రతినెలా 2వ తేదీన పారితోషికాలు చెల్లించాలి.
- గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లిస్తూ సర్క్యులర్ జారీ చేయాలి.
- గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు మట్టి ఖర్చులు రూ.50 వేలు చెల్లిస్తూ సర్క్యులర్ జారీ చేయాలి.
- రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలి. ఇస్తున్న పారితోషికాల్లో సగం పెన్షన్ చెల్లించాలి.
- ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న రిజిస్టర్‌ను అత్యంత తొందరగా ప్రింట్ చేసి ఆశాలకు అందించాలి.
- జిల్లా అధికారులు ఆశాలతో స్పూటమ్ డబ్బాలను మోపించకూడదని పైనుంచి నిర్దిష్టమైన సర్క్యులర్ జారీ చేయాలి. అయినా ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

అమరుల యాదిలో తెలంగాణ

● స్వరాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరవీరులందరికి నివాళులు

● పీర్జాదిగూడ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా దశాబ్ది వేడుకలు



నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించాలన్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్ సూచనలతో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నగర పరిధిలోని అమర వీరుల స్తూపం వద్ద స్వరాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరవీరులకు ఘనంగా పుష్పాంజలి ఘటించి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీళ్ల, నిధులు, నియామకాలు.. ఈ నినాదంతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేసిందని తెలిపారు. కోట్లాది మందిని ఏకం చేసి ప్రత్యేక రాష్ట్ర సాధన దిశగా సాగిందన్నారు. ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగఫలంతో, ఉద్యమకారుల పోరాటంతో 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో అన్ని వర్గాలవారు పాల్గొన్నారన్నారు. ఎంతోమంది ఈ రాష్ట్రం కోసం ప్రాణత్యాగాలు చేశారని, తెలంగాణ ఉద్యమ అమరవీరులందరికీ, వారి అంకిత భావానికి హృదయపూర్వకంగా నివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ స్థానిక వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల,మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా,యూత్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు జావీద్ ఖాన్,ఆంజనేయులు, బాలరాజు,వెంకన్న,యాసారం శ్రీనివాస్, కిరణ్, జగన్ రెడ్డి,శంకర్ రావు, నాయకులు జోగి రెడ్డి, మల్లం వెంకట్ గౌడ్, చిర్ర సంతోష్ రెడ్డి,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో జాతీయ జెండాకు అవమానం

● చిరిగిన జాతీయ జెండా కొన్ని నెలలుగా ఎగురుతున్న వైనం

● చూసిచూడనట్టు వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు,ప్రజా ప్రతినిధులు



నవతెలంగాణ- మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని మినీట్యాంక్ బండ్ పై గత కొన్ని నెలలుగా చిరిగిన జాతీయ జెండా ఎగురుతుంది. దీన్ని చూసి ప్రతి ఒక్కరూ నివ్వెంపోతున్నారు. చిరిగిన జాతీయ జెండాను మార్చే తీరిక మున్సిపల్ అధికారులు, రాజకీయ నాయకులకు లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు అటువైపుగా వెళ్తున్న చూసిచూడనట్లు వ్యవహరిస్తుండడం బాధాకరమని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని చిరిగిన జాతీయ జెండాను మార్చి మరల కొత్త జాతీయ జెండాను ఎగురవేయాలని పలువురు కోరుతున్నారు. చిరిగిన జెండాను అలాగే ఎగురనిస్తే జాతీయ జెండాను అవమానించిన వారిగా మిగిలిపోతామని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు









నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని గీతా మందిర్ ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ విగ్రహాన్ని పంచామతాలతో అభిషేకించి హనుమాన్ మాలాదరణ స్వాములతో ఘనంగా పూజలు జరిపించారు. అనంతరం భక్తులకు చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, సారా శ్రీనివాస్, నాయకులు, భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఉప్పల్

చిలుకానగర్ డివిజన్‌లో చిల్కనగర్ గుట్టపై హనుమాన్ విగ్రహం దగ్గర స్వామి వారి జయంతి వేడుకలు, ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ధర్మకర్త గుడి స్వర్ణ మధుసూదన్ రెడ్డి ఆహ్వానం మేరకు అభయాంజనేయ స్వామి దేవాలయం నందు ద్వితీయ వార్షికోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు పూజ కార్యక్ర మాలు నిర్వహించారు. లక్ష్మారెడ్డికి తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్జెల సత్యరాజ్ గౌడ్, కొంపల్లి రవీందర్, పల్లె నర్సింగ్‌రావు, ఈరెల్లి రవీందర్ రెడ్డి, తిరుమల్లేష్, వడ్లూరి రాజయ్య చారి,అశోక్ చారి, నర్సింహ చారి, సంతోష్ రెడ్డి, వీరారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్‌లోని పలు హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా పాల్గొన్నారు. చిలుకానగర్ డివిజన్‌లోని ఎన్‌జీఆర్ఐ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం జీఈ కాపిటల్ దగ్గర, బీరప్ప గడ్డ మండే మార్కెట్ లోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహంకాళి నరసింహ ముదిరాజ్, బజార్ రామరాజు గౌడ్ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఆ హనుమంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఈవో భాగ్యలక్ష్మి, శ్రీకాంత్, అర్చకులు గంభీపురం రవీంద్ర శర్మ సంతోష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, మహంకాళి నరసింహ ముదిరాజ్ బజారు రామరాజు గౌడ్, ఆకుల మహేందర్, జట్ట కిషోర్, నిరంజన్,శ్యామ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

హనుమాన్ జయంతి సందర్భంగా మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ ఇందిరానగర్ కాలనీలోని ఆంజనేయ స్వామి ఆలయాన్ని కాలనీ పెద్దలతో కలిసి కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నెహ్రూనగర్ కాలనీలో..

హనుమాన్ జయంతిని పురస్కరించుకుని నెహ్రూనగర్ కాలనీలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామివారిని కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫైళ్ల ప్రవీణ్, శ్రీనివాస్, గణేష్, రాంచందర్, సబితా, రఘు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జవహర్‌నగర్

హనుమాన్ జయంతిని పురస్కరించుకుని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

అంబేద్కర్ నగర్‌లో అన్నదానం..

నోబెల్ స్కూల్ ఎదురుగా ఉన్నా అభయ ఆంజనేయ స్వామి గుడి ప్రాంగణంలో ఉదయాన్నే హనుమాన్ మాల దారులు, గురు స్వాములు అయిన కాయిత రాజు యాదవ్, అరకల అనిల్ ముదిరాజ్, కే.రామకష్ణ, అశోక్ గుప్తాల అధ్వర్యంలో హెూమం చేసి, పంచామత అర్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అరకల అనిల్ ముది రాజ్ గురు స్వామి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హనుమాన్ దీక్ష స్వాములు అరకల చిన్న అనిల్ ముదిరాజ్, అరకల వరుణ్ ముదిరాజ్, పిట్టల సోమ రాజు, నీల కష్ణ ముదిరాజ్, చిల్లర నవీన్ యాదవ్, జోలం మహేష్ యాదవ్, ఆర్మీ సైనికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కార్మిక నగర్‌లో..

జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని కార్మిక నగర్‌లో ఆంజనేయస్వామి దేవాలయంలో ఉదయాన్నే ఆలయ కమిటీ అధ్యక్షులు కన్నయ్య రాజు, కమిటీ సభ్యులతో కలిసి స్వామి వారికి చందనం, పంచామత, పసుపు, కుంకుమ, తమలపాకు అర్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కార్మిక నగర్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







తెలంగాణ ఉద్యమంలో ముందువరుసలో ఆర్టీసీ కార్మికులు

- దశాబ్ది ఉత్సవాల్లో కార్మికులకు సముచిత గౌరవం ఇవ్వాలి

టీఎంయూ ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో



తెలంగాణ ఉద్యమ పోరాటంలో ఆర్టీసీ కార్మికుల ముందు వరుసలో ఉన్నారని, తెలంగాణ జేఏసీ చైర్మెన్‌గా ప్రొఫెసర్ కోదండరామ్ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్నీ విజయవంతం చేశామని.. కేసులకు, పోలీసులకు లాఠీలకు భయపడకుండా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో భాగమైనామని ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, మారం రెడ్డి థామస్ రెడ్డి అన్నారు. ఎన్నో త్యాగాలు చేసిన ఆర్టీసీ కార్మికులను ఈ దశాబ్ది ఉత్సవాల్లో సముచిత గౌరవాన్ని ఇచ్చి గౌరవించాలని కోరారు. ప్రభుత్వం ఆర్టీసీని బాగుపర్చాలని కార్మికులు కోరుకుంటున్నారని తెలిపారు. మహాలక్ష్మి స్కీమ్ ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం కోసం ఆర్టీసీ కార్మికులు నిత్యం కష్టపడుతున్నారని, ఆర్టీసీ అభివృద్ధికి ప్రాధాన్యతనివ్వాలని కోరారు. కొత్త బస్సులు కొని సంస్థను బలోపేతం చేయాలని, ప్రభుత్వంలో విలీనం చేసి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇచ్చి ఆర్టీసీ కార్మికులకు గౌరవం ఇవ్వాలన్నారు. కార్మిక సమస్యల పరిష్కారానికి యూనియన్లను పునరుద్ధరించాలని.. తాము ప్రభుత్వానికి పూర్తి మద్దతుగా ఉంటామని తెలిపారు.





























నిజాంపేట్ మాజీ ఎంపీటీసీ ఆవుల సురేష్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని శనివారం కలిసి, శాలువాతో సత్కరించి, ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.అనంతరం కే.ఎస్.ఆర్ సురేష్ యాదవ్‌ని శాలువాతో సత్కరించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాస రావు, మధుసూదన్ రెడ్డి, మామిళ్ళపల్లి శ్రీనివాస్, వంశీ, మౌళేశ్వర రావు, ప్రశాంత్ రెడ్డి, పితాని శ్రీనివాసరావు, నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-దుండిగల్



మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ అవగాహన సదస్సులో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిగా మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి మైనంపల్లి హన్మంత్ రావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పరమేశ్వర్ రెడ్డి, చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లు లక్ష్మీకాంత్ రెడ్డి, కౌంటింగ్ ఏజెంట్స్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్

విశ్వనగరి.. సమృద్ధి జలసిరి..!

- గత 9 ఏండ్లలో జలమండలి సాధించిన ప్రగతి
- దశాబ్ది ఉత్సవాల్లో మంచినీళ్ల పండగ సందర్భంగా ప్రత్యేక కథనం



నవతెలంగాణ-సిటీబ్యూరో

కోటికి పైగా జనాభా కలిగిన హైదరాబాద్ మహానగరానికి తాగునీటి సరఫరాతో పాటు మురుగు నీటి నిర్వహణ జలమండలి నిర్వర్తిస్తుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం నుంచి పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా నగర వాసుల దాహార్తిని తీరుస్తోంది. దీనికోసం హైదరాబాద్ నలుమూలలా తాగునీటి రిజర్వాయర్లతో పాటు మంచినీటి శుద్ధి కేంద్రాలను నిర్మించింది. ప్రస్తుతం జీహెచ్‌ఎంసీ మాత్రమే కాకుండా ఔటర్ రింగు రోడ్డు పరిధి వరకు తాగునీరు సరఫరా చేస్తుంది. రాబోయే 50 ఏండ్ల వరకు తాగునీటి సరఫరాకు భరోసా కల్పిస్తూ, 100శాతం మురుగు శుద్ధి దిశగా అడుగులు వేస్తోంది.

నిర్లక్ష్యానికి గురై... నిర్వహణ భారంతో అప్పులు

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ పాలనలో నిర్లక్ష్యానికి గురై పూర్తిగా అస్థిత్వం కూడా పోగొట్టుకుని నిర్వహణ భారంతో అప్పులు ఒకవైపు, నెలనెలా తడిసి మోపెడైన కరెంటు బిల్లులతో సిబ్బందికి వేతనాలు కూడా చెల్లించలేని స్థితి మరోవైపు. వెరసి బోర్డు ఎన్నో ఇబ్బందుల్ని ఎదుర్కొంది. ఇది తెలంగాణ ఏర్పాటు కాక ముందు పరిస్థితి. 2014లో తెలంగాణ సాధించుకున్న తర్వాత విశ్వనగరానికి అవసరమైన మంచినీరు, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి బడ్జెట్లోనూ నిధులు కేటాయించారు. జీహెచ్‌ఎంసీతో పాటు ఔటర్ రింగు రోడ్డు లోపలి గ్రామాలకు సైతం తాగునీరు అందించే స్థాయికి ఎదిగాం. అంతేకాకుండా నగర శివారు ప్రాంతాల వరకు సీవరేజి నిర్వహణ బాధ్యతలు చేపట్టి తన సేవలను యాదగిరిగుట్ట మున్సిపాలిటీ వరకు విస్తత పరిచింది.

వరుసగా అయిదేండుల& కరవు వచ్చినా...

ఎప్పటికప్పుడు అధునాతన సాంకేతికను అందిపుచ్చుకుంటూ వినియోగదారులకు పారదర్శకంగా సేవలు అందిస్తోంది. నగరంలో వరుసగా అయిదేండ్లు కరవు వచ్చినా తాగునీటి సరఫరాకు ఎలాంటి ఢోకా లేకుండా సుంకిశాల వంటి ప్రాజెక్టు రూపొందించి శరవేగంగా పూర్తి చేయడానికి అడుగులు వేస్తోంది. అధునాతన సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్ టెక్నాలజీతో నూతనంగా 31 మురుగు శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీ), ఎఫ్ఎస్టీపీలను ఆయా ప్రాంతాల్లో నిర్మిస్తోంది. ఒక నిర్దిష్ట ప్రాంతంలో 1000 నుంచి 1500 వరకు క్యాన్ నంబర్లకు ఒక డాకెట్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. దీని వల్ల వినియోగదారుల నల్లా కనెక్షన నుంచి బిల్లింగ్, రెవెన్యూ కలెక్షన్ తదితర అంశాలను సులభంగా పర్యవేక్షించవచ్చు.

మానవ రహిత పారిశుద్ధ్య యంత్రాలు

మానవ రహిత పారిశుద్ధ్య నిర్వహణ పనులకు జలమండలి సీవర్ జెట్టింగ్ యంత్రాలను తీసుకువచ్చింది. ఇందుకు ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి ప్రశంసలు సైతం అందాయి. ఈ యంత్రాల పనితీరుపై ఎండీ దానకిశోర్ ఢిల్లీలోని ప్రధాన మంత్రి కార్యాలయంలో ప్రజెంటేషన్ ఇచ్చారు. రింగు మెయిన్ ప్రాజెక్టులో భాగంగానే కొల్లూరులోని 2బీకే హౌసింగ్ కాలనీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాలకు తాగునీరందించేందుకు రూ.285 కోట్ల వ్యయంతో ముత్తంగి నుంచి కోకాపేట వరకు 3000 ఎంఎం డయా పైపు లైన్ పనులు పూర్తి చేశారు.

4.36 లక్షల మంది ప్రజలు ప్రయోజనం పొందారు..

రింగ్ మెయిన్ ప్రాజెక్టు (వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు) లో భాగంగా గోదావరి, కష్ణా వాటర్ ఇంటర్ కనెక్షన్ కోసం 158 కిలో మీటర్ల పొడవైన 3000 ఎంఎం డయా పైపు లైన్ పనులు పూర్తి చేశారు. హైదరాబాద్ నగర చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలకు తాగునీరు అందించేందుకు ప్రభుత్వం ఓఆర్ఆర్ ఫేజు - 1 ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. దీనివల్ల 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 18 మున్సిపాలిటీల పరిధిలోని 190 గ్రామాలు, గేటెడ్ కమ్యూనిటీలకు లబ్ది చేకూరింది. మొత్తం 4.36 లక్షల మంది ప్రజలు ప్రయోజనం పొందారు. బోర్డులో పేరుకు పోయిన మొండి బకాయిలను వసూలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుది. దీనికోసం వన్ టైమ్ సెటిల్ మెంట్ (ఓటీఎస్) పేరుతో పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చాం. గత రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నగర వాసులకు నెలకు 20 వేల లీటర్ల వరకు ఉచితంగా తాగునీటిని సరఫరా చేస్తుంది. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ చాప్టర్ నుంచి జలమండలి మరికొన్ని అవార్డులను అందుకుంది. బెస్ట్ కాఫీ టేబుల్ బుక్, బెస్ట్ ఫిల్మ్ కేటగిరీ విభాగాల్లో ఈ అవార్డులు లభించాయి.

రూ.1, రూ.100 కే నల్లా కనెక్షన్లు...

తక్కువ ధరకే నల్లా కనెక్షన్లు ఇచ్చి జలమండలి పేదలకు అండగా నిలిచింది. దారిద్ర్య రేఖకు దిగువగా ఉన్న కుటుంబాలకు రూ.1 కే నల్లా కనెక్షన్లు ఇచ్చింది. ఈ విజయాలు హైదరాబాద్ పౌరుల శ్రేయస్సు కోసం నమ్మకమైన నీటి సర ఫరా, సమర్థమైన మురుగునీటి నిర్వహణలో జలమండలి చేస్తున్న కృషి, నిదర్శనం.

'అప్సర' కొత్త రంగు పెన్సిల్స్ శ్రేణి ఆవిష్కరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

అప్సర, నటరాజ్ లాంటి విఖ్యాత బ్రాండ్‌లతో ఎంతో ప్రసిద్ధి చెందిన హిందూస్తాన్ పెన్సిల్స్ వారు అత్యధిక నాణ్యత గల కలర్ పెన్సిల్స్ కలెక్షన్‌ను అందించబోన్నారు. విద్యార్థుల సృజనాత్మకతకు ప్రేరణను ఇచ్చే కొత్త రకం పెన్సిల్స్ శ్రేణిని అప్సర ఆవిష్కబోతుంది. ఈ రంగు పెన్సిళ్ళు 5 నుంచి 10 ఏండ్ల వయస్సు గల పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి. హిందూస్థాన్ పెన్సిల్స్ ప్రెసిడెంట్ ప్రదీప్ ఉఘడే మాట్లాడుతూ "పిల్లలు ఈ రంగులను ఉపయోగించడం వల్ల వారి లోంచి బయటపడ్డ సజనాత్మకత ఆస్వాదించేందుకు నేను ఎంతో ఉత్సుకతతో ఉన్నాను. ఈ రంగు పెన్సిల్‌లు ఈ ఏడాది మే నుంచి ఆన్‌లైన్ ఇంకా రిటైల్ స్టోర్‌లలో లభిస్తాయి" అని అన్నారు.

ఏథర్ ఎనర్జీ మొదటి స్కూటర్ 'రిజ్టా' విడుదల

నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీదారుల్లో ఒకటైన ఏథర్ ఎనర్జీ, దాని మొదటి ఫ్యామిలీ స్కూటర్ రిజ్టాను విడుదల చేసింది. ఇది కుటుంబ అవసరాలకు ఉపయోగపడే ఎలక్ట్రిక్ స్కూటర్. ఇందులో పుష్కలమైన స్టోరేజ్, పెద్ద సీటు, చక్కని సౌకర్యం, సౌలభ్యం, భద్రత ఉంది. నడపడానికి సులభంగా, తేలికగా ఉంటుంది. మొత్తం రైడింగ్ అనుభవాన్ని మెరుగుపర్చే అద్భుతమైన ఫీచర్లు ఇందులో ఉన్నాయి. డిజైన్, స్పేస్, కంఫర్ట్ ఉన్నాయి. ఇది ఒక సాధారణమైన భారతీయ కుటుంబానికి సౌలభ్యం, సౌకర్యవంతంగా ఉంటుంది.

పదవి విరమణ పోందిన డాక్టర్ వెంకట రామిరెడ్డికి ఘన సన్మానం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్‌టీయూహెచ్ అడ్మిషన్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డాక్టర్ జి.వెంకట రామిరెడ్డికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా జి.వెంకట రామిరెడ్డిని యూనివర్సిటీ,కాలేజీ ఉద్యోగస్తులు కలిసి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ రెక్టర్ డాక్టర్ కె. విజయ కుమార్ రెడ్డి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వేంకటేశ్వర్ రావు, యూనివర్సిటీ ఫైనాన్స్ ఆఫీసర్, యూనివర్సిటీ ఉన్నత అధికారులు డాక్టర్ సైదా నాయక్, క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి. నర్సింహా రెడ్డి పలు డిపార్ట్‌మెంట్‌ల హెచ్ఓడీలు ఆయా డిపార్ట్‌మెంట్‌ల ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ డాక్టర్ వెంకటరామిరెడ్డి రెడ్డి పలు హెూదాల్లో యూనివర్సిటీలో పని చేసి, యూనివర్సిటీకి ఉత్తమ సేవలు అందించారన్నారు. రిజిస్ట్రార్, పలువురు ఉద్యోగులు డాక్టర్ వెంకట రామిరెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ జీవీ నరసింహారెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ వి పద్మావతి, డిప్యూటీ డైరెక్టర్ సైదా నాయక్, యూనివర్సిటీ పిఆర్ఓ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON BLE I ADDL JUNIOR CIVIL JUDGE-CUM- XII ADDL M.M CYBERABAD AT: RAJENDRANAGAR
O.S.No.269 of 2024
Between:
Sri Chennakeshi Yadaiah and (3) others ...Plaintiffs
And
All Concerned ...Defendants
To,
All Concerned
Please take Summons that the above said suit has been filed by the Plaintiffs praying the Hon'ble Court to pass a Judgment and Decree in favour of the Plaintiffs and against the Defendants by declaring them that the Plaintiffs are lawful legal heirs of Late Smt Chennakeshi Lakshmi W/o Yadaiah R/o H.No.1-14, Shankarapuram Village, Shamshabad Mandal, R.R. District. The Hon'ble Court was please to ordered substitute service of summons upon you by way of paper publication and posted the matter **to 21-06-2024 at 10-30 a.m.** for your appearance.
Hence it is requested you to appear on the above mentioned date and time before the Hon'ble Court, failing which the matter will be decided in your absence upon material available on record.
(BY ORDER OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE-CUM- XI ADDL M.M CYBER-ABAD AT: RAJENDRANAGAR)
K.Shyam Sunder Rao
Advocate
At. H.No.23-182/2, Road No.1 1, Madhuranagar Colony, Shamshabad Village and Mandal, R.R.District 501218-9848271069

IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE AT : SHADNAGAR
O.S.NO. 157/2018
BETWEEN:
Kommineni Srinivas ...Plaintiff
AND
Pulimamidi Gopal & Others ...Defendants
Mr. Sahitya Choudary S/o. Baswapunnaiah, Age 60ys, occ: Business, R/o. Flat No.316, 3rd Floor, Swarnajyothi Commerical Complex, Ameerpet, Hyderabad -D6
NOTICE
Where as the plaintiff filed a suit for Permanant Injunction and Decree in fever of Plaintiff
The Notice of the defendant 6 cannot served in ordinary way of service, due to the residence was returned un served. Hence this Proclamation is hereby issued against the defendant-6 should appear personally or through the Advocate on 4-6-2024 at 10.30 AM. Take notice that indefault the appearance failing which the matter will be heard and determined in absence by defendant No.6
//BY ORDER OF THE COURT//
CHENDI MAENDER REDDY
Advocate
Shadnagar
Cell : 9848390979

IN THE COURT OF THE HON'BL IIrd JR. CIVIL JUDGE, CITY CIVIL COURTS AT: HYDERABAD
O.S.No.2711 of 2020
Between :
State Bank of India RACPC-Himayathnagar ...Plaintiff
And
Mrs.Rajeshwari Ganjinala (Died) & others ...Defendants
To
G.Santosh, S/o.Late Mrs. Rajeshwari Ganjinala, H.No.18-1-292/47/A/26, Shivaji Nagar, Uppududa, Hyderabad-3.
NOTICE
The abovenamed plaintiff filed suit for Money Recovery against both of you for Rs.5,73,892/- (Rupees Five Lakhs Seventy Three Thousand Eight Hundred and Ninety Two only) before the Hon'ble IInd Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad. The Hon'ble Court has directed notice against you through paper publication and the matter is posted **to 05-06-2024** for your appearance. You have to appear before Hon'ble IInd. Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad, **at 10-30 AM** or If you fail to appear before Hon'ble Court, the matter will be heard and you are set ex-parte.
//By order of the Hon'ble IInd. Jr. Civil Judge,, City Civil Courts, at Hyderabad//
M.P. SANJAY
Advocate for the Plaintiff
H.No.31, Tarbund Bazar, Tarbund, Secunderabad-500 009
Ph : 040-29558473,
Cell : 8885625424

IN THE COURT OF THE HON'BLE II ADDL.JUNIOR CIVIL JUDGE MECHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI
O.S.No.14 OF 2023
Between:
Diwakar Singh & Another ...Plaintiff
And
Santosh Singh & Others ...Defendant
To
1.Aundel Ashok Kumar S/o. Venkaiah H.no.3-2-308/19, Chappal Bazar, Kachiguda, Hyd
2.Aundel Eswar Kumar S/o. Venkaiah H.no.3-2-308/19, Chappal Bazar. Kachiguda. Hyd
3.Aundel Kishan Kumar S/o. Venkaiah H.no.3-2-308/19, Chappal Bazar. Kachiguda, Hyd
4.Aundel Rambabu S/o.Venkaiah H.no.3-2-308/19, Chappal Bazar. Kachiguda, Hyd.
NOTICE
The Plaintiffs have filed the above suit for PARTITION AND SEPARATE POSSESION for allotting Ac. 0-32 GTS of land out of total Ac.06-04GTS in Sy No- 217 situated at Uppal Bagayat village and mandal, Medchal Malkajgiri District and the said suit is posted **to 18-06-2024 at 10.30 a.m.** for your appearance personally or through an advocate in the above said court, failing which, the matter will be decided on merits.
(BY ORDER OF THE COURT)
KOTHA JANARDHAN REDDY
ADVOCATE
#7-290/1, KJR Residency Karmanghat, Shakthinagar Near TKR Kaman, Hyd-97

IN DEBTS RE RECOVERY APPELLATE TRIBUNAL, AT KOLKATA
9, Old Post Office Street, 7th Floor, Kolkata- 700001.
REGULAR APPEAL No. 55/2024
(Arising out of Orders in S.A. No. 163/ 2019 by the Hon'ble DRT-II, Hyderabad)
Anetha Kotimreddy & Anr ... Appellants
AND
Narayan Bhai Patel (died) & Ors ... Respondents
To,
1. **Narayab Bhai Patel** (Died per LRs)
2. **Jaya Ben Patel,** W/o. Late Narayan Bhai Patel, aged about 82 Years, Occ. Household,
3. **Arvind Patel,** S/o. Late Narayan Bhai Patel, aged about 60 Years, occ:Household,
4. **Jayant N Patel,** S/o. Late Narayan Bhai Patel, aged about 59 Years, occ: Household,
5. **Navneet Patel,** S/o. Late Narayan Bhai Patel, aged about 60 Years, Occ: Household.
All the above i.e., no.1 to 5 are the R/o. 6-4-7, Bholakpur, Krishna Nagar Colony, Secunderabad- 500003.
7. **M/s. Moulika Infra Developers Private Limited,** O/o.MLA Colony, Banjara Hills, Hyderabad Rep by its Director M Gopal Raju
SUMMONS
1.WHEREAS the applicant has filed an appeal U/S. 18 of the Securitization and Reconstruction of Financial Assets & Enforcement of Security Interests Act, 2002 against the orders passed by the Ld. Presiding Officer, DRT-II, Hyderabad and other reliefs. You are hereby summoned to appear and file the Written Statement before this Hon'ble Tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal on **13.06.2024** to answer the claim.
2. If you intend to file any documents, you may file the same with a list along with the Written Statement.
3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/Advocate duly instructed.
4. Take notice that, in default of, your appearance on the day mentioned herein before the proceedings will be heard and determined in your absence.
Given under my hand and the seal of this Tribunal on this 21st day of May, 2024.
BY ORDER OF THE HON'BLE COURT
N VINESH RAJ, ADVOCATE,
H. No. 1-1-287/19F, Street No. 3, Chikkadpally, Hyderabad-20 (T.S.)
Mobile No. 9391033606

CHANGE OF NAME
ఇందుమూలంగా తెలియచేయునది యేమనగా, మేడ్చల్ జిల్లా, కొంపల్లి-(పిన్)500100, తెలంగాణా, నందుగల కొంపల్లి గ్రామములో, యూనియన్ బ్యాంక్ సమీపానగల ఎల్‌జి మాన్షన్ భవంతిలో ఫ్లాట్ నంబరు 406 లో నివసిస్తున్న శ్రద్ధా అచార్య (గిరిధరన్ మాధవ అచార్య కుమార్తె) గా పిలువబడే నేను ,ఇకపై నాపేరు శ్రద్ధా గిరిధరన్ ఆచార్య గా మార్పు చెందినది .ఈ పేరు మార్పును భవిష్యత్తులో అన్నివిధాల గుర్తింపు సమాచారాలలో చేర్చబడుతుంది .

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT CHEVELLA
O.S.NO. 23 OF 2020
BETWEEN:
GUDATI SUNANDA .. PLAINTIFF
AND
MADI PARVATHAMMA AND OTHERS ... DEFENDANTS
To,
D.12 SRI.ANIL KUMAR VENKATEPUR, S/o Late E.V.Ram Reddi, R/o 8-2-703/7, Road No.12, Banjara Hills, Hyderabad-500034.
D.13 SRI.BALAJI NUKAL, S/o N.Manmohan Reddy, R/o H.No. 437, Road No.10, Banjara Hills, Hyderabad-500034.
NOTICE
The Plaintiff herein filed the above suit for Partition and Separate Possession against the Defendants including you and the same is pending. The Hon'ble Court ordered to issue notice for your appearance by way of this Publication in the said suit and the case is posted for your appearance on 25.06.2024 at 10.30 A.M. either personally or through your counsel or otherwise the matter will be adjudicated in due process of law. Hence, this Notice.
[BY ORDER OF THE COURT]
KRISHNA KUMAR B.
Advocate,
Flat No.103, Tejha's Hari Nivas, BVR Garden Road, Shankarpally, R.R.District.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY AT: RAJENDERNAGAR
O.S.NO 560 OF 2023
BETWEEN:
Mrs.Mehrunnisa Tahniat & Others ...Plaintiffs
AND
1.Tahsildar Rajendernagar Ranga Reddy Dist.
2.ALL CONCERNED ...Defendants.
To,
All concerned
Whereas the above plaintiffs filed the suit against the defendants herein to declare them as wife and children of late Mohammed. Iftekhar S/o.late.Mohammed. Nazeer Jahangir R/o.H.No.6-10-128/MV/B-04 Shivrampally village, Rajendernagar Mandal, Ranga Reddy District and the said suit stands posted **to 26/07/2024 m 10.30 A.M** for appearance of all concern, and that if any person, is having any claim, interest or objection, declaring the plaintiffs as legal heirs of late. Mohammed. Iftekhar, they may approach before the said court **on 26/07/2024 at about 10.30 A.M** without fail., either by person or by pleader. and that if no objections are received.on the said date, the mater will be decided as per law.
(ISSUED BY ORDER OF THE COURT)
MOHAMMED RIAZ BASHA
Advocate
Off: Flat No.402, 4th Floor, A.N.Square, Pillar No. 214.Beside Bajaj Electronics, Rajendranagar X Road, Upperpally village, R.R.District, T.S
Cell:9346316821

IN THE COURT OF THE HON'BL II JR. CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No.2710 of 2020
Between :
State Bank of India RACPC - I, Secunderabad ...Plaintiff
And
Mr.Rudh Srinivas Rao ...Defendant
To
1)Mr.Rudh Srinivas Rao, S/o.R.Narsing Rao
2)V.P.Vadhani, W/o.V.Prasad Rao H.No.6-1-342/A, Padama Rao Nagar, Near NTR Statue, Secunderabad-500025. .
NOTICE
The abovenamed plaintiff filed suit for Money Recovery against both of you for Rs 2,82,663/- (Rupees Two Lakhs Eighty Two Thousand Six hundred and Sixty Three only) before the Hon'ble II Jr.Civil Judge, City Civil Courts, at Hyderabad The Hon'ble Court has directed notice against you through paper publication and the matter is posted **to 03-06-2024** for your appearance. You have to appear before Hon'ble II Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad., **at 10-30 AM** or If you fail to appear before Hon'ble Court, the matter will be heard and you are set ex-parte.
//By order of the Hon'ble II Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad//
M.P.SANJAY
Advocate for the Plaintiff
H.No.31, Tarbund Bazar, Tarbund, Secunderabad-500 009
Ph : 040-29558473,
Cell : 888562542

IN THE COURT OF THE HON'BLE PRL., DISTRICT JUDGE AT: BHONGIR
I.A.NO. 231 OF 2023
IN
U/Reg. A.S.NO. OF 2023
Between:
Telukutla Gopala Venkata Krishna Reddy ...Petitioner/Appellant
AND
P. Ranga Raju and others ...Respondents/Respondents
To
(R-1) P. Ranga Raju, S/o. P. Bheema Raju, Aged about 41 years, Occ: Pvt.Service, R/o. H.No. 1-2-16/5, Kakatiya Nagar, Babsiguda, Hyderabad.
NOTICE
Please, take the notice that the above named Petitioner/Appellant is filed the above I.A.No.231/2023 in Un-Registered Appeal suit against you and on aggrieved by the Decree and Judgment passed in O.S.No. 159/2006, dated 11-11-2022 for Declaration of Title. That the above case is posted to 12-06-2024 for your appearance. There fore you may appear in person or through an Advocate by 10-30 A.M. on 12-06-2024. In case of your absence on the said date and time before the said court, the matter will be decided in ex-parte.
// BY ORDERS OF THE HON'BLE COURT//
PAILLA LINGA REDDY
Advocate, Bhongir,
Cell: 98480 26024,
Tel: (08685) 243400.
Place: Bhongir,
Date: 02-06-2024.

PUBLIC NOTICE
The General Public are hereby informed that our client Bade **Ghar Waale Prakash Singh son of Late Narsingh,** aged about46 yrs, occupation Business, resident of H.No.10-1-218, Veer Nagar, Khairtabad. Hyderabad is the absolute owner and possessor of the house property bearing Municipal No.13-1-382, admeasuring an area of 145 sq.yards situated at Razdharkhanpet, Mangalhat, Hyderabad bounded on the North by Dead End Road, on the South by 6 feet wide Lane, on the East by Neighbours H.No.13-1-383 & 384 and on the West by House bearing Municipal No.13-1-381/B having purchased the same through a registered sale deed dated 16-3-2023 bearing document No.1570 of 2023 in Book I in the office of Sub Registrar of Golconda, Hyderabad from B.Ramadevi and B.Srinivas.
It is further informed that the original registered documents related to the above said house property i.e. Simple Mortgage Deed document No.3153 of 2015 in Book I, in the office of Sub Registrar of Doodh Bowli, Hyderabad dated 22-12-2015 and Original Release of Mortgage Deed document No.3186 of 2021 in Book I, dated 17-6-2021 in the office of Sub Registrar of Golconda. Hyderabad have been misplaced and lost and therefore our client has lodged complaint with the concerned police as well as with the registering official but so far, the same is not traced out.
Hence the General Public is made aware of the same by our client and this public notice is issued by our client that in case if any person(s) holding the custody and possession of the above said original documents or have come across and found the above said original documents, he/she/they must return the above said original registered documents to the undersigned within a week of publication of this notice and he/she/they will be suitably rewarded by our client.
Maniklal Yadav
J.Shanker
Advocates
Mayur Kushal Comples, Abids, Hyderabad-50001

IN THE COURT OF THE I ADDL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: RAJENDERNAGAR
I.A.No.359 OF 2023
IN
O.S.No.445 OF 2009
Between:-
Mohammed Rashed Khan & Others ...Pet/Proposed Defendants
AND
Jitender Kumar Gupta & Others ...Res/Plaintiffs/Defendants
NOTICE TO RESPONDENT NO. 5 to 7.
To,
1.Mr.Mujeeb Ur Rahaman S/o. Tanzeem Ur Rahaman Aged 38yrs Occ: Business R/o.H.NO. 12-2-823/C/33, SBI Colony Humayun Nagar Mehdipatnam Hyderabad (R-5)
2.Mr.Syed.Haseebuddin S/o.Syed Raheemuddin Ansari aged 43 yrs Occ: Business R/o.H.No.22-4-40 9/10, Hussaini Mohalla Basheer bagh Hyd (R-6)
3.Mr.Abood Bin Jaffar S/o.Jaffar Bin Salam aged 48 yrs Occ: Business R/o.H.No.22-800 Noor Khan Bazar Hyd (R-7)
Sirs,
It is hereby informed you that our clients Mohammed Rashed Khan & Others were filed IA.No.359 of 2023 in O.S.No.445 of 2009 on the file of I Addl. Junior Civil Judge Rajendernagr R.R.Dist for impleading them as parties to the suit and the said I.A.No. 359 of 2023 is posted **to 21/06/2024** for your appearance. So, make it convenient to appear before the said court **at about 10.30 A.M** without fail., either by person or by pleader.
(ISSUED BY ORDER OF THE COURT)
MOHAMMED RIYAZ PASHA
Advocate
Off: Flat No.402, 4th Floor, A.N. Square, Pillar No.214. Beside Bajaj Electronics, Rajendranagar X Road, Upperpally village, R. R. District

IN THE COURT OF THE HON'BLE PRL DISTRICT & SESSIONS JUDGE AT SANGAREDDY
OS.No.210 of 2022
Between:
Abbugari Vishnu Vardhan Goud S/o.Late Satya Goud ... Plaintiff
And
1. Abbugari Ashok Goud S/o.Late Rama Goud & others ... Defendants
To
8. G.Lakshman Chowdary S/o.Hari Rao, Occ:Business, R/0.5-87, S.R. Nagar, Hyderabad, T.S.
***
The plaintiff has filed the above suit for Enforcement of Agreement of Sale dt.7-11-1995 and 19-02-2022 with consequential relief of cancellation of Registered Sale deed document No. 1072/1998, dt.31-03-1998 in respect of suit schedule A & B property situated at Rudraram Village, Patancheru Mandal of Sangareddy District under Specific Relief Act against you and other defendants.
Please take notice that the above case is posted for your appearance on 14-06-2024 at 10.30 a.m. either personally or through counsel, if you fails to attend before the Hon'ble Court, the matter will be heard and decided against you by setting you ex-parte.
//BY ORDER OF COURT//
JOSHI NARAYAN RAO
K.RAJASHEKAR REDDY
Advocates/Sangareddy

IN THE COURT OF THE II ADDL CHIEF JUDGE HYDERABAD AT: CITY CIVIL COURTS
I.A.No.1900 OF 2023
IN
O.S.No.448 OF 2013
Between:-
C.Venkatesh ...Pet/Plaintiff
AND
Smt.C.Vimala & Others ...Res/Proposed defendants
NOTICE TO RESPONDENT NO. 17, 19, 21 & 22
To,
1.Mr.Praveen Kumar Jain S/o. Uttam Chand Jain Aged 46 years Occ:Business R/o.H.N.15-8-131/1 Begum Bazar Hyd (R-17)
2.Smt.Rinku Jain W/o.Mahender Kumar Jain aged 38yrs Occ: House hold R/o.IL.No.15-7-478/N/1, Near ARC Transport Feelkhana Hyd (R-19)
3.Mr.Sanjay Jain S/o.Babulal Jain aged 43yrs Occ: Business R/o.H.No.15-8-511/22, Feelkhana Begum Bazar Hyd (R-21)
4.Smt.Surekha Jain W/o.Sanjay Jain aged 42 yrs Occ: House hold R/o.H.No.15-8-511/22, Feelkhana Begum Bazar Hyd (R-22)
Sirs/Madam,
It is hereby informed you that our client C.Venkatesh filed I.A.No. 1900 of 2023 in O.S.No.443 of 2013 on the file of II Addl. Chief Judge City Civil Courts at Hyderabad for impleading you as parties to the suit and the said I.A.No.1900 of 2023 is posted **to 12/06/2024** for your appearance. So, make it convenient to appear before the said court **at about 10.30 A.M** without fail., either by person or by pleader.
(ISSUED BY ORDER OF THE COURT)
MUHAMMED RIYAZ PASHA
MUHAMMED MASOOD ALI
MUHAMMED ABDUL KALAM SIDDIQUI, ADVOCATES
Address for Correspondence
M/s.KALAM & Co.
ADVOCATES
Flat No.402, 4th Floor, AN Square Pillar No.214, Rajendranagar X Road, Upperpally village, R.R.District, T.S

IN THE COURT OF THE HON'BLE PRL DISTRICT & SESSIONS JUDGE AT SANGAREDDY
IA.No.1138 of 2022
In
OS.No.210 of 2022
Between:
Abbugari Vishnu Vardhan Goud S/o. Late Satya Goud ... Petitioner/Plaintiff
And
1. Abbugari Ashok Goud S/o. Late Rama Goud & others ...Respondents/Defendants
To
8. G.Lakshman Chowdary S/o.Hari Rao, Occ: Business, R/O.5-87, S.R.Nagar, Hyderabad, T.S.
***
The petitioner/plaintiff has filed the above suit for Enforcement of Agreement of Sale dt.7-11-1995 and 19-02-2022 with consequential relief of cancellation of Registered Sale deed document No.1072/1998, dt.31-03-1998 in respect of petition schedule A & B property situated at Rudraram Village, Patancheru Mandal of Sangareddy District under Specific Relief Act and also filed the above I.A. for grant of Ad-Interim Injunction restraining the above named person from interfering into the peaceful possession of petition schedule A & B property.
Please take notice that the above case is posted for your appearance on 14-06-2024 at 10.30 a.m. either personally or through counsel, if you fails to attend before the Hon'ble Court, the matter will be heard and decided against you by setting you ex-parte.
//BY ORDER OF COURT//
JOSHI NARAYAN RAO
K.RAJASHEKAR REDDY
Advocates/Sangareddy

CHANGE OF NAME AND ADDRESS
Iam NARENDER REDDY NALLA, S/O LATE SHANKAR REDDY NALLA Resident of plot no 28,Road no 7, Sharada nagar, Vanasthalipuram, hayathnagar mandal, Rangareddy district 500070, **have changed my name Narender Nalla s/o nalla shenker to Narender Reddy Nalla s/o late Shankar Reddy nalla** and address from H.no.5-94 Turpugudem, Chinnakondur, Choutuppal, Nalgonda dist, To plot no 28, Road no 7, Sharadanagar, Vanasthalipuram, hayathnagar mandal, Rangareddy dist,

టిపిడిఇ చట్టం, 1999 కింద చట్టపరమైన అధీకృత వేలం
మూడో అంతస్తులో ఫ్లాట్ నెంబర్లు: 301, 302,303 కలిగిన రెసిడెన్షియల్ ఫ్లాట్లు, డోర్ నెం.5-1-78/2/301, 302, 303 కలిగియున్నవి, అన్నపూర్ణ కాలనీ వద్ద ఉన్నవి, మీర్‌పేట గ్రామం, ఉప్పల్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ -500076.
దర్శించాల్సిన వెబ్‌సైట్ : auction.telangana.gov.in
వేలం ఐడి : **28663**
పోలీస్ వెబ్‌సైట్ hyderabadpolice.gov.in లో చూడగలరు.అక్షాంశం: 17.443556, రేఖాంశం : 78.564861.

IN THE COURT OF THE HON'BL VII JR. CIVIL JUDGE, CITY CIVIL COURT AT:HYDERABAD
O.S.No.119 of 2024
Between :
State Bank of India SMEC, Secunderabad ...Plaintiff
And
Mr.Gandham Deepak Kumar ...Defendant
To,
Mr.Gandham Deepak Kumar, S/o.G.Nagabhushanam, Door 2-2-1123, Tirumala Complex, New Nallakunta X Road, Hyderabad-500044.
NOTICE
The abovenamed plaintiff filed suit for Money Recovery against both of you for Rs.2,63,352- (Rupees Two Lakhs Sixty Three Thousand Three Hundred and Fifty Two only) before the Hon'ble VII Jr.Civil Judge, City Civil Courts, at Hyderabad The Hon'ble Court has directed notice against you through paper publication and the matter is posted **to 11-06-2024** for your appearance. You have to appear before Hon'ble VII Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad., **at 10-30 AM** or If you fail to appear before Hon'ble Court, the matter will be heard and you are set ex-parte.
//By order of the Hon'ble VII Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad//
M.P. SANJAY
Advocate for the Plaintiff
H.No. 31, Tarbund Bazar, Tarbund, Secunderaba-500 009
Ph : 040-29558473,
Cell : 888562542

IN THE COURT OF THE HON'BLE Vth ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR.
O.S.No.430 OF 2023
BETWEEN:
Smt.Adimetti Anasuya and another, ...Plaintiffs
AND
Smt.Shabad Padma & others, ...Defendants
NOTICE
To,
1.Mr.SALAHUDDIN MASOOD, S/o.Late Mohd. Masood Muzaffer, Aged about 76 yrs, Occ:Business, R/o.H.No.11-5-415/8, Red Hills, Hyderabad, T.S. Defendant No.25
2.Dr.SHYAM RAJ, S/o.Late Dr. Rai Brijraj, Aged about 75 yrs, Occ: Business, R/o.H.No.11-5-40 2, Red Hills, Hyderabad, T.S. Defendant No.26
3.Mr.MOHAMMED ABDUL SATTAR, S/o.Mohd. AbdulKhadar, Aged about 62yrs, Occ: Business, R/o.H.No.2-3-3/7/E, Golnaka, Amberpet, Hyderabad, T.S. Defendant No.30
4.Mr.YOUSUF PASHA, S/o.Syed Jahangir, aged about 60yrs, Occ: Driver, R/o.H.No.19-2-21/23/25/D, Basharat Nagar, Kalapather, Hyderabad, T.S. Defendant No.31
5.Smt.MAHMOODA BEGUM, W/o.Mohd.Abdul Sattar, aged about 50yrs, Occ: Housewife, R/o.H.No.2-3-3/7/E, Golnaka Amberpet, Hyderabad, T.S. Defendant No.32
6.Mr.MOHAMMED MASOOD HUSSAIN, S/o.Mohd. Ahmed Hussain, Aged about 54 yrs, Occ: Business, Defendant No. 33
7.Mr.MOHAMMED MAQMOOR HUSSAIN, S/o Mohd.Ahmed Hussain, Aged about 51yrs, Occ:Business, Defendant No.34
8.Mr.N.RAMI REDDY, S/o.Late N.P.Reddy, Aged about 82 yrs, Occ: Business, R/o.Plot No.184/A, Road No.15. Jubilee Hills, Hyderabad, T.S. Defendant No.36
9.Mr.B.KRISHNA MURTHY, S/o. B.Rangaiah, Aged about 83 yrs, Occ: Agriculture, R/o.Narsinghi (V), Rajendranagar (M), R.R. District, T.S. Defendant No.38
Sir,
Take notice that the above suit is filed for Partition And Separate Possession And Declaration To Declare The Sale Deeds As Null And Void And Consequential Injunction Agriculture land adm. Ac. 3.15 gts in Sy.No.47 situated at Kokapet (V), Gandipet (M) the then Rajendra Nagar (M), R.R. District, T.S. The said suit is posted **to 11-06-2024.**
Kindly be present either in person or through advocate before the said Hon'ble court **at 10.30 A.M.** otherwise the matter will be decided as per law.
//By order of the court.//
(MOHAMMED SHUJAUDDIN) ADVOCATE
MOHAMMED SHUJAUDDIN ADVOCATE
#16-7-311/2, Opp. Sahila Masjid, Azampura, Hyderabad-500 024 T.S. Cell: 90000 07008

ప్రజలకు నష్టం చేస్తే ఉద్యమాలకు సిద్ధమవుతాం

కాంగ్రెస్ ప్రభుత్వం... గ్యారంటీల అమలుపై కేంద్రీకరించాలి

- మంచి పనులు చేస్తే సమర్థిస్తాం... లోపాలుంటే ఎత్తిచూపుతాం
- బీఆర్ఎస్ హయాంలో ఆశించిన అభివృద్ధి జరగలేదు
- చిన్న, మధ్యతరహా ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రాధాన్యతనివ్వాలి
- అందరికీ విద్యావైద్యం అందించాలి
- రాష్ట్ర చిహ్నం మార్పుపై తొందరపడొద్దు
- చార్మినార్, కాకతీయ తోరణం తొలగింపు అనవసర వివాదానికి దారితీస్తుంది
- ఆకాంక్షలు నెరవేర్చడం కోసం ప్రజలతో మమేకమై పనిచేస్తాం : నవతెలంగాణతో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

పదేండ్ల తెలంగాణ



'అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారంటీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రీకరించి పనిచేయాలి. హామీలను అమలు చేస్తే, ప్రజలకు మంచి పనులు చేస్తే సమర్థిస్తాం. కాంగ్రెస్ అనుసరించే విధానాల్లో లోపాలుంటే ఎత్తిచూపుతాం, వాటిని సరిదిద్దడానికి ప్రయత్నిస్తాం. ప్రజలకు నష్టం చేస్తే ఉద్యమాలకు సిద్ధమవుతాం. తొమ్మిదిన్నరేండ్లపాటు బీఆర్ఎస్ హయాంలో ఆశించిన అభివృద్ధి జరగలేదు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరాయని చెప్పలేం. అయితే సంక్షేమ పథకాల వల్ల కొంత మేలు జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న, మధ్యతరహా ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రాధాన్యతనివ్వాలి. రాష్ట్ర చిహ్నం మార్పు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తొందరపడొద్దు. కాకతీయ తోరణం, చార్మినార్ తొలగింపు అనవసర వివాదానికి దారితీస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి. తెలంగాణ ఆకాంక్షలు నెరవేర్చడం కోసం మేం ప్రజలతో మమేకమై పనిచేస్తాం.'అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి **తమ్మినేని వీరభద్రం** అన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆయన నవతెలంగాణ ప్రతినిధి **బొల్లె జగదీశ్వర్** కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

'ప్రజల ఆకాంక్షలు సంపూర్ణంగా నెరవేరాయని చెప్పలేం. తెలంగాణ వస్తే అభివృద్ధి జరుగుతుందనీ, నిధులొస్తాయనీ, ఈ ప్రాంతానికే ఖర్చు చేయొచ్చని, ఉద్యోగాలొస్తాయని ఉద్యమం సాగింది. కేసీఆర్ ప్రభుత్వం పదేండ్లు పాలించింది. కానీ ఆశించినంత అభివృద్ధి జరగలేదు. భారీ ప్రాజెక్టులను కట్టారు. వాటిలోనూ ఇంజినీరింగ్ లోపాలు బయటపడ్డాయి. చిన్న, మధ్యతరహా ప్రాజెక్టులపై బీఆర్ఎస్ కేంద్రీకరించలేదు. వాటిని నిర్మిస్తే ఎక్కువ ఫలితాలుంటాయని నిపుణులు చెప్తున్నారు. కానీ బీఆర్ఎస్ వాటిని నిర్లక్ష్యం చేసింది. జిల్లాల వారీగా నీటిసరఫరాను పరిశీలించాలి. ఎక్కువ నీరు ఏ జిల్లాకు వెళ్తున్నది, తక్కువ నీరు ఏ జిల్లాకు సరఫరా అవుతున్నాయన్నది గమనిస్తే చిన్న, మధ్యతరహా ప్రాజెక్టులతో ఎక్కువ మేలు కలుగుతుంది.'అని తమ్మినేని సూచించారు.

'మూడు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. లక్షన్నర పోస్టులు భర్తీ చేస్తామన్నారు. కానీ మూడు లక్షల ఖాళీలు భర్తీ చేసే అవకాశముండగా కేవలం 40, 50 వేల ఉద్యోగాలకు మించి భర్తీ చేయలేదు. ఉద్యోగాల భర్తీలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైంది.'అని తమ్మినేని విమర్శించారు.

'హైదరాబాద్ తెలంగాణలో ఉండడం వల్ల నిధుల పరంగా మేలు జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం కొన్ని ప్రాజెక్టులను నిర్మించింది. రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి వంటి సంక్షేమ పథకాలను అమలు చేసింది. ఆ పథకాల వల్ల కొంత ఉపయోగం కలిగింది. ఎంపిక చేసిన వారికి దళితబంధు ఇచ్చారు. అందులో అక్రమాలు జరిగాయి.'అని తమ్మినేని అన్నారు.

'తెలంగాణ అభివృద్ధి కావాలంటే ఆరు, ఏడు అంశాలకు ప్రాధాన్యతనివ్వాలి. అందరికీ విద్య అందించాలి. ప్రయివేటీకరణ విధానాల నుంచి బయటపడాలి. విద్యావకాశాలను మెరుగుపర్చాలి. నిధుల కేటాయింపును పెంచాలి. బీఆర్ఎస్ కేజీ టు పీజీ ఉచిత విద్య అంటూ హామీ ఇచ్చింది. అమలులో వైఫల్యం చెందారు. అందరికీ వైద్యం అందడం లేదు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు వచ్చాయి. వెనుకబడిన ప్రాంతాలు, అటవీ, మారుమూల గ్రామాల్లోని ప్రజలకు వైద్యం అందడం లేదు. ఆరోగ్య శ్రీ పథకం అమల్లో ఉంది. కానీ వచ్చిన ప్రతి జబ్బుకి ఉచిత వైద్యం అందుతుందన్న నమ్మకం లేదు. డబ్బున్న వారికే నాణ్యమైన వైద్యం అందుతున్నది. వైద్యంలోనూ ఆశించిన ప్రగతి రాలేదు.

దళితులకు మూడెకరాల భూపంపిణీ చేస్తామంటూ బీఆర్ఎస్ హామీ ఇచ్చింది. కానీ అమల్లో విఫలమైంది. కేసీఆర్ హయాంలో 16 వేల ఎకరాలను పంచారు. అవి కూడా లెక్కల కోసం రాళ్లున్న భూములను ఇచ్చారు. భూపంపిణీలో కేసీఆర్ ప్రభుత్వం వైఫల్యం చెందింది.

ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చాలి. కార్పొరేషన్లకు నిధుల కేటాయింపు తగ్గిపోయింది. రాజకీయ పదవులు ఇవ్వడం కోసమే అవి నామ్‌కే వాస్తేగా మారాయి. సక్రమంగా నిధులు కేటాయించి వాటిని ఖర్చు చేసి ఆయా తరగతుల ప్రజలను అభివృద్ధి చేయలేదు. స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడంలోనూ కేసీఆర్ ప్రభుత్వం ఆశించిన ప్రగతిని సాధించలేదు.

కనీస వేతనాల సమస్య తీవ్రంగా ఉన్నది. ఆశాలు, అంగన్‌వాడీలు, ఆర్టీసీ కార్మికులకు సమ్మె తర్వాత కొంత మేలు కలిగింది. 73 షెడ్యూల్ పరిశ్రమల్లో లక్షలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు. కనీస వేతనాల కోసం జీవో రూపొందించారు. కానీ గెజిట్ ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కుదించి గతంలో ఉన్న వాటినే కనీస వేతనాలుగా ప్రకటించింది. ఇది అన్యాయం. వేతనాల విషయంలోనూ కార్మికులకు తగిన న్యాయం జరగలేదు.

కుల వివక్ష ఇంకా పెరిగింది. తెలంగాణ వచ్చాక కులదురంహకార హత్యలు జరిగాయి. విద్యావైద్యం, భూమి, ఉద్యోగాల కల్పన, ఉపాధి అవకాశాలు, భూపంపిణీ, కనీస వేతనాల అమలు, సామాజిక న్యాయం అమలు జరగలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది. ఏపీలో రాజధాని విషయంలో వచ్చిన వివాదం వల్ల తెలంగాణలో భూముల ధరలు పెరిగాయి. కొందరికి మేలు జరిగింది. కానీ సాధారణ ప్రజలు, అట్టడుగు పేదలు ఇబ్బందులు పడుతున్నారు.'అని తమ్మినేని వివరించారు.

'వాగ్దానాల అమల్లో కేసీఆర్ విఫలం కావడం, అప్రజాస్వామికంగా వ్యవహరించడం, పౌరహక్కులకు భంగం కలిగించడంతో, బీఆర్ఎస్ మీద అసంతృప్తి పెరిగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కొత్త ప్రభుత్వమొచ్చి ఆర్నెల్లు అవుతున్నది. మూడు నెలలుగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నది. కాంగ్రెస్ పాలనపై ఇప్పుడే ఏమీ చెప్పలేం. ఉన్నంతలో ఒకటి, రెండు హామీలను అలు చేసింది. ఇచ్చిన హామీలలో అమలు చేయాల్సిన ప్రధానమైనవి ఇంకా ఉన్నాయి. కేంద్రం వైపు నుంచి విభజన హామీలు అమలు కాలేదు. కేసీఆర్ ఉన్నపుడు కేంద్రంపై పోరాటం చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వాటిపై కేంద్రీకరించడం లేదు. రూ.2 లక్షల రుణమాఫీ ఆగస్టు 15లోపు చేయాలి. వ్యవసాయ కార్మికులకు పెన్షన్ ఇస్తామన్నారు. రైతులకు ఎకరాకు రూ.15 వేలు పెట్టుబడి సాయం ఇస్తామన్నారు. కాంగ్రెస్ గ్యారంటీలను సక్రమంగా అమలు జరపాలి. పార్లమెంటు ఎన్నికల ఫలితాల తర్వాత ఇచ్చిన హామీల అమలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రీకరించి పనిచేయాలి.'అని తమ్మినేని సూచించారు.

'ఈ పదేండ్ల కాలంలో అనేక సమస్యలపై ఉద్యమాలు చేశాం. భూ సమస్య, ఇండ్లు, ఇండ్ల స్థలాలపై పోరాటాలు నిర్మించాం. ప్రభుత్వ భూములను ఆక్రమించాం. 20 జిల్లాల్లో ఇండ్ల స్థలాలను ఆక్రమించాం. గుడిసె వాసులపై దాడులు, పోలీసు కేసులయ్యాయి. వాటిని తట్టుకుని నిలబడ్డాం. ఆశాలు, అంగన్‌వాడీలు, కార్మికులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు జరిగాయి. మోడీ ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేశాం. జాతీయ స్థాయిలో రైతాంగ పోరాటాలకు మద్దతుగా రాష్ట్రంలోనూ ఉద్యమాలు చేశాం. నిరసనల్లో పాల్గొన్నాం.'అని తమ్మినేని అన్నారు.

'ఎన్నికల ఫలితాల్లో మాత్రం వెనుకబడ్డాం. పొత్తులు, ఎత్తుల్లో కేసీఆర్ చివరి వరకు ఊరించి సీట్లు ఇవ్వలేదు. కాంగ్రెస్ కూడా మొదట రెండు సీట్లు అని, తర్వాత ఒక సీటు ఇస్తామని చెప్పింది. అది కూడా సాధ్యం కాకపోవడంతో చివరికి సొంతంగా పోటీ చేశాం. కేసీఆర్, బీఆర్ఎస్‌ను ఓడించాలనే నిర్ణయానికి ప్రజలు వచ్చారు. సంప్రదాయంగా కమ్యూనిస్టులకు ఓటేసే ప్రజలు కూడా కాంగ్రెస్‌కు ఓటేశారు. మేము పోటీ చేసిన నియోజకవర్గాల్లో ఆశించిన ఓట్లు రాలేదు. పార్టీలో సంస్థాగత లోపాలున్నాయి. రాజకీయ కారణాలతోపాటు పార్టీలో ఉన్న బలహీనతలు పనిచేశాయి. వాటిని అధిగమించడానికి కృషిచేస్తాం.'అని తమ్మినేని చెప్పారు.

'కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తెలంగాణ పట్ల వివక్షను ప్రదర్శించడం వల్ల తీవ్ర నష్టం జరిగింది. రూ.17 వేల కోట్లు ఇవ్వకుండా నిరాకరించింది. తెలంగాణ వచ్చిన కొత్తలో బీఆర్ఎస్ కేంద్రంపై పోరాడలేదు. చివరి రోజుల్లో పోరాటం చేసింది. బీజేపీ రాష్ట్రానికి ఏం చేయలేదని చెప్పింది. కాంగ్రెస్ కూడా కేంద్రంపై పోరాటం చేయడం లేదు. తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం నిధులివ్వకపోగా చులకనగా చూడడం, చరిత్రను వక్రీకరించే పనిచేసింది. నిజాంకు వ్యతిరేకంగా సాగిన పోరాటాన్ని హిందూ, ముస్లింల మధ్య పోరాటంగా చిత్రీకరించేందుకు సాహసించింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సహా అలాంటి వ్యాఖ్యలు చేశారు. వాటిపై స్పందించింది, ఆవ్యాఖ్యలను ఖండించింది కమ్యూనిస్టులే. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల పేరుతో కమ్యూనిస్టు పార్టీలు కార్యక్రమాలను నిర్వహించాయి.'అని తమ్మినేని అన్నారు.

'పార్లమెంటు ఎన్నికల ఫలితాల తర్వాత కార్యాచరణ రూపొందిస్తాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి సంపూర్ణంగా మద్దతిస్తాం. సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినపుడు ఇదే విషయాన్ని చెప్పాం. ప్రభుత్వ విధానాల్లో లోపాలుంటే ఎత్తిచూపుతాం. సరిచేయడానికి ముఖ్యమంత్రి, ఇతర మంత్రుల దృష్టికి తీసుకెళ్తాం. ప్రజలకు నష్టం చేసే పనులు చేస్తే వారిని సమీకరించి ఉద్యమాలకు సిద్ధమవుతాం.'అని తమ్మినేని చెప్పారు.

'తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ శుభాకాంక్షలు తెలుపుతున్నది. తెలంగాణ సాధన కోసం అమరులైన వారికి జోహార్లు అర్పిస్తున్నాం. తెలంగాణ ఆకాంక్షలు నెరవేర్చడం కోసం ప్రజలతో మమేకమై పనిచేస్తాం.'అని తమ్మినేని వివరించారు.

'రాష్ట్ర చిహ్నం మార్పు విషయంలో తొందరపడొద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సూచించాం. దాన్ని ఆయన అంగీకరించారు. రాష్ట్ర గీతం విషయంలో ప్రభుత్వ ప్రతిపాదనను సీపీఐ(ఎం) అంగీకరించింది. కానీ రాష్ట్ర చిహ్నంలో కాకతీయ తోరణం, చార్మినార్ తొలగింపు వంటివి అనవసర వివాదాలకు దారితీస్తుంది. ప్రజా సమస్యలపై కేంద్రీకరించి రాష్ట్ర ప్రభుత్వం పనిచేయాలి. విభజన హామీలపై కేంద్రంపై పోరాడాలి. ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలి. వివాదాస్పద అంశాల జోలికి వెళ్లడం సరైంది కాదని సీఎంకు చెప్పాం. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం ఆ విధంగా వ్యవహరించాలి'అని తమ్మినేని సూచించారు.

హైదరాబాద్ మనకే సొంతం

ఉద్యమంలో పాలు పంచుకున్న వారందరికీ ధన్యవాదాలు

- రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందేశంలో సీఎం రేవంత్
- చరిత్రలో నిలిచిపోనున్న దశాబ్ది వేడుకలు

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం సీఎంవో ఒక ప్రకటన విడుదల చేసింది. పోరాటంలో ప్రాణాల ర్పించిన అమరుల త్యాగాలను సీఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఏండ్లకేండ్లుగా సాగిన స్వరాష్ట్ర ఉద్యమంలో పాలుపంచుకున్న కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయ వాదులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, రాజకీయ పార్టీల నాయకులందరికీ సీఎం అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. విభజన చట్టం ప్రకారం ఇంతకాలం ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ ఇకపై తెలంగాణకు మాత్రమే రాజధానిగా ఉంటుందని ఆయన గుర్తు చేశారు. విద్యా ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో సింహభాగం రాష్ట్ర ప్రజలకే దక్కుతుందన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర పునర్నిర్మాణానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. గడిచిన పదేండ్లలో తెలంగాణలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టడంతో పాటు, ఇంతకాలం కోల్పోయిన ప్రజాస్వామిక వాతావరణాన్ని పునరుద్ధరిస్తామని భరోసా ఇచ్చారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామనీ, ప్రజా పాలనను అందిస్తామని రేవంత్ పునరుద్ఘాటించారు. అన్ని రంగాల్లోనూ తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచేలా భవిష్యత్ ప్రణాళికలు, సరికొత్త విధానాలను రూపొందిస్తామని తెలిపారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, సబ్బండ వర్గాల ప్రజలు తమతో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.

గవర్నర్‌కు సీఎం ఆహ్వానం

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలకు రావాలని గవర్నర్ రాధాకృష్ణన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. శనివారం రాజ్‌భవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి గవర్నర్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం వేడుకల ఏర్పాట్లను గవర్నర్‌కు వివరించారు.

గ్యాంగ్స్ ఆఫ్ గోదావరికి విశేష ప్రేక్షకాదరణ



విశ్వక్ సేన్, బాలకృష్ణ

విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నమూరి సహ నిర్మాతలు. కృష్ణ చైతన్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నేహా శెట్టి, అంజలి కథానాయికలుగా నటించారు. భారీ అంచనాలతో మే 31వ తేదీన ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అన్ని వర్గాల నుంచి ఈ సినిమాకి విశేష స్పందన స్పందన వస్తోంది. కథా నేపథ్యం కొత్తగా ఉందని, ఎమోషనల్ సన్నివేశాలు కట్టిపడేశాయని ప్రేక్షకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో కథానాయకుడు విశ్వక్ సేన్, దర్శకుడు కృష్ణ చైతన్య తమ సంతోషాన్ని పంచుకున్నారు.

విశ్వక్ సేన్ మాట్లాడుతూ, ' ప్రేక్షకులు థియేటర్లలో సినిమాలను ఆదరించడంలో ఎప్పుడూ ముందుంటారు. దేశంలోనే వసూళ్ల పరంగా మనం ముందున్నాం. అయితే కొన్ని రోజులుగా థియేటర్ల దగ్గర సందడి లేదు. కొంత విరామం తరువాత మళ్ళీ మా సినిమా కోసం ప్రేక్షకులు థియేటర్ల బాట పట్టడం ఎంతో ఆనందంగా ఉంది. సినిమా చూసి నిజాయితీగా రివ్యూ ఇవ్వడంలో తప్పులేదు. కానీ కొందరు సినిమా చూడకుండానే రివ్యూ రాస్తున్నారు. మరికొందరైతే కావాలని నెగటివ్ రివ్యూలు రాస్తున్నారు. అలాంటి రివ్యూలను పట్టించుకోకుండా.. ఎంతో మంది ప్రేక్షకులు సినిమాలు చూడటానికి ముందుకొస్తున్నారు. 'గామి', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' ఇలా విశ్వక్ సేన్ సినిమాల ఎంపిక వైవిధ్యంగా ఉందని ప్రశంసలు రావడం ఆనందంగా ఉంది. ఏదైనా ఛాలెంజింగ్‌గా ఉంటేనే చేస్తాను. ఇక ముందు కూడా ఇలాగే ప్రేక్షకులకు కొత్తదనం ఉన్న సినిమాలను అందిస్తాను. ఈ సినిమాకి వస్తున్న స్పందన పట్ల చాలా హ్యాపీగా ఉన్నాం' అని తెలిపారు. 'ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన పట్ల చాలా సంతోషంగా ఉన్నాం. యువత యాక్షన్ సన్నివేశాలను, డైలాగ్స్‌ని బాగా ఎంజాయ్ చేస్తున్నారు. ముఖ్యంగా మహిళా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తుంది. సెకండాఫ్‌లో ఎమోషనల్ సన్నివేశాలను బాగా కనెక్ట్ అయ్యామని చెబుతుంటే.. ఎంతో సంతోషం కలిగింది. బాలకృష్ణ. వారి కుటుంబం సినిమా చాలా బాగుందని అభినందించడం.. మాటల్లో చెప్పలేని ఆనందాన్ని కలిగించింది. అన్ని ఏరియాలకు చెందిన డిస్ట్రిబ్యూటర్ల నుంచి ఫోన్లు రావడం హ్యాపీగా ఉంది. ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుందని, మంచి వసూళ్లు వస్తున్నాయని డిస్ట్రిబ్యూటర్లు ఫోన్లు చేసి చెబుతున్నారు. ఈ చిత్రానికి సీక్వెల్ ఉంటుంది. దానికి సంబంధించిన వివరాలు త్వరలో వెల్లడిస్తాం' అని దర్శకుడు కృష్ణ చైతన్య అన్నారు.

ఆ రెండూ ఉన్నాయి




సుమన్ చిక్కాల

కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా 'సత్యభామ'. నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాస రావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. "మేజర్" చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. ఈ నెల 7న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ నేపథ్యంలో దర్శకుడు సుమన్ చిక్కాల మీడియాతో మాట్లాడుతూ, 'నాకు సినిమాలంటే ప్యాషన్. రైటింగ్ వైపు ఆసక్తి ఉండేది. కొన్ని హిట్ సినిమాలకు స్టోరీ డిస్కషన్స్‌లో పాల్గొన్నాను. శశికిరణ్ నాకు మంచి మిత్రుడు. ఆయన సినిమాలకు స్క్రిప్ట్ సైడ్ వర్క్ చేశాను. ఈ సినిమాకు దర్శకత్వం వహించే బాధ్యత నాకు అప్పగించాడు శశి. ఈ కథలో ఎమోషన్, యాక్షన్ రెండూ ఉన్నాయి. ఎమోషన్, యాక్షన్ రెండూ కాజల్ చేయగలరని నమ్మాం. కాజల్ ఈ కథ విన్నాక వెంటనే తాను చేస్తున్నట్లు చెప్పారు. యాక్షన్ పార్ట్స్ కోసం ఆమె ఎంతో కష్టపడ్డారు. డూప్ లేకుండా యాక్షన్ సీక్వెన్సులు చేశారు. కొందరు పోలీస్ ఆఫీసర్స్ తాము టేకప్ చేసిన కేసుల విషయంలో ఎమోషనల్‌గా పనిచేస్తారు. అలా "సత్యభామ" ఒక కేసు విషయంలో పర్సనల్‌గా తీసుకుంటుంది, ఎమోషనల్ అవుతుంది. బాధితురాలికి న్యాయం చేసేందుకు ఎలాంటి పోరాటానికైనా సిద్ధమవుతుంది. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఒక అమ్మాయికి సాయం చేసే పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కాజల్ క్యారెక్టర్‌కు ప్రేక్షకులంతా కనెక్ట్ అవుతారు' అని చెప్పారు.

నవచిత్రం

మనమే బ్లాక్‌బస్టర్ ఖాయం



కృతిశెట్టి, శర్వానంద్

హీరో శర్వానంద్ నటించిన తాజా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మనమే'. ఈ సినిమా ఈనెల 7వ థియేటర్స్‌లోకి వస్తోంది. శనివారం ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను హీరో రామ్ చరణ్ లాంచ్ చేశారు.

ఈ సందర్భంగా హీరో శర్వానంద్ మాట్లాడుతూ,'ఈసారి కుమ్మేశాం. బ్లాక్ బస్టర్ గ్యారెంటీ. ఇది రాసిపెట్టుకోండి. ఆల్మోస్ట్ రెండేళ్ళు అయిపొయింది నా సినిమా వచ్చి. మనమే మ్యాజికల్ బ్లాక్ బస్టర్ సినిమా. ఈనెల 7న సెలెబ్రేట్ చేసుకుందా. 'మనమే' మన తల్లితండ్రులకు డెడికేట్ చేస్తున్న సినిమా. ఫ్యామిలీ అంతా కలసి ఎంజాయ్ చేసే సినిమా' అని తెలిపారు.

'ట్రైలర్‌లో మీరు చూసింది కొంచమే. సినిమాలో చాలా వుంది. థియేట్రికల్‌గా ఈ సినిమా మోస్ట్ బ్యూటీఫుల్ ఎక్స్‌పీరియన్స్ అవుతుంది. అన్ని ఏజ్ గ్రూప్స్‌కి ఇది కిక్–యాస్ ఫిల్మ్. మీ పేరెంట్స్‌కి చూపించండి. నా కెరీర్‌లో మనమే ఒక మ్యాజిక్. ఆ మ్యాజిక్‌ని మీరు ఎంజాయ్ చేస్తారు' అని డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య చెప్పారు.

హీరోయిన్ కృతి శెట్టి మాట్లాడుతూ,' ట్రైలర్ కంటే సినిమా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది. అలాగే అందమైన ఎమోషన్ ఉంది. త్రీ జనరేషన్స్ ఈ సినిమాతో కనెక్ట్ అవుతారు. సుభద్ర క్యారెక్టర్ చేయడం నా లైఫ్‌లో వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్. డైరెక్టర్ శ్రీరామ్ గారికి థ్యాంక్స్' అని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కృతి ప్రసాద్ మాట్లాడుతూ,'ఇది కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఇది నా ఫస్ట్ ప్రాజెక్ట్. డెఫినెట్ విజయం ఖాయం' అని అన్నారు.'ఈ సినిమా చాలా మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. అందరూ చూసి ఆదరిస్తారని ఆశిస్తున్నాం' అని నిర్మాత వివేక్ కూచిభొట్ల చెప్పారు.

భజే వాయు వేగంకి సూపర్ హిట్ టాక్



కార్తికేయ, ఐశ్వర్య మీనన్

యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ పై కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన సినిమా "భజే వాయు వేగం'. ఐశ్వర్య మీనన్ హీరోయిన్ నటించింది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషించారు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందించారు. వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వచ్చిన ఈ సినిమా అన్ని చోట్ల నుంచి సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం నిర్వహించిన సక్సెస్‌మీట్‌లో హీరో కార్తికేయ మాట్లాడుతూ, "ఈ సినిమాకి అందరి దగ్గర నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. ఒక్కరు కూడా నెగిటివ్‌గా చెప్పడం లేదు. సాధారణంగా సినిమాలో ఫలానా ఎలిమెంట్ బాగుందని చెబుతారు. కానీ ఈ సినిమాని చూసినవాళ్లు కంప్లీట్ మూవీ నచ్చిందని అంటున్నారు. ఈ రేంజ్ సినిమా ఇంత ఎమోషనల్‌గా తెరకెక్కి ప్రేక్షకుల మెప్పు పొందడం హ్యాపీగా ఉంది. ఆర్ఎక్స్100 కంటే ఎక్కువ ఎమోషన్ ఈ సినిమాలో వర్కవుట్ అయ్యింది. మేము కథను నమ్మి ఎలాంటి మూవీ చేయాలనుకున్నామో, అలాంటి మూవీ చేశాం. సక్సెస్ కూడా మేము ఆశించినట్లే దక్కింది' అని తెలిపారు.

'నిన్న మా క్లోజ్ సర్కిల్, ఫ్యామిలీ మెంబర్స్‌కు షో వేశాం. వాళ్ల దగ్గర నుంచి వచ్చిన రెస్పాన్స్‌తో నాలో కొంత ఒత్తిడి తగ్గింది. అలాగే సంధ్య థియేటర్‌లో మూవీ చూసి వచ్చాను. థియేటర్‌లో ఆడియెన్స్ రెస్పాన్స్ చూశాక మాకెంతో హ్యాపీ ఫీలింగ్ కలిగింది. సినిమాలో ఎమోషన్స్ బాగా వర్కవుట్ అయ్యాయని, సెకండాఫ్ గ్రిప్పింగ్‌గా ఉందని చెబుతున్నారు. మేము ప్రేక్షకుల్ని గౌరవించి, వాళ్లకు నచ్చే ఎమోషన్స్‌తో సినిమా రూపొందించాం. ప్రేక్షకులు మాకు తిరిగి రెట్టింపు గౌరవాన్ని ప్రేమను అందిస్తున్నారు అని దర్శకుడు ప్రశాంత్ రెడ్డి చెప్పారు.

మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ప్రశంసలు



ప్రగతి శ్రీవాస్తవ, ఆనంద్ దేవరకొండ

ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'గం..గం..గణేశా'. ఆనంద్ సరసన ప్రగతి శ్రీవాస్తవ, నయన్ సారిక హీరోయిన్స్‌గా కనిపించారు. ఈ సినిమాను హై-లైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మించారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అయ్యారు. శుక్రవారం రిలీజైన ఈ సినిమా అన్ని ఏరియాల నుంచి సూపర్ హిట్ రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. ఈ నేపథ్యంలో మూవీ టీమ్ సక్సెస్ మీట్ నిర్వహించింది. కో ప్రొడ్యూసర్ అనురాగ్ పర్వతనేని మాట్లాడుతూ, 'మా సినిమాను ప్రేక్షకుల మధ్యలో కూర్చుని చూశాము. మంచి రెస్పాన్స్ వస్తోంది. కామెడీ సీన్స్‌కు ఊగిపోతూ నవ్వుతున్నారు. ఫ్యామిలీస్‌తో మీడియా మిత్రులు వచ్చి సినిమా చూశారు. మా దర్శకుడు ఉదయ్ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే సినిమా రూపొందించారు. అన్ని మేజర్ క్యారెక్టర్స్‌కు ఆడియెన్స్ కనెక్ట్ అవుతున్నారు' అని తెలిపారు.'ఈ సినిమాకు థియేటర్స్‌లో క్లాప్స్, విజిల్స్ వినిపిస్తున్నాయి. ప్రేక్షకుల స్పందన చూస్తుంటే హ్యాపీగా ఉంది. ఇది పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. సినిమాలో ఇంటర్వెల్ ట్విస్ట్, చెక్ పోస్ట్ సీన్, క్లైమాక్స్‌లో రివీల్ అయ్యే ట్విస్టులకు మంచి రెస్పాన్స్ వస్తోంది. వెన్నెల కిషోర్ చేసిన ఆర్గాన్ డేవిడ్ క్యారెక్టర్‌కు కూడా హిలేరియస్ రెస్పాన్స్ వస్తోంది. మా సినిమాకు ఇంత సక్సెస్ ఇచ్చిన ఆడియెన్స్‌కు థ్యాంక్స్' అని డైరెక్టర్ ఉదయ్ శెట్టి చెప్పారు.

నిర్మాత వంశీ కారుమంచి మాట్లాడుతూ, 'ఈ సినిమా మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అనే రెస్పాన్స్ వస్తోంది. రివ్యూస్ కూడా చాలా పాజిటివ్‌గా ఉన్నాయి. ఆనంద్‌కు కూడా కొత్త తరహా సినిమా అని రివ్యూస్ వస్తున్నాయి. మా మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్ మంచి బీజీఎం ఇచ్చారు. నెక్ట్ మూవీ కూడా ఆయనతోనే చేస్తాం' అని తెలిపారు.

'మా సినిమాకు మీరు ఇస్తున్న రెస్పాన్స్, సపోర్ట్‌కు థ్యాంక్స్. ఇటీవల కాలంలో మనకు మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్ రాలేదు. మాది పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్. మా మూవీకి తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక నుంచి కూడా రెస్పాన్స్ బాగుంది. ఫస్ట్ మూవీతోనే మా డైరెక్టర్ హిట్ ఇచ్చారు' అని హీరో ఆనంద్ దేవరకొండ అన్నారు.

పదేండ్ల తెలంగాణలో మహిళా ఆకాంక్షలు



పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రం. పదేండ్ల సంబరాలు పూర్తి చేసుకుంటున్నాం. ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నాం. ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ప్రతి పోరాటంలో ఎందరో మహిళలు అగ్రభాగాన నిలిచారు. ఎన్నో ఆశలతో రాష్ట్రం కోసం శ్రమించారు. మరి ఈ పదేండ్లలో ఏం సాధించామన్నదే నేటి ప్రశ్న. కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వమైన మహిళల ఆకాంక్షలు నెరవేర్చాలని మహిళా ఉద్యమ నాయకులు కోరుకుంటున్నారు.

సమాన అవకాశాలు కల్పించాలి



రాష్ట్ర ఏర్పడిన తర్వాత మహిళా భద్రత కోసం భరోసా, షీ, టీమ్స్ ఉమెన్ సేఫ్టివింగ్ ఏర్పాటు చేశారు. కానీ వాటి అమలు తీరుపై రివ్యూలు మాత్రం లేవు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తామని చెప్పారు కానీ అవి పూర్తి స్థాయిలో అమలు కాలేదు. రాష్ట్రంలో ప్రతి జిల్లాకు ఓ మహిళ పారిశ్రామిక కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని వాగ్దానం చేసి దాన్ని కూడా అమలు చేయలేదు. చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారు. అందుకే ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం అని చెప్పి అధికారంలోకి వచ్చింది. అయితే ఇప్పటి వరకు మూడు గ్యారెంటీలు మాత్రమే అమలు చేసారు. మిగతా మూడు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. బెల్ట్ షాపులు ఎత్తివేయాలి, దశలవారీగా మద్యాన్ని నియంత్రించాలి, డ్రగ్స్ అరికట్టాలి. యువతను చెడు మార్గం పట్టిస్తున్న సైట్లను రద్దు చేయాలి. రిమోట్ ఏరియాలో పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాట్లు చేయాలి. స్త్రీ నిర్ణయాల్లో భాగస్వామి కావాలంటే చదువు చాలా ముఖ్యం. స్త్రీలు అక్షరాస్యతలో మెరుగుపడితే ఆర్థికంగా బలపడతారు. అప్పుడే లింగా సమానత్వం సాధ్యం. అందుకే విద్య, వైద్యం, ఉపాధి, రాజకీయ రంగాలలో పురుషులతో సమానంగా మహిళలు అవకాశాలు కల్పించాలి.

- మల్లు లక్ష్మి
ఐద్వా రాష్ట్ర కార్యదర్శి

విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి



రాష్ట్రంలో పాఠశాలల పరిస్థితి దారణంగా ఉంది. గ్రామీణ బడుల్లో అమ్మాయిలకు సరైన మరుగుదొడ్లు లేవు. దాంతో చాలా మంది చదువుకు దూరమవుతున్నారు. అలాగే మహిళలకు అవకాశాలు తగ్గిపోయాయి. 33శాతం రిజర్వేషన్ అన్నారు. దాని గురించి ప్రస్తావించడం లేదు. తెలంగాణ రాష్ట్రం కోసం పురుషులతో సమానంగా మహిళలు కూడా ఉద్యమంలో పాల్గొన్నారు. కానీ రాష్ట్రం వచ్చిన తర్వాత మహిళలకు ఇవ్వాల్సిన గౌరవం, అవకాశాలు ఇవ్వడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే కల్పించింది. మహిళలు ఆర్థికం గా నిలబడేందుకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. మరీ ముఖ్యంగా అమ్మాయిలకు విద్య చాలా అవసరం. కనుక ఉచిత విద్యను అమలు చేయాలి. చదువుకుంటే తమ కాళ్ళపై తాము నిలబడ గలుగుతారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు అన్నారు. కానీ ఇల్లు కొంత కట్టిన తర్వాత అప్పుడు డబ్బులు ఇస్తామంటున్నారు. దీని వల్ల కూడా చాలా మంది ఇల్లు కట్టించుకోలేకపోతున్నారు. కనుక ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తే రాష్ట్రంలో మహిళలు కొంత వరకైనా అభివృద్ధి సాధించగలుగుతారు.

- తలమల్ల శ్వేత, ఓయూ జేఏసీ కన్వీనర్

మహిళాభివృద్ధిపై దృష్టి పెట్టాలి

స్త్రీల సంక్షేమం... సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో వారికిచ్చే ప్రాధాన్యతలోనే ఉంటుంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో మహిళలు కీలక పాత్ర పోషించారు. ప్రత్యేక రాష్ట్రంలో తమ ఆశలు, ఆకాంక్షలు నెరవేరుతాయని ఆశించారు. కానీ ఉద్యమ పార్టీగా చెప్పుకున్న టీఆర్ఎస్ మహిళల హక్కులు, రక్షణకు ఏమాత్రం ప్రాధాన్యం ఇవ్వలేదు. మహిళా కమిషన్ ఏర్పాటుకు మహిళా సంఘాలు తిరిగి ఉద్యమించాల్సి వచ్చింది. ఇప్పుడొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆరు నెలలు గడిచినా మహిళ చైర్ పర్సన్‌ను నియమించలేదు. రాష్ట్రంలో 95శాతం మహిళలు



అసంఘటిత రంగంలో కాంట్రాక్ట్ కార్మికులుగా కొనసాగుతున్నారు. 2011లో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పార్లమెంటు ముందు ధర్నా నిర్వహించినప్పుడు సాక్షాత్తు కేసీఆర్ పాల్గొని కాంట్రాక్టు కార్మికులుగా ఉన్న మహిళలందరినీ పర్మినెంట్ కార్మికులుగా చేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీని కేసీఆర్ నిలబెట్టుకోలేదు. కనీసం రేవంత్ రెడ్డి ప్రభుత్వమైనా పర్మినెంట్ చేయాలి. వీరికి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి. రేషన్ షాపుల ద్వారా ఒక్క బియ్యం తప్ప వేరే ఏమీ ఇవ్వడం లేదు. నిత్యవసర సరుకులు అన్నిటిని రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయాలి. కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి. పెరుగుతున్న ధరల ప్రభావం మహిళలపై తీవ్రంగా ఉంది. సరైన ఆహారం అందక తల్లి, పిల్లలు రక్తహీనతతో బాధపడుతున్నారు. మహిళా సాధికారత కేవలం సంక్షేమ పథకాల ద్వారా సాధ్యం కాదు. అన్ని రంగాలో స్త్రీలకు అవకాశాలను కల్పించాలి. విద్యా, ఉద్యోగ, జీవనంలో మెరుగుదలకు కృషి చేస్తేనే సాధ్యం. రాష్ట్రంలో స్త్రీలపై హింస పెరుగుతుందని నేషనల్ క్రైమ్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. వీటిపై చర్యలు తీసుకోవాలి. హింసకు కారణమవుతున్న మద్యాన్ని నియంత్రించాలి. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మహిళా చట్టాలు అమలవుతున్న తీరును, మహిళల సంక్షేమాన్ని, వారికిచ్చే సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రాధాన్యత గురించి ప్రభుత్వం ఆలోచించి సత్వర చర్యలు చేపట్టాలి.

- జి. ఝాన్సీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, పీఓడబ్ల్యూ

సమస్యలు పరిష్కరిస్తేనే...

రాష్ట్రం వస్తే తమకు న్యాయం జరుగుతుందని స్కీంవర్కర్లు చాలా ఆశలు పెట్టుకున్నారు. కానీ అది ఆచరణలో లేదు. కనీస వేతనం, పర్మినెంట్ కాదు కదా కనీసం నెల నెలా జీతం కూడా రావడం లేదు. రాష్ట్రం రాక ముందు అందరూ అద్భుతాలు జరుగుతాయనుకున్నారు. కానీ అసలేం జరగలేదు. అయితే గతంలో కనీసం ప్రభుత్వాన్ని కలిసి సమస్యలు చెప్పుకునే అవకాశం కూడా ఉండేది కాదు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ వచ్చిన తర్వాత మహిళా కార్మికుల బాధలు వింటున్నారు. వినడంతో పాటు సమస్యలు పరిష్కరించడంపై దృష్టి పెట్టాలి. గ్రామీణ ప్రాంతాల్లో కోటి మంది మహిళలు పొదుపు సంఘాల్లో ఉన్నారు. కానీ వాళ్ళ కోసం పని చేస్తున్న కార్మికులకు మాత్రం కనీస వేతనం లేదు. వీటితో పాటు అదనపు పనులు కూడా చేయించుకుంటున్నారు. కార్మికులందరూ కాంట్రాక్టర్లు చెప్పినట్టు వినాల్సి వస్తుంది. వీరిపై ప్రభుత్వ పర్యవేక్షణ లేదు. మహిళా కార్మికులకు మౌలిక సదుపాయాలు లేవు. ప్రభుత్వ ఆఫీసుల్లో కూడా లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలి. అడ్డాలపై భవన నిర్మాణ కార్మికుల్లో కూడా మహిళలు పెద్ద ఎత్తున ఉన్నారు. వారికి కనీస సౌకర్యాలు కల్పించాలి. దశాబ్ది ఉత్సవాలు జరపడంతో పాటు ప్రభుత్వం వర్కింగ్ మహిళ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి.



- ఎస్.రమ, సీఐటీయూ, శ్రామిక మహిళా రాష్ట్ర కన్వీనర్

అజీర్తితో బాధపడుతున్నారా?

ఎక్కువ తిన్నా ఇబ్బందే.. తక్కువ తిన్నా ఇబ్బందే.. ఏ రకంగా తిన్నా అనారోగ్య సమస్యలు వేధిస్తూనే ఉంటాయి. కారణం జీర్ణసంబంధిత సమస్యలు. తిన్న ఆహారం సరిగా జీర్ణం అయితే ఎలాంటి సమస్యలు ఉండవు. కానీ, ప్రస్తుత కాలంలో చాలా వరకు జీర్ణ సంబంధిత సమస్యలతోనే సతమతం అవుతున్నారు. ఫలితంగా అనేక వ్యాధుల బారిన పడుతున్నారు. అజీర్తి, అసిడిటీ, మలబద్ధకం, కడుపు ఉబ్బరం, గ్యాస్, గుండెల్లో మంట వంటి అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఆరోగ్యకరమైన జీర్ణ వ్యవస్థ.. ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాకుండా.. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. అందుకే జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవాలి. మరి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి పురాతన కాలం నుంచి కొన్ని వంటింటి చిట్కాలు ఉన్నాయి. అలాగే కొన్ని రకాల ఆహార పదార్థాలు జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి. వీటిని రెగ్యూలర్ ఫుడ్‌గా తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని అనుభవించవచ్చు.



- జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే.. సెలెరీని ఆహారంగా తీసుకోవడం వల్ల పొత్తికడుపు నొప్పి, గ్యాస్, వాంతులు, అజీర్తి, అసిడిటీ వంటి ఇతర సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఒకవేళ మీరు అజీర్తితో బాధపడుతుంటే.. కేవలం సెలెరీ, నల్ల ఉప్పు, అల్లం కలిపి మెత్తగా నూరి భోజనం తర్వాత తినండి.
- పొట్ట మిమ్మల్ని ఇబ్బంది పెడుతుంటే, పుదీనా టీ కూడా తాగవచ్చు. పుదీనా జీర్ణవ్యవస్థలోని కండరాలను సడలించే అనేక యాంటీ బాక్టీరియల్, క్రిమినాశక లక్షణాలను అందిస్తుంది. ఇది మలబద్ధకం, కడుపు సంబంధిత సమస్యలను నయం చేయడంలో సహాయపడుతుంది.
- పెరుగు తినడం వల్ల కూడా ఉదర సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. పెరుగులో ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇది తినడం వల్ల అన్ని రకాల ఉదర సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. అందుకే రోజూ తాజా పెరుగును తీసుకోవాలి.
- పుచ్చకాయ చాలా ఆరోగ్యకరమైన పండు. దీనిలో ఉండే హైడ్రేటింగ్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు, విటమిన్లు, ఖనిజాలు ఉదర సంబంధిత సమస్యలను అధిగమించడానికి సహాయపడతాయి. ఇందులో నీరు పుష్కలంగా ఉంటుంది.
- తిన్న తర్వాత వెంటనే పడుకోవద్దు. అలా చేస్తే శరీరంలోని కేలరీలు బర్న్ అయ్యే అవకాశం ఉండదు. దాంతో బరువు పెరిగే ప్రమాదం ఉంది. అలాగే జీర్ణ వ్యవస్థకు సంబంధించి అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది.
- జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి భోజనం చేసిన తర్వాత కొద్దిసేపు నడవాలి. అయితే రన్నింగ్, జాగింగ్, వ్యాయామం లాంటివి చేయొద్దు. కేవలం 15 నిమిషాల పాటు అటూ ఇటూ నడిస్తే ఉపయోగం ఉంటుంది.

ఎగ్జిట్‌పోల్స్ ఎన్డీఏ వైపే

(మొదటిపేజీ తరువాయి)

వివరించింది. ఇండియా న్యూస్-డి-డైనమిక్స్ సర్వే ప్రకారం.. ఎన్డీయే 371 సీట్లు, ఇండియా 125, ఇతరులు 47 స్థానాల్లో విజయం సాధించనున్నారు. రిపబ్లిక్ భారత్-మ్యాట్రైజ్ ప్రకారం.. ఎన్డీయే 352-368 మధ్య, ఇండియా బ్లాక్ 118-133 సీట్లు, ఇతరులు 43 నుంచి 48 స్థానాలు కైవసం చేసుకోనున్నారు. రిపబ్లిక్ టీవీ- పీ మార్క్ ప్రకారం.. ఎన్డీయే 359, ఇండియా 154, ఇతరులు 30 సీట్లకు మాత్రమే పరిమితం కానున్నారు. జన్ కీ బాత్ ప్రకారం.. ఎన్డీయే 362-392, కాంగ్రెస్ 141 నుంచి 161 స్థానాలు, ఇతరులు పది నుంచి 20 లోక్‌సభ సీట్లను గెలవనున్నారు. న్యూస్ నేషన్ సర్వే ప్రకారం.. ఎన్డీయే 342-378 సీట్లు, ఇండియా బ్లాక్ 153 నుంచి 169 సీట్లు, ఇతరులు 21 నుంచి 23 లోక్‌సభ స్థానాలను గెలవనున్నట్టు అంచనా.

రాష్ట్రాలవారీగా..

దక్షిణాదిలో మాత్రం బీజేపీకి చేదు ఫలితాలే రానున్నాయని ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు చెప్తున్నాయి. తమిళనాడులో రెండెంకెల స్థానాలను గెలుస్తామన్న బీజేపీ ఆశలు అడియాశలవుతున్నట్టు తెలుస్తున్నది. ఇండియా టుడే-యాక్సిస్ మై ఇండియా పోల్ సర్వే సమాచారం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నది. ఈ సర్వే ఫలితాల ప్రకారం పలు రాష్ట్రాల్లో ఆయా పార్టీలు, కూటములు గెలుచుకునే స్థానాల వివరాలు ఇలా ఉన్నాయి.

తమిళనాడులో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే 2 నుంచి 4 స్థానాలు మాత్రమే గెలుస్తుందని చెప్పింది. అధికార డీఎంకే సాయంతో ఇండియా కూటమి ఇక్కడ 33-37 స్థానాల్లో గెలుపొందనున్నది. రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్షం ఏఐఏడీఎంకే నేతృత్వంలోని కూటమి మాత్రం ఇక్కడ 0-2 సీట్లు మాత్రమే గెలవనున్నదని అంచనా. కర్నాటకలో ఎన్డీయే 23-25 స్థానాలు, ఇండియా బ్లాక్ 3-5 సీట్లు గెలవనున్నది. కేరళలో ఎన్డీయే 2-3 సీట్లు, యూడీఎఫ్ 17-18 స్థానాలు, లెఫ్ట్ 0-1 స్థానం కైవసం చేసుకోనున్నట్టు చెప్పింది. బీహార్‌లో ఎన్డీయే 29 నుంచి 33, ఇండియా 7 నుంచి 10 స్థానాల్లో, ఛత్తీస్‌గఢ్‌లో ఎన్డీయే 10-11, ఇండియా 0-1 స్థానాల్లో, జార్ఖండ్‌లో ఎన్డీయే 8-10 సీట్లు, ఇండియా బ్లాక్ 4-6 సీట్లను కైవసం చేసుకోనున్నాయని వెల్లడించింది. అయితే ఈ ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు ఊహించినవేననీ, ఇవేవీ ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించడం లేదనే విమర్శలూ వెలువడుతుండటం గమనార్హం.

తుది దశలో 59.45 శాతం పోలింగ్

అత్యధికంగా పశ్చిమబెంగాల్‌లో 69.89 శాతం
అత్యల్పంగా బీహార్‌లో 50.79 శాతం నమోదు
ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ ఎన్నికల ఏడో (తుది) విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. శనివారం ఉదయం 7 గంటల నుంచి రాత్రి 8.45 గంటల వరకూ 59.45 శాతం ఓటింగ్ నమోదైంది. శనివారం దేశవ్యాప్తంగా ఎనిమిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో 57 లోక్‌సభ నియోజకవర్గాలకు పోలింగ్ జరిగింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ పోటీ చేసే వారణాసికి కూడా ఈ దశలోనే పోలింగ్ జరిగింది. అలాగే ఒడిశాలో 42 అసెంబ్లీ స్థానాలకూ పోలింగ్ జరిగింది. కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన వివరాల ప్రకారం.. రాత్రి 8.45 గంటల వరకూ పశ్చిమ బెంగాల్‌లో అత్యధికంగా 69.89 శాతం పోలింగ్ నమోదుకాగా, అత్యల్పంగా బీహార్‌లో 50.79 శాతం నమోదైంది. హిమాచల్‌ప్రదేశ్‌లో 67.53 శాతం, జార్ఖండ్‌లో 69.59 శాతం, ఒడిశాలో 63.57 శాతం, పంజాబ్‌లో 55.86 శాతం, ఉత్తర ప్రదేశ్‌లో 55.60 శాతం పోలింగ్ నమోదైంది. కేంద్ర పాలిత ప్రాంతం చండీఘడ్‌లో 62.80 శాతం పోలింగ్ జరిగింది.

2019 కంటే తగ్గిన ఓటింగ్

ఏడో దశ లోక్‌సభ ఎన్నికల్లో 2019 కంటే ఈ సారి ఓటింగ్ శాతం తగ్గింది. 2019లో 65.3 శాతం నమోదు కాగా ఇప్పుడు 59.45 శాతం ఓటింగ్ నమోదైంది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో మొదటి దశలో 66.14 శాతం, రెండో దశలో 66.71 శాతం, మూడో దశలో 66.68 శాతం, నాలుగో దశలో 69.16 శాతం, ఐదో దశలో 62.2 శాతం, ఆరో దశలో 63.36 శాతం పోలింగ్ జరిగింది.

బెంగాల్‌లో ఘర్షణలు

పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో ఎన్నికల అవకతవకల ఆరోపణలపై టీఎంసీ, బీజేపీ మద్దతుదారుల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి.'టీఎంసీ గూండాలు' ఓటర్లను ఓట్లు వేయకుండా అడ్డుకున్నారని బీజేపీ అభ్యర్థి రేఖా పాత్ర ఆరోపించారు. టీఎంసీ కూడా 'బీజేపీ గూండాలు' ఎన్నికల వాతావరణాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నించా యని ఆరోపించింది. ఇరువర్గాలు పరస్పరం ఆరోపణలు చేసుకోవడంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. అయినా నిరసనలు చెలరేగాయి. బసంతి ఎక్స్‌ప్రెస్ హైవేపై ఇరువర్గాలు ఘర్షణకు దిగడంతో, గుంపును చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జి, బాష్పవాయువు ప్రయోగించారు. బసిర్‌హట్ ఎస్పీ హొస్సేన్ మెహెదీ రహమాన్ మాట్లాడుతూ, సందేశ్‌ఖాలీలోని బయ్‌మరీ వద్ద టీఎంసీ, బీజేపీ మద్దతుదారుల మధ్య జరిగిన ఘర్షణలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారని, దీనికి సంబంధించి ఒకరిని అరెస్టు చేసినట్లు తెలిపారు. జాదవ్‌పూర్, డైమండ్ హార్బర్ నియోజకవర్గాల్లోని కొన్ని ప్రాంతాల్లో కూడా టీఎంసీ, బీజేపీ కార్యకర్తలు ఘర్షణకు దిగారు. జాదవ్‌పూర్‌లో టీఎంసీ, ఇండియన్ సెక్యులర్ ఫ్రంట్ (ఐఎస్ఎఫ్), బీజేపీ మద్దతుదారుల మధ్య ఘర్షణలు చెలరేగాయి. పార్టీలు తమ పోలింగ్ ఏజెంట్లను బూత్‌లలోకి రాకుండా ఆపారని ఆరోపించాయి. జాదవ్‌పూర్ నియోజకవర్గం పరిధిలోని భాంగర్‌లో టీఎంసీ, ఐఎస్ఎఫ్ మద్దతుదారుల మధ్య ఘర్షణ చెలరేగింది. రెండు వైపుల నుంచి ముడి బాంబులు విసిరినట్లు ఆరోపణలు వచ్చాయి. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు భద్రతా సిబ్బంది లాఠీచార్జి చేసి పలు ముడి బాంబులను స్వాధీనం చేసుకున్నారు. జాదవ్‌పూర్, డమ్ డమ్, డైమండ్ హార్బర్ నియోజకవర్గాల్లో సీపీఐ (ఎం) ఏజెంట్లను అనుమతించకపోవడంతో జోధ్‌పూర్ సీపీఐ(ఎం) అభ్యర్థి శ్రీజన్ భట్టాచార్య, డమ్ డమ్ అభ్యర్థి సుజన్ చక్రవర్తి ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. వారే దగ్గరుండి సీపీఐ(ఎం) ఏజెంట్లను పోలింగ్ బూత్‌ల్లోకి తీసుకెళ్లారు. కలకత్తా సౌత్‌లో సీపీఐ(ఎం) మహిళా ఏజెంట్‌ను వేధింపులకు గురిచేశారు. దీంతో సీపీఐ(ఎం) అభ్యర్థి సైరా షా హలీం అక్కడికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

ఏడో దశ పోలింగ్‌లో హిమాచల్‌ప్రదేశ్‌లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆర్జేడీ చీఫ్ లాలూ యాదవ్, భార్య రబ్రీ దేవి కలిసి ఓటు వేశారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, యోగి ఆదిత్య నాథ్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ తన సతీమణితో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ హిమాచల్ ప్రదేశ్‌లోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి జితన్ రామ్ మాంఝీ, ఆర్జేడీ నేత, బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ తన కుటుంబంతో కలిసి ఓటు వేశారు. పంజాబ్‌లో ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా, పశ్చిమ బెంగాల్‌లో బాలీవుడ్ నటుడు మిథున్ చక్రవర్తి, హిమాచల్ ప్రదేశ్‌లో నటి కంగనా రనౌత్, బీజేపీ ఎంపీ కిరణ్ ఖేర్, పంజాబ్‌లో నటి గుల్ పనాగ్ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

నువ్వా.. నేనా !

(మొదటిపేజీ తరువాయి)

ఉందని ఇండియాటీవీ-సీఎన్ఎక్స్, పీపుల్స్‌పల్స్, ఆరా, ఏబీపీ - సీఓటర్ అంచనా వేశాయి. 2019 ఎన్నికల్లో బీఆర్ఎస్ 9, బీజేపీ 4, కాంగ్రెస్ 3 ఎంపీ స్థానాలను గెలుచుకున్నాయి. అయితే అనూహ్యంగా రాష్ట్రంలో బీజేపీ పుంజుకున్నట్టు అన్ని సర్వే సంస్థలు వెల్లడించాయి. ఎంఐఎం మాత్రం ఎప్పటిలాగే హైదరాబాద్ స్థానాన్ని నిలబెట్టుకుంటుందని తెలిపాయి.

ఆవిర్భావ వేడుకలకు సోనియా దూరం

(మొదటిపేజీ తరువాయి)

హాజరు కావాలంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లి ఆమెను ఆహ్వానించారు. ఆయన ఆహ్వానాన్ని మన్నించిన సోనియా గాంధీ.. వేడుకలకు హాజరవుతానని మాటిచ్చారు. షెడ్యూల్ ప్రకారం ఆదివారం ఉదయం ఆమె హైదరాబాద్ చేరుకోవాల్సి ఉంది. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న సోనియా ఈ టూర్ విషయంలో తన వ్యక్తిగత వైద్యుడి సలహా తీసుకున్నారు. తన ఆరోగ్యం దృష్ట్యా ఈ ప్రయాణాన్ని మానుకుంటేనే మేలని వైద్యుడు చెప్పడంతో టూర్‌ను ఆమె రద్దు చేసుకున్నారు. అనారోగ్య కారణాలతో రాష్ట్ర అవతరణ వేడుకలకు సోనియా హాజరు కావడంలేదని ఏఐసీసీ ఓ ప్రకటనలో తెలిపింది

కరెంటుతో జాగ్రత్త

- సరఫరాలో ఇబ్బందులు ఎదురవ్వొద్దు : సమీక్షా సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వర్షాకాలం ప్రారంభమవుతున్న దృష్ట్యా ప్రజలు కరెంటుతో జాగ్రత్తగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ నేపథ్యంలోనే విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయి అప్రమత్తతో ఉండాలని ఆదేశించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో శనివారంనాడాయన విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాల నేపథ్యంలో ఈదురు గాలులతో చెట్లు విరిగిపడడం, స్తంభాలు కూలిపోవడం, విద్యుత్ తీగలు ఊడిపడడం వంటి సంఘటనలు సాధారణంగా జరుగుతుంటాయనీ, ఇలాంటి ఘటనలపట్ల ప్రజలు, క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

వేడుకల్లో పాల్గొనలేను..

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ దమననీతికి సాక్ష్యమే గన్‌పార్కు అమరవీరుల స్థూపమని మాజీ ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆ స్థూపాన్ని కూడా ఆవిష్కరించుకోనివ్వకుండా అడ్డుపడిన హస్తం పార్టీ కర్కశత్వం రాష్ట్ర చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుందని విమర్శించారు. మలిదశ ఉద్యమంలోనూ వందలాది మంది యువకుల ప్రాణాలను కాంగ్రెస్ బలిగొందని వాపోయారు. ఇలాంటి అన్యాయాలను సరిదిద్దటానికే టీఆర్ఎస్‌ను ఏర్పాటు చేశామని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకూ 'జై తెలంగాణ' అనే నినాదాన్ని నోటినిండా పలకలేదని విమర్శించారు. ఇకముందైనా ఇలాంటి తెలంగాణ వ్యతిరేకత మానసికత నుంచి బయటపడాలని హితవు పలికారు. ఇప్పటి వరకూ రేవంత్ తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని సందర్శించలేదనీ, శ్రద్ధాంజలి ఘటించలేదని దుయ్యబట్టారు. ఈ రకంగా ఆయన రాష్ట్ర ప్రజల మనోభావాలను గాయపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో తిరోగమన దిశగా తీసుకుపోతున్న నేపథ్యంలో అధికారిక ఉత్సవాల్లో పాల్గొనటం సమంజసం కాదని కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని అవమానిస్తున్న కాంగ్రెస్ వికృత పోకడలను నిరసిస్తూ దశాబ్ది ఉత్సవాలకు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ నిర్ణయించిందని తెలిపారు. ఇకముందైనా ఇలాంటి వైఖరిని మానుకుని, నిజమైన ప్రగతి, సంక్షేమం కోసం ప్రయత్నించాలని సీఎంకు సూచించారు. ఎన్నికల వాగ్దానాలన్నింటినీ త్వరలోనే నెరవేర్చటం ద్వారా ప్రజల మన్ననలను పొందాలని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు.

ఆయుధాల సరఫరాను మోడీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

- వామపక్ష పార్టీల డిమాండ్
- హైదరాబాద్‌లో నిరసన కార్యక్రమం
- ఇజ్రాయిల్ దాడులతో మానవాళి వినాశనం : బి వెంకట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అమెరికా సామ్రాజ్యవాదం అండతో ఇజ్రాయిల్ గత కొన్ని నెలలుగా పాలస్తీనాలోని గాజా, రఫా ప్రాంతాలపై సాగిస్తున్న దాడులు, మారణహోమాన్ని తక్షణమే ఆపాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. పాలస్తీనా భూభాగంపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండించాయి. పాలస్తీనాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న దారుణ హత్యాకాండను వ్యతిరేకిస్తూ శనివారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్‌రోడ్ వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాయి. 'స్వతంత్ర పాలస్తీనా కోసం చర్యలు చేపట్టాలి, ఇజ్రాయిల్‌కు భారత్ ఆయుధాల ఎగుమతిని నిలిపేయాలి, రఫా నగరంపై ఇజ్రాయిల్ దాడులను ఆపాలి' అంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. 'ప్రపంచ శాంతి వర్ధిల్లాలి, ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి, సేవ్ పాలస్తీనా, అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి, ఇజ్రాయిల్ దాడులను తక్షణమే ఆపాలి' అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నరసింహారావు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఇజ్రాయిల్ దాడులతో మానవాళి వినాశనం : బి వెంకట్

అమెరికా సామ్రాజ్యవాదం అండతో ఇజ్రాయిల్ చేస్తున్న దుర్మార్గాలు ప్రపంచ మానవాళికి వినాశనంగా మారాయని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ చెప్పారు. పాలస్తీనాపై దాడులను ఆపాలంటూ ఐక్యరాజ్య సమితి నాలుగు సార్లు తీర్మానం చేసినా ఇజ్రాయిల్ పట్టించుకోలేదన్నారు. అంతర్జాతీయ న్యాయస్థానం ఆదేశాలను బేఖాతరు చేసిందని అన్నారు. ఆయుధాలను అమ్ముకునేందుకు అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచ దేశాల మధ్య యుద్ధాన్ని ప్రేరేపిస్తున్నదని విమర్శించారు.

అందులో భాగంగానే పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులకు పాల్పడుతున్నదని చెప్పారు. ఇజ్రాయిల్‌కు ఎలాంటి సహకారం అందించొద్దంటూ అమెరికా సహా అన్ని దేశాల్లోని విద్యార్థులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. ఇది పాలస్తీనా మీద జరుగుతున్న దాడి కాదనీ, మానవాళి మీద, ప్రపంచ శాంతి మీద జరుగుతున్న దాడి అని అభివర్ణించారు. మోడీ ప్రభుత్వం ఇజ్రాయిల్‌కు డ్రోన్లు, ఆయుధాలను సరఫరా చేసి పరోక్షంగా ఆ యుద్ధంలో భాగస్వామిగా మారిందని విమర్శించారు. ఆ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పాలస్తీనాకు ప్రపంచ ప్రజలంతా అండగా ఉండాలనీ, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు.

ఇజ్రాయిల్ దుర్మార్గాలకు వ్యతిరేకంగా విశాల ఉద్యమం : బాలమల్లేష్

పాలస్తీనాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న దుర్మార్గాలకు వ్యతిరేకంగా విశాల ఐక్య ఉద్యమాన్ని నిర్మిస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ బాలమల్లేష్ చెప్పారు. పాలస్తీనాపై అమెరికా సామ్రాజ్యవాదం అండతో సాగిస్తున్న దాడులను తక్షణమే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. వేలాది మంది చనిపోతున్నా, లక్షలాది మంది నిరాశ్రయులవుతున్నా ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపడం లేదన్నారు. కాల్పులను విరమించాలని ఐక్యరాజ్య సమితి చెప్పినా పట్టించుకోవడం లేదని అన్నారు. ఇజ్రాయిల్‌కు మోడీ ప్రభుత్వం ఆయుధాల సరఫరాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు.

మోడీ ప్రభుత్వ చర్యలు ప్రజాస్వామ్యవిరుద్ధం : హన్మేష్

ఇజ్రాయిల్‌కు మోడీ ప్రభుత్వం ఆయుధాలను సరఫరా చేయడం దుర్మార్గమని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు హన్మేష్ విమర్శించారు. ఈ చర్యలు ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. పాలస్తీనా భూభాగాన్ని ఆక్రమించడం, ఆ జాతి లేకుండా చేయడం కోసమే ఇజ్రాయిల్ మారణకాండకు పాల్పడుతున్నదని చెప్పారు. 37 వేల మందిని చంపిందనీ, పిల్లలు నిద్రలోనే మరణిస్తున్నారని వివరించారు. ఇజ్రాయిల్ మానవత్వం లేకుండా వ్యవహరించడం సరైంది కాదన్నారు.

పాలస్తీనాను శ్మశానంగా మారుస్తున్న ఇజ్రాయిల్ : వెంకట్రామయ్య

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు చేసి శ్మశానంగా మారుస్తున్నదని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య విమర్శించారు. పాలస్తీనాకు స్వతంత్ర దేశంగా పూర్తి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.

లౌకిక విధానం నుంచి వైదొలగిన మోడీ ప్రభుత్వం : కె గోవర్ధన్

మోడీ ప్రభుత్వం లౌకికవిధానం నుంచి వైదొలగి ఇజ్రాయిల్‌కు సహకారం అందించడం దుర్మార్గమని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె గోవర్ధన్ విమర్శించారు. పాలస్తీనాలో ఇజ్రాయిల్ సైన్యాలు వైదొలగాలని డిమాండ్ చేశారు. ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్ మాట్లాడుతూ పాలస్తీనా మీద ఇజ్రాయిల్ దాడి ప్రపంచ మానవాళి మీద జరుగుతున్న దాడి అని అన్నారు.

దీన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఎస్‌యూసీఐ(సీ) రాష్ట్ర నాయకులు తేజ మాట్లాడుతూ ఇజ్రాయిల్‌కు మోడీ ప్రభుత్వం అందిస్తున్న ఆయుధాల సరఫరా, సహకారాన్ని ఉపసంహరిం చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, టి సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, ఎం శ్రీనివాస్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్య పద్మ, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు సూర్యం, ఎస్ఎల్ పద్మ, కేఎస్ ప్రదీప్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఎం శ్రీనివాస్, ఎంసీపీఐ(యూ) నాయకులు మైదంశెట్టి రమేష్, తుడుం అనిల్‌కుమార్, ఈ దశరథ్ నాయక్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

మేము సైతం...

తెలంగాణ ఉద్యమంలో ఎగసిన విద్యుత్ ఉద్యోగులు.. నాయకత్వం వహించిన 327 యూనియన్



నవతెలంగాణ-సిటీబ్యూరో



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో విద్యుత్‌రంగ ఉద్యోగులు, కార్మికుల పోరాటం స్ఫూర్తిదాయకం. చిన్నా పెద్దా, అధికారి, అటెండర్ తేడా లేకుండా విద్యుత్ కార్మికు లంతా ఒకే డిమాండ్ సాధన కోసం చివరికంటా నిలి చారు. ఉద్యమ సమయంలో 327 యూనియన్ (ఐఎన్‌టీయూసీ) సెక్రటరీ జనరల్ ఎన్ శ్రీధర్ తెలంగాణ విద్యుత్ జేఏసీ కో చైర్మెన్ హెూదాలో అనేక పోరాటాల్లో పాల్గొన్నారు. విద్యుత్ ఉద్యోగులు, కార్మికులను ఏకతా టిపైకి తెచ్చేందుకు ఆయన చేసిన కృషి వెలకట్టలేనిది. ఉద్యమ సమయంలో అమరులైన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25వేల ఆర్థిక సహాయాన్ని అప్పటి తెలం గాణ జేఏసీ చైర్మెన్ ప్రొఫెసర్ కోదండరామ్ సమక్షంలో పంపిణీ చేశారు. 2014 జూన్ 2వ తేదీ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం ఆయన అలుపెరగని పోరాటం చేశారు. స్వరాష్ట్రంలో 2015లో కేసీఆర్ ప్రభుత్వం మింట్ కాపౌండ్‌లోని 327 యూనియన్ రాష్ట్ర కార్యాలయాన్ని కూలగొట్టించింది. దీన్నిబట్టి ఆయన పోరాట పటిమ అప్పటి ప్రభుత్వాన్ని ఎంతటి ఆందోళనకు గురిచేసిందో తెలుస్తోంది. 13 విద్యుత్ కార్మిక సంఘాలను ఏకతాటిపైకి తెచ్చి, జేఏసీగా ఏర్పడి కాంట్రాక్టు కార్మికుల రెగ్యులరైజేషన్ కోసం ఐక్య ఉద్యమం చేపట్టడంలో శ్రీధర్ కీలకపాత్ర పోషించారు. వరంగల్‌లో దాదాపు 20వేల మంది విద్యుత్ కార్మికులు నల్లచొక్కాలు ధరించి నిర్వహించిన ప్రదర్శన కేసీఆర్ సర్కార్‌ను గడగడలాడించింది. దీనితో సంస్థలో పని చేస్తున్న దాదాపు 23వేల మంది కాంట్రాక్టు కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించారు. అయితే అది పరోక్ష విజయ మేనని, వారందరికీ పూర్వ ఏపీఎస్‌ఈబీ సర్వీస్ నిబం ధనలను అమలు చేయాలని అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ఆర్టిజన్లకు పదోన్నతులు కల్పించాలని, అన్‌మ్యాన్డ్, స్పాట్ బిల్లింగ్ ఎస్‌పీఎమ్ వర్కర్స్, బిల్ కలెక్టర్లు, స్టోన్ వర్కర్స్‌గా పనిచేస్తున్న మరో 6,500 మంది సర్వీసుల్ని కూడా రెగ్యులరైజ్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. దీని కోసం ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం కూడా సమర్పించారు. పెన్షన్ సౌకర్యం, బీమా సహా పలు డిమాండ్లను పరిష్కరించాలనికాంగ్రెస్ సర్కార్‌పైనా పోరాటం కొనసాగిస్తూనే ఉన్నా రు. స్వరాష్ట్రంలో ఉద్యమ ఆకాంక్షలు పూర్తిగా నెర వేరలేదని ఆయ న్ని కలిసిన వారితో ఆవేదన వ్యక్తం చేస్తూనే ఉండటం ఉద్యో గులు, ప్రజల పక్షాన ఆయనకు ఉన్న చిత్త శుద్ధికి నిరూ పిస్తూనే ఉంటుంది.

సర్కారు బడులను పెంచాలి

- టీఎస్‌యూటీఎఫ్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్

నవతెలంగాణ-సిటీబ్యూరో



హైదరాబాద్ జిల్లాలో పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను పెంచాలని, దీనికోసం గతంలో మూసివేసిన పాఠశాలలను తిరిగి పిల్లలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఓపెన్ చేయాలని టీఎస్‌యూటీఎఫ్‌జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ ప్రభుత్వాన్ని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులు వేగవంతం చేసి.. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేసి.. అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించాలన్నారు. కొత్త నియామకాలు పూర్తి అయ్యేలోపు విద్యా వాలంటీర్స్‌ను నియమించాలని, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం మంత్రులు, మేధావులు, సంఘం నాయకులతో కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయులను బోధనేతర పనులకు వినియోగించకుండా నాణ్యమైన విద్యను అందించే విధంగా పూర్తి సమయం బోధనలో నిమగ్నమయ్యేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శ్రేయోభిలాషులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.















Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

జెలియో ఇ బైక్స్ నుంచి కొత్త స్కూటర్లు



న్యూఢిల్లీ : జెలియో ఇ బైక్స్ కొత్తగా గ్రేస్ సీరిస్‌లో తక్కువ వేగం కలిగిన విద్యుత్ స్కూటర్లను విడుదల చేసింది. ఎక్స్‌షోరూం వద్ద వీటి ధరల శ్రేణిని రూ.59,273 నుంచి రూ.83,073గా నిర్ణయించింది. అదే విధంగా గ్రేసీఐ మోడల్‌ను ఆవిష్కరించినట్లు ఆ సంస్థ పేర్కొంది. ఈ సిరీస్‌లో ఐదు విభిన్న మోడళ్లు ఉన్నాయని పేర్కొంది. 150 కిలోల లోడ్ సామర్థ్యం కలిగి ఉన్నాయంది.

విమాన ఇంధనం చౌక

- ఏటీఎఫ్ ధర 6.5 శాతం తగ్గింపు
- వాణిజ్య సిలిండర్‌పైనా రూ.69 కోత



న్యూఢిల్లీ : సామాన్యులపై అధికంగా భారం పడే పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపునకు మీనమేషాలు లెక్కించే కేంద్ర ప్రభుత్వం.. సంపన్నులు ప్రయాణించే విమానాలకు కావాల్సిన ఇంధనంపై పదేపదే ధరలను తగ్గిస్తోంది. తాజాగా ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్) 6.5 శాతం తగ్గించింది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో లీటర్ ఏటీఎఫ్ ధర రూ.6,673.87 లేదా 6.5 శాతం తగ్గింపుతో రూ.94,969.01లకు చేర్చుతూ.. కేంద్ర చమురు సంస్థలు నోటిఫికేషన్‌లో తెలిపాయి. గత నెల ఒకటో తేదీన ఎటిఎఫ్‌పై స్వల్పంగా 0.7 శాతం లేదా రూ.749.25 పెంచగా.. ఈ దఫా ఏకంగా భారీగా తగ్గించడం విశేషం. మహారాష్ట్ర రాజధాని ముంబయిలో ఎటిఎఫ్ ధర రూ.95,173.70 నుంచి రూ.88,834.27లకు తగ్గింది. ప్రతి నెలా కేంద్ర ప్రభుత్వ చమురు సంస్థలు అంతర్జాతీయ మార్కెట్లో ఫ్యుయల్ ధరలు, విదేశీ మారక ద్రవ్యం నిల్వలకు అనుగుణంగా ఏటీఎఫ్ ధరలను సవరిస్తుంటాయి.

ఏటీఎఫ సహా వాణిజ్య గ్యాస్ సిలీండర్లపై ధర తగ్గించింది. హోటళ్లు, రెస్టారెంట్లలో వినియోగించే వాణిజ్య సిలిండర్ (19కిలోలు) ధర రూ.69 తగ్గి రూ.1676కు చేర్చింది. వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర తగ్గడం వరుసగా మూడో నెల. ఈ ఏడాది జనవరి తర్వాత తొలిసారి గత ఏప్రిల్‌లో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర రూ.30.5 తగ్గిస్తే, గత నెల ఒకటో తేదీన రూ.19 తగ్గించాయి. అయితే కుటుంబాలు వినియోగించే 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ ధర రూ.803 యధాతథంగా కొనసాగుతోంది.

మారుతి సుజుకీ అమ్మకాల్లో 2శాతం పతనం

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకీ అమ్మకాల్లో పతనాన్ని చవిచూసింది. 2024 మేలో 2 శాతం తగ్గుదలతో 1,74,551 యూనిట్లను విక్రయించింది. గతేడాది ఇదే నెలలో 1,78,083 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. చిన్న కార్లలో ఆల్టో, ఎస్ ప్రెసో విక్రయాలు 9,902 యూనిట్లకు తగ్గాయి. 2023 ఇదే నెలలో 12,236 యూనిట్లను సరఫరా చేసింది. కాంపాక్ట్ కార్లలో బలెనో, సెలిరియో, డిజైర్, స్విఫ్ట్, టూర్ ఎస్, వాగన్‌ఆర్ అమ్మకాలు 71,419 నుంచి 68,206 యూనిట్లకు తగ్గాయి.

పెరిగిన టాటా మోటార్స్ అమ్మకాలు

దిగ్గజ ఆటోమొబైల్ కంపెనీ టాటా మోటార్స్ 2024మేలో 2 శాతం వృద్ధితో 75,173 యూనిట్ల అమ్మకాలు చేసింది. ఇంతక్రితం ఏడాది ఇదే నెలలో 73,448 యూనిట్ల విక్రయాలు చేసింది. వాణిజ్య వాహన అమ్మకాలు 2 శాతం పెరిగి 29,691 యూనిట్లుగా, ప్యాసింజర్ వాహన అమ్మకాలు 47,075 యూనిట్లుగా నమోదయ్యాయి.

హ్యూందాయ్ విక్రయాలు 7శాతం వృద్ధి

హ్యుందాయ్ మోటార్ ఇండియా (హెచ్‌ఎంఐఎల్) గడిచిన మేలో 7 శాతం వృద్ధితో 63,551 యూనిట్ల అమ్మకాలు చేసింది. 2023 మేలో 59,601 యూనిట్ల విక్రయాలు చేసింది. గత నెల ఎగుమతుల్లో 31 శాతం పెరిగి 14,400గా నమోదయ్యినట్లు ఆ కంపెనీ పేర్కొంది.

దూసుకెళ్లిన టొయాటా

గడిచిన మేలో టొయాటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) అమ్మకాలు భారీగా పెరిగాయి. 2024 మేలో 24 శాతం వృద్ధితో 25,273 యూనిట్ల విక్రయాలు చేసింది. 2023 మేలో 20,410 యూనిట్ల అమ్మకాలు చేసింది.

ఎంజీ మోటార్ 4,769 యూనిట్ల అమ్మకాలు

ఎంజీ మోటార్ ఇండియా 2024 మేలో 5 శాతం తగ్గుదలతో 4,769 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది. 2023 ఇదే మాసంలో 5,006 యూనిట్ల విక్రయాలు చేసింది. కాగా విద్యుత్ వాహన అమ్మకాల్లో మెరుగైన ప్రగతిని కనబర్చినట్లు ఆ సంస్థ పేర్కొంది.

ఎంఅండ్‌ఎం 17 శాతం వృద్ధి

మహీంద్రా అండ్ మహీంద్రా (ఎంఅండ్‌ఎం) గడిచిన మేలో మొత్తం ఆటో అమ్మకాల్లో 17 శాతం వృద్ధితో 71,682 యూనిట్లుగా నమోదు చేసినట్లు పేర్కొంది. 2023 ఇదే నెలలో 61,415 యూనిట్ల విక్రయాలు చేసింది. ఇదే సమయంలో 32,886 యూనిట్ల ప్యాసింజర్ వాహన అమ్మకాలు చేయగా.. గడిచిన మేలో 31 శాతం వృద్ధితో 43,218 యూనిట్లను విక్రయించింది.

ఎఫ్‌డీలపై యూనియన్ బ్యాంక్ వడ్డీ పెంపు

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అందించే వడ్డీ రేట్లను పెంచింది. రూ.2 కోట్ల కంటే తక్కువ ఎఫ్‌డీపై పెంచిన వడ్డీ రేట్లు వర్తిస్తాయని తెలిపింది. కొత్త వడ్డీ రేట్లు జూన్ 1నుంచే అమల్లోకి వచ్చాయని పేర్కొంది. సాధారణ ఖాతాదారుల ఎఫ్‌డిలకు సంబంధించి.. 7 రోజుల నుంచి 45 రోజుల మధ్య కాలపరిమితి కలిగిన ఎఫ్‌డీపై 3.5 శాతం వడ్డీ అందిస్తోంది. 45 రోజుల నుంచి 90 రోజుల కాలవ్యవధి ఎఫ్‌డీలపై 4.50 శాతం, 91 రోజుల నుంచి 180 రోజుల మధ్య 4.80 శాతం, 181 రోజుల నుంచి ఏడాది లోపల 6.25 శాతం వడ్డీ చెల్లించనుంది. ఏడాది నుంచి 399 రోజుల కాలవ్యవధి ఎఫ్‌డీ రేట్లను 6.75 శాతం, 399 రోజులకు చేసే ఎఫ్‌డీపై 7.25 శాతం, 400 రోజుల నుంచి 998 రోజుల మధ్య 6.50 శాతం, 1000 రోజులు నుంచి 10 ఏళ్ల మధ్య 6.50 శాతం వడ్డీ రేటు అందిస్తోన్నట్లు పేర్కొంది. సీనియర్ సిటిజన్స్ అదనంగా 0.5 శాతం వడ్డీ పొందనున్నారని తెలిపింది.

రోగాలకు నిలయాలుగా పెద్ద హోటళ్లు, రెస్టారెంట్లు

- వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలి : డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేశ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పెద్ద హోటళ్లు, రెస్టారెంట్లు రోగాలకు నిలయాలుగా మారాయని డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటి అధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని ఫుడ్ సెఫ్టీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ ఆహార పదార్థాలను కల్తీ చేయటమే గాక, కాలం చెల్లిన పదార్థాలను వినియోగించటం వల్ల ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని తెలిపారు. అలాంటి హోటళ్లు, రెస్టారెంట్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు పలు జిల్లాల్లో పేరుకు పెద్ద హోటళ్లు, రెస్టారెంట్లుగా ఉన్నాయనీ, అవి నాణ్యతా ప్రమాణాలను పాటించటం లేదని పేర్కొన్నారు. కల్తీ నూనెలు, కాలం చెల్లిన మసాలాలు, సాసులు, పురుగులు పట్టిన మాంసాహారం, కుళ్ళిన కోడిగుడ్లు, బూజు పట్టిన డ్రై ఫ్రూట్స్‌ను బిర్యానీ, కర్రీలో వినియోగిస్తున్నారని తెలిపారు.

ఎక్కడ వేసిన గొంగడి అక్కడే...



- పెరగని గ్రామీణ వేతనాలు
- మోడీ పాలనలో మరింత అధ్వాన్నం
- రుణభారంలో కూరుకుపోయిన కుటుంబాలు

న్యూఢిల్లీ : 1090వ దశకం నుంచి దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. అయితే అవేవీ గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలు, నగరాలకు వలసలను నివారించలేకపోయాయి. గ్రామీణ ప్రాంతాల్లో చేసేందుకు పనులు లేక ఉపాధిని వెతుక్కుంటూ లక్షలాది మంది వలస బాట పట్టారు. మరోవైపు పాలకులు మాత్రం వాస్తవాలను విస్మరించి ఆర్థికాభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకుంటున్నారు.

అభివృద్ధి జరిగిన మాట వాస్తవమే. కానీ అది ఎవరి కోసం? గత సంవత్సరం చివరి మూడు నెలల్లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 8.4 శాతం మేర పెరిగింది. మన దేశం ప్రపంచంలోనే వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా నిలిచింది. భారత స్టాక్ మార్కెట్ ఇతర ఆసియా మార్కెట్ల కంటే మంచి పనితీరు కనబరచింది. భారతదేశం అత్యంత విలాసవంతంగా ఖర్చు చేసే ప్రదేశంగా ఆవిర్భవించిందని గత సంవత్సరం బ్లూమ్‌బర్గ్ చెప్పింది. ఇన్ని వాస్తవాలు కళ్లెదుట కన్పిస్తుంటే గ్రామీణ ప్రజల ఆర్థిక పరిస్థితి ఇప్పటికీ ఎందుకు దుర్భరంగా ఉంది?

తగ్గిన కొనుగోలు శక్తి

గత పది సంవత్సరాల్లో గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారి వేతనాలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉండిపోయాయి. వేతనాల్లో ఏ మాత్రం పెరుగుదల లేకపోవడంతో పల్లె సీమల్లో ఎదుగూ బొదుగూ లేని జీవితాలే మనకు కన్పిస్తుంటాయి. దేశంలోని 17 కోట్ల కుటుంబాలు గ్రామీణ ప్రాంతాల్లోనే నివసిస్తున్నాయి. జనాభాలో వీరి వాటా 65శాతం. ద్రవ్యోల్బణ ప్రభావాలను సర్దుబాటు చేసిన తర్వాత ఉద్యోగులు, కార్మికులు పొందే వేతనాన్ని వాస్తవ వేతనం అంటారు. వాస్తవ వేతనం పెరగకపోతే మరిన్ని వస్తువులు, సేవల కొనుగోలుకు అవసరమైన శక్తి ప్రజలకు ఉండదు. ఫలితంగా ఆర్థిక వ్యవస్థలో డిమాండ్, ప్రజల బాగోగులపై ప్రభావం పడుతుంది.

మోడీ పాలనలో...

నరేంద్ర మోడీ సర్కారు తొలి ఐదు సంవత్సరాల పాలనకు సంబంధించి ప్రభుత్వ సమాచారాన్ని అంతర్జాతీయ ఆర్థిక వ్యవహారాల భారతీయ పరిశోధనా మండలి విశ్లేషించింది. 2009-10, 2013-14 మధ్యకాలంలో వ్యవసాయ, వ్యవసాయేతర రంగాల్లో వాస్తవ గ్రామీణ వేతనాలు వరుసగా 8.6శాతం, 6శాతం మేర ఉన్నాయి. అయితే మోడీ తొలిసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేండ్ల కాలంలో ఈ రంగాల్లో వాస్తవ వేతనాలు 3శాతం, 3.3శాతానికి పడిపోయాయి. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేండ్ల కాలంలో అవి మరింత తగ్గి మైనస్ 0.6శాతం, మైనస్ 1.4 శాతానికి చేరాయి. అంటే మోడీ పదేండ్ల పాలనలో గ్రామీణ ప్రజల వాస్తవ వేతనాలు పెరగకపోగా మరింత తగ్గిపోయాయి.

పెరుగుతున్న ద్రవ్యోల్బణం

ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో వాస్తవ వేతనాలు పెరగడం లేదు. 'ఉత్పత్తి, నిర్మాణం వంటి రంగాలకు డిమాండ్ తగ్గిపోతోంది. ఈ రంగాల్లో పనిచేస్తున్న వారు ఇప్పుడు వ్యవసాయం వైపు చూస్తున్నారు. అయితే కనీస మద్దతు ధరలకు సంబంధించి వ్యవసాయేతర ఉత్పత్తుల ధరలు పెరిగినంతగా వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పెరగడం లేదు. దీనివల్లే వేతనాలు పెరగడం లేదు' అని ఆర్థికవేత్తలు విశ్లేషించారు. ఓ వైపు వేతనాల్లో పెరుగుదల లేకపోగా మరోవైపు పాలు, కూరగాయలు, వంటనూనె, పిండి ధరలు, విద్యుత్ ఛార్జీలు మాత్రం గణనీయంగా పెరిగిపోయాయి. ఈ ఏడాది మార్చిలో కూరగాయలకు సంబంధించిన ద్రవ్యోల్బణం 28.3శాతంగా ఉంది. ఫిబ్రవరిలో అది 30.2 శాతంగా నమోదైంది. గత సంవత్సరం నవంబర్ నుండి ఆహార ద్రవ్యోల్బణం 8 శాతం కంటే ఎక్కువే పెరిగింది.

రుణభారంతో కుంగిపోతూ...

దేశం వేగవంతంగా ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నప్పటికీ గ్రామీణ వేతనాలు చాలా కాలంగా స్థిరంగా ఉన్నాయని ఆర్థికవేత్తలు తెలిపారు. దేశంలో కార్మికుల సంఖ్య తక్కువేమీ కాదని, అయితే వారికి విద్యార్హతలు సరిగా లేవని, మార్కెటింగ్ నైపుణ్యం కూడా తక్కువేనని, అందుకే వేతనాలు పెరగడం లేదని వారు వివరించారు. 2012-13లో ఐదుగురు సభ్యులున్న కుటుంబ సగటు నెలసరి ఆదాయం రూ.6,426 ఉంటే 2018-19 నాటికి రూ.10,200కు పెరిగింది. అదే సమయంలో వ్యవసాయ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాయి. ఈ కుటుంబాల్లో సగం రుణభారంతో కుంగిపోయాయి. సగటు రుణ భారం 59 శాతం పెరిగింది. దేశంలో 41 కోట్ల మంది ప్రజలు ఐదు లేదా అంతకంటే తక్కువ ఎకరాలు సాగు చేస్తూ జీవిస్తున్నారు. 38.7 మిలియన్ల వ్యవసాయ కుటుంబాలు అప్పుల్లో మునిగిపోయాయి.

రేపటి నుంచి టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

- విద్యాశాఖ సర్వం సిద్ధం
- 51,237 మంది హాజరు
- 170 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- విద్యార్థులకు ఐదు నిమిషాల గ్రేస్ పీరియెడ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈనెల 13 వరకు కొనసాగుతాయి. ఈ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడం కోసం విద్యాశాఖ అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఉండేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఐదు నిమిషాలు ఆలస్యమైనా ఉదయం 9.35 గంటల వరకు ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్‌తో విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఉంటుంది. ఆ తర్వాత వచ్చిన విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఉండదని అధికారులు స్పష్టం చేశారు. ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు సబ్జెక్టు మాత్రం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.50 గంటల వరకు జరుగుతుంది. సైన్స్ సబ్జెక్టును రెండు విడతల్లో రెండు రోజులపాటు నిర్వహిస్తున్నారు. ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ సబ్జెక్టులను వేర్వేరు రోజుల్లో ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు జరుగుతాయి. రాష్ట్రవ్యాప్తంగా 51,237 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతారు. వారిలో 31,625 మంది అబ్బాయిలు, 19,612 మంది అమ్మాయిలు ఉన్నారు. వారి కోసం 170 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 170 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 170 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 1,300 మంది ఇన్విజిలేటర్లను విద్యాశాఖ అధికారులు నియమించారు. మాల్‌ప్రాక్టీస్‌లను నివారించడంతోపాటు పరీక్షల పర్యవేక్షణకు 38 మంది ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను నియమించారు. ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుల కార్యాలయంలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. సమస్యలుంటే 040-23230942 నెంబర్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు. విద్యార్థులను గంట ముందు నుంచే అంటే ఉదయం 8.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులు, సిబ్బంది మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను తేవడాన్ని నిషేధించారు.

ఎగ్జిట్ పోల్స్ కంటే మెరుగైన ఫలితాలు

- బీజేపీ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి అభయ్‌పాటిల్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ కంటే మెరుగైన ఫలితాలొస్తాయని బీజేపీ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి అభయ్‌పాటిల్ ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికలపై ఎంపీ అభ్యర్థులు, రాష్ట్ర ముఖ్యనేతలు, ఇన్‌చార్జులు, జిల్లా అధ్యక్షులు, అసెంబ్లీ కన్వీనర్లు, విస్తారక్, ప్రభారీలతో సమీక్ష నిర్వహించారు. ఎన్నికలు జరిగిన తీరు, పార్టీ పని, శ్రేణుల భాగస్వామ్యం, నేతల అభిప్రాయంపై చర్చించినట్టు తెలిసింది. అనంతరం ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీతోనూ అభయ్ పాటిల్ భేటీ అయ్యారు. ఎన్నికల్లో అభ్యర్థులు ఎదుర్కొన్న ఇబ్బందులను రాతపూర్వకంగా ఇవ్వాలని ఆయన సూచించనట్టు తెలిసింది. భేటీ అనంతరం అభయ్ పాటిల్ మాట్లాడుతూ.. తెలంగాణలో మెజార్టీ స్థానాలను గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ డబుల్ డిజిట్ సీట్లు గెలవడం ఖాయమని వెల్లడించారు. ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన వారికి భవిష్యత్ ఉంటుందని భరోసానిచ్చారు. ఈ భేటీలో ఎంపీ అభ్యర్థులు, మాజీ ఎమ్మెల్సీ ఎస్.రామచందర్‌రావు, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, కుమార్, బంగారు శృతి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ క్యాండిల్ ర్యాలీ

- పాల్గొన్న మాజీ సీఎం కేసీఆర్
- గన్‌పార్క్ వద్ద అమరవీరులకు నివాళ్లు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గన్‌పార్క్ నుంచి అమరజ్యోతి వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్నారు. ముందుగా ఆయన గన్‌పార్క్ వద్ద అమరవీరులకు నివాళులు అర్పించి అనంతరం క్యాండిల్ ర్యాలీని ప్రారంభించారు. వివిధ కళాకారుల నృత్యాలతో మొదలైన క్యాండిల్ ర్యాలీ గన్‌పార్క్ నుంచి రవీంద్రభారతి మీదుగా ఆర్‌బీఐ, సెక్రటేరియట్ ముందు నుంచి ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న అమరజ్యోతి వరకు సాగింది. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, ఎంపీలు, నాయకులు కేటీఆర్, హరీశ్‌రావు, అరికెపూడి గాంధీ మాగంటి గోపీనాథ్, సుధీర్ రెడ్డి, కాలే యాదయ్య, శ్రీనివాస్‌గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతిరాథోడ్, సునితాలక్ష్మారెడ్డి, కవిత, ఆశిష్ కుమార్ యాదవ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, జైపాల్ యాదవ్, సంజయ్ యాదవ్, శంబిపూర్ రాజు, కర్నె ప్రభాకర్, పాడి కౌశిక్ రెడ్డి, ఎల్ రమణ, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఫోన్‌ట్యాపింగ్‌పై సీబీఐ విచారణను కోరండి

సీఎం రేవంత్‌రెడ్డికి బీజేపీ ఎంపీ బండి సంజయ్ లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోకి సీబీఐ రాకుండా గత ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలనీ, సీబీఐ విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాయాలని సీఎం రేవంత్‌రెడ్డికి బీజేపీ ఎంపీ బండి సంజయ్ శనివారం లేఖ రాశారు. ఫోన్ ట్యాపింగ్ కారకులు కేసీఆర్, కేటీఆర్‌కు నోటీసులిచ్చి విచారిస్తే రాష్ట్ర దర్యాప్తు సంస్థల విశ్వసనీయత పెరిగేదని తెలిపారు. కాళేశ్వరం మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరగకుండా అటకెక్కించే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఆ రెండు అంశాలపై విచారణ జరిగితే కేసీఆర్, కేటీఆర్ జైలుకెళ్లడం ఖాయమని పేర్కొన్నారు. ఫోన్‌ట్యాపింగ్‌పై విచారణ జరుగకుండా ఢిల్లీ స్థాయి నుంచి ఒత్తిళ్లు జరుగుతున్నాయనీ, పెద్దఎత్తున చేతులు మారుతున్నాయని ఆరోపించారు. ప్రజాప్రతినిధులకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రసాదించిన హక్కులను కూడా ఫోన్ ట్యాపింగ్‌తో కాలరాశారనీ, భార్యాభర్తలు మాట్లాడుకునే అంశాలను కూడా ట్యాపింగ్ చేసి వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడ్డారని విమర్శించారు. వ్యాపారులు, బిల్డర్లు, పారిశ్రామిక వేత్తలు సహా పలువురు సెలబ్రిటీలను బెదిరించి డబ్బులు వసూలు చేయడంతో పాటు తమ అవసరాలను తీర్చుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ఓడిపోయాక ఫోన్ ట్యాపింగ్ పరికరాల ధ్వంసం పేరుతో దేశ భద్రతకు, ఉగ్రవాదులకు సంబంధించిన కీలకమైన సమాచార డేటాను కూడా ధ్వంసం చేశారని తెలిపారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి రాజ్యాంగ హక్కులనే ఉల్లంఘించిన కేసీఆర్, కేటీఆర్ తమ పదవులకు అనర్హులనీ, వారిపై వేటు వేస్తూ స్పీకర్‌కు లేఖ రాయాలని కోరారు.

హయ్యర్ పెన్షన్ సమస్యల పరిష్కారానికి కృషి

- కేంద్ర పీఎఫ్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తాం
- పీఎఫ్ సెంట్రల్ బోర్డు అఫ్ ట్రస్టీ సభ్యులు కరుమలయన్ హామీ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హయ్యర్ పెన్షన్ నమోదులో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సీఐటీయూ జాతీయ కార్యదర్శి, పీఎఫ్ సెంట్రల్ బోర్డు అఫ్ ట్రస్టీ సభ్యులు కరుమలయన్ హామీ ఇచ్చారు. ఆయా సమస్యలన్నింటినీ పీఎఫ్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఒకవేళ ప్రభుత్వం స్పందించకపోతే కార్మికులు పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆదివారం ఢిల్లీకి వెళ్లిన ఏపీఎస్ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ కోశాధికారి జే దివాకర్, టీజీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్యతో పాటు కరుమలయన్‌ను కలిసి సమస్యలు వివరించారు. మొత్తం 14 సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. కేంద్రం చేసిన చట్టాలను అమలు చేయడం లేదనీ, ఈపీఎఫ్ఓ ఇచ్చిన సర్క్యూలర్స్‌ను కూడా పరిగణనలోకి తీసుకోవడం లేదని ఈ సందర్భంగా వారు నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సంబంధించిన ఆధారాలను అందచేశారు. ఈ నెల రెండో వారం లోపు కేంద్ర ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్‌ను కలిసి, సమస్యల్ని వారికి వివరిస్తామని వారు హామీ ఇచ్చారు. అవసరమైతే దీనిపై ప్రభుత్వానికి లేఖలు కూడా రాస్తామని చెప్పారు.

యెమెన్‌పై అమెరికా, బ్రిటన్ వైమానిక దాడులు

సనా: అమెరికా, బ్రిటన్ కలసి యెమెన్‌పై మరోసారి పెద్దయెత్తున వైమానిక దాడులకు తెగబడ్డాయి. యెమెన్‌పై ఈ రెండు సామ్రాజ్యవాద దేశాలు యెమెన్‌పై దాడికి తెగబడడం గత అయిదు మాసాల్లో ఇది అయిదవసారి. తాజాగా శుక్రవారం జరిపిన దాడుల్లో 16 మంది చనిపోయారు, మరో 40 మంది దాకా గాయపడ్డారు. ఈ దాడుల్లో చనిపోయినవారంతా సాధారణ పౌరులేనని హౌతీ గ్రూపు తెలిపింది. పిచ్చుకపై బ్రహ్మాస్త్రం సంధించినట్లుగా ప్రపంచంలో అతి పేద దేశమైన యెమెన్‌పై బైడెన్, సునాక్‌లు బాంబులతో విరుచుకుపడుతున్నారని 'స్టాప్ వార్ కొయిలేషన్ ' కో కన్వీనర్ లిండ్సే జర్మన్ వ్యాఖ్యానించారు.



విదేశాల్లోనే సగం భారత్ బంగారం

- అక్కడే ఆర్‌బీఐ ఎందుకు నిల్వ చేస్తోంది..!
- దేశంలో 4 లక్షల కిలోల బంగారం
- ఈ ఏడాది భారీగా కొనుగోళ్లు

న్యూఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన దాదాపు సగం బంగారం విదేశాల్లోనే ఉంది. ఇటీవల ఒక్క మెట్రిక్ టన్ను (లక్ష కిలోల) పసిడిని ఇంగ్లాండ్ నుంచి భారత్‌కు తరలించడంతో దీనిపై అనేక మందిలో ఆసక్తి నెలకొంది. ఇంత భారీ మొత్తంలో విదేశాల్లో ఎలా పెడుతోందని ఆశ్చర్యం కలుగుతోంది. 2023 ఏడాదిలో అంతర్జాతీయ మార్కెట్‌లో కొనుగోలు చేసిన మొత్తం బంగారం కంటే ఈ ఏడాది కేవలం నాలుగు నెలల్లోనే ఒకటిన్నర రెట్ల కొనుగోళ్లు పెంచడం విశేషం. ప్రపంచ భౌగోళిక అంశాల్లో నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో పసిడి కొనుగోళ్లు పెరిగాయని ఓ రిపోర్ట్‌లో విశ్లేషించింది. పలు దేశాల్లో ప్రస్తుత యుద్ధ ఆందోళనల నేపథ్యంలో బంగారాన్ని తిరిగి భారత్‌కు తరలించడంపై ఆర్‌బీఐ దృష్టి సారించిందని సమాచారం.

విదేశాల్లో ఎంతుంది..?

2024 మార్చి చివరి నాటికి ఆంబీఐ మొత్తం 822.10 మెట్రిక్ టన్నుల (8,22,100 కిలోలు) బంగారాన్ని కలిగి ఉంది. ఇందులో 408.31 మెట్రిక్ టన్నులు (4,08,3100) దేశీయంగానే ఉంది. మిగితా 387.26 మెట్రిక్ టన్నుల (3,87,2600 కిలోలు) బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ (బీఐఎస్) వద్ద ఉంచింది. మరో 26.53 మెట్రిక్ టన్నుల (26,530 కిలోలు) బంగారం డిపాజిట్ల రూపంలో ఉన్నాయి.

విదేశాల్లోనే ఎందుకు..?

1990-91లో భారత్ వద్ద కేవలం 15 రోజుల దిగుమతులకు సరిపడా విదేశీ మారక ద్రవ్య నిల్వలను కలిగి ఉన్నప్పుడు.. మే 1991లో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌కు ఆర్‌బీఐ తన బంగారం నిల్వల్లో కొంత భాగాన్ని తాకట్టు పెట్టింది. ఇందుకోసం 46.91 టన్నుల బంగారాన్ని ఇంగ్లండ్‌కు రవాణా చేసింది. దీంతో 405 మిలియన్ డాలర్ల (అప్పట్లో దాదాపు రూ.41 కోట్ల) రుణాన్ని సేకరించింది. 1991లో డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ.23గా ఉంది. అప్పట్లో బ్యాంక్ ఆఫ్ జపాన్‌లోనూ కొంత తనఖా పెట్టింది.

నవంబర్ 1991 నాటికి రుణం తిరిగి చెల్లించబడినప్పటికీ, రవాణ, భద్రతా కారణాల నేపథ్యంలో బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ ఖజానాలో ఉంచాలని రిజర్వ్ బ్యాంక్ నిర్ణయించింది. ఫారెక్స్‌లోకి ప్రవేశించి కొంత రాబడిని సంపాదించడానికి ట్రేడింగ్‌కు ఉపయోగించవచ్చని అప్పటి ప్రభుత్వం యోచించింది. అదే విధంగా అంతర్జాతీయ మార్కెట్ నుంచి ఆర్‌బీఐ బంగారాన్ని సేకరించడం ప్రారంభించింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ వద్ద ఉంచడం వల్ల సరఫరాకు సౌకర్యవంతంగా ఉంటుందని భావించింది.

ప్రమాదాలు ఏమిటి?

భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల సమయంలో అంతర్జాతీయ ఆస్తుల భద్రతపై అనిశ్చితి ఉంటుంది. పశ్చిమంలో ప్రస్తుత పరిస్థితుల్లో రష్యా ఆస్తులను స్తంభింపజేయడంతో బ్రిటన్ ఆర్థిక వ్యవస్థపై సాధారణంగానే ఆందోళనలను పెంచుతోంది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వానికి విదేశాల్లోని బంగారు నిల్వల భద్రతపై ఆందోళనలు నెలకొని ఉన్నాయి.

ఆర్‌బీఐ ఏమి చేయగలదు?

ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఆర్‌బీఐ దేశీయ మార్కెట్‌లోని బంగారం డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ముఖ్యంగా గోల్డ్ ఎక్స్‌ఛేంజ్ ట్రేడింగ్ ఫండ్స్ వంటి పెట్టుబడి ఉత్పత్తులలో బంగారం వినిమయాన్ని నిర్వహించడానికి వీలుంది. అదే సమయంలో బులియన్ బంగారం దేశంలోని సరిహద్దులో ఉండేలా చూసుకుంటుంది.

పసిడిని ఎందుకు కొనడం..?

ద్రవ్యోల్బణం, కరెన్సీ అస్థిరతలను ఎదుర్కోవడానికి, విదేశీ మారకపు నిల్వలను మెరుగుపర్చుకోవడం కోసం ఆర్‌బీఐ పసిడిని కొనుగోలు చేస్తుంటుంది. డాలర్లపై విశ్వాసం తగ్గినప్పుడు బంగారాన్ని కొనుగోలు చేయడానికి సెంట్రల్ బ్యాంక్‌లు ఆసక్తి చూపుతాయి. ప్రపంచ దేశాల మధ్య అనిశ్చితి చోటు చేసుకున్నప్పుడు బంగారం ధరలు పెరుగుతాయి. అలాంటి క్లిష్ట సమయాలను ఎదుర్కోవడానికి ముందు జాగ్రత్తగా సెంట్రల్ బ్యాంక్‌లు పసిడిని అధికంగా కొనుగోలు చేస్తాయి. ఏ దేశంతో అయినా నగదులోకి మార్చుకోవడం కూడా సులభం. సంక్షోభ సమయాల్లో పసిడిని స్థిర, సెక్యూర్డ్ ఆస్తులుగా సెంట్రల్ బ్యాంక్‌లు భావిస్తాయి.

విశ్వవిద్యాలయంలో ప్రభుత్వ జోక్యం అనవసరం

- నిధులిచ్చి.. సమస్యలు పరిష్కరిస్తే మంచి ఫలితాలు
- విషాదంగా ముగిసిన గత దశాబ్దం : ప్రొఫెసర్ హరగోపాల్
- వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు



నవతెలంగాణ-రాజేంద్రనగర్

విశ్వవిద్యాలయాలు స్వయం ప్రతిపత్తి కలిగినవని, వీటిలో రాజకీయ, ప్రభుత్వ జోక్యం అనవసరమని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ప్రభుత్వాలు వర్సిటీలకు నిధులు కేటాయించి, అక్కడి సమస్యలను పరిష్కరిస్తే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో ప్రొఫెసర్ కోదండరామ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ.. దేశానికి వ్యవసాయం చాలా కీలకమని, ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఈ పదేండ్లలో ఆశించిన ఫలితాలు రాలేదని అన్నారు. గత దశాబ్దం పూర్తిగా విషాదంగా ముగిసిందని, రాబోయే కాలంలో రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరి కృషి అవసరమని చెప్పారు. దానికి అనుగుణంగానే ప్రభుత్వం అన్ని రంగాల్లో పనిచేస్తున్న వారి అభిప్రాయాలు తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. వ్యవసాయ రంగం అభివృద్ధికి ఒక కమిషన్, హైదరాబాద్ చుట్టూ ఉన్న భూముల పరిరక్షణకు ఒక కమిషన్‌ను వేయాలని మాజీ సీఎం కేసీఆర్‌కు సూచించినా పట్టించుకోలేదని గుర్తు చేశారు. తెలంగాణ రైతుల్లో అధిక శాతం సన్న, చిన్నకారు రైతులేనని, వారి అభ్యున్నతిలో వ్యవసాయ విశ్వవిద్యాలయానిదే కీలకపాత్ర అని అభిప్రాయపడ్డారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన బోధన, బోధనేతర సిబ్బంది, జర్నలిస్టులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.రఘురామిరెడ్డి, ప్రజాగాయకులు గద్దర్ కూతురు వెన్నెల, డాక్టర్ వనమాల, వాసుదేవరెడ్డి, విద్యాసాగర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ కళాతోరణం తొలగింపు అవమానకరం

- కేయూ గేటు ముందు ఆందోళన
- సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి యత్నం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్ర రాజముద్రలో కాకతీయ తోరణాన్ని తొలగించడం తెలంగాణ ప్రజలను అవమానించడ మేనని బీఆర్ఎస్ అనుబంధ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శనివారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ ముందు రోడ్డుపై బైటాయించి ఆందోళన చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి యత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర మాట్లాడుతూ.. ఈ ప్రాంత శిల్పకళా వైభవానికి, సంప్రదాయాలకు ప్రజారంజక పాలనకు నిలువెత్తు నిదర్శనం కాకతీయ కళాతోరణం అని, దానిని తొలగిస్తే సహించేది లేదని అన్నారు. కాకతీయ కళాతోరణానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, చరిత్ర తెలియకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం దుశ్చర్యలకు పాల్పడితే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. కేసీఆర్‌పై ఉన్న ద్వేషంతో కాకతీయ తోరణం జోలికి వస్తే, తెలంగాణ మలిదశ ఉద్యమం తరహాలో యూనివర్సిటీ వేదికగా మరో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. వరంగల్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు నోరు విప్పకపోవడం సరైన విధానం కాదని, ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి సంగని సూర్య కిరణ్, అర్జున్, రూరల్ కో–ఆర్డినేటర్స్ గంగ్రకోట రాకేష్ యాదవ్, పిల్లల నాగరాజ్, కలకోట్ల సుమన్, గొల్లపల్లి వీరస్వామి, అర్షం మధు, పస్తం అనిల్, కళ్యాణ్, చిర్రా ప్రకాష్, రాకేష్, సేహిత్, ముజయితిన్ పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీలో అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

- గొర్రెల మేకల పెంపకం దార్ల సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గొర్రెల పంపిణీలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కిల్లె గోపాల్, ఉడుత రవీందర్ శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2017 జూన్ 20న ప్రారంభించిందని తెలిపారు. రాష్ట్రంలో 7,31,308 మంది గొల్లకురుమలను లబ్దిదారులుగా ఎంపికచేసి ఇప్పటి వరకు రూ.ఆరు వేల కోట్లు ఖర్చు చేసి శిలక్షల మందికి గొర్రెలను పంపిణీ చేశారని తెలిపారు. పంచిన గొర్రెల్లో నిబంధనలకు విరుద్ధంగా ముసలి వాటిని, చిన్న పిల్లలు, నాసిరకం గొర్రెలను గొల్లకురుమలకు కట్టబెట్టి ఆర్థికంగా నష్టపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా వేలకోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగపర్చారని పేర్కొన్నారు. ఇంకా 3,31,308 మందికి గొర్రెలను ఇవ్వాల్సి ఉందని తెలిపారు. పథకాన్ని ప్రారంభించిన ఆరు నెల్ల నుంచే అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. మొదటి విడుతలో ఈ పథకం గొల్లకురుమలకంటే ఎక్కువగా కొంతమంది పశువుల డాక్టర్లకే ఎక్కువ లాభం చేసిందని తెలిపారు. రెండో విడుతలో మధ్య దళారీలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో అక్రమాలపై ఆధారాలతోసహా ఫిర్యాదులు చేసినప్పటికి గత ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం అవినీతిపై విచారణ చేపట్టడం స్వాగతిస్తున్నామని తెలిపారు. ప్రారంభం నుంచి ఇప్పటి వరకు జరిగిన పంపిణీపై సమగ్ర విచారణ దేపట్టాలని డిమాండ్ చేశారు. అవినీతిలో భాగస్వాములైన అధికారులను, దళారీలను, రాజకీయ నాయకులు ఎంతటి వారైనా వదిలిపెట్టొద్దని సూచించారు.ఏసీబీ విచారణను రాజకీయ అవసరాల కోసం దారి మళ్లించొద్దని విజ్ఞప్తి చేశారు.

పరారీలో ప్రజ్వల్ రేవణ్ణ తల్లి

బెంగళూరు : అశ్లీల వీడియోల కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న ప్రజ్వల్ రేవణ్ణ తల్లి భవానీ రేవణ్ణ పరారీలో ఉన్నారు. ఇంటి వద్ద ఉండాలని నోటీసులు జారీ చేసినా ఆమె ఇంట్లో లేరని పోలీసులు తెలిపారు. లైంగిక దాడి, కిడ్నాపింగ్ కేసుల్లో ఆమె భర్త హెచ్‌డి రేవణ్ణ కూడా నిందితుడే. మాజీ ప్రధాని, జెడిఎస్ అధినేత హెచ్‌డి దేవెగౌడ కోడలు భవానీ రేవణ్ణ. ఇదే కేసులో తనకు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ భవాని దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం స్థానిక కోర్టు తిరస్కరించిన సంగతి తెలిసిందే. ఇంటి పని సహాయకురాలి కిడ్నాపింగ్ కేసులో భవాని పాత్రను పరిశీలించాల్సి ఉంటుందని స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (ఎస్ఐటి) పేర్కొంది. శనివారం ఉదయం 10 గంటలకు వ్యక్తిగతంగా విచారిస్తామని, అందుబాట్లో ఉండాలని నోటీసు పంపామని, సిట్ అధికారులు ఇంటికి వెళ్లినప్పుడు భవాని ఆచూకీ లేదని, ఆమె మొబైల్ ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో సాయంత్రం 5 గంటల వరకూ ఇంటివద్దే ఉన్నా రాలేదని వివరించింది.

బీఆర్ఎస్ పాలనలో నెరవేరని తెలంగాణ ఆకాంక్షలు

- ధనిక రాష్ట్రమంటూ అప్పులకుప్పను చేసింది
- సింగరేణిలో కుంభకోణంపై విచారణ జరిపించాలి : ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ- గోదావరిఖని

బీఆర్ఎస్ దశాబ్ద పాలనలో తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గోదావరిఖనిలో శనివారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ సమావేశాల సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాలరాసిందని, నియంతృత్వ పాలన సాగించిందని అన్నారు. ధనిక రాష్ట్రమంటూ అప్పులకుప్ప చేసిందని, అందుకే ప్రజలు ఎన్నికల్లో ఓడించారని చెప్పారు. ఇప్పటికైనా ఆ పార్టీ నిర్మాణాత్మకంగా ప్రజలకు దగ్గరై పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు చేయొద్దని, తెలంగాణ అభివృద్ధి.. ఆకాంక్షలు నెరవేర్చాలని అన్నారు. గత పాలనలో అన్ని సంస్థలనూ ఆర్థికంగా దెబ్బతీశారని, విద్యుత్ ఇరిగేషన్‌తోపాటు సింగరేణిని కూడా నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం దగ్గర డబ్బు లేదని, అయినా సర్దుబాటు చేస్తోందని చెప్పారు. సింగరేణిలో గత సీఎండీ శ్రీధర్ వేలకోట్లు దోపిడీ చేశారని, ఈ కుంభకోణంపై న్యాయమూర్తితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ వల్ల మేలు కంటే కీడు ఎక్కువ జరిగిందన్నారు. తెలంగాణ అధికార గీతం, చిహ్నంపై బీఆర్ఎస్ రాజకీయం చేస్తూ ధర్నాలు చేయడం మంచిది కాదని, వారి అభిప్రాయాలు చెబితే మంచిదని సూచించారు. అధికారిక చిహ్నంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని, అందరితో చర్చించాకనే నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పారని తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ బూర్జువా పార్టీలేనని, కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తూనే ప్రజాసమస్యలపై పోరాడుతూనే ఉంటామని చెప్పారు. దేశంలో బీజేపీ అత్యంత ప్రమాదకారి అని, అందువల్లనే కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తున్నామని, రాష్ట్రంలో బీఆర్ఎస్ కూడా ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. మోడీ ఎన్నికల్లో ముస్లిం వ్యతిరేకత విద్వేషం రెచ్చగొట్టి హిందూ పేరు మీద గెలవాలని ప్రచారం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ గెలిచిన చోట సీపీఐకి బలముందని, పార్టీ బలోపేతంపై దృష్టి పెడుతున్నామని అన్నారు.

ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు వి.సీతారామయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, నాయకులు ఎల్.ప్రకాశ్, వైవి.రావు, మడ్డి ఎల్లయ్య, కె.స్వామి, ఆరెల్లి పోషం, కన్నం లక్ష్మి నారాయణ, కె.కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎండ 'చంపుతోంది' !

- ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి
- అస్వస్థతతో మల్హర్‌లో ముగ్గురు, మంగపేటలో ఒకరు మృతి

భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఉదయం 8 గంటల నుంచే విపరీతమైన వేడి గాలులు వీస్తున్నాయి. మధ్యాహ్నం బయటకు రావాలంటే భయపడాల్సిన పరిస్థితి. ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. ఈ క్రమంలో వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలు వడదెబ్బకు గురవుతున్నారు. ఎండ నుంచి రక్షణకు సరైన వసతులు లేక వడదెబ్బ బారిన పడుతున్నారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలో ఒకే రోజు అస్వస్థతకు గురై ముగ్గురు మృతి చెందారు. ములుగు జిల్లా మంగపేట మండలంలో ఒకరు మృతిచెందారు. స్థానికులు, బాధిత కుటుంబాలు తెలిపిన వివరాల ప్రకారం..





నవతెలంగాణ-మల్హర్‌రావు

మల్హర్‌రావు మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పల్నాటి రమేష్(50) మే 28న మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లి వచ్చాడు. ఆ తర్వాత తల తిరగడం, వాంతులు చేసుకుని.. సొమ్మసిల్లి పడిపోయాడు. చికిత్స కోసం కరీంనగర్ పట్టణంలోని చల్మెడ ఆనందరావు ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు పంపించారు. పరిస్థితి విషమించి శుక్రవారం రాత్రి మృతిచెందాడు. అలాగే, మండల కేంద్రమైన తాడిచెర్లకు చెందిన తూండ్ల సమ్మయ్య(50) రోజులాగే పొలాల్లో ట్రాక్టర్ ద్వారా పశువుల ఎరువు పోయడానికి వెళ్లాడు. ఎండకు తట్టుకోలేక మధ్యాహ్నం వాంతులు చేసుకున్నాడు. చెట్టుకింద కూర్చుని అక్కడికక్కడే మృతిచెందాడు. ఇప్పలపల్లి గ్రామానికి చెందిన కావటి దుర్గమ్మ(65)ఉపాధిహామీ పనికి వెళ్లి వచ్చి మధ్యాహ్నం సమయంలో సొమ్మసిల్లి పడిపోయింది. ఆమెను భూపాలపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించే సమయంలోనే ప్రాణం కోల్పోయింది. ములుగు జిల్లా మంగపేట మండలం గంపోనిగూడెం గ్రామానికి చెందిన చామకూరి రాము(38) గ్రామ సమీపంలోని ఇసుక క్వారీకి పనికి వెళుతున్నాడు. రోజులాగే శనివారం కూడా వెళ్లాడు. అక్కడ వడదెబ్బకు గురై ఇబ్బంది పడగా.. ఏటూరునాగరం ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు.

టెట్‌లో నార్మలైజేషన్ ఉన్నట్టా? లేనట్టా?


- ఒక్కో విడతలో ఒక్కో రకంగా ప్రశ్నలు
- ప్రశ్నాపత్రం కొందరికి సులభం.. మరికొందరికి కఠినం
- ఆందోళనలో అభ్యర్థులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాల్లో నార్మలైజేషన్ ఉన్నట్టా? లేనట్టా? అనే ఆందోళన అభ్యర్థుల్లో ఉన్నది. రాష్ట్రంలో గతనెల 20 నుంచి టెట్ రాతపరీక్షలు ఆన్‌లైన్ విధానంలో కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఆదివారంతో ఈ పరీక్షలు ముగుస్తాయి. రోజుకు రెండు విడతల చొప్పున ఈ పరీక్షలను విద్యాశాఖ అధికారులు తొలిసారిగా ఆన్‌లైన్‌లో నిర్వహించారు. ఒక్కో విడతకు సుమారు 15 వేల మంది చొప్పున రోజుకు రెండు విడతల్లో దాదాపు 30 వేల మంది హాజరయ్యేలా ఏర్పాట్లు చేశారు. ఒక్కో సబ్జెక్టును మూడు రోజులపాటు ఆరు విడతల్లో నిర్వహించారు. అంటే ఒకే సబ్జెక్టుకు హాజరైన అభ్యర్థులు ఆరు రకాల ప్రశ్నాపత్రాలను రాశారు. దీంతో ఒక్కో విడతలో ఒక్కో రకంగా ప్రశ్నలు వచ్చాయి. ప్రశ్నాపత్రం కొందరికి సులభంగా వస్తే, మరికొందరికి కఠినంగా రావడం గమనార్హం. సులభంగా వచ్చిన వారికి ఎక్కువ మార్కులు, కఠినంగా వచ్చిన వారికి తక్కువ మార్కులు వచ్చే అవకాశమున్నది. అందుకే టెట్ ఫలితాలను నార్మలైజేషన్ పద్ధతిని అనుసరించి సరాసరి మార్కులను తీసుకుని ఫలితాలను ప్రకటించాలని అభ్యర్థులు కోరుతున్నారు. దీనిపై విద్యాశాఖ అధికారుల నుంచి ఇంత వరకు స్పష్టత లేదు. ఈనెల 12న టెట్ ఫలితాలను విడుదల చేయాలని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా టెట్‌కు 2,86,386 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. వారిలో పేపర్–1కు 99,958 మంది, పేపర్–2కు 1,86,428 మంది ఉన్నారు. టెట్ ఫలితాలపై స్పష్టత ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు : కూనంనేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల కల సాకారమై దశాబ్ద కాలం గడవడం సంతోషంగా ఉందని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం మొట్టమొదటగా నినదించిన జాతీయ పార్టీ సీపీఐ అని గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో ఏబీ బర్ధన్, గురుదాస్ దాస్‌గుప్తా, సురవరం సుధాకర్‌రెడ్డి, కె నారాయణ, డి రాజా తెలంగాణ సాధన కోసం కృషి చేశారని తెలిపారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయం, వివక్షపై 2000 సంవత్సరంలోనే వరంగల్ డిక్లరేషన్ ప్రకటించిందని వివరించారు. తెలంగాణ జేఏసీలో సీపీఐ భాగస్వామిగా లేకున్నా అది ఇచ్చే పిలుపుల్లో పాల్గొన్నామని పేర్కొన్నారు. తెలంగాణ సాధన పోరాటంలో తమ పార్టీ పోరాటాలు, త్యాగాలు చేసిందని తెలిపారు.

గాజాపై మూడంచెల ప్రణాళిక

- హమాస్ సానుకూల స్పందన
- అడ్డం తిరిగిన నెతన్యాహు



గాజా : గత ఎనిమిది మాసాలుగా గాజాపై కొనసాగుతున్న దాడిని శాశ్వతంగా విరమించాలని, హమాస్ అదుపులో వున్న బందీలను ఖైదీలతో పరస్పర మార్పిడి చేసుకోవాలని, అంతిమంగా గాజా నుండి ఇజ్రాయిల్ పూర్తిగా వైదొలగాలని, తదనంతరం గాజాను పునర్నిర్మించాలన్న అమెరికా అధ్యక్షుడు బైడెన్ చేసిన ఈ ప్రతిపాదన పట్ల హమాస్ సానుకూలంగా స్పందించినా, ఇజ్రాయిల్ తిరస్కరించింది. తాజాగా ప్రతిపాదించిన ఈ మూడంచెల ప్రణాళిక శాశ్వత శాంతికి, బందీల విడుదలకు రోడ్‌మ్యాప్ వంటిదని బైడెన్ వ్యాఖ్యానించారు. గాజా కాల్పుల విరమణ కోసం బైడెన్ చేసిన ప్రతిపాదనను ఆమోదించాల్సిందిగా ఇజ్రాయిల్ ప్రతిపక్ష నేత యార్ లపిడ్ కోరారు. ఈ విషయంలో ప్రభుత్వానికి తమ పార్టీ మద్దతునిస్తుందన్నారు. ఇజ్రాయిల్ ప్రభుత్వం ఇక ఎంత మాత్రమూ ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేయరాదన్నారు. మరోవైపు రఫా క్రాసింగ్‌ను తిరిగి తెరిపించే విషయమై చర్చించేందుకు అమెరికా, ఈజిప్ట్, ఇజ్రాయిల్ అధికారులు ఆదివారం కైరోలో సమావేశం కానున్నారు.బైడెన్ ప్రతిపాదనపై ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు అడ్డం తిరిగితే అమెరికా నుంచి ఎలాంటి స్పందన లేదు. పైగా నెతన్యాహును అమెరికన్ కాంగ్రెస్‌లో ఉభయసభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడేందుకు రావాల్సిందిగా కాంగ్రెస్ దిగువసభ స్పీకర్ మైక్ జాన్సన్ ఆహ్వానించారు. ఇజ్రాయిల్‌కు అమెరికా మద్దతును పునరుద్ఘాటించడమే ఈ ఆహ్వానం ఉద్దేశమని జాన్సన్ చెప్పారు. భద్రతా మండలిలో స్వతంత్ర పాలస్తీనాను పూర్తి సభ్యదేశంగా గుర్తించాలన్న తీర్మానాన్ని అమెరికా వీటో చేసింది. గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న దాష్టీకాలను ఖండిస్తూ ఐరాసలో తీర్మానం వచ్చిన ప్రతిసారి అమెరికా దానిని అడ్డుకుంటూ వస్తోంది. ఇజ్రాయిల్‌కు ఆయుధాలు, డబ్బు అందించడాన్ని యూనివర్సిటీ విద్యార్థులు నిరసిస్తూ దేశవ్యాపితంగా క్యాంపస్‌లలో గుడారాలు వేసుకుని నిరసన తెలిపితే ఆ ఉద్యమంపై ఉక్కుపాదం మోపింది.

ఇదిలావుండగా, గత 24 గంటల్లో ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 95 మంది పాలస్తీనియన్లు మరణించారని, మరో 350మంది గాయపడ్డారని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో నబ్లస్‌కు తూర్పున గల బలాటా శరణార్ధ శిబిరంపై జరిగిన మిలటరీ దాడిలో ముగ్గురు పాలస్తీనియన్లు మరణించారు.

పాలస్తీనాకు సంఘీభావంగా బ్రూక్లిన్ మ్యూజియం ముట్టడి

గాజాకు సంఘీభావంగా గత కొన్ని నెలలుగా అమెరికాలో ఉద్యమిస్తున్న నిరసనకారులు శుక్రవారం న్యూయార్క్‌లోని బ్రూక్లిన్ మ్యూజియాన్ని ముట్టడించారు. పాలస్తీనీయులపై ఇజ్రాయిల్ సాగిస్తున్న ఊచకోతను ఆపాలని, కాల్పుల విరమణ తక్షణమే పాటించాలని వారు నినదించారు. ప్రదర్శనగా మ్యూజియం బిల్డింగ్ లోపలికి వెళ్లి పెద్ద పెద్ద బ్యానర్లను ప్రదర్శిస్తూ, బిగ్గరగా నినదించారు. ఇజ్రాయిల్ సైన్యం బారి నుండి దక్షిణ గాజాలో పిల్లలను కాపాడాలని వారు కోరారు.

కేజ్రీవాల్ తాత్కాలిక బెయిల్ పిటిషన్‌పై 5వరకు తీర్పు రిజర్వ్

న్యూఢిల్లీ : మనీ లాండరింగ్ కేసులో తాత్కాలిక బెయిల్ కోరుతూ ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ అధ్యక్షుడు అరవింద్ కేజ్రీవాల్ పెట్టుకున్న పిటిషన్‌పై తన తీర్పును 5వ తేదీ వరకు ఢిల్లీ కోర్టు రిజర్వ్ చేసుకుంది. ఆరోగ్య కారణాల రీత్యా తాత్కాలిక బెయిల్ ఇవ్వలని కోరుతూ ఈ పిటిషన్ దాఖలు చేశారని, అంతేకానీ సుప్రీంకోర్టు ఇచ్చిన తాత్కాలిక బెయిల్ పొడిగింపు కోసం కాదని ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బజ్వా పేర్కొంటూ తన తీర్పును రిజర్వ్ చేసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేసుకునేందుకు వీలుగా 21రోజుల పాటు తాత్కాలిక బెయిల్‌ను ఇస్తూ గత నెల 10న సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. తిరిగి జూన్ 2న లొంగిపోవాల్సిందిగా కోరింది. ఆదివారం ఆయన లొంగిపోవాల్సి వున్నందున శనివారమే ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కేజ్రీవాల్ తరపు న్యాయవాది కోర్టుకు విజ్ఞప్తి చేశారు. న్యాయమూర్తి ఆ అభ్యర్ధనను తోసిపుచ్చారు. ఇరుపక్షాల వాదనలు, అందజేసిన పత్రాలు చాలా వున్నాయంటూ న్యాయమూర్తి శనివారం తీర్పు ఇచ్చేందుకు తిరస్కరించారు. కేజ్రీవాల్‌కు అస్వస్థతగా వుందని, ఆయనకు చికిత్స అవసరమని ఆయన తరపు న్యాయవాది కోర్టుకు చెప్పారు. ఇడి తరపు వాదనలు వినిపిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఆ వాదనను కొట్టిపారేశారు.

యెమెన్‌పై అమెరికా, బ్రిటన్ వైమానిక దాడులు

సనా: అమెరికా, బ్రిటన్ కలసి యెమెన్‌పై మరోసారి పెద్దయెత్తున వైమానిక దాడులకు తెగబడ్డాయి. యెమెన్‌పై ఈ రెండు సామ్రాజ్యవాద దేశాలు యెమెన్‌పై దాడికి తెగబడడం గత అయిదు మాసాల్లో ఇది అయిదవసారి. తాజాగా శుక్రవారం జరిపిన దాడుల్లో 16 మంది చనిపోయారు, మరో 40 మంది దాకా గాయపడ్డారు. ఈ దాడుల్లో చనిపోయినవారంతా సాధారణ పౌరులేనని హౌతీ గ్రూపు తెలిపింది. పిచ్చుకపై బ్రహ్మాస్త్రం సంధించినట్లుగా ప్రపంచంలో అతి పేద దేశమైన యెమెన్‌పై బైడెన్, సునాక్‌లు బాంబులతో విరుచుకుపడుతున్నారని 'స్టాప్ వార్ కొయిలేషన్ ' కో కన్వీనర్ లిండ్సే జర్మన్ వ్యాఖ్యానించారు. గాజాలో ఊచకోత సాగిస్తున్న ఇజ్రాయిల్‌కు ఎదురులేకుండా చూడడమే వీటి ఉద్దేశమని ఆయన అన్నారు. యెమెన్‌లోని హుదాయ్‌దా సమీపంలోని రెండు ప్రాంతాలపై దాడులు జరిగాయి.. ఎర్ర సముద్రంలో నౌకలను అడ్డుకుంటున్నందుకు ప్రతీకారంగా ఈ దాడులు చేస్తున్నట్టు సునాక్ చెప్పారు. గాజాలో గత ఎనిమిది మాసాల్లో 36వేల మంది అమాయక పౌరులను చంపేసిన ఇజ్రాయిల్‌కు అతి పెద్ద మద్దతుదారులుగా అమెరికా, బ్రిటన్ ఉన్నాయన్న సంగతి అందరికీ ఎరుకే. అందుకే ఎర్ర సముద్రంలో పశ్చిమ దేశాల నౌకలను లక్ష్యంగా చేసుకున్నట్లు హౌతీ తిరుగుబాటుదారులు చెబుతున్నారు.

జలదిగ్బంధంలో మణిపూర్...ఐదుగురు మృతి



మణిపూర్ : మణిపూర్‌లో రెమాల్ తుపాను బీభత్సం సృష్టించింది. భారీ వర్షాలు, వరదల కారణంగా ఐదుగురు మరణించారు. మరో 13మంది గాయపడ్డారు. లక్షలాది మందిపై వరదల ప్రభావం పడింది. ఇంఫాల్ నగరం నుంచి ప్రవహించే చాలా నదుల్లో నీటి మట్టాలు వేగంగా పెరుగుతున్నాయి. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పాఠశాలలు, కళాశాలలకు రెండు రోజుల పాటు సెలవులు ప్రకటించినట్లు అధికారులు తెలిపారు. స్థానిక మీడియా కథనం మేరకు ... వరద బీభత్సానికి మే 28 నుంచి మే 31 వరకు వరుసగా మరణించారు. సహాయ, విపత్తు నిర్వహణ శాఖ విడుదల చేసిన తాజా సమాచారం ప్రకారం ... రాష్ట్రంలో 255 గ్రామాలు జలదిగ్బంధమయ్యాయి. 16,364 ఇళ్లు దెబ్బతిన్నాయి. వరదల్లో చిక్కుకున్న 20,504 మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. 522 హెక్టార్ల పంట ప్రాంతాలు నష్టపోయాయి. కొండ జిల్లాల్లోని అనేక ప్రాంతాల్లో గత మూడు రోజుల్లో 292 కొండచరియలు విరిగిపడ్డాయి. బాధితుల కోసం 51 సహాయక శిబిరాలను ప్రారంభించినట్లు అధికారిక నివేదిక తెలిపింది. ఇంఫాల్ గుండా ప్రవహించే చాలా నదులలో నీటి మట్టాలు వేగంగా పెరిగాయి. రెండు ప్రధాన నదులు ఇప్పటికే ఇంఫాల్ తూర్పు, పశ్చిమ జిల్లాల్లోని అనేక ప్రాంతాలకు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వినీత్ జోషితో కలిసి ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్ ఇంఫాల్‌లోని వరద ప్రభావిత పానా బజార్‌ను సందర్శించారు.


ముగిసిన 45 గంటల మోడీ ధ్యానం

కన్యాకుమారి: లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగియడంతో కన్యాకుమారిలో ప్రధాని మోడీ నిర్వహించిన 45 గంటల ధ్యానం శనివారం ముగిసింది. శనివారం మధ్యాహ్నం ధ్యానం ముగిసిన తర్వాత ఆయన వివేకానంద రాక్ మెమోరియల్ పక్కనే ఉన్న తమిళ కవి తిరువల్లూరు విగ్రహానికి పూలమాల వేసి నమస్కరించారు.

4న మహారాష్ట్ర థియేటర్లలో ఎన్నికల ఫలితాలు..!

ముంబయి : ఈ నెల 4న ఎన్నికల ఫలితాల కోసం యావత్ దేశం టీవీలు, ఫోన్లకు అతుక్కుపోతుంది. మహారాష్ట్రలో 4వ తేదీన సినిమా థియేటర్లలో ఎన్నికల ఫలితాలు సందడి చేయనున్నాయి. ముంబైలో ఎస్ఎం 5 కళ్యాణ్, సియాన్, నాగ్‌పూర్‌లోని మూవీమ్యాక్స్ ఎటర్నిటీ, కంజూర్‌మార్గ్‌లోని మూవీమ్యాక్స్, థానేలోని ఎటర్నిటీ మాల్, వండర్ మాల్, పుణెలోని మూవీమ్యాక్స్, మీరా రోడ్ ప్రాంతంలోని మూవీమాక్స్ చైన్ ఆఫ్ థియేటర్లు ఈ నెల 4న ఎన్నికల ఫలితాలను ప్రదర్శిస్తాయి.ఇందుకోసం ఇప్పటికే ఆన్‌లైన్‌లో టికెట్ల విక్రయాలు జరిగిపోయాయి. ఉదయం 9 గంటల నుంచి ఆ థియేటర్‌లలోకి అనుమతిస్తారు. సుమారు 6గంటల పాటు థియేటర్‌లో ఎన్నికల ఫలితాలను ప్రదర్శిస్తారు. టికెట్ ధర రూ.99 నుంచి రూ.300 వరకు ఉంటుంది.

ఓటింగ్ బలం తగ్గినా అధికారం నిలబెట్టుకున్న ఎఎన్‌సి



జోహానెస్‌బర్గ్ : దక్షిణాఫ్రికాలో బుధవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఎఎన్‌సి) తన మెజారిటీని నిలబెట్టుకుంది. శనివారానికి 99శాతానికి పైగా ఓట్ల లెక్కింపు పూర్తయిన నేపథ్యంలో ఇప్పటికే ఎఎన్‌సికి 52.88 శాతం ఓట్లు లభించాయి. దీంతో రాబోయే ఐదేళ్ల కాలానికి ఎఎన్‌సి తన పట్టును నిలబెట్టుకోనుంది. ఆదివారం అధికారికంగా తుది ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తారు. వచ్చే గురువారం ఏ పార్టీకి ఎన్ని సీట్లు వచ్చినదీ నిర్దిష్టంగా వెల్లడిస్తారు. అయితే 2019లో ఎఎన్‌సికి 62.94 శాతం ఓట్లు రాగా, ఈసారి అది 52.3 శాతానికి తగ్గింది. ఆ మేరకు ప్రత్యర్థులు లాభపడ్డారు. ప్రధాన ప్రతిపక్షమైన డెమోక్రటిక్ అలయెన్స్ (డిఎ) 2019లో సాధించిన 17.05శాతానికి మరో 4.26శాతం ఓట్లు కలుపుకుని మొత్తంగా 21.31శాతం ఓట్లు వచ్చాయి. మరో ప్రతిపక్షమైన ఇఎఫ్ఎఫ్‌కు గత ఎన్నికల్లో 11.06శాతం ఓట్లు రాగా, ఈసారి ఆ వాటా 13.09శాతానికి పెరిగింది. ఫ్రీడమ్ ఫ్రంట్ ప్లస్ పార్టీకి 3.71శాతం నుండి 2.49శాతానికి ఓట్లు తగ్గాయి. ఈ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని మరో పార్టీ ఎసిటి (ఆఫ్రికన్ కాంగ్రెస్ ఫర్ ట్రాన్స్‌ఫర్మేషన్) నేత విమర్శించారు. ఆ పార్టీకి కేవలం 1.39శాతం ఓట్లే వచ్చాయి. పోలింగ్‌లో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ వెస్టన్ కేప్‌లోని ప్రతిపక్ష పార్టీలు రీకౌంటింగ్‌కు



దశాబ్ది వెలుగులు

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలు... ఈ పదేండ్లలో విద్యుత్‌రంగంలో ఏం సాధించామనే సింహావలోకనం తప్పనిసరి. ఏం సాధించామో తెలిస్తే...ఏం చేయాలనే ప్రణాళికలు సిద్ధమవుతాయి. విద్యుత్ సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న షరతులకు రేవంత్ సర్కార్ తలొగ్గకుండా ఉండాలి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు ఉమ్మడి రాష్ట్ర చివరి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి కొత్త రాష్ట్రం ఏర్పడితే అంధకారమవుతుందంటూ అప్పటి సచివాలయంలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా చెప్పే ప్రయత్నం చేశారు. ఆ ప్రభుత్వ హయాంలోనే ఇందిరాపార్కు వద్ద కార్మికులతో కలిసి పారిశ్రామికవేత్తలు కూడా కరెంటు కోసం ధర్నాలు చేయడం చారిత్రాత్మక విశేషమే! కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గడచిన పదేండ్లలో విద్యుత్‌రంగం విశేషమైన పురోగతిని సాధించింది. దానికోసం పాలకులు అనుసరించిన విధి విధానాలు ఎలాంటివి... అనే విశ్లేషణను కొంత పక్కన పెడితే...ప్రజలకు మాత్రం మెరుగైన ఫలితాలే లభించాయి.

ఎస్ఎస్ఆర్ శాస్త్రి

దేశంలో ఎక్కడా లేని విధంగా అన్నిరంగాలకు 24/7 నిరంతర విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. అందునా...వ్యవసాయానికి పూర్తి ఉచితంగా కరెంటును ఇస్తున్నదీ తెలంగాణ రాష్ట్రమే కావడం విశేషం. రాష్ట్ర ఆవిర్భావం (2014 జూన్ 2) నాటికి విద్యుత్ వ్యవస్థాపక సామర్థ్యం 7,778 మెగావాట్లు మాత్రమే. పదేండ్ల తర్వాత ఈ సామర్థ్యం 19,475 మెగావాట్లకు పెరిగింది. అయితే దీనిలో కొన్ని లోటుపాట్లు లేకపోలేదు. ఛత్తీస్‌గఢ్ నుంచి వెయ్యి మెగావాట్ల కరెంటు కొనుగోలు ఒప్పందం ఉన్నా, ఆ కరెంటు రాష్ట్రానికి రావట్లేదు. అలాగే కేంద్ర విద్యుత్ సంస్థల నుంచి వాటా ప్రకారం రావల్సిన 3,186.76 మెగావాట్ల విద్యుత్ విషయంలోనూ కొన్ని తేడాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం ఎన్టీపీసీ నుంచి రావల్సిన 4వేల మెగావాట్ల కరెంటులో రాష్ట్రానికి వచ్చింది కేవలం రెండువేల మెగావాట్లు మాత్రమే. మరో రెండువేల మెగావాట్ల విద్యుత్ స్టేషన్లు నిర్మాణ దశలో ఉన్నాయి.

రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఈ పదేండ్లలో కేటీపీపీ-2 యూనిట్ ద్వారా 600 మెగావాట్లు, కేటీపీఎస్-7 యూనిట్ ద్వారా 800 మెగావాట్లు, భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా 1,080 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తయ్యాయి. దీనితో 2014లో థర్మల్ విద్యుత్ వ్యవస్థాపక సామర్థ్యం 2,282.50 మెగావాట్లు ఉండగా, రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఈ సామర్థ్యం 4,042.5 మెగావాట్లకు పెరిగింది. జలవిద్యుదుత్పత్తిలో లోయర్ జూరాల 240 మెగావాట్లు, పులిచింతల 120 మెగవాట్ల ప్రాజెక్టులు పూర్తయ్యాయి. అన్నింటికంటే ఎక్కువగా రాష్ట్రంలో ప్రయివేటురంగంలో సోలార్ విద్యుదుత్పత్తి గణనీయంగా పెరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 74 మెగావాట్ల సోలార్ విద్యుదుత్పత్తి ఉండగా, పదేండ్లలో ఆ సామర్థ్యం 5,600 మెగావాట్లకు పెరిగింది. 4వేల మెగావాట్ల సామర్థ్యంతో (800x5) నిర్మితమవుతున్న యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం, ఎన్టీపీసీ 800 మెగావాట్ల థర్మల్ స్టేషన్‌తోపాటు 2,695 మెగావాట్ల సోలార్‌తో కలిపి మొత్తం 7,495 మెగావాట్ల కరెంటు ఈ ఆర్థిక సంవత్సరం చివరినాటికి అదనంగా అందుబాటులోకి రానుంది. కేవలం ఉత్పత్తి మీదనే ప్రభుత్వాలు దృష్టి పెట్టలేదు. దాని పంపిణీ, సరఫరా వ్యవస్థల్నీ మెరుగుపరిచాయి. దీనికోసం గడచిన పదేండ్లలో రూ.97,321 కోట్ల పెట్టుబడితో ఆయా వ్యవస్థల్ని ఆధునీకరించారు. అవసరమైన చోట్ల కొత్త నిర్మాణాలు చేపట్టారు. వివిధ పేర్లతో ఆర్థిక సంస్థల నుంచి అప్పులు తెచ్చినా, విద్యుత్ సంస్థల స్థిరాస్తులు పెరిగాయి. 2014-15 నాటికి టీజీఎస్ జెన్‌కో స్థిరాస్తుల విలువ రూ.13,076 కోట్లు కాగా, 2022-23 నాటికి రూ.40,454 కోట్లకు పెరిగాయి. టీజీఎస్ ట్రాన్స్‌కో ఆస్తుల విలువ రాష్ట్రం ఏర్పడే నాటికి రూ.5,429.25 కోట్లు కాగా, 2022-23 నాటికి రూ.19,062.38 కోట్లకు పెరిగింది. విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కంలు) స్థిరాస్తులు కూడా రూ.7,468 కోట్ల నుంచి రూ.16,575 కోట్లకు పెరిగాయి. అదే సమయంలో మొత్తం విద్యుత్ సంస్థల అప్పులు రూ.81,516 కోట్లకు పెరిగాయి. వాటిలో డిస్కంల నష్టాలే రూ.62,461 కోట్లు ఉన్నాయి. మరోవైపు మరో ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి కాలరీస్‌కు చెల్లించాల్సిన బకాయిలు రూ.19,431 కోట్లు ఉన్నాయి. విద్యుత్ సంస్థలకు వివిధ ప్రభుత్వ శాఖల నుంచి రావల్సిన బకాయిలు 2014 జూన్ 2వ తేదీ నాటికి రూ.1,595.37 కోట్లు ఉండగా, 2023 అక్టోబర్ 31నాటికి ఈ మొత్తం రూ.28,842.72 కోట్లకు పెరిగాయి. గడచిన పదేండ్లలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2014-15లో 19.03 లక్షల కనెక్షన్లు ఉండగా,2023-24 నాటికి 27.99 లక్షలకు పెరిగాయి. కరెంటు వినియోగం కూడా 11,671 మిలియన్ యూనిట్ల నుంచి 19,995 మి.యూ., వరకు పెరిగింది.

పెరిగిన ఆస్తులు-అప్పులు

న్యాయవిచారణ..

ఛత్తీస్‌గఢ్ కరెంటు కొనుగోలు ఒప్పందంతో పాటు సబ్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మించిన భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (1080 మెగావాట్లు)పై కూడా ప్రభుత్వం న్యాయవిచారణకు ఆదేశించింది. దీనికోసం జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డిని విచారణాధికారిగా నియమించారు.

శ్వేతపత్రం

గడచిన పదేండ్ల కరెంటు వ్యవస్థపై ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేసింది. విద్యుత్‌రంగాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం నాశనం చేసిందనే ఆరోపణలతో ఈ శ్వేతపత్రాన్ని రూపొందించారు. దీనిపై అసెంబ్లీలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదాలతో చర్చ నడిచింది.

ఏం మారలేదు...

పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా బహిరంగ మార్కెట్ నుంచి కరెంటు కొనుగోళ్లు కూడా భారీగా పెరుగుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అధిక ధరలకు ప్రయివే టు కరెంటు కొన్నారని ఆరోపించిన ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు కూడా అప్పటి విధానాల ప్రకారమే ఇప్పుడూ కరెంటు కొను గోళ్ల జరు పుతున్నారు. ఆ విధానాల్లో ఎలాంటి మార్పు లు చేయలేదు. అయితే దీనిపై ఓ కమిటీ వేసామనీ, వారి నివేదిక వచ్చాక విధివిధా నాల్లో మార్పులు చేస్తామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పలు సందర్భాల్లో చెప్పారు.

కేంద్రం కత్తి...

విద్యుత్‌రంగ సంస్కరణలు అమలు చేస్తే రాష్ట్రానికి అదనంగా అప్పులు ఇస్తామని కేంద్ర ప్రభుత్వం పలు లేఖల్ని రాసింది. దానిలో మోటార్లకు మీటర్లు వంటి పలు షరతులు ఉన్నాయి. వీటికి ఒప్పుకోబోమని అప్పటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు అసెంబ్లీ సాక్షిగా చెప్పారు. కానీ ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈ సంస్కరణల అమలుపై సానుకూలంగానే ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం విధించిన షరతులకు లొంగి, మోటార్లకు మీటర్లు పెట్టేందుకు అంగీకరించి, అమల్లోకి తెచ్చింది. అయితే రైతులపై ఎలాంటి ఆర్థికభారం లేకుండా ఈ చర్యలు తీసుకుంది. ఇప్పుడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా ఆ దిశగా ఆలోచనలు చేస్తున్నట్టు సమాచారం. ప్రధానంగా వ్యవసాయానికి సోలార్ విద్యుత్‌ను అందుబాటులోకి తెచ్చి, ఉచితాన్ని కొనసాగిస్తూనే మోటార్లకు మీటర్లు బిగించాలనే యోచనలో ఉన్నట్టు తెలుస్తుంది. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే నాలుగేండ్లలో స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డిపి)లో 0.5 శాతం వరకు అదనపు రుణాలు, మరియు కేంద్రం నుంచి ప్రోత్సాహకాలు ఇస్తామని మోడీ ప్రభుత్వం ఆశ చూపింది. ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ సొమ్మును రాబట్టుకోవాలని రేవంత్‌రెడ్డి సర్కారు సమాలోచనలు చేస్తున్నది. విద్యుత్‌రంగంలో కేంద్ర ప్రభుత్వ సంస్కరణలు అమలు చేస్తే రాష్ట్రానికి దాదాపు రూ.45వేల కోట్ల అదనపు ఆదాయం సమకూరుతుందని అంచనా! అయితే సంస్కరణల వైపు వెళ్లొద్దనేదే విపక్షాల ప్రధాన డిమాండ్.

వెబ్‌సైట్‌లో గ్రూప్-1 హాల్‌టికెట్లు

- అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం
- 9న ప్రిలిమ్స్ రాతపరీక్ష

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్-1 ప్రిలిమినరీ రాతపరీక్ష జూన్ తొమ్మిదిన ఆఫ్‌లైన్ విధానంలో ఓఎంఆర్ పద్ధతిలో జరగనుంది. శనివారం నుంచి టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు అభ్యర్థులకు అవకాశమున్నది. 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ఫిబ్రవరి 19న గ్రూప్-1 నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్-1కు 4.03 లక్షల దరఖాస్తులొచ్చాయి.

గ్రూప్-1 ప్రిలిమినరీ రాతపరీక్షను జూన్ తొమ్మిదిన ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తారు. అదేరోజు ఉదయం తొమ్మిది గంటల నుంచే అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఉదయం పది గంటలకు అంటే పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తారు. ఆ తర్వాత వచ్చిన అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోరు.

సకాలంలో చేరుకోవాలని అధికారులు సూచించారు. కాలిక్యులేటర్లు, పేజర్లు, సెల్‌ఫోన్లు, టేబుల్స్, పెన్‌డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు, గడియారాలు, మ్యాథమెటికల్ టేబుళ్లు, లాగ్ బుక్స్, లాగ్ టేబుళ్లు, వ్యాలెట్, హ్యాండ్‌బ్యాగ్‌లు, సంచులు, పౌచ్‌లు, ప్యాడ్‌లు, నోట్స్, చార్ట్‌లు, లూజ్ షీట్స్, జ్యుయెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను వెంటతెచ్చుకోవద్దు.

అభ్యర్థులు షూ వేసుకురావొద్దనీ, చెప్పులతోనే హాజరు కావాలని నిబంధనల్లో పేర్కొన్నారు. అభ్యర్థులు గోరింటాకు, తాత్కాలిక టాటూలు చేతులపై వేసుకురావొద్దని తెలిపారు.

నగరంలో డ్రగ్స్ పట్టివేత

- వేర్వేరు ప్రాంతాల్లో తనిఖీలు
- నైజీరియన్‌తోపాటు మరో వ్యక్తి అరెస్ట్



నవతెలంగాణ-సిటీబ్యూరో

డ్రగ్స్ సరఫరా చేస్తున్న నైజీరియన్‌తోపాటు మరో వ్యక్తిని హైదరాబాద్ నార్కొటెక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు అరెస్టు చేశారు. నైజీరియన్ నుంచి 16 గ్రాముల కొకైన్, భువనగిరికి చెందిన మరో వ్యక్తి నుంచి 43ఎల్ఎస్‌డీ బ్లాట్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. శనివారం బషీర్‌బాగ్‌లోని పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ రష్మి పెరుమాళ్ మీడియాకు వివరాలు వెల్లడించారు. నైజీరియాకు చెందిన ఒకారో కాస్మోస్ రామ్సే వ్యాపారం కోసం వీసాపై 2014లో న్యూఢిల్లీకి వచ్చాడు. తమిళనాడు, తిరుపూర్ తదితర ప్రాంతాల్లో బట్టల వ్యాపారం పేరుతో పలువురిని కలిశాడు. ఆ తర్వాత హైదరాబాద్‌కు వచ్చి నివాసముంటున్నాడు. 2016లో నైజీరియన్ దేశానికి చెందిన మరో వ్యక్తితో కలిసి కొకైన్ సరఫరా చేయడంతో గోల్కొండ పోలీసులు అరెస్టు చేశారు. జైలు నుంచి బయటకు వచ్చిన నిందితుడు బెంగళూర్, హైదరాబాద్ తదితర పట్టణాల్లో కొకైన్ సరఫరా చేశాడు. 2018లో ఎక్సైజ్ పోలీసులకు చిక్కి మళ్లీ జైలుకెళ్లాడు. తిరిగి జైలు నుంచి బయటకు వచ్చిన నిందితుడు మళ్లీ కొకైన్ సరఫరా చేయడం మొదలుపెట్టాడు. తాజాగా సమాచారం అందుకున్న నార్కొటెక్ పోలీసులు నిందితున్ని అరెస్టు చేశారు. అతని నుంచి రూ.నాలుగు లక్షల విలువగల 16గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

బీటెక్ మధ్యలోనే వదిలేసి డ్రగ్స్‌కు బానిసగా..

భువనగిరికి చెందిన వి.లక్ష్మీపతి అలియాస్ లక్కీ బీటెక్‌ను మధ్యలోనే వదిలేశాడు. జల్సాలకు అలవాటైన అతను గంజాయి, మద్యానికి బానిసగా మారాడు. ఈ క్రమంలో అరకు నుంచి గంజాయి, గోవా, ముంబయి నుంచి డ్రగ్స్‌ను తక్కువ ధరకు తీసుకొచ్చేవాడు.ఎల్ఎస్‌డీని మాత్రం కొరియర్ ద్వారా తెప్పించేవాడు. కావాల్సిన వారికి, స్నేహితులకు అధిక ధరలకు డ్రగ్స్, గంజాయిని సరఫరా చేస్తున్నాడు. సమాచారం అందుకున్న హైదరాబాద్ నార్కొటెక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు లక్కీని అరెస్టు చేశారు. అతని నుంచి 43గ్రాముల బ్లాట్స్‌తోపాటు కార్, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.11,50,000 ఉంటుందని డీసీపీ తెలిపారు.

ఆక్సిజన్.. అంబులెన్స్ లేక ఆగిన ఊపిరి

- సమయానికి చికిత్స అందక నవజాత శిశువు మృతి
- ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘటన



నవతెలంగాణ-ఉప్పల్

సమయానికి ఆక్సిజన్.. అంబులెన్స్ ఉండి ఉంటే ఆ పసిగుడ్డు ప్రాణం నిలిచేది.. కానీ పీహెచ్‌సీలో కనీసం ఆక్సిజన్ లేకపోవడం.. అంబులెన్సూ లేక ఆటోలో మరో ఆస్పత్రికి వెళ్లాల్సి రావడంతో జరగాల్సిన తీవ్ర నష్టం జరిగిపోయింది. నవజాత శిశువు ప్రాణం కోల్పోయింది. ఇది ఆ తల్లిదండ్రులను తీవ్ర వేదనకు గురిచేసింది. ఈ ఘటన హైదరాబాద్‌లోని ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం జరిగింది. బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ చిల్కానగర్ ప్రాంతానికి చెందిన మమతకు పురిటి నొప్పులు రావడంతో శనివారం తెల్లవారుజామున ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చారు. నాలుగు గంటల సమయంలో ఆమెకు ప్రసవం జరిగి ఆడబిడ్డ పుట్టింది. అయితే, అరగంట తర్వాత పసికందు ఏడవడం లేదని, వేరే ఆస్పత్రికి తీసుకెళ్లాలని స్టాఫ్‌నర్స్ కుటుంబ సభ్యులకు తెలియజేశారు. అయితే పీహెచ్‌సీలో ప్రస్తుతం అంబులెన్స్, ఆక్సిజన్ లేదని చెప్పారు. దాంతో కుటుంబసభ్యులు పసికందును ఆటోలో నీలోఫర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే చనిపోయిందని తెలిపారు. మిమ్మల్ని ఇలా ఎవరు పంపారు..? ఆక్సిజన్ పెట్టుకొని అంబులెన్స్‌లో తీసుకురావాలని తెలియదా అని డాక్టర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబసభ్యులు పసికందు మృతదేహంతో ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి కొద్దిసేపు ఆందోళన చేశారు.

నేటితో ముగియనున్న టెట్ రాతపరీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కొనసాగుతున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) రాతపరీక్షలు ఆదివారంతో ముగియనున్నాయి. ఆన్‌లైన్ కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో గతనెల 20 నుంచి ఆ పరీక్షలను నిర్వహించిన సంగతి విదితమే. చివరి రోజులు పేపర్-1 మ్యాథ్స్, సైన్స్ అభ్యర్థులకు ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియంలో రాతపరీక్షలను నిర్వహిస్తారు. ఈ మేరకు ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్, టెట్ కన్వీనర్ ఎం రాధారెడ్డి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శనివారం పేపర్-1 మైనర్ మీడియం రాతపరీక్షలను నిర్వహించామని తెలిపారు. 13,060 మంది దరఖాస్తు చేస్తే, 10,951 (83.84 శాతం) మంది అభ్యర్థులు పరీక్ష రాశారని పేర్కొన్నారు. 2,109 (16.16 శాతం) మంది గైర్హాజరయ్యారని తెలిపారు. ఉదయం మొదటి విడతకు 6,590 మంది దరఖాస్తు చేయగా, 5,564 (84.43 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారని వివరించారు. 1,026 (15.57 శాతం) మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. మధ్యాహ్న రెండో విడతకు 6,470 మంది దరఖాస్తు చేస్తే, 5,387 (83.26 శాతం) మంది పరీక్ష రాశారని తెలిపారు. 1,083 (16.74 శాతం) మంది గైర్హాజరయ్యారని వివరించారు. ఈ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని పేర్కొన్నారు.

---

10 నుంచి బడిబాట?

- 25 వరకు నిర్వహించే అవకాశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో సోమవారం నుంచి ఈనెల 19 వరకు జరిగే బడిబాట కార్యక్రమాన్ని వాయిదా వేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలిసింది. ఈనెల 10 నుంచి ప్రారంభించే అవకాశమున్నట్టు సమాచారం. బడిబాట కార్యక్రమాన్ని ఈనెల 25 వరకు నిర్వహించే అవకాశమున్నది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని విశ్వసనీయ సమాచారం. అందుకే బడిబాట షెడ్యూల్‌ను విద్యాశాఖ అధికారులు సవరించారు. ఆ ప్రతిపాదనలను ఇప్పటికే ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదించగానే బడిబాట కార్యక్రమానికి సంబంధించిన సవరణ షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశమున్నది.

ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఇష్టానుసారంగా పుస్తకాల ధరలు

- విద్యాశాఖ కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలల్లో పుస్తకాలు విచ్చలవిడిగా అధిక ధరలకు అమ్ముతున్నారని ప్రగతిశీల యువజన సంఘంతోపాటు ప్రయివేట్ పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. డ్రెస్సులు, షూస్,బెల్ట్, టైలను అధిక ధరలకు అమ్ముతున్నారని తెలిపారు. పాఠశాలలను వ్యాపార కేంద్రలుగా మారుస్తున్నారని పేర్కొన్నారు. దీంతో విద్యార్థి తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులకు గురువుతున్నారని తెలిపారు. కొన్ని పాఠశాలలు సొంత సిలబస్‌ను పాఠశాలల పేరుతో ముద్రిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ క్రమంలో అధిక ధరలకు మెటీరియల్‌ను అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతినిధి బృందంలో పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కెఎస్ ప్రదీప్, హైదరాబాద్ అధ్యక్షులు ఎం రవికుమార్, కార్యదర్శి బీఎస్ కృష్ణ, బంగారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వికటించిన ఎత్తుగడ..

బీజేపీకి ఓట్లు రాల్చని '400 పార్' నినాదం

- ఓటు బ్యాంకుకు భారీగా గండి
- రాజ్యాంగం మార్పుపై దళితులు, ఓబీసీల్లో భయాందోళనలు



న్యూఢిల్లీ : ఏడు దశల్లో 77 రోజుల పాటు సుదీర్ఘంగా సాగిన సార్వత్రిక ఎన్నికల సమరం ముగిసింది. ఈ సుదీర్ఘ ప్రక్రియ ప్రతిపక్ష పార్టీలకే ప్రయోజనం కలిగిస్తుందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. వాస్తవానికి ఎన్నికల ప్రక్రియను సాగదీయాల్సిందిగా ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఎన్నికల కమిషన్‌పై ఒత్తిడి తెచ్చారని వార్తలొచ్చాయి. అయితే చివరికి ఈ ఎత్తుగడ తమకే ఎదురు తిరుగుతుందని వారు ఊహించి ఉండరు.

ఈ ఎన్నికల్లో వివిధ పార్టీలకు పోలైన ఓట్లపై రాజకీయ విశ్లేషకుడు, లోక్‌నీతి సహ డైరెక్టర్ సంజయ్ కుమార్ వేసిన అంచనాలు ఆసక్తికరమైన విషయాలను బయటపెట్టాయి. మొత్తంమీద బీజేపీ ఐదు నుండి ఆరు శాతం ఓట్లను కోల్పోయిందని ఆయన అంచనా. ఆరో దశ పోలింగ్ ముగిసే సమయానికి బీజేపీ ఓట్ల శాతం 31శాతానికి పడిపోయిందని సంజయ్ కుమార్ తెలిపారు. 2014 ఎన్నికల్లో బీజేపీకి అంతే శాతంలో ఓట్లు వచ్చాయి. బీజేపీ తన ఓట్ల శాతాన్ని గణనీయంగా కోల్పోవడానికి అనేక కారణాలు ఉన్నాయని సంజయ్ విశ్లేషించారు.

ఏప్రిల్ తర్వాత మారిన సీన్

ఏప్రిల్ ప్రారంభంలో లోక్‌నీతి ఓ సర్వే నిర్వహించింది. 2019లో సాధించిన 37శాతం ఓట్ల కంటే ఈసారి బీజేపీ ఎక్కువ ఓట్లనే సొంతం చేసుకుంటుందని ఆ సర్వేలో తేలింది. బీజేపీ పట్ల విముఖంగా ఉన్న వారు కూడా సరైన ప్రత్యామ్నాయం కోసం ఆ పార్టీకే మద్దతు తెలిపారు. అయితే ఆ తర్వాతి వారాల్లో పరిస్థితిలో స్పష్టమైన మార్పు కన్పించింది. ఎన్డీఏ 400 స్థానాలు గెలుచుకుంటుందని, బీజేపీకి సొంతంగా 370 సీట్లు వస్తాయని పార్టీ నాయకులు చేసిన ప్రచారం వికటించింది. మోడీకి తిరుగులేని మెజారిటీ కట్టబెడితే రాజ్యాంగాన్ని మార్చేస్తారని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేశారు. దీనిని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు తమకు అనుకూలంగా మలచుకున్నాయి. దళితులు, పేదలైన ఓబీసీలలో నెలకొన్న ఆందోళన ప్రతిపక్షాల ఓటింగ్ శాతం పెరగడానికి దోహదపడింది. ఏప్రిల్, మే నెలల్లో ఓటర్ల అభిప్రాయంలో మార్పు కొట్టొచ్చినట్లు కన్పించింది.

ఎవరి అంచనాలు వారివి

ఉదాహరణకు బీజేపీకి దక్షిణాదిలోనూ, తూర్పు ప్రాంతంలోనూ గతంలో కంటే ఎక్కువ ఓట్లు లభించవచ్చు. అయితే ఉత్తరాదిన, పశ్చిమ ప్రాంతంలో పార్టీ ఓటు షేర్ తగ్గుతుంది. దీనిని బట్టి బీజేపీకి మొత్తంమీద ఎన్ని సీట్లు వస్తాయనే విషయంపై ఎవరి అంచనాలు వారికి ఉన్నాయి. లోక్‌నీతి చెప్పేది ఒకటే. 2019లో సాధించిన 37శాతం ఓట్లను ఇప్పుడు బీజేపీ సంపాదించడం అసంభవం. 2014లో తెచ్చుకున్న 31శాతానికి అటూ ఇటూగా ఓట్లు వస్తాయి. ఓట్ల శాతం తగ్గినా అది ఎంత మేరకు అనేది అంచనా వేయలేమని రాజకీయ ఆర్థికవేత్త పరకాల ప్రభాకర్ చెప్పారు. 2014లో సాధించిన ఓట్ల శాతం కంటే ఇప్పుడు మరింత పడిపోవచ్చునని, 1998లో వాజ్‌పేయి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఆ పార్టీకి వచ్చిన ఓట్ల శాతమే ఇప్పుడూ రావచ్చునని ఆయన తెలిపారు.

మోడీ తెలివైన రాజకీయ నాయకుడని, గతంలో కంటే ఇప్పుడు ఓట్ల శాతం తగ్గిపోతుందని ఆయనకు తెలుసునని పరకాల చెప్పారు. అందుకే ఆయన తన ఎన్నికల ప్రచారంలో మతాన్ని ప్రధానాంశంగా మార్చేశారని, తద్వారా హిందూ ఓట్లను సంఘటిత పరచేందుకు ప్రయత్నించారని ఆయన అన్నారు.



ప్రచార సరళి మార్చినా...

పార్టీ చేపట్టిన '400 ప్లస్' ప్రచారం నష్టాన్ని కలిగించిందని గ్రహించిన మోడీ తన ఎత్తుగడలు మార్చారు. ఎన్నికల ప్రచార సభల్లో ఆ నినాదాన్ని ప్రస్తావించడం ఆపేశారు. అయితే జరగాల్సిన నష్టం అప్పటికే జరిగిపోయింది. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు నష్టనివారణ చర్యలు ఏ మాత్రం ఉపయోగపడలేదు. ప్రజల్లో నెలకొన్న భయాందోళనలు తొలగిపోలేదు. బీజేపీ నుంచి ఓటర్లు దూరం కావడానికి ఇదే ప్రధాన కారణమని సంజయ్ తెలిపారు. ది హిందూ పత్రిక, ఇతర మీడియా వేదికల కోసం లోక్‌నీతి సర్వేలు నిర్వహించింది.

సీట్లపై అంచనా కష్టమే

అయితే బీజేపీకి ఓట్లు తగ్గినంత మాత్రాన సీట్లు తగ్గుతాయా లేదా అనే విషయంపై లోక్‌నీతి ఎలాంటి అంచనాలు వెల్లడించలేదు. వివిధ పార్టీలకు లభించే ఓట్ల శాతాన్ని అంచనా వేయడంలో మాత్రం లోక్‌నీతికి సహేతుకమైన రికార్డు ఉంది. 2014లో సాధించిన 31శాతం ఓట్లను బీజేపీ ఇప్పుడు తెచ్చుకున్నప్పటికీ ఆ పార్టీ ఎన్ని స్థానాలు గెలుచుకుంటుందన్న విషయాన్ని అంచనా వేయడం కష్టం. 2014లో బీజేపీకి 282 స్థానాలు లభించాయి. ఇప్పుడు కూడా అంతే సంఖ్యలో సీట్లు వస్తాయని చెప్పలేము.

కరెంట్ అఫైర్స్

ప్రవహ పోర్టల్ ప్రారంభించిన ఆర్బీఐ

ఆన్‌లైన్ రంగంలో తన సేవల్ని మరింత విస్తరించడానికి ఆర్బీఐ కొన్ని ప్రత్యేకమైన కార్యక్రమాల్ని ప్రారంభించింది. మే 28, 2024 ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ PRAVAH పోర్టల్, రిటైల్ పెట్టుబడి దారులకు ప్రభుత్వ సెక్యూరిటీలలో వ్యాపారం చేయడానికి మొబైల్ యాప్, ఫిన్‌టెక్ రిపోజిటరీ ప్రారంభించారు. ప్రవహ పోర్టల్ అనేది రిజర్వ్ బ్యాంక్ నుండి అధికారం, లైసెన్స్ లేదా నియంత్రణ ఆమోదం పొందేందుకు వ్యక్తులు లేదా సంస్థలకు సురక్షితమైన ప్లాట్‌ఫారమ్‌ను అందించడానికి రూపొందించిన కేంద్రీకృత వెబ్ ఆధారిత పోర్టల్. దీని ద్వారా ఒక వ్యక్తి లేదా సంస్థ ఆన్‌లైన్‌లో RBI వివిధ నియంత్రణ, పర్యవేక్షక విభాగాలను కవర్ చేసే 60 దరఖాస్తు ఫారమ్‌లను సమర్పించవచ్చు. దరఖాస్తు దారులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ట్రాక్ చేసుకోవచ్చు, వారి స్థితిని పర్య వేక్షించవచ్చు. అలాగే కాలపరిమితిలో RBI నుండి నిర్ణయాన్ని పొందవచ్చు. దీనితో పాటు రిటైల్ పెట్టుబడిదారులు ప్రభుత్వ సెక్యూరిటీలను కొనుగోలు చేయడానికి, విక్రయించడానికి కూడా మొబైల్ యాప్‌ను ప్రారంభించారు.



డాక్టర్ కె. శశిధర్
పర్యావరణ నిపుణులు
9491991918

మధ్యప్రదేశ్‌లో మొదటి గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్



భారత ప్రభుత్వ అధికారిక సంస్థ గెయిల్ (ఇండియా) లిమిటెడ్ తన మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్‌ని మధ్యప్రదేశ్‌లోని విజయపూర్‌లో ప్రారంభించింది. ఈ ప్లాంట్‌ను పెట్రోలియం అండ్ సహజ వాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్, గెయిల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ గుప్తా సంయుక్తంగా ప్రారంభించారు. 2030 నాటికి దేశంలో ఏటా కనీసం 5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రారంభించబడిన జాతీయ హైడ్రోజన్ మిషన్‌లో భాగంగా గెయిల్ ఈ ప్లాంట్ ఏర్పాటుచేసింది. ఈ ప్లాంట్‌లో గ్రీన్-హైడ్రోజన్ ఉత్పత్తి యూనిట్ కోసం 10-మెగావాట్ ప్రోటాన్ ఎక్స్ఛేంజ్ మెమ్బ్రేన్ ఎలక్ట్రోలైజర్ కెనడా నుండి దిగుమతి చేయబడింది.

సుల్తాన్ అల్ బజార్‌కి 'సేరవీక్' పురస్కారం



ఇటీవల జరిగిన COP 28 సదస్సుకి అధ్యక్షత వహించిన డాక్టర్ సుల్తాన్ అల్ జాబర్‌కి ఎస్ అండ్ పీ గ్లోబల్ సంస్థ మరియు సేరవీక్ సంయుక్తంగా ఏటా అందించే 'సేరవీక్' నాయకత్వ పురస్కారానికి ఎంపిక చేయబడ్డారు. అబుదాబిలో జరిగిన కాప్ సదస్సులో ప్రపంచ దేశాల మధ్య ఏకాభిప్రాయాన్ని సాధించటంలో అసాధారణ ప్రతిభను కనబర్చినందుకుగాను, భూతాపాన్ని 1.5 డిగ్రీల సెల్సియస్ మించ కుండా సుస్థిరమైన ఇంధన వనరులని ఏర్పాటు చేసుకునే దిశగా వివిధ దేశాలు, సంస్థల మధ్య అంగీకారం సాధించటంలో విశేషయమైన కృషి చేసినందుకుగాను ఆయనకి ఈ పురస్కారం లభించింది.

నిస్సార్ యుద్ధనౌక నిర్మాణం పూర్తి

భారత నౌకా దళం అమ్ముల పొదిలో మరొక యుద్ధనౌక వచ్చి చేరింది. దాదాపు 80 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన 'నిస్సార్' యుద్ధనౌక నిర్మాణం పూర్తి అయ్యిందని, ఆ యుద్ధనౌక నిర్మాణ బాధ్యతలు చేపట్టిన హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (హెచ్‌ఎస్‌ఎల్) సంస్థ ఇటీవల ప్రకటించింది. నేవీ రంగానికి అవసమైన డైవింగ్ సపోర్టు వెజల్స్ నిర్మాణంలో భాగంగా 1993లో నిస్సార్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇటీవల దీని పనితీరును పరిశీలించిన అనంతరం నిర్మాణ సంస్థ యుద్ధనౌక నిర్మాణం పూర్తయ్యిందని హెచ్‌ఎస్‌ఎల్ ప్రకటించింది. భారత్ ఇంతకు ముందు కొరియా సహకారంతో హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (హెచ్‌ఎస్‌ఎల్) సంస్థ ఐఎన్‌ఎస్ సుజాత అనే యుద్ధనౌకను నిర్మించింది.

15 నుండి దక్షిణ భారత్ ఉత్సవ్

పర్యాటక రంగ అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులను ఆకర్షించేం దుకు వీలుగా ఆరు దక్షిణాది రాష్ట్రాలు దక్షిణ్ భారత్ ఉత్సవ్ 2024 పేరుతో ఈనెల 15,16 తేదీల్లో ప్రత్యేక సదస్సును నిర్వహించనున్నారు. కర్ణాటక రాజధాని బెంగుళూరులో నిర్వహించే ఈ కార్యక్రమంలో కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన వివిధ పర్యాటక సంస్థల ప్రతినిధులు, సంస్థలు పాల్గొనున్నారు.

మిలటరీ జెండర్ అడ్వకేట్ ఆఫ్ ది ఇయర్ అవార్డు



ఐక్య రాజ్యసమితి ప్రతిష్ఠాత్మక 2023 మిలిటరీ జెండర్ అడ్వకేట్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు భారత ఆర్మీ మేజర్ రాధికా సేన్‌ను ఎంపిక చేసింది. యుఎన్ శాంతి పరిరక్షకుల అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్ ఈ అవార్డును మేజర్ రాధికా సేన్‌కు ప్రదానం చేస్తారు. UN శాంతి పరిరక్షకుల అంతర్జాతీయ దినోత్సవాన్ని 2003 నుండి ప్రతి ఏడాది మే 29న జరుపుకుంటారు. 2016లో ఐక్యరాజ్యసమితి శాంతి కార్యకలాపాల విభాగంలోని సైనిక వ్యవహారాల కార్యాలయం ఈ అవార్డుని ప్రారంభించింది.

పపువా న్యూగినియాకు భారత్ విరాళం

ప్రకృతి విపత్తుల వల్ల తీవ్రంగా నష్టపోయిన పపువా న్యూగినియాకి భారత్ ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. విపత్తుల వల్ల పపువా న్యూగినియాలోని ఓ గ్రామంలో కొండచరియలు విరిగిపడటం వల్ల సుమారు 2వేల మంది చనిపోయారు. ఈ విపత్కర పరిస్థితుల్లో తమకు ప్రపంచ దేశాలు సాయమందించాలని పపువా న్యూగినియా ప్రభుత్వం కోరింది. ఈ అభ్యర్ధనకు ప్రతిస్పందించిన భారత్ 1 మిలియన్ డాలర్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించింది.

తెలంగాణ నైసర్గిక స్వరూపాలు

తెలంగాణ జాగ్రఫి

నైసర్గిక విభాగాలు

- **ఉనికి రీత్యా తెలంగాణ ప్రాంతం దక్షిణ భారతదేశంలోని దక్కన్ పీఠభూమిలో విస్తరించి ఉంది.**
- దక్కన్ పీఠభూమి అతిపురాతనమైనది. దక్కన్ పీఠభూమి అగ్ని, నీస్, సిస్ట్ శిలలతో ఏర్పడి ఉన్నది.
- తెలంగాణ ఉనికి రీత్యా ఉన్న గోళార్థం - **ఉత్తరార్థగోళం.**
- తెలంగాణ ఉనికి రీత్యా ఉన్న ప్రాంతం - **దక్షిణాసియా.**
- భౌతికంగా తెలంగాణ రాష్ట్రం, ద్వీపకల్ప భారతదేశంలోని పీఠభూమి భాగంలో ఉంది. ఈ రాష్ట్రం దక్కన్ పీఠభూమిలో భాగం కాగా, ఆ భాగాన్ని **తెలంగాణ పీఠభూమి**గా అభివర్ణిస్తారు.
- సాధారణంగా ఎత్తు పడమర దిశనుంచి తూర్పు దిశ వైపుకు తగ్గుతున్నట్లు చూడవచ్చు. సముద్రమట్టం ఎత్తును ఆధారంగా చేసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని 3 ప్రాంతాలుగా విభజించవచ్చు. అవి:

ఎ. సముద్ర మట్టం నుంచి 600 మీ॥ పైన ఎత్తుగల ప్రాంతం
బి. సముద్ర మట్టం నుంచి 300 మీ॥ నుంచి 600 మీ॥ ఎత్తు ప్రాంతం
సి. సముద్ర మట్టం నుంచి 300 మీ॥ నుంచి తక్కువ ఎత్తు గల ప్రాంతం

ఎ. సముద్ర మట్టం నుంచి 600 మీ॥ పైన ఎత్తుగల ప్రాంతం:

- ఈ ప్రాంతం ప్రధానంగా రాష్ట్ర పశ్చిమ భాగంలో వ్యాపించి ఉంది. ఈ ప్రాంతం ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ - మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట దక్షిణ ప్రాంతంలో, నాగర్ కర్నూల్ ప్రాంతంలో వ్యాపించి ఉంది. ఈ ప్రాంతం ఎక్కువగా ఉపరితల మైదానాలతో ఉండి ఆర్కియన్ నీసిస్ శిలలపై అభివృద్ధి చెంది, చాలా గరుకుగా వెదజల్లిన రీతిలో ఉంటుంది. సాధారణంగా ఈ ప్రాంతపు వాలు తూర్పు దిశగా వాలి ఉంటుంది. ఈ ప్రాంతంలో కృష్ణా, గోదావరి ప్రధాన నదులు, వీటి ఉపనదులు తూర్పు వైపు ప్రవహిస్తాయి.

బి. సముద్ర మట్టం నుంచి 300 మీ॥ నుంచి 600 మీ॥ ఎత్తు ప్రాంతం:

- ఈ ప్రాంతం (పడమరన) అధిక ఎత్తుగల ప్రాంతానికి (తూర్పున) లోతట్టు ప్రాంతానికి మధ్యభాగంలో ఉంటుంది. ఈ ప్రాంతం తెలంగాణ రాష్ట్రం పశ్చిమ భాగంలో ఉన్న వికారాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కామారెడ్డి, వరంగల్ జిల్లాలలో వ్యాపించి ఉంది.
- ఉత్తరాన గోండ్వాన బెల్టు భ్రంశం అనే ప్రక్రియతో గోదావరి తీరంలో భద్రపరచబడి ఉంది. దక్షిణాన, కృష్ణ, తుంగభద్ర లోయలు (Valley) 300 నుంచి 450 మీ॥ ఎత్తులో ఉన్నాయి. ఈ ప్రాంతంలో నైస్ అంతర్గత శిలగా ఉండి, ఈ ప్రాంతం అంతటా నీటి వనరులతో ముఖ్యంగా సరస్సులతో, వ్యవసాయానికి అనుకూలంగా ఉంటుంది.

సి. సముద్ర మట్టం నుంచి 300 మీ॥ నుంచి తక్కువ ఎత్తు గల ప్రాంతం:

- ఈ ప్రాంతం తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ విస్తీర్ణం కలిగి గోదావరి నదికి ఇరువైపులా వ్యాపించి ఉంది. ఈ ప్రాంతం ప్రధానంగా విభజనకు పూర్వ జిల్లాలైన నల్గొండ, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలో వ్యాపించి ఉంది. ఈ ప్రాంతం వ్యవసాయ నికి అనుకూలంగా ఉంటుంది.



తెలంగాణకు మరొక పేరు **రత్నగర్భ**. తెలంగాణ రాష్ట్ర భూభాగం **సమద్విబాహు త్రిభుజం** ఆకారంలో ఉంటుంది. తెలంగాణ పురాతన గోండ్వానా ప్రాంతం నుంచి విడిపోయిన ద్వీపకల్ప భారతదేశంలో భాగంగా ఉన్నది.

- రాష్ట్రంలోని 31 జిల్లాలు దక్కన్ పీఠభూమిలో భాగంగా ఉన్నాయి.
- హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలు - గ్రానైట్ శిలలతో ఏర్పడిన టార్స్, బౌల్డర్స్ తదితర ఆకారాలతో ఏర్పడిన కొండలు, గుట్టలు విస్తరించి ఉన్నయి.
- రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల మధ్య ప్రాంతం - బసాల్ట్ లావాతో ఏర్పడిన కోత మైదానాలు.
- నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలు - నీస్, గ్రానైట్ శిలలతో కూడి ఉన్నాయి..
- నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల పెద్దపల్లి, జయశంకర్ - భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు గోదావరి నది లోయలో భాగంగా ఉండటం వలన పురాతన గోండ్వానా శిలలతో బొగ్గు నిక్షేపాలు ఏర్పడి ఉన్నాయి.
- గోండ్వానా శిలలు తెలంగాణలో గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఉన్నాయి.
- తెలంగాణ ప్రాంతం సముద్రమట్టానికి 480 నుంచి 600 మీటర్ల ఎత్తులో ఉంది.
- హైదరాబాద్ 600 మీటర్ల ఎత్తులో ఉంది. కృష్ణా - తుంగభద్ర నదిలోయల మధ్య ప్రాంతం 300-450 మీ.
- భీమా - గోదావరి నదుల మధ్య ప్రాంతం (హైదరాబాద్, వరంగల్, ఖమ్మం మధ్య ప్రాంతం) - 730 మీటర్లు.
- మెదక్, మహబూబ్ నగర్ జిల్లాల మధ్య ప్రాంతం 600-900 మీటర్ల ఎత్తులో విస్తరించి ఉంది.
- దక్కన్ పీఠభూమి తూర్పున గల తూర్పు కనుమలు, దక్షిణానగల పశ్చి కనుమలు రెండు తెలంగాణలోకి ప్రవేశించాయి.
- పశ్చిమ కనుమలను **సహ్యాద్రి / సత్మాల పంక్తి**గా పిలుస్తారు. తెలంగాణ ప్రాంతంలోకి పడమటి కనుమలు / సహ్యాద్రి పర్వతాలు అజంతా శ్రేణి నుంచి విడిపోయి ఆగ్నేయ దిశగా ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవేశించాయి.
- తూర్పు కనుమలు నిర్మాణం దృష్ట్యా తూర్పు కొండ లుగా మహబూబ్ నగర్ నుంచి తెలంగాణలోకి విస్తరించాయి.
- తెలంగాణలో తూర్పు కనుమలు ఏక శ్రేణిగా ఉండ కుండా గుట్టలు, కొండలుగా ఉండి ప్రాంతీయ పేర్లతో పిలువబడుతున్నాయి.
- తెలంగాణలో తూర్పు కనుమల్లో ఎత్తైన కొండ **లక్ష్మీదేవిపల్లి** కొండ. ఇది సిద్దిపేట జిల్లాలో ఉంది.
- తెలంగాణలో పశ్చిమ కనుమల్లో (నిర్మల్ జిల్లా) ఎత్తైన శ్రేణి - **మహబూబ్ ఘాట్**

నోట్: దక్కన్ పీఠభూమిలో ఎత్తైన ప్రాంతం - **సోలామైల్** (జనగామ)

తెలంగాణ ప్రాంత నిర్మాణం, స్వరూపాన్ని బట్టి తెలంగాణ రాష్ట్రాన్ని 3 ప్రాంతాలుగా విభజించవచ్చు. అవి:

1) తెలంగాణ పీఠభూమి 2) గోదావరి బేసిన్ ప్రాంతం 3) కృష్ణాపర్వతపాద ప్రాంతం.

- తెలంగాణ రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో ఇది సుమారు 59,968 చ.కి.మీ. విస్తరించి ఉంది.
- ఈ ప్రాంతం తెలంగాణ రాష్ట్రం యొక్క **అతిపెద్ద ప్రాంతం**గా అభివర్ణిస్తారు.
- సగటున ఈ ప్రాంతం ఎత్తు సముద్ర మట్టానికి 500 మీటర్ల నుంచి 600 మీటర్ల మధ్యలో ఉంటుంది.
- ఈ ప్రాంతం వాలు తూర్పు దిశకు వాలి ఉంటుంది.
- ఈ పీఠభూమి నిర్మల్ (బైంసా - నిర్మల్ పీఠభూమి), నిజామాబాద్, కామారెడ్డి, భువనగిరి-రామన్నపేట పీఠభూమి, దేవరకొండ పీఠభూమి, నల్గొండ-మిర్యాల గూడ పీఠభూమి, సూర్యాపేట-హుజూర్‌నగర్ పీఠభూమి, మెదక్ సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలలో వ్యాపించి ఉంది.
- ఈ ప్రాంతం అంతా చిన్న కొండలు, గుట్టలు, ఎత్తు పల్లాల స్థలాకృతి కలిగి ఉంటుంది.

కొండలు, గుట్టలు, వాటి పేర్లు

- నిర్మల్ పంక్తులు- నిర్మల్,
- సత్మాల కొండలు - ఆదిలాబాద్
- సిర్పూర్ కొండలు- కుమ్రం భీం ఆసిఫాబాద్
- రాఖీ కొండలు - జగిత్యాల
- రామగిరి కొండలు - పెద్దపల్లి
- కందికల్ కొండలు - వరంగల్ అర్బన్
- హన్మకొండ - వరంగల్ అర్బన్
- పాండవుల గుట్టలు- జయశంకర్ భూపాలపల్లి
- పాపి కొండలు - గోదావరి నది పాపికొండలను చీలుస్తూ ప్రవహిస్తుంది. యల్లండ్లపాడు గుట్టలు, రాజుగుట్టలు

నల్గొండ, యాదాద్రి-భువనగిరి జిల్లాలు:

- యాదాద్రి గుట్టలు
- నాగార్జున కొండలు
- భువనగిరి కొండలు
- నంది కొండలు
- నల్లమల కొండలు - నాగర్ కర్నూల్
- అమ్రాబాద్ కొండలు - నాగర్ కర్నూల్
- షాబాద్ కొండలు - మహబూబ్‌నగన్
- పాబాద్ కొండలు డిండి నదికి జన్మస్థలం
- నల్లమల కొండలు కృష్ణా-పెన్నా నదుల మధ్య విస్తరించి ఉన్నాయి. వీటి సగటు ఎత్తు 520 మీటర్లు.
- అనంతగిరి కొండలు వికారాబాద్ - వికారాబాద్
- అనంతగిరి కొండలు మూసీ నదికి జన్మస్థలం. ఇది వికారాబాద్లోని శివారెడ్డిపేట వద్ద ఉంది. ఇది వన మూలికలకు ప్రసిద్ధి చెందింది. ఈ కొండల్లో **అనంతపద్మనాభస్వామి దేవాలయం** ఉంది.
- గోలకొండ, రాచకొండ
- దాచకొండ దక్షిణ-తూర్పు దిశలో నల్లగొండ జిల్లా దేవరకొండ తాలూకా వరకు, పశ్చిమ దిశలో వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల వరకు, దక్షిణ దిశలో మహబూబ్‌నగర్ జిల్లా షాబాద్ కొండల వరకు విస్తరించి ఉంది.

నోట్: హైదరాబాద్ - మహబూబ్‌నగర్ జిల్లాల్లో వ్యాపించిన కొండలు బాలాఘాట్ పర్వతాలకు చెందినవి.

మెదక్, సిద్ధిపేట జిల్లాలు:

- బూజు గుట్టలు
- లక్ష్మీదేవునిపల్లి కొండలు.

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలు:

- సిర్నాపల్లి కొండలు, రాతికొండలు

గోండ్వానా శిలలు

- రాష్ట్రంలో గోండ్వానా శిలలు గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఉన్నాయి.
- గోండ్వానా శిలల్లో ప్రధాన ఖనిజం - నేలబొగ్గు
- రాష్ట్రంలో నేలబొగ్గును వెలికితీసే సంస్థ - **సింగరేణి.**


గంగానది ప్రక్షాళన కోసం జీవితాంతం పోరాడిన స్వామి జ్ఞాన్ స్వరూప్ సనంద్ ప్రధాని మోడీకి మూడు లేఖలు రాశారు. ఈ లేఖలు ప్రధాని కార్యాలయానికి చేరినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదు. స్వామి జ్ఞాన్ స్వరూప్ సనంద్ 111 రోజుల నిరాహార దీక్ష తర్వాత మరణించారు. అప్పుడు కూడా మోడీ పెదవి విప్పలేదు అది కూడా ట్విట్టర్ ద్వారా తన సంతాపం ప్రకటించారు. మోడీ హిందువైనా ఒక హిందూ సంత్ ప్రాణాలు పోతున్నా కూడా పట్టించుకోలేదు. ఆత్మహత్యలు చేసుకున్న రైతుల్లో ఎంతోమంది హిందువులు ఉన్నారు. అయినా ఆయన పట్టించుకోలేదు. ప్రజ్వల్ రేవన్న రేప్ చేసిన వేలాది మంది మహిళల్లో ఎంతోమంది హిందువులు ఉన్నారు. బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఆరోపణలు చేసిన మహిళా రెజ్లర్లు కూడా హిందువులే. కానీ మోడీకి ఇవేమీ పట్టలేదు. ప్రజ్వల్ రేవన్న కోసం ఓట్లు అడిగారు. ఇప్పుడు బ్రిజ్ భూషణ్ కొడుక్కు టికెట్ ఇచ్చారు. ఈ విషయాలేవీ దేశంలో బ్రెయిన్ వాష్‌కు గురైన వాళ్ళు పట్టించుకోరు.

మోడీ మతతత్వం..అవకాశవాద రాజకీయం!



అబ్దుల్ సత్తార్,
7382619029


వరుసగా నరేంద్రమోడీపై వీడియోలు తీస్తున్న ధ్రువ్ రాఠీ ఒక తాజా వీడియోలో మోడీ గురించి వివరించారు. ఈ వివరణ ఆసక్తికరంగా ఉంది. గుజరాత్ వడ్‌నగర్‌లోని భగవతాచార్య నారాయణ చార్య హైస్కూల్లో నరేంద్ర మోడీ చదువుకున్నారు. ఆయన ఒక యావరేజి స్టూడెంట్ అని సంస్కృతం టీచర్ ప్రహ్లాద్ పటేల్ చెప్పారు. ఎనిమిదేండ్ల వయసులోనే ఆరెస్సెస్‌తో పరిచయమయ్యింది. 1958లో వడ్‌నగర్‌లోని ఆరెస్సెస్ శాఖలో బాల్ స్వయం సేవక్‌గా చేరారు. 1972లో 22 సంవత్సరాల వయసులో మోడీ ఆరెస్సెస్ ప్రచారక్ అయ్యారు. 15 ఏండ్ల తర్వాత 1987లో ఆయన బీజేపీలోకి వచ్చారు. 1995లో ఆయన బీజేపీ జాతీయ కార్యదర్శి అయ్యారు. 2001లో ఆయన గుజరాత్ ముఖ్యమంత్రి అయ్యారు. మరుసటి సంవత్సరమే 2022లో గుజరాత్ మారణహోమం జరిగింది.ఈ మతతత్వ అల్లర్లు జరిగినప్పుడు మోడీపై అనేక ఆరోపణలు వచ్చాయి. మోడీకి క్లీన్ చీట్ కూడా తర్వాత దొరికిపోయింది. మోడీ ముస్లింలకు గుణపాఠం నేర్పిన నాయకుడిగా చాలామంది చూస్తారు. హిందూ హృదయ సామ్రాట్ అంటారు చాలామంది. మరోవైపు మోడీ సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ అంటారు. మోడీ తన ప్రసంగాల్లో మటన్, మచిలీ అంటూ చాలా గగ్గోలు చేశారు.



కానీ మరోవైపు గొడ్డు మాంసం ఎగుమతి చేసే కంపెనీ నుంచి రెండు కోట్ల రూపాయల ఎలక్టోరల్ బాండ్ల రూపంలో విరాళం తీసుకున్నారు. గంగానది ప్రక్షాళన కోసం జీవితాంతం పోరాడిన స్వామి జ్ఞాన్ స్వరూప్ సనంద్ ప్రధాని మోడీకి మూడు లేఖలు రాశారు. ఈ లేఖలు ప్రధాని కార్యాలయానికి చేరినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదు. స్వామి జ్ఞాన్ స్వరూప్ సనంద్ 111 రోజుల నిరాహార దీక్ష తర్వాత మరణించారు. అప్పుడు కూడా మోడీ పెదవి విప్పలేదు అది కూడా ట్విట్టర్ ద్వారా తన సంతాపం ప్రకటించారు. మోడీ హిందువైనా ఒక హిందూ సంత్ ప్రాణాలు పోతున్నా కూడా పట్టించుకోలేదు. ఆత్మహత్యలు చేసుకున్న రైతుల్లో ఎంతోమంది హిందువులు ఉన్నారు. అయినా ఆయన పట్టించుకోలేదు. ప్రజ్వల్ రేవన్న రేప్ చేసిన వేలాది మంది మహిళల్లో ఎంతోమంది హిందువులు ఉన్నారు. బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఆరోపణలు చేసిన మహిళా రెజ్లర్లు కూడా హిందువులే. కానీ మోడీకి ఇవేమీ పట్టలేదు. ప్రజ్వల్ రేవన్న కోసం ఓట్లు అడిగారు. ఇప్పుడు బ్రిజ్ భూషణ్ కొడుక్కు టికెట్ ఇచ్చారు. ఈ విషయాలేవీ దేశంలో బ్రెయిన్ వాష్‌కు గురైన వాళ్ళు పట్టించుకోరు. మహిళలకు భద్రత ఉందా లేదా, పిల్లలకు విద్యా అవకాశాలు దొరుకుతున్నాయా లేదా, ఉపాధి అవకాశాలు ఉన్నాయా లేదా ఇవేమీ వీళ్లకు పట్టవు. వీళ్ళకు కావలసింది కేవలం ముస్లింలను వేధించే నాయకుడే ముఖ్యం అని ధ్రువ్ రాఠీ వివరించాడు. ఇలాంటి వాళ్ల కోసమే మోడీ హిందూ, ముస్లిం ప్రసంగాలు చేస్తారు.

అమిత్‌షా ఇలాంటి మాటలే గతేడాది చెప్పారు. 2002లో వాళ్లు అల్లర్లు చేస్తే మోడీ గుణపాఠం చెప్పారని అన్నారు. రాజస్థాన్‌లో ముస్లింలపై విషం కక్కి ఓట్లు పొందే అవకాశం చూడగానే ముస్లింలను చొరబాటుదారులు, అధిక సంతానం కలిగిన వారని అన్నారు. కానీ విచిత్రమేమిటంటే బీహార్‌లో రాజకీయ సమీకరణలు వేరు. అక్కడ హిందూ ముస్లిం చేస్తే ఓట్లు దొరకవు. అక్కడ శాంతి దూతగా మారిపోయారు. దేశాన్ని మతపరంగా ముక్కలు కానివ్వనని చెప్పారు. అలీగఢ్ ర్యాలీలో కూడా ముస్లింల శ్రేయోభిలాషి తానే అన్నట్లు మాట్లాడారు. మే 14వ తేదీన ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అయితే తాను అస్సలు హిందూ,ముస్లిం రాజకీయాలు చేయనని, అలా రాజకీయాలు చేసిన రోజున తాను ప్రజా జీవితానికి పనికి రానట్లే లెక్క అని అన్నారు. ఇవన్నీ విన్నవాళ్ళకు చాలా అయోమయం కలగవచ్చు. మోడీ మతతత్వవాదా? లౌకికవాదా? అని. స్వయంగా బీజేపీలో ఆయన ఎదుగుదల విషయంలో కూడా మోడీ అవకాశవాద రాజకీయాలు ఇలాంటివే అని ధ్రువ్ రాఠీ చెప్పారు. అనేకమంది సీనియర్ బీజేపీ నేతలతో మాట్లాడి కారవాన్ ప్రచురించిన వ్యాసంలో విషయాలను ధ్రువ్ రాఠీ ప్రస్తావించారు.

ది ప్రింట్ 2019లో మోసమిదాస్ గుప్త రాసిన వ్యాసం కూడా ముఖ్యమైనది. రాజ్‌నాథ్ సింగ్ సీనియర్ మంత్రి అయినప్పటికీ ఆరు కేబినెట్ కమిటీల్లో ఆయన్ను పక్కన పెట్టారు. తర్వాత ఆయనకు కమిటీలో స్థానం కల్పించడం జరిగిందన్నది వేరే విషయం. నితిన్ గడ్కరీ విషయంలోనూ ఇలాగే జరిగింది. 2021లో నితిన్ గడ్కరీ మాట్లాడుతూ వాజ్‌పేయి, నెహ్రూలు ఆదర్శ నేతలని అన్నారు. ఆ తర్వాత బీజేపీ పార్లమెంటరీ బోర్డు నుంచి ఆయనను తప్పించారు. బీజేపీలో కొందరిని పక్కకు తప్పించడం మాత్రమే కాదు మోడీని పొగిడిన నేతలకు ఉన్నత స్థానాలు కూడా ప్రసాదిస్తారు. నిర్మల సీతారామన్ 2006లో బీజేపీలో చేరారు. కేవలం పదకొండు సంవత్సరాల కాలంలో రక్షణ మంత్రి అయ్యారు. 2019లో ఆర్థిక మంత్రి కూడా అయ్యారు. బిజినెస్ స్టాండర్డ్ 2014 వ్యాసం స్మృతి ఇరానీ బీజేపీలో ఎలా ఎదిగారో వివరించింది. 2014లో అమేఠీ ఎన్నికల్లో స్మృతి ఓడిపోయినా ఆమెను మానవ వనరుల శాఖ మంత్రిగా చేశారు. 2019లో మహిళా శిశు సంరక్షణ మంత్రి అయ్యారు. అశ్వినీ వైష్ణవ్ మొదట ఐఏఎస్ అధికారి, ఆ తర్వాత కార్పొరేటులో ఉద్యోగం చేశారు. 2019లో రాజ్యసభ సభ్యుడు అయ్యారు. కేవలం రెండేండ్ల కాలంలో అంటే 2021లో మూడు మంత్రిత్వ శాఖలు ఆయనకు అప్పగించారు. జ్యోతిరాదిత్య సింధియా 2020లో కాంగ్రెసు ను వదిలి బీజేపీలోకి వచ్చారు. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చారు. వెంటనే ఆయన్ను మంత్రిగా చేశారు. దాదాపు పాతికమంది అవినీతి నాయకులు ఇతర పార్టీల నుంచి బీజేపీలోకి వచ్చారు. ఇందులో 23 మంది నేతలపై ఉన్న అవినీతి కేసులు రద్దయ్యాయి. ఎవరు అవినీతిపరులు, ఎవరు అసమర్థులు అనేవి అంత ముఖ్యం కాదు మోడీజీకి. ఎవరు విధేయులు వారికి ప్రయోజనాలు లభిస్తూ ఉంటాయి. ఇది రివార్డ్ అండ్ పనిష్ మోడల్. ఈ మోడల్ ప్రతి వ్యవహారంలోనూ మోడీ అమలు చేస్తారు. ఇలా ప్రతి విషయంలో మోడీ అవకాశవాద రాజకీయాలు చేస్తూ మతతత్వంతో దేశాన్ని పాలిస్తున్నారు. మరోసారి ఆయన అధికారంలోకి వస్తే దేశంలో ఇక ఎన్నికలుండవనే నిజాన్ని గ్రహించిన ప్రజలు ఓటుతో బీజేపీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధమయ్యారు.



ధూమపానం...ఆరోగ్యానికి ప్రమాదకరం



డాక్టర్ శ్రీకృష్ణ రాఘవేంద్ర బొడ్డు

మన సమాజంలో ప్రబలంగా ఉన్న రెండు అలవాట్ల వల్ల కలిగే దీర్ఘకాలిక ప్రతికూలతలపై క్లిష్టమైన చర్చను మేము పరిశీలించాము. వాపింగ్, ధూమపానం. పర్యవసానాలు లేదా దీర్ఘకాలిక ప్రభావాలను అర్థం చేసుకోకుండా యువతరాలలో వాపింగ్ చేసే అలవాటు ఇది. పురుషులు, మహిళలు ఇద్దరిలో విలాసవంతమైనదిగా మారింది. స్మోక్ డెడ్‌డిక్షన్ కోసం అడిగే వ్యక్తులు స్పెషలిస్ట్‌ను చూడటం కంటే వాపింగ్‌ను మంచి ప్రత్యామ్నాయంగా చూస్తున్నారు. రెండు **అభ్యాసాలు:** వాపింగ్, ధూమపానం శాస్త్రీయ అధ్యయనాల కింద పరిశీలించినప్పుడు, వాటి హానికరమైన ఆరోగ్య ప్రభావాలపై వెలుగునిచ్చాయి.

వాపింగ్ (ఇ-సిగరెట్లు): ది మోడరన్ మెనాస్: సాంప్రదాయ ధూమపానానికి ఇది సురక్షితమైన ప్రత్యామ్నాయమని వాపింగ్ యొక్క ప్రతిపాదకులు వాదించారు. వాపింగ్‌లో నికోటిన్, ఫ్లేవర్‌లు మరియు ఇతర రసాయనాలు ఉండే ఏరోసోల్‌ను పీల్చడం జరుగుతుంది. వాపింగ్ ఊపిరితిత్తులలో మంట మరియు చికాకు, అవయవ నష్టం మరియు వ్యసనానికి కారణమవుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. దీర్ఘకాలిక ప్రభావాలు పూర్తిగా అర్థం కాలేదు, అయితే ఊపిరితిత్తులకు పంపిణీ చేయబడిన డయాసిటైల్, భారీ లోహాలు మరియు అస్థిర కర్బన సమ్మేళనాలు (విఓసి/టి) వంటి వాపింగ్ కోసం ఉపయోగించే పదార్థాల నుండి సంభావ్య హాని ఉన్నట్లు రుజువు ఉంది. నేడు, వాపింగ్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న చాలా మంది వ్యక్తులు, ఎటువంటి శాస్త్రీయ ఆధారాలు లేకుండా నికోటిన్‌ను దూరంగా ఉంచడం మరియు నెమ్మదిగా తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకోవడం సురక్షితమైన ఎంపిక అని తమ ఎంపికను సమర్థించుకుంటున్నారు.

వాపింగ్, ధూమపానం రెండూ ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే దీర్ఘకాలిక ప్రతికూలతలను కలిగి ఉంటాయి. వాపింగ్ తరచుగా సురక్షితమైన ప్రత్యామ్నాయంగా విక్రయించబడుతున్నప్పటికీ, దీర్ఘకాలిక అధ్యయనాలు లేకపోవడం, హానికరమైన రసాయనాల ఉనికి గణనీయమైన నష్టాలను కలిగిస్తుంది.

స్మోకింగ్ ది బర్నింగ్ ఇష్యూ: ధూమపానం అనేది బాగా స్థిరపడిన ఆరోగ్య ప్రమాదం. పొగాకు పొగలో 6000 కంటే ఎక్కువ రసాయనాలు ఉంటాయి, ఇవి విషపూరితమైనవి మరియు క్యాన్సర్ కారకమైనవి. ధూమపానం అనేది గుండె జబ్బులు, స్ట్రోక్, క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్(సిఓపిడి), వివిధ రకాల క్యాన్సర్‌లకు దారితీసే సంభావ్య ప్రమాద కారకంగా బాగా తెలుసు. ఇది శరీరంలోని దాదాపు అన్ని అవయవాలను ప్రభావితం చేస్తుంది మరియు నివారించదగిన మరణానికి ప్రధాన కారణంగా వర్గీకరించబడింది.

శాస్త్రీయ సాక్ష్యం: "రెస్పిరేటరీ రీసెర్చ్"లో ప్రచురించబడిన ఒక అధ్యయనం సంప్రదాయ సిగరెట్‌ల కంటే ఇ-సిగరెట్లు తక్కువ హానికరం అయినప్పటికీ, అవి ఇప్పటికీ గొప్ప ప్రమాదాన్ని కలిగిస్తాయి, వాటి దీర్ఘకాలిక ప్రభావాలు చాలా తక్కువగా పరిశోధించబడతాయని సూచిస్తున్నాయి. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ నిధులు సమకూర్చిన మరో అధ్యయనంలో ఇ-సిగరెట్‌ల దీర్ఘకాలిక వినియోగం రక్తనాళాల పనితీరును గణనీయంగా దెబ్బతీస్తుందని, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందని కనుగొన్నారు.

ఒక డయాబోలిక్ ముగింపు: వాపింగ్, ధూమపానం రెండూ ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే దీర్ఘకాలిక ప్రతికూలతలను కలిగి ఉంటాయి. వాపింగ్ తరచుగా సురక్షితమైన ప్రత్యామ్నాయంగా విక్రయించబడుతున్నప్పటికీ, దీర్ఘకాలిక అధ్యయనాలు లేకపోవడం, హానికరమైన రసాయనాల ఉనికి గణనీయమైన నష్టాలను కలిగిస్తుంది. ధూమపానం దాని విస్తృతమైన పరిశోధనతో, ప్రధాన ఆరోగ్య ముప్పుగా కొనసాగుతోంది.

-కన్సల్టెంట్ ఫిజిషియన్, కామినేని హాస్పిటల్స్, ఎల్‌బీనగర్, హైదరాబాద్